సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 113

శుక్రవారం 14-7-2023

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'

ఖజానా జ్యువలరీ



ఆషాఢ మాసం మెగా ఆఫర్

ఖజానా నుండి ఉత్తేజభరితమైన ఆఫర్స్ తో ఈ శుభప్రదమైన సీజన్‌ను సంబరం చేయండి. సొగసైన, విలక్షణమైన డిజైన్స్ యొక్క విస్తృత శ్రేణి గల మా సరికొత్త కలక్షన్ నుండి మీరు ఇష్టపడినది ఎంచుకోండి. ఖజానాను సందర్శించండి మరియు సంపదను ఆహ్వానించండి.

ఆఖరి 3 రోజులు

ఆషాఢ ప్రత్యేక ఆఫర్

₹120* తగ్గింపు ప్రతి గ్రాం బంగారు ఆభరణాలపై

20%* వరకు తగ్గింపు ప్రతి క్యారట్ డైమండ్స్‌పై

25%* తగ్గింపు వెండి వస్తువుల మజూరీపై (VA) మరియు వెండి పట్టీలపై మజూరీ (VA) లేదు

*షరతులు వర్తిస్తాయి.

ఖజానా జ్యువలరీ

వైరా రోడ్ (OLD బస్ స్టాండ్ దగ్గర), ఖమ్మం ✆ 228900 | సోమజిగూడ ✆ 66639900 | KPHB కాలని, కూకట్‌పల్లి ✆ 40204900
A.S. రావ్ నగర్ మెయిన్ రోడ్ ✆ 24889900 | చైతన్యపురి X రోడ్, దిల్‌సుఖ్‌నగర్ ✆ 66461900 | గంగారాం X రోడ్ (మై హోం జ్యువల్స్ పక్కన),
చందానగర్ ✆ 23038900. (అన్ని రోజులు షాపు తెరచి ఉండును. కార్ పార్కింగ్ కలదు.)

॥ భారత విద్యారంగ దిగ్గజానికి ॥

అశ్రునివాళి



కీ॥ శే॥ డా॥ బి.యస్. రావు

ఫౌండర్ & ఛైర్మన్ - శ్రీచైతన్య విద్యాసంస్థలు

జననం: 15-08-1947

మానవత్వం, మహోన్నత వ్యక్తిత్వం మూర్తీభవించిన మంచి మనీషి, స్టెత్ పట్టిన చేత్తోనే పెన్ను పట్టిన ఆశయ సాధకుడు. విద్యతోనే ఏదైనా సాధ్యం అని నమ్మిప్రతి విద్యార్థికీ అత్యుత్తమ విద్యనందించాలనే దృఢ సంకల్పంతో, అవిరళకృషితో జాతీయ, అంతర్జాతీయ విద్యావిధానాలను గ్రామ గ్రామానికీ చేర్చి, లక్షలాది మంది విద్యార్థులలో సృజన దీపం వెలిగించిన మహోన్నత వ్యక్తి. అందని ద్రాక్షలా ఉన్న ఐఐటీ, జాతీయ స్థాయి మెడికల్లో ర్యాంకుల పంట పండించి లక్షలాదిగా ఇంజనీర్లను, వేలాదిగా డాక్టర్లను దేశానికి అందించిన విద్యా ప్రధాత. తల్లిదండ్రుల మనస్సులు గెలిచి, విద్యార్థులు కన్న కలలు సాకారం చేసిన అభ్యుదయవాది. విద్యాసంస్థలనే ఊపిరిగా, అధ్యాపకులే కుటుంబంగా, విద్యార్థులే వారసులుగా భావించి, చివరి శ్వాస వరకూ విద్యార్థుల మధ్యనే జీవించి, వారి అభివృద్ధి కోసం పరిశ్రమించిన చిరంజీవి. అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొంది విద్యారంగానికే ఆదర్శంగా నిలిచిన ఆ మహామనీషికి అశ్రునివాళి...

అంతిమయాత్ర: శనివారం ఉ॥ 9.30 ని॥లకు విజయవాడ శ్రీచైతన్య మెయిన్ క్యాంపస్, తాడిగడప నుండి ప్రారంభం.

- కుటుంబ సభ్యులు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది

శ్రీచైతన్య విద్యాసంస్థలు



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 113

శుక్రవారం 14-7-2023

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

జోయాలుక్కాస్
వరల్డ్స్ ఫేవరేట్ జ్యువెలర్



ANUGRAHA
Bridal Fest

పరిచయం చేస్తున్నాం

SITA KALYANAM
INSPIRED BY DIVINE LOVE

రామాయణ ఇతిహాసంలోని
ప్రేమ బంధంతో
ప్రేరేపించబడిన బ్రైడల్ కలక్షన్

సీతా కళ్యాణం వెడ్డింగ్ కలక్షన్ నిజమైన ప్రేమ మరియు సన్నిహితత్వం
స్వచ్ఛతకు ప్రతిరూపంగా నిలిచింది.
నైపుణ్యం గల కళాకారులచే రూపొందించబడిన ఇది స్వచ్ఛమైన ప్రేమ
మరియు వివాహం యొక్క సంప్రదాయాన్ని తన వైభవంలో చూపిస్తుంది.

25% తగ్గింపు
డైమండ్స్ పై

Offer valid from 14th July - 27th August 2023

*Conditions Apply

Joyalukkas
World's favourite jeweller

SHOP ONLINE @ joyalukkas.com

VIJAYAWADA • CHITTOOR • NELLORE • KADAPA • GUNTUR • ONGOLE • VISAKHAPATNAM • GAJUWAKA • KAKINADA • RAJAHMUNDRY
TIRUPATI • ANANTAPUR • KURNOOL I HYDERABAD: PUNJAGUTTA • A.S RAO NAGAR • KONDAPUR • KUKATPALLY • DILSUKHNAGAR • HABSIGUDA
SIDDIPET • MEHDIPATNAM • SUCHITRA • CHARMINAR • CHANDA NAGAR • KHAMMAM • KARIMNAGAR • WARANGAL • NIZAMABAD

INDIA • USA • UK • UAE • KSA • QATAR • BAHRAIN • KUWAIT • OMAN • SINGAPORE • MALAYSIA

సాక్షి ఫ్యామిలీ
కరీంనగర్
శుక్రవారం ॥ 14-7-2023







ఫ్యాషన్

డ్రెస్ డిజైన్స్‌లో ఫ్లోరల్ ప్రింట్స్ ప్రాముఖ్యత మనకు తెలిసిందే. ఫ్యాషన్ జువెలరీలోనూ పువ్వుల సిరులు బోలెడంత హంగామాను సృష్టిస్తున్నాయి. పెళ్లికూతురు అలంకరణలో మాత్రమే విరివిగా కనిపించే ఈ పువ్వుల నగలు ఇప్పుడు యువత మదిని అన్ని వేళలా ఆకట్టుకుంటున్నాయి. ఇయర్ హ్యాంగింగ్స్‌గానూ, నెక్‌పీస్‌గానూ ఫ్యాబ్రిక్ పువ్వులు ప్రత్యేకతను చాటుతున్నాయి.

పువ్వుల నగలు









ఆర్గంజా ఫ్యాబ్రిక్‌తో తయారైన పువ్వుల ఆభరణాలు మిగతా వాటిన్నింటితో పోల్చితే ముందువరసలో ఉన్నాయి. లైట్ వెయిట్, ప్లెయిన్‌గా ఉండే లేత రంగులు ఆర్గంజా ఫ్యాబ్రిక్‌లో కనిపిస్తాయి. అలాగే, లేస్, లైట్ వెయిట్ సిల్క్ ఫ్యాబ్రిక్‌ను కూడా ఈ పూల తయారీకి ఉపయోగిస్తారు. ఇయర్ హుక్స్ మార్కెట్‌లో తీసుకుంటే, ఈ పూల నగలను ఇంట్లోనూ చేసుకోవచ్చు. కొనుగోలు చేయాలన్నా తక్కువ ధరకే లభిస్తాయి. డ్రెస్‌కు తగిన మ్యాచింగ్ ఫ్లోరల్ డిజైన్స్‌ని ఎంపిక చేసుకోవడమూ సులువే.











ఎన్నికల సమయం రాబోతూ ఉంది. పెద్ద పెద్ద రాజకీయ నాయకులు సోషల్ ఇన్‌ఫ్లూయెర్స్‌ను సంప్రదించి ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ప్రచారం పొందుతున్నారు. 'కర్లీ టేల్స్' యూ ట్యూబ్ చానల్‌తో విశేషంగా ఫాలోయర్స్‌ను సాధించుకున్న కామియా జని ఇటీవల రాహుల్ గాంధీ, ఆదిత్య థాకరే వంటి నేతలను కూడా ఇంటర్వ్యూ చేస్తోంది. 20 లక్షల మంది సబ్‌స్క్రయిబర్స్ ఉన్న కామియా జని కేవలం ఈ ఇంటర్వ్యూల ద్వారా పేరు, పైకం సంపాదిస్తోంది.


కామియా జని

యూ ట్యూబర్

మమ్మల్ని ప్రచారం చేయవూ...

కామియా జని 'సండే బ్రంచ్' పేరుతో చేసే యూ ట్యూబ్ ఇంటర్వ్యూలు 100వ ఎపిసోడ్‌కు చేరుకున్నప్పుడు గెస్ట్‌గా సచిన్ టెండూల్కర్ వచ్చాడు. 'శివాజీ పార్కులో చిన్నప్పుడు క్రికెట్ ఆడితే చాలా ఆకలేసేది. మూడు నాలుగు వడ పావ్‌లు లాగించేసేవాణ్ణి' అని చెప్పాడు. వెంటనే కామియా జని 'మీ కోసం జుహూ, అంధేరి, శివాజీ పార్క్ నుంచి మూడు వడపావ్‌లు తెప్పించాను. వాటిలో ఏది శివాజీ పార్క్‌దో మీరు తిని కనిపెట్టి చెప్పాలి' అంది. సచిన్ టెండూల్కర్ చిటికెలో కనిపెట్టాడు.


ధోనీతో...


రాహుల్ గాంధీతో...


జగ్గీ వాసుదేవ్‌తో...

ఇలా ఇంటర్వ్యూ చేస్తే జనం చూడరూ?

'సండే బ్రంచ్'కు విరాట్ కోహ్లీ ఒక వారం గెస్ట్. 'అనుష్కతో పెళ్లయ్యాక మమ్మల్ని ఎవరూ గుర్తు పట్టకూడదని హనీమూన్‌కు ఫిన్లాండ్ వెళ్లాం. హాయిగా తిరుగుతున్నాం. ఒక చోట కాఫీ తాగుతూ ఉంటే ఒక సర్దార్‌జీ మమ్మల్ని గుర్తు పట్టాడు. కోహ్లీ... మా ఇంటి పేరు కూడా కోహ్లీనే అన్నాడు. పెద్దాయనా... ఇప్పుడు హడావిడి చేసి మా గుట్టు బయట పెట్టకు అని బతిమాలుకున్నాం' అని సరదా విషయాన్ని జ్ఞాపకం చేసుకున్నాడు.

ఇలాంటి సరదా కబుర్ల కోసం కామియా జని ఇంటర్వ్యూలు చూస్తారు.

భారత్‌జోడో యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ రాజస్థాన్‌లో ఉన్నప్పుడు 'సండే బ్రంచ్'కు పిలిచి మరీ ఇంటర్వ్యూ ఇచ్చాడు. కామియా జనితో 'నాకు పాతికేళ్ల వయసు వచ్చినప్పుడు లండన్‌లో ఒక కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం చేశాను. ఆ రోజుల్లో మొదటి జీతం 2,500 పౌండ్లు అందుకున్నప్పుడు అది చాలా పెద్ద అమౌంట్ అనిపించింది' అని గుర్తు చేసుకున్నాడు.

కామియా జని యూట్యూబ్ చానల్ 'కర్లీ టేల్స్'కు 20 లక్షల మంది సబ్‌స్క్రయిబర్స్ ఉన్నారు. ఆమె ఇప్పటి వరకూ ప్రొడ్యూస్ చేసిన వీడియోలకు 88 కోట్ల వ్యూస్ వచ్చాయి. ఆమె చానల్ ఇండియాలో అత్యంత పాపులర్ చానల్‌గా గుర్తింపు పొందింది. అందుకే కొత్త సినిమా రిలీజ్ అయినా, ఈవెంట్ జరుగుతున్నా సెలబ్రిటీలే ఆమెను ఇంటర్వ్యూ చేయమని కోరుతున్నారు. ఇప్పుడు ఎన్నికలు కనుక రాజకీయ నేతలు కూడా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఈ ఇంటర్వ్యూల వ్యూస్ కామియా జనికి భారీ ఆదాయం సంపాదించి పెడుతున్నాయి.

ఒకప్పుడు జర్నలిస్ట్

ముంబైలో ఒక సాధారణ ఆటో డ్రైవర్‌కు జన్మించిన కామియా జని మాస్ మీడియాలో డిగ్రీ చేసింది. తర్వాత ఎల్‌ఎల్‌బీ చేసి 2006లో టైమ్స్ ఆఫ్ ఇండియాలో సబ్ ఎడిటర్‌గా పని చేసింది. ఆ తర్వాత సిఎన్‌బిసి తదితర చానల్స్‌లో పని చేసి 2016 నాటికి ఈ రోజువారీ పని బోర్ కొడుతోందని భావించి ఉద్యోగం మానేసింది. ఆమెకు ప్రయాణాలు, ఫుడ్ అంటే చాలా ఇష్టం. తన మనసుకు నచ్చిన ప్రయాణాలు చేస్తూ, నచ్చింది తింటూ వాటి మీద వీడియోలు తీసి ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేస్తుంటే విశేషమైన ఆదరణ లభించింది. కామియా జని జుట్టు రింగులు రింగులుగా ఉంటుంది కనుక 'కర్లీ టేల్స్' పేరుతో యూట్యూబ్ చానల్ మొదలెట్టింది. 'సండే బ్రంచ్' పేరుతో సెలబ్రిటీలను బ్రంచ్‌కు పిలిచి వారికి నచ్చిన ఫుడ్ ఐటమ్స్ వడ్డిస్తూ పిచ్చాపాటి కబుర్లతో ఇంటర్వ్యూ చేయడం కామియా జని స్టయిల్. విహారం, ఆహారం అంటే అందరికీ ఇష్టం కనుక వ్యూస్ విపరీతంగా పెరిగాయి. పెరుగుతూనే ఉన్నాయి.

ఫాలోయెర్స్ ఉన్నవారే నిర్ణేతలు

ఇవాళ ఎక్కువమంది ఫాలోయెర్స్ ఉన్నవారే అభిప్రాయాలను నిర్మిస్తున్నారు. ప్రచారం చేస్తున్నారు. రాజకీయ నాయకులు ఇది కనిపెట్టారు. లక్షల మంది ఫాలోయెర్స్ ఉన్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల సాయం పొందుతున్నారు. వారు చేసే కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఇంటర్వ్యూలు ఇస్తూ తాము ప్రచారం పొందుతున్నారు. ఇటీవల్ ఉద్ధవ్ థాక్రే కుమారుడు ఆదిత్యా థాక్రే కామియా జనికి ఇంటర్వ్యూ ఇచ్చాడు. రానున్న ఎన్నికల్లో కామియా జని లాంటి వాళ్లకు ఇంకా డిమాండ్ పెరగనుంది.

పేరెంటింగ్ టిప్స్

మారాం చేస్తే అరవకండి!



స్కూళ్లు ప్రారంభం అయ్యాయి. పొద్దున లేచి స్కూలుకు వెళ్లాలంటే భయం, బాధతో బడికెళ్లమని మారాం చేస్తుంటారు చిన్నారులు. మరికొంతమంది అయితే మొండికేసి ఏడుపు అస్సలు ఆపరు. ఇలాంటి పిల్లలను నవ్వుకుంటూ స్కూలుకు పంపాలంటే ఈ నాలుగు పాటిస్తే సరి...

- **మానసికంగా సిద్ధం చేయాలి:** ముందుగా పిల్లలతో పాటు తల్లిదండ్రులు స్కూలుకు వెళ్లి తరగతి టీచర్, తోటి విద్యార్థులు, ఇతర స్కూలు సిబ్బందితో మాట్లాడి, వారితో స్నేహంగా మెలగాలి. అప్పుడు అది దగ్గర నుంచి చూసిన పిల్లలు స్కూలు వాతావరణాన్ని కొత్తగా భావించరు. దీంతో పాటు వీలు చిక్కినప్పుడల్లా నవ్వు తెప్పించే కథలు చెబుతూ ఉండాలి.
- **గట్టిగా అరవకూడదు :** పిల్లలు స్కూలుకు వెళ్లను అని మారాం చేసినప్పుడు గట్టిగా తిట్టడం, అరవడం, కోప్పడటం చేయకూడదు. ఇలా చేస్తే వాళ్లు మరింత భయపడతారు. ఎందుకు స్కూలుకు వెళ్లనంటున్నారో బుజ్జగిస్తూ కారణాలు తెలుసుకోవాలి. కారణాన్ని బట్టి వాళ్లను స్కూలుకు వెళ్లడానికి అనుకూలంగా ఆలోచించేలా వివరిస్తూ, వాళ్లల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచాలి.
- **అనుకూలంగా మాట్లాడాలి :** స్కూలు ప్రారంభంలో పిల్లలను స్కూలో దింపడం, స్కూలు అయిపోయాక తీసుకురావడం చేయాలి. వాళ్లకిష్టమైన టిఫిన్ పెట్టాలి. స్కూలు నుంచి వచ్చాక ''స్కూల్లో ఎలా గడిచింది? ఈ రోజు కొత్తగా ఏం నేర్చుకున్నావు? '' అని అడగాలి. స్కూల్లో తమ పిల్లలు ఎలా ఉంటున్నారో పిల్లలకు తెలియకుండా టీచర్‌ను అడిగి తెలుసుకుంటూ ఉండాలి. టీచర్ చెప్పిన సలహాలు సూచనలు పాటించాలి.
- **ప్రోత్సహించాలి:** స్కూలుకు వెళ్లేందుకు ఆసక్తి కలిగేలా పిల్లలను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తుండాలి. స్కూల్లో స్నేహితులను ఏర్పర్చుకోమని చెబుతుండాలి. ఇవన్నీ చేయడానికి తల్లిదండ్రులు కాస్త సహనం పాటిస్తే.. పిల్లలు సంతోషంగా స్కూలుకు వెళ్లి చదువుకుంటారు.

వంటిల్లు

చిరుజల్లుల్లో.. ఘుమఘుమలు!

వర్షాలతో చలికి దుప్పటి ముసుగేసుకోవాలని పిస్తుంటుంది. కానీ స్కూళ్లకు, ఆఫీసులకు టైం అయిపోతుంటుంది. ఈ సమయంలో టిఫిన్, లంచ్ బాక్స్‌ల తయారీలో హైరాన పడిపోకుండా క్షణాల వ్యవధిలో చేసుకోగల వంటకాలతో ఈ వారం వంటిల్లు...

రాగి ధోక్లా



కావలసినవి: రాగిపిండి – అరకప్పు; **సూజీ రవ్వ** – అర కప్పు; **పెరుగు** – అరకప్పు; **ఉప్పు** – రుచికి సరిపడా; **చక్కెర** – పావు టీస్పూను; **పచ్చిమిర్చి తరుగు** – ఒకటిన్నర టీస్పూన్లు; **అల్లం తురుము** – పావు టీస్పూను, **నూనె** – ఒకటిన్నర టేబుల్ స్పూన్లు; **ఈనో సాల్ట్** – ముప్పావు టీస్పూను; **క్యారట్ తురుము** – రెండు టేబుల్ స్పూన్లు; **నువ్వులు** – టీస్పూను; **ఆవాలు** – అరటీస్పూను; **ఇంగువ** – చిటికెడు; **కరివేపాకు** – రెండు రెమ్మలు.

తయారీ: ● ధోక్లా గిన్నె అడుగు భాగంలో కొద్దిగా నూనె రాసి, క్యారట్ తురుమును చల్లుకోని పక్కన పెట్టుకోవాలి ● రాగి పిండి, సూజీ రవ్వ పెరుగు, పచ్చిమిర్చి తరుగు, అల్లం తురుము చక్కెర, రుచికి సరిపడా ఉప్పు వేసి ఇడ్లీపిండిలా కలిపి, మూత పెట్టి పదినిమిషాలు పక్కన పెట్టుకోవాలి ● తరువాత ధోక్లా గిన్నెలో ఈ మిశ్రం పోసేముందు ఈనో సాల్ట్ వేసి చక్కగా కలపాలి ● ఇప్పుడు ధోక్లా గిన్నెలో పోసి పదినిమిషాలు ఆవిరి మీద ఉడికించాలి ● మిగిలిన నూనెను వేడిచేసి ఆవాలు, నువ్వులు, ఇంగువ , కరివేపాకు వేసి తాలింపు పెట్టాలి ● ఈ తాలింపుని ఉడికిన ధోక్లా మీద వేసి సర్వ్‌చేసుకోవాలి.

వెల్లుల్లి పచ్చడి



కావలసినవి: పొట్టుతీసిన వెల్లుల్లి రెబ్బలు – కప్పు; **కారం** – ఒకటిన్నర టీస్పూన్లు; **ధనియాల పొడి** – టీస్పూను; **ఆమ్‌చూర్ పొడి** – టీస్పూను; **పసుపు** – అరటీస్పూను; **ఉప్పు** – రుచికి సరిపడా; **నూనె** – నాలుగు టీస్పూన్లు; **జీలకర్ర** – టీస్పూను ; **ఇంగువ** – టీస్పూను.

తయారీ: ● వెల్లుల్లి రెబ్బలను రోట్లో వేసి కచ్చాపచ్చాగా దంచాలి ● ఇప్పుడు రుచికిసరిపడా ఉప్పు, కారం, ధనియాల పొడి, ఆమ్‌చూర్ పొడి, పసుపు వేసి అన్ని కలిసేలా దంచాలి ● ఇది ముద్దలాగా మారేంత వరకు దంచి గిన్నెలోకి తీసుకోవాలి ● బాణలిలో నూనెవేసి, కాగిన తరువాత జీలకర్ర, ఇంగువ వేసి వేయించాలి ● జీలకర్ర చిటపటలాడాక వెల్లుల్లి ముద్దను వేసి చక్కగా కలుపుకుని దించేయాలి. బ్రెడ్, చపాతీ, అన్నంలోకి ఈ పచ్చడి మంచి సైడ్ డిష్.

దేశీ మసాలా చాయ్

కావలసినవి: **యాలకులు** – కప్పు; **లవంగాలు** – కప్పు; **శొంఠి** – కప్పు; **దాల్చిన చెక్కలు** – పన్నెండు; **మిరియాలు** – టేబుల్ స్పూను; **పెద్ద యాలక్కాయలు** – ఆరు; **అతిమధురం పొడి** – టేబుల్ స్పూను; **తులసి ఆకులపొడి** – టేబుల్ స్పూను; **బద్ద సోంపు** – టేబుల్ స్పూను; **చక్కెర** – రెండు టేబుల్ స్పూన్లు .

తయారీ: ● యాలకులు, లవంగాలు, చెక్క, మిరియాలు, శొంఠిని దోరగా వేయించాలి ● మసాలా దినుసులు చల్లారాక అతి మధురం తులసి పొడి, బద్దసోంపు, చక్కెర వేసి మెత్తగా పొడిచేసుకోవాలి ● ఈ పొడిని గాలిచొరబడని డబ్బాలో నిల్వచేసుకోవాలి ● టీ డికాక్షన్ మరిగేటప్పుడు ఈ పొడిని టీ మోతాదును బట్టి ఒకటి లేదా రెండు టీస్పూన్లు వేసుకుని మరిగించి, తరువాత పాలు, పంచదార వేసి మరిగిస్తే ఎంతో రుచికరమైన దేశీ మసాలా చాయ్ రెడీ.



పప్పు అన్నం వడ



కావలసినవి: అన్నం – కప్పు; పచ్చిశనగపప్పు – రెండు కప్పులు; **పచ్చిమిర్చి తరుగు** – టేబుల్ స్పూను; **మిరియాల పొడి** – రెండున్నర టీస్పూన్లు; **కొత్తిమీర తరుగు** – అర కప్పు; **ఉప్పు** – రుచికి సరిపడా; **నూనె** – డీప్‌ఫ్రైకి సరిపడా.

తయారీ: ● శనగపప్పును శుభ్రంగా కడిగి ఐదు గంటలపాటు నానబెట్టాలి ● నానిన పప్పును మెత్తగా రుబ్బుకోవాలి ● పప్పు మిశ్రమంలో అన్నం, పచ్చిమిర్చి తరుగు, మిరియాల పొడి, రుచికి సరిపడా ఉప్పు, కొత్తిమీర తరుగు వేసి చక్కగా కలుపుకోవాలి ● ఈ మిశ్రమాన్ని వడలుగా చేసుకుని డీప్‌ఫ్రై చేస్తే పప్పు అన్నం వడ రెడీ. పచ్చడి, సాస్‌తో సర్వ్‌చేసుకోవాలి.

ఇన్‌స్టంట్ దాల్ ఫ్రై



కావలసినవి: కంది పప్పు – కప్పు; ఎర్ర పప్పు – పావు కప్పు; పెసరపప్పు – పావు కప్పు; **బ్లాక్ సాల్ట్** – అరటీస్పూను; **నూనె** – టేబుల్ స్పూను; ఇంగువ – అరటీస్పూను; **జీలకర్ర** – రెండు టీస్పూన్లు; **ఎండు మిర్చి** – నాలుగు; **పసుపు** – అరటీస్పూను; కారం – టీస్పూను; **ధనియాలు** – రెండు టీస్పూన్లు; **ఎండిన ఉల్లిపాయ తరుగు** – రెండు టేబుల్ స్పూన్లు, **వెల్లుల్లి పొడి** –టేబుల్ స్పూను; **శొంఠి పొడి** – టీస్పూను; **కొత్తిమీర ఆకుల పొడి** – టేబుల్ స్పూను; **కసూరీ మేథి** – టీస్పూను; **నెయ్యి** – టీస్పూను; **టొమాటో** – ఒకటి ; **నిమ్మరసం** – టీస్పూను; **కొత్తిమీర తరుగు** – గార్నిష్‌కు సరిపడా.

తయారీ: ● కందిపప్పు, ఎర్రపప్పు, పెసరపప్పులను దోరగా వేయించి బ్లాక్ సాల్ట్ వేసి పొడి చేసుకోని పక్కన పెట్టుకోవాలి ● బాణలిలో నూనె వేయాలి. కాగిన నూనెలో జీలకర్ర, ఎండు మిరపకాయలు వేయాలి ● ఇవి వేగాక తాలింపు దినుసుల పొడులన్నీ వేయాలి. ఇవి ఒక నిమిషం వేగాక పప్పుల మిశ్రమం వేసి ఐదు నిమిషాలు వేయించి దించేయాలి ● ఈ పొడిని గాలిచొరబడని డబ్బాలో నిల్వచేసుకోవాలి ● ఇన్‌స్టంట్‌గా దాల్ ఫ్రై చేసుకోవాలనుకున్నప్పుడు... కాగిన నూనెలో టొమాటో పేస్టువేసి వేయించాలి ● ఇది వేగాకే పప్పుకు సరిపడా నీళ్లు సోసి మరగనివ్వాలి ● మరుగుతోన్న నీటిలో మూడు టేబుల్ స్పూన్ల ఇన్‌స్టంట్ దాల్, రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి ● ఈ పప్పు మిశ్రమాన్ని మూతపెట్టి పది నిమిషాలు ఉడికించి కొత్తిమీర చల్లి దించేస్తే ఇన్‌స్టంట్ దాల్‌ఫ్రై రెడీ. నిమ్మరసంతో సర్వ్ చేసుకోవాలి.


'జల ప్రాజెక్టులపై జనం ఎన్నెన్నో ఆశలు పెట్టుకున్నారు. వాళ్ల నమ్మకం వమ్ము కాకుండా పనిచేయాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 113

శుక్రవారం 14-7-2023

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



జ్యోతి 'స్వర్ణ' చరిత్ర

ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో తెలుగమ్మాయి జ్యోతి యర్రాజీ భారత్‌కు స్వర్ణ పతకాన్ని అందించింది. ఏపీకి చెందిన జ్యోతి 100 మీటర్ల దూరాన్ని 13.09 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచింది. 50 ఏళ్ల ఈ పోటీల చరిత్రలో 100 మీటర్ల హర్డిల్స్‌లో పసిడి పతకం గెలిచిన తొలి భారతీయ అథ్లెట్‌గా జ్యోతి గుర్తింపు పొందింది. -9లో



మోదీకి రెడ్‌కార్పెట్ స్వాగతం

రెండు రోజుల పర్యటన కోసం ఫ్రాన్స్ రాజధాని పారిస్ చేరుకున్న ప్రధాని మోదీకి రెడ్‌కార్పెట్ స్వాగతం లభించింది.

వివరాలు 6లో ▸



26 రఫేల్ జెట్ల కొనుగోలుకు ఓకే

ఫ్రాన్స్ నుంచి 26 రఫేల్ యుద్ధవిమానాలు, 3 స్కార్పిన్ జలాంతర్గాముల కొనుగోలుకు రక్షణశాఖ ఆమోదం తెలిపింది.

వివరాలు 6లో ▸



సాంబార్ ఇవ్వనందుకు జరిమానా

దోశకు సాంబార్ ఇవ్వనందుకు వినియోదారుడికి రూ. 3,500 చెల్లించాలని ఓ హోటల్‌ను వినియోగదారుల కమిషన్ ఆదేశించింది.

వివరాలు 6లో ▸



ప్రిగోజిన్ హతం!

పుతిన్‌పై తిరుగుబాటు చేసిన 'వాగ్నర్ గ్రూప్' చీఫ్ ప్రిగోజిన్‌ను రష్యా చంపి ఉండొచ్చని అమెరికా మాజీ సైనికాధికారి పేర్కొన్నారు.

వివరాలు 6లో ▸

న్యూస్‌రీల్

నేడు ఐరాసలో కిషన్‌రెడ్డి ప్రసంగం



అమెరికాలోని ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరమ్ సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రసంగించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 1:15 గంటల నుంచి జరిగే ఈ భేటీలో ఆయన పాల్గొంటారు.

- వివరాలు 7లో▶

ఆయుష్‌లో 156 వైద్య పోస్టుల భర్తీ



ఆయుష్ విభాగంలో 156 మెడికల్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించింది. ఈ మేరకు మెడికల్, హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది.

- వివరాలు 7లో▶

దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసు.. నలుగురికి పదేళ్ల జైలు



హైదరాబాద్‌లో దిల్‌సుఖ్‌నగర్ సహా దేశ వ్యాప్తంగా పేలుళ్లకు కుట్ర చేసిన కేసులో ఇండియన్ ముజాహిదీన్‌కు చెందిన నలుగురికి ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు పదేళ్ల జైలు శిక్ష విధించింది. వీరిలో డానిశ్ అన్సారీ, అఫ్తాబ్ ఆలం, ఇమ్రాన్ ఖాన్, ఒబైదుర్ రెహ్మాన్ ఉన్నారు.

- వివరాలు 6లో▶

శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ బీఎస్ రావు కన్నుమూత



తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతిగాంచిన శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత, చైర్మన్ డాక్టర్ బొప్పన సత్యనారాయణరావు (75) గుండెపోటుతో కన్నుమూశారు. గురువారం మధ్యాహ్నం తన నివాసంలో బాత్‌రూమ్‌కు వెళ్లిన ఆయన అక్కడే కుప్పకూలారు.

- వివరాలు 8లో▶





గురువారం ఢిల్లీలో ఎర్రకోటను ముంచెత్తిన యమునా నది వరద

యమున ఉగ్రరూపం.. ఢిల్లీ జలమయం

- నదిలో 208.62 మీటర్లకు చేరిన నీటిమట్టం
- ఎర్రకోట గోడల వరకూ చేరిన యమునా నది నీరు

6లో

ప్రమాదంలో ప్రజారోగ్యం!

ఆర్ఎంపీలు, పీఎంపీలకు శిక్షణ నిర్ణయంపై వైద్యుల మండిపాటు

- గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలకు ఆర్ఎంపీలు, పీఎంపీలను వాడుకోవాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం
- ఐఎంఏ, జూడాలు, హెచ్ఆర్‌డీఏ అభ్యంతరం
- ఆధునిక వైద్యంపై అవగాహనలేని వారికి శిక్షణ ఇవ్వడం ఏమిటని ప్రశ్న.. తక్షణమే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో సర్కారుకు, డాక్టర్లకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆర్ఎంపీలు, పీఎంపీలకు శిక్షణ ఇవ్వాలన్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ నిర్ణయంపై వైద్యులు మండిపడుతున్నారు. వారికి శిక్షణ ఇచ్చి గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలకు వాడుకోవాలన్న ప్రభుత్వ ప్రతిపాదనలను తప్పుబడుతున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బీఎస్ రావు, తెలంగాణ జూనియర్ డాక్టర్ల (జూడా) సంఘం అధ్యక్షుడు డాక్టర్ కౌశిక్ కుమార్ పింజరాల, హెల్త్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్ఆర్‌డీఏ) అధ్యక్షుడు డాక్టర్ కె.మహేష్‌కుమార్‌లు వైద్యారోగ్య శాఖ నిర్ణయంపై తీవ్రస్థాయిలో

మిగతా 8వ పేజీలో ▶

ప్రతిష్టాత్మక చంద్రయాన్-3 ప్రయోగం నేడే

విజయవంతమైతే చంద్రుని దక్షిణ ధ్రువం చేరిన తొలి దేశంగా భారత్

దాంతో ప్రపంచ దేశాలన్నింటి చూపూ భారత్ వైపే

చంద్రయాన్-2 వైఫల్యం నేపథ్యంలో సకల జాగ్రత్తలు తీసుకుంటున్న ఇస్రో

మధ్యాహ్నం 2.35 గంటలకు ప్రయోగం

సిద్ధంగా ఎల్‌వీఎం3 బాహుబలి రాకెట్

గురువారమే మొదలైన కౌంట్‌డౌన్



6లో

ఆవలి దిక్కున... జాబిలి చిక్కేనా!

హీలియం-3 కోసం చంద్రుడిపైకి..



- ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అన్వేషణలో కీలకం కానున్న చంద్రయాన్-3
- అమెరికా, చైనా, రష్యాలతో కలసి భారత్ పరిశోధన
- మానవజాతి ముందడుగుకు దారిచూపనున్న జాబిల్లి
- వెల్లడించిన ఖగోళ, భూవిజ్ఞాన శాస్త్ర నిపుణులు

10లో

ఆ జిల్లాలు పచ్చబడటం మీకు ఇష్టం లేదు

కేంద్రానికి మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై వివక్షాపూరిత వైఖరి

అనుమతుల పేరిట 'పాలమూరు–రంగారెడ్డి'కి ఆటంకాలు

ఈ ప్రాజెక్టు పూర్తయితే కోట్లాది మంది ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు

బీజేపీ ప్రభుత్వ వైఖరిని తెలంగాణ ప్రజల తరపున వ్యతిరేకిస్తున్నాం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి వివక్షా పూరితంగా ఉందని మంత్రి కె.తారక రామారావు విమర్శించారు. నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలను సస్య శ్యామలం చేసేందుకు పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అయితే ఈ జిల్లాలు పచ్చబడడం కేంద్రానికి ఇష్టం లేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కల్పిస్తున్నా.. సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా ముందుకు సాగుతున్నప్పటికీ.. ఇంకా అదే ధోరణితో వ్యవహరించడాన్ని తెలంగాణ ప్రజల తరపున వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేంద్రానికి రాసిన బహిరంగ లేఖను గురువారం మీడియాకు విడుదల చేశారు. తెలంగాణపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షాపూరిత వైఖరిపై తీవ్ర నిరాశతో ఈ లేఖ రాసినట్లు తెలిపారు.

తెలంగాణ వ్యతిరేక వైఖరికి నిదర్శనం

'తెలంగాణలోని కరువు పీడిత ప్రాంతాలైన నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్, నారాయణపేట, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు



పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ఆశాకిరణం. 12.03 లక్షల ఎకరాలకు పైగా భూమికి సాగునీటిని, ప్రజలకు తాగునీటికి భరోసా అందిస్తూ, పరిశ్రమల నీటి అవసరాలను తీర్చే ఈ బహుళార్థక ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం అడ్డంకులు సృష్టించడం శోచనీయం. ఈ ప్రాజెక్టు పూర్తయితే దాని పరిధిలోని కోట్లాది ప్రజల జీవితాల్లో కచ్చితంగా గుణాత్మక మార్పు వస్తుంది. తెలంగాణ రాకముందు మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలు కరువు కాటకాలతో తల్లడిల్లేవి. తాగునీరు లేక నల్లగొండ ఫ్లోరైడ్ సమస్యను ఎదుర్కొంటే, సాగునీటి సౌకర్యం లేక మహబూబ్‌నగర్ జిల్లా వలసల పాలయింది. అయితే మిషన్ భగీరథతో నల్లగొండలో ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టాం. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల కోసం పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును చేపట్టాం. కానీ కేంద్రం

మిగతా 8వ పేజీలో ▶



గురువారం రోజంతా సుదీర్ఘంగా కేసుల విచారణలో మునిగి తేలిన అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, సహచర న్యాయమూర్తులు సుప్రీంకోర్టు ఆవరణలోని కెఫెటేరియాలో ఇలా వేడి వేడి కాఫీ తాగుతూ సేదదీరారు.



సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిపై వెళ్తున్న సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన వీడ్కోలు సభలో హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ దంపతులను సన్మానిస్తున్న జస్టిస్ నవీన్‌రావు దంపతులు

8లో

ప్రపంచాన్ని గెలిచేలా..

పాఠాలను మారుద్దాం



- ఏఐ విప్లవంలో మన విద్యార్థులను క్రియేటర్లుగా చేద్దాం.. వీసీల సమావేశంలో తన విజన్‌ను ఆవిష్కరించిన ఏపీ సీఎం జగన్
- విద్యా వ్యవస్థలో ఏఐ, ఏఆర్, వీఆర్ సాంకేతికతతో బోధన
- తొలిసారిగా టీచింగ్, లెర్నింగ్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీస్‌తో అనుసంధానం
- 4వ పారిశ్రామిక విప్లవంలో ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తయారు చేయడమే లక్ష్యం
- అనుసరించే వారిగా కాకుండా టెక్నాలజీ సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ధ్యేయమని వెల్లడి

7లో

ఇదండీ సంగతి



మన సారే! వరద ప్రాంతాల సందర్శనకు వెళ్తున్నారు!!

'బషీర్‌బాగ్' సూత్రధారి కేసీఆర్

నాటి కాల్పులపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

- నాడు ఆయన టీడీపీ హెచ్ఆర్‌డీ చైర్మన్‌గా ఉచిత విద్యుత్ కుదరదని తేల్చారు
- నా కామెంట్లను ఎడిట్ చేసి కేటీఆర్ ట్రోల్ చేయించారు
- 24 గంటల కరెంటుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది.. సెప్టెంబర్ 27న కాంగ్రెస్ మేనిఫెస్టో
- 80 మంది ఎమ్మెల్యేలు గెలవరని కేసీఆర్ సర్వేలో తేలింది
- దమ్ముంటే సిట్టింగ్‌లకు సీట్లివ్వాలని సవాల్



80 మంది ఎమ్మెల్యేలు ఓడిపోతారు

వ్యవసాయ మోటార్లకు రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు బిగించబోతోందని, ఈ మేరకు కేంద్రంతో ఒప్పందం చేసుకుందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో 80 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఓడిపోతారని కేసీఆర్ సర్వేలో తేలిందన్నారు. ఆయన గజ్వేల్‌లో గెలుస్తారన్న గ్యారంటీ కూడా లేదని పేర్కొన్నారు. 24 గంటల విద్యుత్‌పై గతంలో సీబీఐ విచారణ కోరిన కిషన్‌రెడ్డి, లక్ష్మణ్ ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.

సాక్షి, హైదరాబాద్: విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా ఉద్యమించిన ప్రజలపై కాల్పులు జరిపించింది అప్పట్లో టీడీపీలో కీలకంగా ఉన్న కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమంలో రైతులపై కాల్పులకు సూత్రధారి కేసీఆర్ అని ధ్వజమెత్తారు. ఉచిత విద్యుత్ ఇస్తే కరెంటు తీగలపై బట్టలు ఆరబెట్టుకోవాల్సి ఉంటుందని నాడు చంద్రబాబు అనడానికి కారణం కేసీఆరే అన్నారు. పార్టీలో మానవ వనరుల విభాగం (హెచ్ఆర్‌డీ) చైర్మన్‌గా ఉండి ఉచిత విద్యుత్ ఇవ్వడం కుదరదని చంద్రబాబుతో చెప్పించారని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి గురువారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఉచిత విద్యుత్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉందనే విషయాన్ని వరంగల్ రైతు డిక్లరేషన్‌లోనే స్పష్టం చేశామన్నారు. ఉచిత విద్యుత్ పేరుతో కేసీఆర్ చేస్తున్న అక్రమాలను అమెరికాలో 'తానా' సభల్లో వివరించే ప్రయత్నం చేశానని చెప్పారు. తన మాటలను ఎడిట్ చేసి తమకు అనుకూలంగా మలచుకొని మంత్రి కేటీఆర్ ట్రోల్ చేయించారని మండిపడ్డారు. ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్‌దేనని, 2004కు ముందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసి, అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్ అమలు చేశారని గుర్తుచేశారు. రైతులకు ఉచిత విద్యుత్‌తోపాటు

మిగతా 2వ పేజీలో ▶

30న సోలాపూర్‌లో సభ

- 2 లక్షల మందిని సమీకరించాలని బీఆర్ఎస్ నిర్ణయం
- సభ నిర్వహణ ఏర్పాట్లు మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలోని బృందానికి అప్పగింత
- ముగ్గురు ఎమ్మెల్యేలతోపాటు ఓ మాజీ ఎంపీ, ఇతర నేతల చేరికకు రంగం సిద్ధం!



సాక్షి, హైదరాబాద్

మహారాష్ట్రలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యకలాపాలను వేగవంతం చేసిన ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నెలాఖరులోగా సోలాపూర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నెల 30న బహిరంగ సభ నిర్వహించేందుకు సభాస్థలిని ఎంపిక చేయాల్సిందిగా స్థానిక బీఆర్ఎస్ నేతలను ఆదేశించారు. సభ నిర్వహణ ఏర్పాట్లపై మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ తాజాగా చర్చించినట్లు తెలిసింది. పార్టీ బలప్రదర్శనకు అద్దం పట్టేలా కనీసం 2 లక్షల మందిని ఈ సభకు సమీకరించాలని లక్ష్యం నిర్దేశించారు. సభ నిర్వహణ ఏర్పాట్ల బాధ్యతను మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలోని బృందానికి అప్పగించాలని నిర్ణయించారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పార్టీ నేత ఎస్.వేణుగోపాలాచారి

మిగతా 2వ పేజీలో ▶

క్లుప్తంగా...

24 గంటల కరెంట్ ఇస్తే.. పదవికి రాజీనామా చేస్తా

11 గంటలకు మించి కరెంట్ రావడం లేదు: ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఎల్‌సీ రికార్డును చూపిస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

సాక్షి, యాదాద్రి: ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చినట్లు నిరూపిస్తే తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్ విసిరారు. గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా బండసోమారం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లోని ఎల్‌సీ (లైన్ క్లియర్) రిజిస్టర్‌ను తనిఖీ చేసి, విద్యుత్ ఉద్యోగి బాల్‌నర్సింహను కరెంట్ సరఫరాపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు 10, 11 గంటలకు మించి కరెంట్ ఇవ్వడం లేదని సబ్‌స్టేషన్ రికార్డులు పరిశీలిస్తే తెలుస్తోందన్నారు. ఇందులో కూడా మధ్య మధ్యన కోత ఉందన్నారు. మంత్రి కేటీఆర్ బండసోమారం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరాను పరిశీలిస్తే ఉచిత కరెంట్ బండారం బయటపడుతుందన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడారో తెలుసుకోకుండా బీఆర్‌ఎస్ పార్టీ ఆందోళనలు చేస్తోందని కోమటిరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక బీఆర్‌ఎస్ నాటకాలాడుతోందన్నారు. పనిలేక బీఆర్‌ఎస్ వాళ్లు ధర్నాలు చేస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. వయసు అయిపోయిన రిటైర్డ్ అధికారులను విద్యుత్ సంస్థల్లో కూర్చోబెట్టి వ్యవస్థను భ్రష్టుపట్టించారన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి రిజ్వీ ఉన్నప్పుడు విద్యుత్ సంస్థలు సరిగా పనిచేశాయన్నారు. దేశంలో, రాష్ట్రంలో రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తుచేశారు.

మహానేత పాలన ఒక సువర్ణాధ్యాయం

ట్విట్టర్‌లో వైఎస్ షర్మిల



సాక్షి, హైదరాబాద్: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన రైతాంగం చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయమని వైఎస్సార్ తెలంగాణపార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల అన్నారు. ఈ దేశంలో రైతును రారాజు చేసింది మహానేత వైఎస్సార్ ఒక్కడేనన్నారు. 'పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపిస్తదన్నట్లుంది కేటీఆర్ తీరు'అని గురువారం ఆమె ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. రైతును రాజు చేసినం అని ప్రగల్భాలు పలికే కేటీఆర్ రైతు ఎట్లా రాజయ్యిండో సమాధానం చెప్పాలన్నారు. రైతు రాజైతే పదేళ్లలో 9 వేల మంది అన్నదాతలు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారని ప్రశ్నించారు. వ్యవసాయం ఆగమైందనడానికి ఇదే నిదర్శనమన్నారు. 24 గంటల విద్యుత్ అని చెప్పి పట్టుమని 8 గంటలు ఇవ్వని కేసీఆర్ పాలన ను రారాజు పాలన అంటారా అని ప్రశ్నించారు.

రైతును రాజు చేసేది కాంగ్రెస్సే



సాక్షి, హైదరాబాద్: ఎప్పటికైనా రైతును రాజు చేసేది కాంగ్రెస్సేనని ఆ పార్టీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్‌గౌడ్ అన్నారు. ఆయన గురువారం గాంధీభవన్‌లో అధికార ప్రతినిధులు రియాజ్, భవానీరెడ్డి, జ్ఞాన సుందర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బీఆర్‌ఎస్ ఆందోళన చూసి తెలంగాణ సమాజం సిగ్గుపడుతోందన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కవితకు లేదని స్పష్టం చేశారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను బీఆర్‌ఎస్ మోసం చేసిందన్నారు.

శంకర్‌నాయక్‌కు టికెట్ ఇవ్వొద్దు

కేసముద్రంలో సమావేశమైన ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం

కేసముద్రం: ఉద్యమకారులను ఏనాడూ గుర్తించని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌కు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ టికెట్ ఇవ్వొద్దని ఆ పార్టీ నేతలు పలువురు డిమాండ్ చేశారు. గురువారం కేసముద్రం గ్రామంలో మాజీ సర్పంచ్ సట్ల నర్సయ్య, కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్‌తో పాటు పలువురు శంకర్ నాయక్ వ్యతిరేకవర్గం నేతలు, ఉద్యమకారులు సమావేశమయ్యారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసి కేసుల పాలయ్యామని, రెండుసార్లు మహబూబాబాద్ ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్‌ను గెలిపించినప్పటికీ ఉద్యమకారులను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు జరిగిన అన్యాయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు మండలం నుంచి పెద్దసంఖ్యలో హైదరాబాద్‌కు బయలుదేరాలన్నారు. నియోజకవర్గంలో దళితబంధు కావాలంటే రూ.2 లక్షలు, బీసీల రూ.లక్ష రుణం కావాలంటే రూ.20 వేలు ఇవ్వాలని, గృహలక్ష్మి పథకం కావాలంటే చెంచాగిరీ చేయాలని ఆరోపించారు. ఇక్కడికి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ వచ్చినా, వారిని కలవకుండా ఆంక్షలు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఇది కేవలం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పార్టీ కాదన్నారు.

ఆగస్టు ఫస్ట్.. తొమ్మిది మందికీ బర్త్‌డే ఫెస్ట్



ఎవరైనా ఇద్దరికి ఒకేరోజున బర్త్‌డే వస్తే.. భలే కదా అనిపిస్తుంది. అదే ముగ్గురు, నలుగురి పుట్టినరోజు ఒకే రోజున ఉంటే ఆశ్చర్యం అనిపిస్తుంది. మరి ఒకే కుటుంబంలో అందరి బర్త్‌డే ఒకే రోజున అయితే.. అదీ ఒకరిద్దరు కాదు ఏకంగా తొమ్మిది మంది పుట్టినది ఒకే తేదీన అయితే.. గిన్నిస్ వరల్డ్ రికార్డు సొంతం అవుతుంది. మరి అలాంటి ఓ 'రికార్డు' ఫ్యామిలీ గురించి తెలుసా?

పుట్టినరోజు పెళ్లి చేసుకుని..

పాకిస్తాన్‌లోని లర్కానా ప్రాంతానికి చెందిన మంగి అమీర్ అలీ, ఆయన భార్య ఖుదీజా.. ఇద్దరి పుట్టినరోజు ఆగస్టు ఒకటో తేదీనే. దీంతో వారు 1991లో ఆగస్టు ఒకటో తేదీనే పెళ్లి చేసుకున్నారు. సరిగ్గా ఏడాదికి ఆగస్టు ఒకటినే వారికి పాప పుట్టింది. తమ పుట్టినరోజునే పాప పుట్టడంపై అమీర్, ఖుదీజా ఆశ్చర్యపోయినా.. సంబురంగా ఆమెకు సింధు అని పేరుపెట్టుకున్నారు. కొన్నేళ్లకు సాసూ, సప్నా అనే కవల అమ్మాయిలు.. తర్వాత విడివిడిగా అమీర్, అంబర్ అనే ఇద్దరు అబ్బాయిలు.. ఆ తర్వాత అమర్, అహ్మర్ అనే కవల అబ్బాయిలు పుట్టారు. వీరంతా పుట్టినది ఆగస్టు ఒకటో తేదీనే కావడం విశేషం. అంతేకాదు.. ఏదో సిజేరియన్ ఆపరేషన్లతో ఇలా ఒకేరోజు పుట్టారనడానికీ లేదు. అంతా సహజ ప్రసవాలేనట. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు ఈ కుటుంబం సర్టిఫికెట్లు, ప్రభుత్వ రికార్డులు అన్నీ పరిశీలించేసి.. వీరిని గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కించేశారు. ''ఇలా ఒకే తేదీన అందరూ జన్మించడం మాకు భగవంతుడు ఇచ్చిన బహుమతి. ఏటా అందరం కలసి ఒకే కేక్ కట్ చేస్తాం. ఒకరికొకరు అందరం శుభాకాంక్షలు చెప్పుకొంటాం..'' అని అమీర్ పేర్కొన్నాడు.

రెండు కవల జంటల రికార్డు కూడా..

అమీర్ కుటుంబంలో సాసూ–సప్నా కవలలు, అమర్–అహ్మర్ కవలలు అంతా ఒకే తేదీన జన్మించారు. ఇలా ఒకే తల్లికి ఒకే తేదీన రెండుసార్లు కవలలు పుట్టడం కూడా విశేషమే. ఇంతకుముందు ప్రపంచవ్యాప్తంగా నాలుగుసార్లు మాత్రమే ఇలాంటి జననాలు నమోదవడం గమనార్హం.

ఇంతకుముందు అమెరికాలో..

ఒకే కుటుంబానికి చెందిన ఎక్కువ మంది బర్త్‌డే ఒకే రోజు ఉన్న రికార్డు ఇంతకుముందు అమెరికాకు చెందిన కమ్మిన్స్ కుటుంబం పేరిట నమోదైఉంది. 1952–66 మధ్య అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు కలిపి ఐదుగురు ఫిబ్రవరి 20వ తేదీనే పుట్టారు. ఇప్పటివరకు కూడా అదే రికార్డుగా నిలవగా.. అమీర్ అలీ కుటుంబం దాన్ని బద్దలు కొట్టింది.

– సాక్షి, సెంట్రల్ డెస్క్

కేంద్ర పాలకులకు దార్శనికత లేకనే వెనుకబాటు

సీఎం కేసీఆర్ ధ్వజం
- ప్రగతిభవన్‌లో బీఆర్‌ఎస్‌లో చేరిన మహారాష్ట్ర నేతలు



సాక్షి, హైదరాబాద్: కేంద్రంలో ఉన్న పాలకులకు దార్శనికత లేకపోవడంతో సహజ వనరులు, మానవ వనరులను సరైన రీతిలో వినియోగించుకోలేక పోతున్నారని బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ ఉద్ఘాటించారు. సంపదను సృష్టించి, ప్రజలకు పంచుతూ దేశాన్ని గుణాత్మక అభివృద్ధి దిశగా నడిపేందుకు పాలకులు విభిన్న ఆలోచనలతో ముందుకు సాగాలని చెప్పారు. కులమతాలను పక్కన పెట్టి ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేసే నాయకత్వాన్ని ఎన్నుకునేలా ప్రజల్లో చైతన్యం కోసం బీఆర్‌ఎస్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్రకు చెందిన వివిధ రంగాల ప్రముఖులు, నాయకులు గురువారం ప్రగతిభవన్‌లో కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో పుణే జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే ఎల్‌టీ సావంత్, దక్షిణ ముంబై ఎన్సీపీ అధ్యక్షుడు మానవ్ వెంకటేశ్, సీబీఐ రిటైర్డ్ అధికారి లక్ష్మణ రాజ్ సనప్, జెడ్పీ సభ్యుడు భగవాన్ సనప్, మహారాష్ట్ర ఎంబీటీ అధ్యక్షుడు అజర్ అహ్మద్ తదితరులున్నారు. ఇటీవలి పండరీపూర్, సోలాపూర్‌లో పర్యటన తర్వాత మహారాష్ట్రలో బీఆర్‌ఎస్ ఎదుగుదల వేగవంతమైందని, దీంతో అక్కడి పార్టీలకు భయం పట్టుకుందని ఆయా నేతలు చెప్పారు. చేరికల కార్యక్రమంలో మంత్రి మహమూద్ అలీ, ఎంపీ బీబీ పాటిల్ తదితరులున్నారు.

30న సోలాపూర్‌లో బీఆర్‌ఎస్ సభ

▶ మొదటి పేజీ తరువాయి

తదితరులకు సమన్వయ బాధ్యతలు అప్పగించారు. ఈనెల 20 తర్వాత మంత్రి హరీశ్‌రావు సోలాపూర్‌లో సభాస్థలిని పరిశీలించి స్థానిక బీఆర్‌ఎస్ నేతలతో సభ ఏర్పాట్లపై చర్చిస్తారు. వా రంపాటు పార్టీ నేతలతో కలసి సోలాపూర్‌లోనే మకాం వేసి జన సమీకరణ తదితరాలను పర్యవేక్షిస్తారు.

సోలాపూర్‌పై పట్టు సాధించేందుకు: మహారాష్ట్రలోని మరాఠ్వాడ, విదర్భ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించిన కేసీఆర్... నాందేడ్, ఔరంగాబాద్, నాగపూర్‌లలో సభలు, సమావేశాలు నిర్వహించారు. అలాగే గత నెలలో సోలాపూర్‌లో రెండ్రోజులు పర్యటించారు. 30న నిర్వహించే భారీ సభ ద్వారా సోలాపూర్‌తోపాటు కొల్లాపూర్, సాంగ్లి, ఉస్మానాబాద్, బీడ్ తదితర ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేయాలని భావిస్తున్నారు.

బీఆర్‌ఎస్‌లోకి ముగ్గురు ఎన్సీపీ ఎమ్మెల్యేలు?

సోలాపూర్‌లో జరిగే బహిరంగ సభా వేదికగా ఎన్సీపీకి చెందిన ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలతోపాటు ఓ మాజీ ఎంపీ, వివిధ పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివసేన, ఎన్సీపీలో చీలిక, కాంగ్రెస్‌లో నిస్తేజం వంటి పరిణామాలు వివిధ పార్టీల నేతలు బీఆర్‌ఎస్ వైపు మొగ్గుచూపేందుకు దోహదం చేస్తున్నట్లు బీఆర్‌ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే బీఆర్‌ఎస్‌లో చేరే ముగ్గురు ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు పూర్తయ్యాయని, వారి చేరికలకు సంబంధించి కేసీఆర్ వివరాలు వెల్లడిస్తారని మహారాష్ట్ర బీఆర్‌ఎస్ నేతలు అంటున్నారు. 2024లో జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 288 అసెంబ్లీ స్థానాలతోపాటు స్థానిక సంస్థల్లోనూ పోటీ చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ పార్టీల్లో కీలక పదవుల్లో నేతలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొద్ది ఓట్ల తేడాతో ఓడిన వివిధ పార్టీల నేతలు ఇప్పటికే బీఆర్‌ఎస్‌లో చేరగా వారిలో పలువురు మాజీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఇటీవల బీఆర్‌ఎస్‌లో చేరిన సోలాపూర్‌కు చెందిన బీజేపీ కార్పొరేటర్లు నగేశ్ వల్యాల్, జుగన్‌భాయ్ అంబేవాలే, సంతోష్ బోంస్లే 30న జరిగే బహిరంగ సభలో కీలకపాత్ర పోషించనున్నారు.

రైతులకు రేవంత్ క్షమాపణ చెప్పాలి

దాసోజు శ్రవణ్ డిమాండ్



సాక్షి, హైదరాబాద్: వ్యవసాయరంగానికి మూడు గంటలు ఉచిత విద్యుత్ చాలు అంటూ రైతులను అవమానపరిచిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. తన వ్యాఖ్యలు బీఆర్‌ఎస్ వక్రీకరించిందంటూ సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు కష్టాలతో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు, వారి మరణాలపై రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలవుతోందా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను దేవుడిలా భావిస్తుండగా, రేవంత్ రెడ్డి మాత్రం సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు రేవంత్‌రెడ్డి శనిలా పట్టుకున్నారని దాసోజు శ్రవణ్ దుయ్యబట్టారు.

కొత్త పీఆర్‌సీ కమిటీ ఏర్పాటు చేయాలి

టీఎస్‌పీటీఏ డిమాండ్

సాక్షి, హైదరాబాద్: పదకొండో వేతన సంఘం గడువు ముగిసినా, కొత్త పీఆర్‌సీ ఏర్పాటుపై ప్రభుత్వంలో కదలిక లేపోవడం దారుణమని తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం (టీఎస్‌పీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షౌకత్ అలీ విమర్శించారు. గురువారం సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అలీ మీడియాతో మాట్లాడుతూ.. తక్షణమే 12వ పీఆర్‌సీ కమిటీ ఏర్పాటు చేయాలని, బదిలీలకు న్యాయ పరమైన చిక్కులు ఉన్నందున పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ద్వారా ఎంపికైన టీచర్లకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల రాజయ్య, అసోసియేట్ అధ్యక్షుడు ఎం.మంగ, పి.సుధారాణి, కత్తి నెహ్రూ, సురేశ్ కుమార్, రోహిత్ నాయక్, సయీద్ షాకిర్, బి.జయ తదితరులు పాల్గొన్నారు.

కమలం ఉద్యమపథం

పేదల సమస్యలపైనే ప్రధానంగా
- డబుల్ బెడ్‌రూం ఇళ్ల హామీ నెరవేరకపోవడంపై బీజేపీ నిరసన కార్యక్రమాలు
- ధరణితో సహా రైతాంగం, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన
- 20న రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి బాటసింగారం సందర్శన...
- ఒక్కో అసెంబ్లీ స్థానంలో 30 వేల మందిని కలిసేలా వ్యూహరచన

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని వివిధ వర్గాల ప్రజలు, మరీ ముఖ్యంగా పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీజేపీ ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం మందకొడిగా సాగుతున్న తీరు, పేదలకు 7 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామన్న హామీకి గానూ కొన్ని మాత్రమే పూర్తికావడాన్ని ప్రధాన సమస్యల్లో ఒకటిగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. పార్టీ పరంగా చేపట్టబోయే ఆందోళనల్లో ఆయా వర్గాలకు చెందిన బాధిత ప్రజలను కూడా భాగస్వాములను చేయనున్నట్టు పార్టీవర్గాల సమాచారం. ఇందులో భాగంగా... అమెరికా నుంచి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తిరిగి రాగానే ఈ నెల 20న నగరానికి సమీపంగా ఉన్న బాటసింగారంలో డబుల్ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తారు.

24న జిల్లా కేంద్రాల్లో నిరసన,

రాష్ట్రవ్యాప్తంగా పార్టీపరంగా డబుల్ ఇళ్లనిర్మాణంపై కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ ఇళ్ల నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ 24న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు, 25న ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ధరణితో సహా రైతాంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఆందోళనలు, నిరుద్యోగ భృతి హామీని నిలబెట్టుకోకపోవడంపై బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ నిర్ణయించింది.

21న కిషన్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ...

ప్రస్తుతం ఆషాఢమాసం కావడం, విదేశీ పర్యటనల్లో ఉండటంతో ఈ నెల 21న రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ చేపట్టబోయే కార్యాచరణ, వ్యూహాలపై ఈ నెల 22న జరగనున్న కోర్ కమిటీ భేటీలో చర్చించనున్నట్టు సమాచారం. ఈ నెల 15 నుంచి 31 వరకు రాష్ట్రంలోని ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో వివిధ వర్గాల ప్రజలు, మేధావులను (30 వేల మందిని) కలుసుకుని పార్టీకి మద్దతు కూడగట్టాలని నిర్ణయించారు. రాష్ట్రపార్టీ నాయకులు, కార్యకర్తలు ఇందులో భాగస్వాములై తొమ్మిదేళ్లలో కేంద్రంలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించడంతో పాటు రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని 19 ఎస్సీ, 12 ఎస్టీ శాసనసభా స్థానాల్లో చేపట్టే ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఒక్కో అసెంబ్లీ సీటు పరిధిలో బహిరంగ సభలు నిర్వహిస్తారు. ఆ తర్వాత జనరల్ సీట్ల పరిధిలో సభలు జరుపుతారు. వచ్చే నెల 15 లోగా ఈ సభలను పూర్తిచేయాలని నిర్ణయించారు.



119 నియోజకవర్గాల్లో ఇతర రాష్ట్రాల బీజేపీ ఎమ్మెల్యేల బస

ఆగస్టు 16 నుంచి వారం రోజుల పాటు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇతర రాష్ట్రాలకు చెందిన 119 బీజేపీ ఎమ్మెల్యేలు (ఒక్కో నియోజకవర్గానికి ఒకరు చొప్పున) వారం రోజులపాటు బస చేస్తారు. అన్ని నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిస్థితుల పరిశీలన, పార్టీ బలం, బలహీనతలు తదితర అంశాలను పరిశీలించి జాతీయ నాయకత్వానికి వారు నివేదికలు ఇవ్వనున్నట్టు పార్టీవర్గాల సమాచారం.

విద్యా సంస్కరణల్లో ఏపీ నెంబర్-1

- పరీక్షల నుంచి టీచర్ల బదిలీ వరకు అన్నీ సమర్థంగా నిర్వహించాం
- తెలంగాణలో ఎన్ని తప్పులు జరిగాయో తెలిసిందే : బొత్స



అమరావతి: మన రాష్ట్రంలో విద్యా సంస్కరణలు దేశంలోనే అత్యుత్తమంగా నిలిచాయని.. పరీక్షల నిర్వహణ నుంచి ఉపాధ్యాయుల బదిలీల వరకు అన్నీ పారదర్శకంగా సమర్థంగా నిర్వహించామని బొత్స చెప్పారు. ఆర్జేయూకేటీలో సీట్లు సాధించిన అభ్యర్థుల జాబితాను గురువారం విడుదల చేసిన అనంతరం ఏపీఈఏపీసెట్ కౌన్సెలింగ్ నిర్వహణపై విలేకరులు ప్రశ్నకు మంత్రి పైవిధంగా స్పందించారు. తెలంగాణలో పరీక్షల నిర్వహణ ఎంత గందరగోళంగా మారిందో, ఎన్ని తప్పులు జరిగాయో తెలిసిందేనని, కనీసం టీచర్ల బదిలీలు కూడా సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారన్నారు. మనం ప్రతి అంశాన్ని పారదర్శకతతో నిర్వహిస్తున్నా ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేయడం తగదన్నారు. ఒక రాష్ట్ర విధానాలను మరో రాష్ట్రంతో ముడిపెట్టొదని మంత్రి చెప్పారు.

నన్ను రమ్మంటారా?.. మీరొస్తారా?

- మా విద్యార్థులతో పోటీ పరీక్షలు పెడితే అన్నీ బయటపడతాయ్
- ఏపీ మంత్రి బొత్సపై ధ్వజమెత్తిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ విద్యా వ్యవస్థ, విద్యార్థులను ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ అకారణంగా అవమానించారని పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ధ్వజమెత్తారు. తెలంగాణలో చూసి పరీక్షలు రాస్తున్నారని చేసిన బొత్స వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సచివాలయం మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, ఇతర అంశాలపై చర్చకు నన్ను రమ్మంటారా?.. మీరొస్తారా..? అని సవాల్ విసిరారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి.. పోనీ హైదరాబాద్... ఎక్కడైనా సరే చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. మీ విద్యార్థులు మా విద్యార్థులతో పోటీ పడితే అసలు విషయం బయటపడుతుందన్నారు. ఏపీ నుంచి చదువుకోవడానికి తెలంగాణకు వస్తున్నారే తప్ప.. తెలంగాణ వాళ్లు ఏపీకి పోవడం లేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అందరినీ సమానంగా చూసి ఉంటే రెండు రాష్ట్రాలు కలిసిమెలిసి ఉండేవని, మీలాంటి వ్యక్తుల వ్యాఖ్యలతోనే తెలంగాణ విడిపోయిందని ఆరోపించారు. తిరుమల శ్రీవారి దర్శనం కావాలంటే రకరకాల ఇబ్బందులని, అదే మా దగ్గర యాదాద్రి, వేములవాడ, రామప్ప, భద్రకాళి ఎక్కడైనా సరే అందరినీ ఒకే రకంగా చూస్తామన్నారు. తమ పార్టీ బీఆర్‌ఎస్‌కు ఏపీ నుంచి కూడా బాగా ఆదరణ ఉందని శ్రీనివాస్‌గౌడ్ వ్యాఖ్యానించారు.

తెలంగాణను ఆంధ్రాలో కలిపే కుట్ర

ఏపీ మంత్రి బొత్స వ్యాఖ్యలపై గంగుల ధ్వజం



సాక్షి ప్రతినిధి, కరీంనగర్: తెలంగాణను ఆంధ్రాలో కలపాలన్న కుట్రతోనే ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ విషం చిమ్ముతున్నారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ విద్యావ్యవస్థ, టీఎస్‌పీఎస్సీనుద్దేశించి బొత్స చేసిన వ్యాఖ్యలపై కమలాకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడకుండా అడ్డుకున్న ఆంధ్రనేతలు ఇప్పుడు మళ్లీ తెలంగాణపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు. తెలంగాణ విద్యావ్యవస్థ దేశంలోనే నంబర్ 1గా ఉందన్నారు. రాష్ట్రంలో 1,009 గురుకులాలలో 6,50,000 మంది విద్యను అభ్యసిస్తుండగా, ఏపీలో 308 గురుకులాల్లో కేవలం 83 వేల మంది మాత్రమే చదువుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అభివృద్ధిలో అన్ని రంగాల్లో దూసుకుపోతోందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు, వస్తున్న అవార్డులే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రగతిని చూసి ఓర్వలేక తిరిగి తెలంగాణను ఏపీలో కలిపే కుట్రతోనే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి బొత్స చెప్పినట్లుగా టీఎస్‌పీఎస్సీలో చూచిరాతలు లేవని, అక్రమాలను తామే గుర్తించి విచారణ ప్రారంభించామని గుర్తుచేశారు. ఏపీలో లంచాలకు బదిలీలు చేస్తూ, పోస్టులను ఎమ్మెల్యేలు, మంత్రులే అమ్ముకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఏపీపీఎస్సీ అధికారి ఉద్యోగాలు అమ్ముకుంటూ పోలీసులకు చిక్కినమాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రంతో తాము స్నేహాన్ని కోరుకుంటామని, కానీ కయ్యానికి కాలుదువ్వితే అదే స్థాయిలో తిప్పి కొడతామని స్పష్టం చేశారు.

మాతో మీకు పోలికా?

- తెలంగాణలో వెయ్యికి పైగా గురుకులాలు.. ఏపీలో ఎన్ని..?
- ఏపీ మంత్రి బొత్స వ్యాఖ్యలపై సబిత కౌంటర్



కందుకూరు: తెలంగాణ విద్యా వ్యవస్థను కించపర్చేలా ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూరులో ఆమె మీడియాతో మాట్లాడారు. అసలు తెలంగాణతో మీకు పోలిక ఏమిటని ప్రశ్నించారు. ఏపీలో ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో లక్ష మంది విద్యార్థులు తగ్గితే, తెలంగాణలో 2.50 లక్షల మంది కొత్తగా చేరారని గుర్తు చేశారు. తెలంగాణలో వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటు చేస్తే, ఏపీలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నవే తప్ప కొత్తగా ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో తప్పులు దొర్లాయని, నిరుద్యోగులు, యువతకు న్యాయం చేసేలా ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిందన్నారు. 2022లో మీ రాష్ట్రంలో టెన్త్ పేపర్లు లీక్ కాలేదా అని సబిత ప్రశ్నించారు. తెలంగాణ సమాజాన్ని కించపర్చేలా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.

'బషీర్‌బాగ్' సూత్రధారి కేసీఆర్

▶ మొదటి పేజీ తరువాయి

ఇన్‌పుట్ సబ్సిడీ, రుణ మాఫీ ఇచ్చింది కాంగ్రెస్సేనని అన్నారు. మీడియా సమావేశంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

వినియోగం ప్రాతిపదికన విద్యుత్ పంపకాలు


రాష్ట్ర విభజన సందర్భంగా జనాభా ప్రాతిపదికన కాకుండా వినియోగం ప్రాతిపదికన విద్యుత్ పంపకాలు జరపాలని సోనియాను జైపాల్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ఒప్పించారని రేవంత్ చెప్పారు. అలా తెలంగాణకు 53 శాతం.. ఏపీకి 47% విద్యుత్ ఇచ్చారన్నారు. దమ్మంటే కేటీఆర్ తనతో కలిసి దుక్కి దున్నాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఎక్కడా 24 గంటల విద్యుత్ సరఫరా కావడం లేదని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి విసిరిన సవాల్‌ను విద్యుత్ శాఖ మంత్రి స్వీకరించలేదన్నారు.

ఉచిత విద్యుత్ పేరుతో కేసీఆర్ అక్రమాలు

సీఎం కేసీఆర్ 24 గంటల విద్యుత్ పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారని రేవంత్ ఆరోపించారు. అవసరానికి సరిపడా విద్యుత్ కొనడం లేదని విమర్శించారు. కేంద్రం సూచనలను పెడచెవిన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం 4వేల మెగావాట్ల కోసం రూ.40వేల కోట్ల అప్పు చేసిందన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలపై చర్చకు సిద్ధమన్నారు. రాష్ట్రంలో సంవత్సరానికి 20వేల మిలియన్ యూనిట్లను ఉచితంగా ఇస్తూ ప్రభుత్వం రూ.16 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు కేసీఆర్ చెబుతున్నారని, అయితే, ఇందులో రూ.8వేల కోట్లు కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందని ఆరోపించారు. రైతులకు 24 గంటల ఉచిత ఇచ్చే అంశంపై సెప్టెంబర్ 17న తమ మేనిఫెస్టోలో ప్రకటిస్తామన్నారు.

రూ. లక్ష కోట్ల అవినీతిలో కేసీఆర్ సర్కార్

- అవినీతి సొమ్ముతో బీఆర్‌ఎస్ అరాచకాలు: ధర్మపురి అర్వింద్
- కేంద్రం రూ.5,500 కోట్లు ఇస్తే అవి ఏమయ్యాయో తెలియదు




సాక్షి, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి వ్యయ/సహాయ పథకం (స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్) కింద రాష్ట్రానికి ఇచ్చిన రూ.5,500 కోట్ల నిధులు ఏమయ్యాయో కేసీఆర్ సమాధానం చెప్పాలని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ డిమాండ్ చేశారు. 50 ఏళ్లకు క్యాపిటల్ పెట్టుబడి కోసం కేంద్రమిచ్చిన వడ్డీ లేని రుణం దుర్వినియోగమైందని ఆయన ఆరోపించారు. గురువారం అర్వింద్ మీడియాతో మాట్లాడుతూ, అవినీతి సొమ్ముతో బీఆర్‌ఎస్ అరాచకాలు చేస్తోందని, తెలంగాణ ప్రజల రక్తమాంసాలతో ఆ పార్టీ నేతలు చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ సర్కార్ లక్ష కోట్లకు పైగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి, అక్రమాల కోసమే ఒక ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు.

మంత్రి జగదీశ్ క్వారీ కుంభకోణం..: బాల్కొండ నియోజకవర్గ పరిధిలో చోటుచేసుకున్న వందల కోట్ల విలువైన క్వారీ కుంభకోణంపై ప్రజలకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని అర్వింద్ డిమాండ్ చేశారు. తన సోదరులతో కలసి బాల్కొండలో ప్రశాంత్ రెడ్డి వందల కోట్ల స్కాంకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జిల్లాల్లో కడుతున్న ప్రతి మెడికల్ కాలేజ్ సెంట్రల్ అసిస్టెంట్ నిధులతోనే కడుతుంటే తమ డబ్బులతోనే కడుతున్నామని మంత్రి హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. సిద్దిపేట ఆసుపత్రికి హరీశ్‌రావు కేంద్రం నుంచి వంద కోట్లు తీసుకెళ్లారని చెప్పారు. ఈ డబ్బులేమైనా హరీశ్‌రావు మేనమామ కేసీఆర్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు.

రేవంత్ ఉచిత విద్యుత్ కామెంట్స్ వెనక కేసీఆర్

'ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి కామెంట్స్ వెనుక కేసీఆర్ ఉన్నారు. కేసీఆర్ ఆడిస్తే.. రేవంత్‌రెడ్డి ఆడుతున్నాడు. రాజకీయంగా రేవంత్‌రెడ్డిని పెంచాలో.. తగ్గించాలో.. అంతా కేసీఆర్ చెప్పినట్లు నడుస్తుంది. కర్ణాటక ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డికి సీఎం కేసీఆర్ డబ్బులు పంపుతున్నాడు. కాంగ్రెస్ బీ ఫాంలు సీఎం కేసీఆర్ చేతి నుంచే వెళ్తాయి' అని అర్వింద్ పలు ఆరోపణలు చేశారు.



The new Seltos is here to take you on an exhilarating drive experience. With an unstoppable attitude, the redesigned Seltos is the new benchmark of badass traits – distinctive design language, connected technology, premium cabin space, and a powerful driving experience. Rediscover the new Seltos that is here to awaken the badass in you.

Technology. Reborn.

Badass 2.0 redefines the segment, yet again

Dual Screen Panoramic Display



26.03 cm (10.25") HD Touchscreen Navigation + Full Digital Cluster with 26.04 cm (10.25") Color LCD MID give you an immersive and futuristic drive experience.

Most Powerful Turbo Petrol Engine



with 160 ps power, enjoy best-in-class superior performance and fuel efficiency.

Intelligent Dual Zone Fully Automatic Air Conditioner



ensures a comfortable drive for both, the driver and the co-driver.

Voice Activated Dual Pane Panoramic Sunroof



gives you a mesmerising view of the world above.

BOSE Premium Sound System with 8 Speakers



lets you enjoy an elevated audio experience.

Kia Connect# Skill with Amazon Alexa



lets you control your Kia from the comfort of your home.

Safety. Reborn.

Badass 2.0 with 17 Autonomous ADAS Level 2 Features* + Robust 15 Standard Safety Features across variants

- **Smart Cruise Control with Stop and Go** lets you set and maintain any cruising speed for an effortless drive.
- **Lane Keep Assist and Departure Warning** proactively supports in keeping the car within its lane.
- **Front Collision Warning and Avoidance Assist** scans the road ahead to detect and warn you of any impending collision.
- **Blind Spot Collision Warning** looks out for hard-to-spot traffic at the rear of the vehicle.
- **Leading Vehicle Departure Alert** detects and alerts when the vehicle in front begins to move.
- **Safe Exit Warning** alerts in case of an approaching object to ensure you safely exit from the car.

K-Code **Break the queue like a Badass.** Ensure the early delivery of the new Seltos with K-Code!

- Kia Seltos owners can generate the K-Code for priority delivery
- K-Code can be generated via **www.kia.com** or on the **MyKia App** by entering a few details
- One K-Code can be used only once for booking the new Seltos
- K-Code can be used while booking the new Seltos only today till 11:59 PM

Normal bookings also available without K-Code program at kia.com and all Kia Dealerships.

Kia Service
Connected - Adaptive - Responsive - Engage

3 Years Unlimited kms Warranty	Extended Warranty up to 5 Years	My Convenience Plus Comprehensive Maintenance Package	Scratch Care Program^	IoT Based Smart Services##	24x7 | 3 Years Nationwide RSA**

KIA
Movement that inspires

Pre-book now | **Call** 1800 108 5000 | **Visit** www.kia.com/in | Kia Seltos | Look for "Kia India" @

Scan to know more

Terms & Conditions Apply. The product & feature images shown in this brochure is for representation purpose only. Features and specifications as shown may not be part of standard fitment and may vary. The colors shown are subject to availability and may not be available across all variants and may differ slightly from those shown in this ad. Segment is defined as Mid SUV whose length lies between 4 220 - 4 390 mm and width between 1 760 - 1 810 mm. *Advanced Driver Assistance System (ADAS) is not a substitute for human eye and driver vigilance. It is an assistance feature that enhances driving experience and safety. Effectiveness of ADAS may vary based on actual situation and all objects around vehicle may not be detected. The driver shall remain responsible for safe, vigilant, and attentive driving. #Kia Connect comes with 3-year free subscription. Amazon Alexa device is not a standard car accessory & the customer needs to purchase from a third party. Kia Connect skill features may vary depending on the variant, device compatibility, software, and network availability both in the vehicle and Alexa device. Kia Connect skill is only available in India and can be interacted with in English and Hindi. **RSA coverage across India except Andaman & Nicobar Islands and Lakshadweep. ##IoT based workshops for live vehicle tracking for digital experience. ^Program coverage includes repair of 1 scratch free cost in an ownership period of 12 months from the date of sale, applicable for all new Seltos retailed up to 31st Dec, 2023. The specifications and features may vary depending on models/ variants. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) reserves the right to make any changes with respect to the trims, colors, specifications, Kia Connect features and other details of any model as mentioned in this ad or to discontinue any model without prior notice. For more details visit your local Kia dealership. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) urges you to follow traffic rules, these are meant to keep you safe on roads.

FOR INFORMATION CONTACT: TELANGANA: KARIMNAGAR: MALIK KIA, PH: 7730911111, HYDERABAD: AUTOMOTIVE KIA, KONDAPUR, PH: 6309908117, NAGOLE, PH: 6309908118, CAR KIA, GACHIBOWLI: PH: 7799906846, CAR KIA, JUBILEE HILLS, PH: 7997858880, VIHAAN KIA, KUKATPALLY, PH: 9394812345, KHAMMAM: AUTOMOTIVE KIA, PH: 6309908189, MAHBUBNAGAR: AUTOMOTIVE KIA, PH: 9704111425, NALGONDA: AUTOMOTIVE KIA, PH: 6309908183, SECUNDERABAD: VIHAAN KIA, PH: 9738312345, WARANGAL: MALIK KIA, PH: 9703433333 ANDHRA PRADESH: ANANTAPUR: MGB KIA, PH: 8333929195, BHIMAVARAM: SIMHA KIA, PH: 8688836544, CUDDAPPAHA: HOSHI KIA, PH: 8688829739, GUNTUR: SIMHA KIA, PH: 8688836566, KAKINADA: KANTIPUDI KIA, PH: 7799740208, KURNOOL: MGB KIA, PH: 8500963906, NELLORE: HOSHI KIA, PH: 8688829718, RAJAHMUNDRY: KANTIPUDI KIA, PH: 7799740208, TIRUPATI: HOSHI KIA, PH: 8688829739, VIJAYAWADA: SIMHA KIA, PH: 8688836501, VISHAKHAPATNAM: LAKSHMI KIA, PH: 7997815777

INNOCEAN-049/23

అనంత కరుణామయుడు (అల్లాహ్)! ఆయన, భూమిని సకల జీవరాసుల కొరకు ఉంచాడు.
– ఇస్లాం ధర్మం

సాక్షి
శుక్రవారం, 14 జూలై 2023

అంతరిక్షంలోకి... ఆశలయానం

అంతరిక్ష శోధనలో పెను ముందంజకు భారత్ సర్వసన్నద్ధమవుతోంది. ప్రపంచానికి ప్రత్యేక ఆకర్షణున్న జాబిల్లికి సంబంధించి ఇతఃపూర్వం బయటపడని రహస్యాలను అందరితో పంచుకోవాలని ఉవ్విళ్ళూరుతోంది. శుక్రవారం శ్రీహరికోట నుంచి చంద్రుని వైపు రివ్వున నింగిలోకి ఎగసే ఉపగ్రహ వాహక నౌకతో ముచ్చటగా మూడోసారి మన చందమామ యాత్ర సాగనుంది. గత యాత్రలకు భిన్నంగా, చంద్రుని అధ్యయనంతో పాటు, ఇతరగ్రహాలపై జీవాన్ని కనుగొనడంలోనూ సాయపడుతుందని ఆశిస్తున్న ప్రయోగమిది. మునుపు ఏ దేశమూ చేయనిరీతిలో క్లిష్టమైన చంద్రమండల దక్షిణ ధ్రువం వద్ద చందమామతో చెట్టాపట్టాలకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేస్తున్న శాస్త్ర విజ్ఞాన సాహసమిది. కోట్లాది భారతీయులే కాక, ప్రపంచమంతా ఆసక్తిగా పరికిస్తున్నది అందుకే!

దాదాపు 600 కోట్ల రూపాయల వ్యయమయ్యే ఈ తాజా యాత్రకు ముందు రెండుసార్లు భారత్ చంద్రమండల గవేషణ సాగించింది. 2008 అక్టోబర్ నాటి చంద్రయాన్–1లో భాగంగా ప్రయోగించిన 35 కిలోల 'మూన్ ఇంపాక్ట్ ప్రోబ్' (ఎంఐపీ) చంద్రుని కక్ష్యలో ప్రవేశించి, పరిశోధనలు సాగించి చంద్రుని ఉపరితలంపై నీటి జాడను కనుగొంది. ఇక, చంద్రుని ఉపరితలంపై దిగి, అన్వేషణ జరిపేందుకు ఉద్దేశించిన 2019 సెప్టెంబర్ నాటి చంద్రయాన్–2 పాక్షికంగానే విజయవంతమైంది. ఎనిమిది పరికరాలతో కూడిన ల్యూనార్ ఆర్బిటర్‌ను విజయవంతంగా చంద్ర కక్ష్యలోకి పంపగలిగాం కానీ, జాబిల్లిపై దిగే రోవర్ ('ప్రజ్ఞాన్')ను మోసుకుపోతున్న ల్యాండర్ ('విక్రమ్') మాత్రం తుదిక్షణాల్లో కుప్పకూలి, ప్రయోగం పూర్తి సఫలం కాలేదు. మామూలు భాషలో చెప్పాలంటే, మార్గనిర్దేశక సాఫ్ట్‌వేర్‌లో లోపంతో ఆ క్రాష్ ల్యాండింగ్ జరిగిందట. ఇప్పుడు మళ్ళీ చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగేలా రెండోసారి చేస్తున్న ప్రయత్నమే... ఈ చంద్రయాన్–3.

అంతా సవ్యంగా సాగితే, ప్రయోగించిన దాదాపు నెల తర్వాత చంద్రయాన్–3 చంద్రుని కక్ష్యలోకి చేరుతుంది. దానిలోని ల్యాండర్, రోవర్‌లు ఆగస్ట్ 23న చంద్రునిపై కాలూనతాయి. 'చంద్రయాన్–2'లో తగిలిన దెబ్బల రీత్యా... ఎదురయ్యే ఇబ్బందులు, ఎదుర్కొనే మార్గాలతో 'వైఫల్యం – సురక్షిత పరిష్కార' విధానంలో దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తీర్చిదిద్దారు. ఈసారి చంద్రుని దక్షిణ ధ్రువానికి దగ్గరలో 70 డిగ్రీల వద్దే ఉపగ్రహాన్ని దింపనున్నారు. అయితే, గతం నేర్పిన పాఠంతో కచ్చితంగా నిర్ణీత స్థలంలో అని కాక, 4 కి.మీ. × 2.4 కి.మీ.ల వైశాల్యంలో ఎక్కడైనా సురక్షితంగా దిగేలా సూచనలిచ్చారు. అవసరమైతే సుదూరం ప్రయాణించి, ప్రత్యామ్నాయ స్థలంలో దిగేలా ల్యాండర్‌లో మరింత ఇంధనం చేర్చారు. ల్యాండర్ స్వయంగా తీసే చిత్రాలకు తోడు మునుపటి చంద్రయాన్–2 ఆర్బిటర్ తీసిన చిత్రాలను సైతం దానికి అందుబాటులో ఉంచారు. తద్వారా సరైన ప్రాంతానికి చేరినదీ, లేనిదీ నిర్ధరించుకొనేలా ఏర్పాటు చేశారు. అధిక వేగంలోనూ దిగేలా ల్యాండర్ కాళ్ళను ఈసారి దృఢంగా తీర్చిదిద్దారు. అదనపు సౌర ఫలకాల్ని ల్యాండర్‌కు అమర్చారు.


అసలు చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేయడమనేదే సంక్లిష్ట ప్రక్రియ. వైఫల్యాలూ సహజమే. సఫలమైన ఘనత అమెరికా, రష్యా, చైనాలదే. వాటి సరసన నిలవడమే గొప్పయితే, ఇప్పటి దాకా ఎవరూ వెళ్ళని, కనీసం వెలుగైనా తాకని ధ్రువప్రాంతంలో తొలిసారి దిగి, అక్కడి పరిస్థితుల్ని శోధించాలన్న భారత ప్రయత్నం నిస్సందేహంగా అపూర్వమే. చంద్రునిపైకి ఉపగ్రహాన్ని పంపి, అమెరికా, రష్యా, చైనాల సరసన నిలవాలని పలుదేశాలు గతంలో ప్రయత్నించాయి. 2019లో మనమే కాక ఇజ్రాయెల్ చేసిన ప్రయోగమూ విఫలమైంది. 2022లో వ్యోమనౌకతో ల్యాండర్ – రోవర్‌ను పంపాలని ప్రయత్నించిన జపాన్, అలాగే రోవర్‌ను పంపజూసిన యూఏఈ సైతం చతికిలబడ్డాయి.

సఫలమైన దేశాలన్నీ ఉష్ణోగ్రత, ఉపరితలం రీత్యా సురక్షితమూ, సులభమైన చంద్రమండల భూమధ్యరేఖ వద్ద ఉపగ్రహాన్ని దింపాయి. లోయలు, అగ్నిబిలాలు లేకుండా సౌరశక్తికి పుష్కలమైన సూర్యరశ్మి ఉండే ఆ ప్రాంతంలో పరికరాలు దీర్ఘకాలం పనిచేస్తాయి. కానీ, చంద్రయాన్–3 చేరదలిచిన ధ్రువప్రాంతం మైనస్ 230 డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయే క్లిష్టమైన అసూర్యంపశ్య. సెంటీమీటర్ల మొదలు వేల కిలోమీటర్ల పరిమాణంలో బిలాలు ఉంటాయి. తాజా ప్రయోగం సఫలమైతే, తొట్టతొలిగా అలాంటి దక్షిణ ధ్రువం వద్ద దిగిన మిషన్‌గా చంద్రయాన్–3 మన దేశానికి ఘనకీర్తి కట్టబెడుతుంది. చంద్రమండల రహస్యాల శోధన, ఛేదనలో మన జెండా రెపరెపలాడుతుంది. వలస పాలన నుంచి బయటపడ్డ అనేక దేశాలతో పోలిస్తే మనం అనూహ్యపురోగతి సాధించినట్టవుతుంది.

జాబిల్లిపై ధ్రువాల వద్ద గడ్డకట్టిన చలిలో చిక్కిన శిలలు, మట్టి కాలగతికి దూరంగా స్తంభించిన ఆదికాలపు సౌరవ్యవస్థ తాలూకు ఆచూకీని పట్టివ్వగలవు. అలా విశ్వరహఃపేటిక తెరుచుకుంటుంది. భూమి నుంచి చంద్రునితో పాటు, చంద్రుడి నుంచి దివినీ, భువినీ చూసేందుకు కొత్త లోచూపు కలుగుతుంది. సోదర గ్రహాన్ని జయించామని మనిషి సంబరపడిన ప్రతిసారీ సృష్టి విసిరే సరికొత్త సవాళ్ళకు సిద్ధమవడానికి ఉత్సాహం పొంగుతుంది. చంద్రునిపై శాశ్వత స్థావరాలు నెలకొల్పడం భౌగోళిక రాజకీయ పోరులో లక్ష్యమైన వేళ ఇది భారత్‌కు అతి పెద్ద సానుకూల అంశం. అనేక ప్రయోగాలతో విశ్వవేదికపై శాస్త్రీయంగా, రాజకీయంగా జాబిల్లికి ఆకర్షణ, ప్రాధాన్యం అధికమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మన దేశం ముందు వరుసలో నిలుస్తుంది. ఇన్ని ఉద్విగ్నభరిత కోణాలున్న ఈ అంతరిక్ష యానంలో చివరకు 'అందెను నేడే అందని జాబిల్లి' అని భారత్ విజయగీతికలు ఆలపించాలని ఆకాంక్ష. అస్తు! అందుకై అహరహం శ్రమిస్తున్న మన శాస్త్రవేత్తల సమూహానికి విజయోస్తు!

ఖండించడంలోనూ వివక్షా?

కొత్త కోణం



మల్లెపల్లి లక్ష్మయ్య

అంటరాని కులాలుగా ముద్రవేసి దళితులను తమకు సంబంధం లేనివాళ్లుగానే సమాజంలోని మిగిలిన వర్గాలు చూస్తాయని అంబేడ్కర్ చాలాసార్లు అన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో 'భీమ్ ఆర్మీ' ఆజాద్ చంద్రశేఖర్‌పై జరిగిన దాడిని ప్రజాస్వామిక వాదులు ఖండించకపోవడం విచారకరం. దేశంలో ఎవరి మీద ఏ అన్యాయం జరిగినా, దళితులు ఆ బాధితులకు అండగా ఉండదానికి ముందుకు వస్తారు. కానీ దళితులపై దాడులు జరిగితే అసలీ సమాజంలో స్పందనే కరవయ్యే పరిస్థితి ప్రమాదకరం. ఒకవేళ ఒకటీ అరా ప్రాంతాల్లో ఏదైనా స్పందన ఉంటే అదీ కంటితుడుపుగానే ఉంటోంది. భారతదేశంలో దళితుల పట్ల ప్రజాస్వామికవాదుల్లోనూ, ప్రగతిశీల వాదుల్లోనూ అంతర్లీనంగా కొనసాగుతోన్న వివక్షకు ఇది సజీవ సాక్ష్యం.

''ఆజాద్ చంద్రశేఖర్ మా కులంపై చేస్తున్న విమర్శలను సహించలేకపోతున్నాం. పదే పదే మాకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం, గ్రామాల్లో మమ్మల్ని ప్రతిఘటించడం, మమ్మల్ని ఈ దాడికి పురిగొల్పింది. అందుకే ఆయన్ని చంపాలనుకున్నాం.'' 'భీమ్ ఆర్మీ' ఆజాద్ చంద్రశేఖర్‌పై దాడులు జరిపిన నలుగురు నిందితులు పోలీసులతో చెప్పిన మాటలివి. గత నెల 28వ తేదీన ఉత్తర ప్రదేశ్‌లోని సహారన్‌పూర్ జిల్లా దేవ్‌బంద్‌లో భీమ్ ఆర్మీ చీఫ్, ఆజాద్ సమాజ్ పార్టీ సంస్థాపకులు ఆజాద్ చంద్రశేఖర్‌పై రాజ్‌పుత్ కులానికి చెందిన నలుగురు యువకులు కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో ఆజాద్ చంద్రశేఖర్ స్వల్పంగా గాయపడి కోలుకున్నారు. ఆ నలుగురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. తమ కుల ప్రతిష్ఠను కాపాడుకోవడానికే ఆజాద్‌ను నిర్మూలించాలనుకున్నట్టు యువకులు తెలిపారు.



ఆజాద్ చంద్రశేఖర్ ఉత్తర ప్రదేశ్‌లోని సహారన్‌పూర్ జిల్లా ఘడ్ కౌలీ గ్రామంలో 1986 డిసెంబర్ 3న జన్మించారు. డెహ్రాడూన్‌లోని డీఏవీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీలో న్యాయవాద విద్యలో డిగ్రీ సంపాదించారు. న్యాయవాదిగా ఉంటూనే 2014లో సతీష్‌కుమార్, వినయ్ రతన్ సింగ్‌తో కలిసి భీమ్ ఆర్మీని స్థాపించారు. సహారన్‌పూర్ ప్రాంతంలో ఉన్న దళితుల్లో విద్యావ్యాప్తి చేయడం, సమస్యల పట్ల, వివక్ష పట్ల చైతన్యం కలిగించడం లక్ష్యంగా పని మొదలు పెట్టారు. దాదాపు 350 ప్రత్యేక పాఠశాలలను దళితుల కోసం ప్రారంభించారు. మీరట్, శామలీ, ముజఫర్ నగర్ ప్రాంతాల్లోనూ విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో 20 వేల మందిని తన అనుచరులుగా తయారు చేసుకున్నారు.

సహారన్‌పూర్‌లోని ఏహెచ్‌పీ ఇంటర్ కాలేజీలో ఒక దళిత విద్యార్థి ఆధిపత్య కులాల ముందు నీళ్ళు తాగినందుకు వాళ్ళు అతడి చెయ్యిని విరగ్గొట్టారు. ఆ సమయంలో భీమ్ ఆర్మీ ప్రత్యక్షంగా రంగంలోకి దిగి విద్యార్థులకు మద్దతుగా నిలబడింది. దీంతో ఆధిపత్య కులాలు, ప్రత్యేకించి రాజ్‌పుత్‌లు వెనక్కి తగ్గారు. ఇది అంటరానితనం, కుల వివక్షలపై ఆయన సాధించిన తొలి విజయంగా భావించవచ్చు. దళితులపై జరుగుతున్న అత్యాచారాల్లో ఉత్తర ప్రదేశ్‌దే అగ్రస్థానం. గత మార్చిలో స్వయంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా పార్లమెంటులో తెలిపిన వివరాల ప్రకారం, గత నాలుగేళ్ళలో దేశంలో 1,89,945 కేసులు నమోదయ్యాయి. అందులో 49,613 కేసులు కేవలం ఉత్తర ప్రదేశ్‌కి చెందినవి. అంటే సుమారు 25 శాతం కేసులు. దీన్ని బట్టి అక్కడ దళితులపైన ఎటువంటి హింస జరుగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. ప్రతి సంవత్సరం ఆ సంఖ్య పెరుగుతూనే ఉంది. 2018లో 11,924 కేసులు నమోదైతే, 2021లో ఆ సంఖ్య 13,146కి చేరింది.

ఈ నేపథ్యంలోనే భీమ్ ఆర్మీ కార్యకలాపాలను, ఆ సంస్థ నాయకుడిపై జరిగిన దాడిని అర్థం చేసుకోవాలి. కాలేజీలో జరిగిన సంఘటన తర్వాత కొన్ని నెలలకే ఆజాద్ చంద్రశేఖర్ తన గ్రామం ప్రారంభంలో 'గ్రేట్ చమార్లు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నారు' అంటూ స్వాగత బోర్డు ఏర్పాటుచేశారు. ఇది ఆ గ్రామంలోని రాజ్‌పుత్‌లకు కడుపుమండేలా చేసింది. అదే సమయంలో ఆయన తన పేరులో 'రావణ' అని చేర్చుకొని సాంస్కృతిక ప్రతిఘటనను ప్రకటించారు. దాదాపు నాలుగు జిల్లాల్లో గ్రామాల్లో జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను ఎదుర్కొన్నారు. గ్రామాల్లో చాలా చోట్ల ఘర్షణలు జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సామాజిక వర్గానికి చెందిన పెత్తందార్లు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి 2017 జూన్‌లో ఆయన్ని అరెస్టు చేయించారు. జైలులో ఉండగానే మళ్ళీ జాతీయ భద్రతా చట్టం(ఎన్ఎస్ఏ) కింద కొత్తగా కేసు పెట్టి 2018 దాకా నిర్బంధంలో ఉంచారు. బయటకొచ్చాక కూడా ఆయన అనేక ఉద్యమాల్లో భాగస్వామి అయ్యారు. 2019లో ఢిల్లీలో రవిదాస్ మందిర్ కూల్చివేతకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పాల్గొన్నారు. హత్రాస్‌లో దళిత బాలికపై జరిగిన అత్యాచారంపై కూడా తన గళాన్ని వినిపించారు. 2018లో సుప్రీం కోర్టు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఇచ్చిన తీర్పుపై కూడా భీమ్ ఆర్మీ తన ప్రతిఘటనను తెలియజేంది. సీఏఏకు వ్యతిరేకంగా, అదేవిధంగా రైతుల ఉద్యమానికి మద్దతుగా తన సంఘీభావాన్ని ప్రకటించింది.

భీమ్ ఆర్మీతోనే సంతృప్తి పడక, రాజకీయ రంగంలో కూడా తన పాత్రను నిర్వహించడానికి 2020 మార్చి 15న ఆజాద్ సమాజ్ పార్టీ స్థాపించారు చంద్రశేఖర్. ఉత్తర ప్రదేశ్‌లోని బహుజన సమాజ్ పార్టీలో పనిచేయడానికి ప్రయత్నించామనీ, కానీ పార్టీ అధినేత మాయావతి అందుకు సుముఖత చూపలేదనీ చంద్రశేఖర్ సహచరుడు వినయ్ రతన్ సింగ్ ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. బహుజన సమాజ్ పార్టీ కార్యకలాపాలు సంతృప్తికరంగా లేనందున తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలియజేయడం గమనించాలి. ఒక రకంగా ఉత్తర ప్రదేశ్‌లో ఆజాద్ చంద్రశేఖర్ కలిగించిన చైతన్యాన్ని ఆధిపత్య కులాలు సహించలేకపోయాయి. అందువల్లనే ఆజాద్ చంద్రశేఖర్ ఉర్ఫ్ రావణ్‌ను చంపాలనుకున్నాయి.

గతంలో కూడా ఇటువంటి దాడులు చాలా జరిగాయి. చాలా రాష్ట్రాల్లో దళితుల పక్షాన నిలబడి పోరాడిన వాళ్ళను జైళ్ళపాలు చేయడం జరుగుతూనే ఉంది. ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన ఈ ఘటన మరింత దుర్మార్గమైనది. భారత రాజ్యాంగం అందించిన హక్కుల కోసం పోరాడుతున్న వాళ్ళను హత్యలు చేయాలనుకోవడం ఒకరకంగా రాజ్యాంగాన్ని అవమానించడమే. అయితే కుల నిర్మూలన జరగాలని కోరుకుంటున్నవారిపై జరుగుతున్న దాడుల పట్ల సమాజంలోని చాలా వర్గాలు మౌనంగానే ఉంటున్నాయి. ఆజాద్ చంద్రశేఖర్‌పై జరిగిన ఈ పాశవికమైన దాడిని ప్రజాస్వామిక వాదులు ఖండించకపోవడం, సంఘీభావం ప్రకటించకపోవడం విచారకరం. ఆయన రైతాంగ ఉద్యమానికీ, ముస్లింలు సాగించిన ఉద్యమానికీ సంఘీభావం ప్రకటించారు. అటువంటి వాళ్ళుగానీ, ఆ సంఘాలుగానీ ఎటువంటి మద్దతును ప్రకటించకపోవడం బాధ కలిగించే అంశం. అందుకే బాబాసాహెబ్ అంబేడ్కర్ చాలాసార్లు అంటరాని కులాలుగా ముద్రవేసి దళితులను తమకు సంబంధంలేనివాళ్లుగానే సమాజంలోని వర్గాలు చూస్తాయని చెప్పారు. రాజ్యాంగం రాతల్లోనే ఉంది కానీ, ఈ సమాజం మెదళ్ళలో మనువాదమే తిష్టవేసి ఉంది. దేశ వ్యాప్తంగా ఎంతో పేరు, ప్రతిష్ఠ ఉన్న ఒక దళిత నాయకుడిపై జరిగిన దాడిపట్ల మౌనంగా ఉన్న ఈ సమాజంలో ప్రజాస్వామ్యం, సమానత్వం లాంటి విలువలు జీవించే ఉన్నాయని నమ్మడమంటే మోసపోవడమే.

ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపై, సంస్థపై జరిగిన దాడికాదు. ఇది భారత రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై, మానవత్వంపై దాడిగా గుర్తించాలి. దేశంలో ముఖ్యంగా ఉత్తర భారత దేశంలో కొనసాగుతున్న దారుణకాండను ఇప్పటికైనా ఒక హెచ్చరికగా భావించాలి. దేశంలో ఎవరిమీద ఏ అన్యాయం జరిగినా, దళితులు ఆ బాధితులకు అండగా ఉండడానికి ముందుకు వస్తారు. కానీ దళితులపై దాడులు జరిగితే అసలీ సమాజంలో స్పందనే కరువయ్యే పరిస్థితి అత్యంత ప్రమాదకరం. ఒకవేళ ఒకటీ అరా లేదా కొన్ని ప్రాంతాల్లో ఏదైనా స్పందన ఉంటే అది కంటితుడుపుగానే ఉంటోంది. భారతదేశంలో దళితుల పట్ల ప్రజాఉద్యమాల్లోనూ, ప్రజాస్వామిక వాదుల్లోనూ, ప్రగతిశీల వాదుల్లో సైతం అంతర్లీనంగా కొనసాగుతోన్న వివక్షకు ఇది సజీవ సాక్ష్యం. ఈ రకమైన భేద భావం కొనసాగినంత కాలం ప్రజాస్వామ్యం గురించి, రాజ్యాంగ రక్షణ గురించి వేసే పొలికేకలు కేవలం అరణ్య రోదనగానే మిగిలిపోతాయి.

– వ్యాసకర్త సామాజిక విశ్లేషకులు

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

ప్రార్థించాలా?



సైన్సును పనిచేయించడానికి మీరు దేవుడిని ప్రార్థించాల్సి వస్తే, మీరు శాస్త్రవేత్తలు కాదు; సైన్సు పనిచేయాలని మీరు దేవుడిని ప్రార్థించేవాళ్లు మాత్రమే. (తిరుమలలో ఇస్రో శాస్త్రవేత్తల పూజ గురించి).

– హర్తోష్ సింగ్ బాల్, సంపాదకుడు

ఆశీర్వదించాలా?



ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లో ఉన్న 'నాసా', 'ఈసా' వ్యోమగాములతో 2017 అక్టోబర్‌లో పోప్ ఫ్రాన్సిస్ మాట్లాడినట్టూ, 'వారికి తన ఆశీర్వాదాలిచ్చి, తిరిగి తన కోసం వారిని ప్రార్థించమని కోరి'నట్టూ నాసా అధికారిక యూట్యూబ్ ఛానల్ చూపుతోంది. ఇందులో కూడా బ్రాహ్మణీయ కుట్ర ఉందంటారా?

– సావిత్రి ముముక్షు, డిజైనర్

సన్నిహిత మిత్రుడు



విశ్వాసం అనేది మాటలతో కాదు, చర్యలతో వస్తుంది. యూఎస్ దీన్ని గమనించాలి. 'దశాబ్దాలుగా భారత సన్నిహిత యూరప్ భాగస్వామి ఫ్రాన్స్. 1998లో భారత్ అణుపరీక్షలు జరిపిన అనంతరం న్యూఢిల్లీ మీద ఆంక్షలు విధించని ఏకైక దేశం ఫ్రాన్స్ మాత్రమే.'

– డెరెక్ జె.గ్రాస్‌మన్, ప్రొఫెసర్

మా ఇంగ్లిష్ సర్!



హైస్కూల్లో మాకు ఇంగ్లిష్ బోధించిన ఝా గారిని 38 ఏళ్ల తర్వాత కలిశాను. తరగతి గదిలో ఆంగ్లంలోనే మాట్లాడతారన్న 'అపఖ్యాతి' ఆయనకు ఉండేది; మిగతా టీచర్లు ఇంగ్లిష్‌ను హిందీలో బోధించేవాళ్లు. 'మీ ఒకప్పటి విద్యార్థి ఇప్పుడు ఇంగ్లిష్ ప్రొఫెసర్ అని మీకు తెలుసా?' అని అన్నప్పుడు మేమిద్దరమూ ఉద్వేగానికి గురయ్యాం.

– ఆర్.ఎ.జబాన్‌వాలా, ప్రొఫెసర్

ప్రత్యామ్నాయమా?



నరేంద్ర మోదీకి ప్రజాస్వామిక ప్రత్యామ్నాయం మమతా బెనర్జీ అనుకునేవాళ్లు కేవలం మోదీ కాలంలో తమ విశేషాధికారాలు కోల్పోయి, తిరిగి వాటిని దక్కించుకోవాలనుకుంటున్న అవకాశవాదులు మాత్రమే.

– అనింద్యో చక్రవర్తి, సంపాదకుడు

రేటు చూస్తే.. రైతుకే నో'టమాట' రాదు!

సారాంశం
సరికొండ చలపతి

రండి..అట్లా మార్కెట్‌కు వెళ్లొద్దాం..
ఆసక్తికర సన్నివేశాలు కనిపిస్తాయి..

ఓ చోట పుచ్చకాయలు అమ్ముతున్నారు. అవి అమ్మే పిల్లాడికి నిండా 15 ఏళ్లు కూడా ఉండవు. '' కాస్త మంచి కాయ ఇవ్వుబాబూ.. '' అని కస్టమర్ అడిగితే ఓ రెండు మూడు జాగ్రత్తగా కొట్టి చూసి నాలుగో కాయ కస్టమర్‌కు ఇస్తున్నాడు. వాళ్లూ మంచి పుచ్చకాయ ఇచ్చాడన్న ఆనందంతో తీసుకెళుతున్నారు. ఇదంతా చాలా సేపటి నుంచి గమనిస్తున్న అతని స్నేహితుడు.. '' అరేయ్ .. మంచి పుచ్చకాయ ఎలారా కనిపెట్టడం ..'' అని ఆసక్తిగా అడిగాడు.

'' ఏమో నాకేం తెలుసు.. మా నాన్న మూడు కాయలు కొట్టి చూసి నాలుగో కాయను కస్టమర్‌కు ఇమ్మన్నాడు.. నేను అదే చేస్తున్నాను అంతే..'' అన్నాడు **– ఇదీ మార్కెట్ టెక్నిక్..**

...

...ఒక పెద్దావిడ చిన్న కూరగాయల దుకాణం నడుపుతోంది. ఏదో బతుకుదెరువుకు ఉపయోగపడుతోంది. కొద్దిరోజులకు ఆ షాప్ ఎదురుగా పెద్ద మార్ట్ వచ్చింది. దానిలో కూరగాయలు కూడా అమ్ముతున్నారు. దానికి దగ్గర్లోనే మరికొన్ని కూరగాయల షాప్‌లు ఆ దెబ్బకు మూతబడ్డాయి. ఆ మార్ట్‌లో కూరగాయల ధరలు కాస్త తగ్గించి.. వాటి రేట్లు కూడా డిస్‌ప్లే చేస్తున్నారు. ఓ రోజు టమాటా కేజీ 100 రూపాయలే అని పెట్టారు, అది చూసి మన పెద్దావిడ టమాటా 95 రూపాయలే.. అని బోర్డు పెట్టింది. దానితో మార్టు వాళ్లు 90 రూపాయలు చేశారు. అలా వారి మధ్య ప్రైస్ వార్ మొదలయింది. తెల్లారి ఈ పెద్దావిడ కేజీ 85 రూపాయలే.. అని బోర్డుపెట్టింది. దానితో మార్ట్ వాళ్లూ తగ్గించారు. దానితో మరింత తగ్గించడానికి మన కూరలమ్మ పూనుకుంటూంటే.. పక్క షాపతను..''ఎందుకమ్మా పెద్ద వారితో మనకుపోటీ.. మనం తట్టుకోగలమా..అంత తక్కువ రేటుకు అమ్మి పొట్టపోసుకోగలమా..' అని వారించాడు. ఆమె నవ్వి '' అసలు తక్కువ అమ్మి నష్టపోవడానికి నా దగ్గర టమాటాలు ఉంటే కదా...' అని ప్రైస్ బోర్డులో టమాటా రేటు పెట్టే పనిలో పడింది **– ఇదీ మార్కెట్ టెక్నికే...**

...

ఇది సోషల్ మీడియా లో కనిపించిన మార్కెట్ సన్నివేశం.. **కాసింత ఎమోషనల్ ..**

ఓ యువకుడు ఎప్పుడూ ఒక ముసలామె దగ్గర పళ్లు కొంటుంటాడు.

ఆ రోజు కూడా కొన్నాడు. ఆమెకు డబ్బులు ఇచ్చేశాడు. సంచి నుంచి ఒక పండు తీసి ఒలిచి ఒక తొన తిన్నాడు. అబ్బా! ఎంత పుల్లగా ఉందో ! ఈ పండు వద్దు . నువ్వే తిను 'అంటూ ఒలిచిన పండును ఆ ముసలామెకు ఇచ్చేశాడు. ఆమె మిగిలిన తొనలలో నుంచి ఓ తొన తీసి తిన్నది. 'అదేమిటి బాబూ, ఇంత తియ్యగా ఉంటేనూ..' అనగానే, ' నాకు వద్దు నువ్వే తిను 'అంటూ వచ్చేశాడు. అలా వస్తున్న ఆ యువకుడిని భార్య ఇలా అడిగింది..' అదేమిటండీ ! రోజూ ఆమె దగ్గరే కొంటారు. ఆమె తియ్యటివే ఇస్తోంది. అయినా రోజూ పుల్లగా ఉంది అని ఒక పండు వెనక్కి ఇచ్చేస్తారు. అదేం విడ్డూరం?' 'ఆమె అన్ని పళ్లను అమ్ముతుంది. కానీ ఒక్కపండూ ఎప్పుడూ తినదు. అందుకే మా అమ్మకే పెడుతున్నా అనుకుంటూ రోజూ ఏదో ఒక వంక పెట్టి ఒక పండు ఆమె తినేలా చేస్తున్నా ' అన్నాడా యువకుడు. భార్య అతన్ని అభినందనగా చూసింది.

–ఇక పళ్లమ్ముతున్న ఆమె దగ్గర సీన్ చూడండి.. అక్కడ పక్కనే పళ్లమ్మే ఓ యువతి పెద్దావిడను ఇలా అడిగింది..' ఏమిటమ్మా! రోజూ ఆయనకు ఎక్కువ పళ్లు తూస్తావూ? ఆయనేమో నీకు అందులోంచి ఒకటి తీసి ఒలిచి ఇస్తాడూ ! ఎందుకు అలా ఎక్కువ తూస్తావూ ?'.. అని ఆశ్చర్యపడింది.



''అతను నా మీద ప్రేమతో నేను పళ్లు తినాలి అని అలా చేస్తున్నాడు. ఆ విషయం నాకు తెలియదు అనుకుంటున్నాడు. అతడికి నా మీద ఉన్న ప్రేమ వలన ఆ తక్కెడ అలా ఎక్కువ తూగుతుంది, అంతే కానీ నేను తూచడం లేదు''

అంది ఆ పెద్దావిడ.

.. ఇక్కడ టెక్నిక్ ఏమీ లేదు.. పళ్లతో పాటు తాజాగా ఉంది మానవ సంబంధాలే.

...

ఇలా అన్ని మార్కెట్లలో కాసిని మానవ సంబంధాలు.. తమ పంటను అమ్ముకునే టెక్నిక్ తెలిసిన రైతులు ఉంటే అంతా బాగానే ఉండేది. రైతు అమాయకత్వాన్ని, మంచితనాన్ని అర్థం చేసుకున్న మార్కెట్ ఎప్పుడూ రైతును దగా చేస్తూనే ఉంటుంది.

శ్రమ విలువ, ఆకలి విలువ తెలిసిన రైతు గుండెల్లో కాసింత తడి ఉంటుందేమో కానీ, షాపింగ్ మాల్స్ ఎంత రేటు పెడితే అంతకు నోరు మూసుకుని కొనే కస్టమర్లు నాలుగు రూపాయల కొత్తిమీరను కూడా బేరమాడుతుండడం మనం చూస్తూనే ఉంటాం..

రూపాయి చాక్లెట్ నుంచి కోట్ల విలువైన కార్లదాకా మార్కెట్లో దొరికే ఏ వస్తువైనా తయారీదారు తన అమ్మకపు ధరను నిర్ణయించుకుని మార్కెట్‌కు వస్తాడు. తన వస్తువుకు మార్కెట్ ధరను ఏమాత్రం నిర్ణయించలేని తయారీదారుడు.. ఈ భూమ్మీద ఒక్క వ్యవసాయదారుడే. ఏ పంట రేటూ ఆయన అధీనంలో ఉండదు.. వ్యవసాయాధారిత భారతంలో ఇది అందరికీ తెలిసిన సత్యం. **ఎప్పుడూ మార్కెట్ అతన్ని దగా చేస్తూనే ఉంటుంది**

ఈ మధ్య కేజీ ధర 150–200 రూపాయల దాకా పెరిగిన టమాటా పంట ఒక్క రైతు ఇంటికైనా అంత డబ్బు తీసుకెళ్లిందా..? టమాటాకు అంత ధర రైతు నిర్ణయించగలుగుతాడా..? పోనీ అందులో సగం.. అనుమానమే...!. ధరను మార్కెట్, దళారులే నిర్ణయిస్తారు. వర్షం వచ్చినా రాకపోయినా, చలి పెరిగినా, ఉష్ణోగ్రతలు పెరిగినా, పంటలు బాగా పండినా, పండకపోయినా, వాతావరణం మారినా, రుతుపవనాలు మారినా.. కూరలు, పళ్లధరలు మారుతూనే ఉంటాయి... ఆ ధరలను దళారులు హెచ్చుతగ్గులకు గురి చేస్తూనే ఉంటారు. పెరిగిన దానిలో ఎంత వాటా రైతుకు చేరుతుందో, ధర తగ్గితే ఎవరు నష్టపోతున్నారో అందరికీ తెలిసిందే.

కౌలు ధర, విత్తనాలు, ఎరువులు.. కూలీధరలు, యంత్రాల ఖర్చు, అప్పులు ఇలా రకరకాల ఒత్తిళ్లలో నెలల తరబడి చమటోడ్చి మార్కెట్‌కు తెచ్చిన పంటకు తన ధర నిర్ణయించలేని నిస్సహాయ స్థితిలో ఎప్పుడూ రైతు ఉంటూనే ఉంటాడు.

ఈసారి దేశవ్యాప్తంగా అనేక కారణాల వల్ల కూరగాయల రేట్లు ఆకాశాన్నంటాయి. కేరళ, రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్.. ఏ రాష్ట్రమూ ఈ పెరుగుదలకు మినహాయింపు కాదు, నిమ్మకాయలు, అల్లం, పచ్చిమిర్చి, బెండ కాయలు.. అన్నీ పెరిగాయి. పెరిగిన తన పంట ధరలు చూసి రైతే ఆశ్చర్యపోయి ఉంటాడు. ఇప్పుడు మార్కెట్లో కనిపించే ఈ రేట్లు నేరుగా రైతుకు చేరితే వ్యవసాయం లాభసాటిగానే ఉండేది. పెరిగినప్పుడు దళారులు నొక్కేస్తారు. కానీ, తగ్గినప్పుడు మాత్రం ఆ బాధ, అప్పులు, నష్టాలు అన్నీ రైతు ఖాతాల్లోకే..

...

■ పెరిగిన ఉల్లి ధర ర్యాలీలు, ధర్నాలు. విపక్షాల గగ్గోలు, ఒకల్ సెక్షన్ల హడావుడి కేంద్రసర్కారులను కంగారు పెట్టగలిగింది. ఏకంగా ఢిల్లీ సర్కారును గద్దె దింపగలిగింది. కానీ, రేటు రాక, అమ్ముకోలేక, కన్నీళ్లతో, అప్పులతో రైతు రోడ్డు మీద పారబోసిన టమాటా, పశువులకు మేతగా వేసిన ఏ ఇతర పంటగానీ సర్కారు పీఠం కదిలించగలిగిందా..?

– ఇదీ రైతు భారతం..

అమ్మవారు

కొందరు వేదవేత్తలు భగవతీ అమ్మవారిని 'ద్రుహిణ గృహిణి' అంటారు. ద్రుహిణుడంటే త్రిమూర్తులలో బ్రహ్మ. 'ద్రుహిణ గృహిణి' సరస్వతి. మరికొందరు ఆమెను హరివల్లభ అయిన 'లక్ష్మి' అంటారు. ఇంకొందరు ఆమెను శివపత్ని 'అంబ' అంటారు.

కానీ, నిజానికి ఆమె ఈ ముగురమ్మలలో ఎవరూ కాదు అంటుంది ఆది శంకరుల 'సౌందర్యలహరి'. ఈ ముగురమ్మలూ ఆమె శక్తి అంశలు. ఆమె వాళ్ళకు అధిష్ఠాత్రిగా ఉన్న మూలపుటమ్మ. ఈ విశ్వాన్నంతా సృష్టి, స్థితి, లయల చక్రంలో భ్రమింపజేసే మహామాయాదేవి ఆమె. ఆదిశంకరులు ఆమెను 'పరబ్రహ్మ మహిషి'గా ప్రస్తావించారు.

పరబ్రహ్మ నిత్యమైన, సత్యమైన, అద్వితీయమైన, అవ్యక్తమైన అఖండ చైతన్యం. అనాద్యంతమైన ఉనికి గల 'సత్' పదార్థం. ఆయన జ్ఞాన స్వరూపుడు, ఆనంద మయుడు. అంతే. మరి, నామం, ఆకారం, లింగం ఇత్యాది లౌకిక లక్షణాలు లేని పదార్థానికి పట్టమహిషి ఎక్కడ?

జ్యోతిర్మయం

కొన్ని పరిస్థితులలో పదార్థం శక్తిగా మారగలదు. శక్తి పదార్థంగా కూడా మారగలదు. (అని భౌతిక శాస్త్రజ్ఞులు కూడా ఒప్పుకొంటారు.) పరబ్రహ్మ కల్పాంత సమయాలలో సృష్టిని ఉపసంహరించి నిష్క్రియుడిగా ఉంటాడు (పదార్థం కనక 'ఉంటుంది' అనాలి!). మళ్ళీ సృష్టి చేయాలనప్పుడు ఆ సృష్టిజేసే శక్తి ప్రకటితమౌతుంది. అది ఆయన శక్తి. ఆ పరబ్రహ్మనూ, ఆయనకున్న సృష్టి నిర్మాణశక్తినీ రెండుగా విభజించి చూడలేం. రెండూ ఒకటే. నిప్పునూ దానిలోని వేడినీ విభజించలేం.

నిప్పుకున్న శక్తి ఉష్ణ శక్తి. పరబ్రహ్మకున్న సృజన శక్తి పేరు మహామాయా శక్తి. అదే ఆది పరాశక్తి. ఈ బ్రహ్మాండాలూ, ఈ త్రిమూర్తులూ, వాళ్ళ దేవేరులూ, ఈ దేవీ దేవతలు అన్నీ ఆ శక్తి మహిమాంశలు. కనక 'ద్రుహిణ గృహిణి' వాగ్దేవికయినా, హరివల్లభ లక్ష్మికయినా, సాంబశివుడి దేవేరి అంబకయినా, ఆమూలపుటమ్మే అధిష్ఠాత్రి, ఆధారం. ఈ మూలపుటమ్మా, నామ రూప గుణ లింగాది లక్షణాలేవీ లేని ఆ అవ్యక్త పరబ్రహ్మ అవిభాజ్యులు. పదార్థంగా భావిస్తే పరబ్రహ్మ. శక్తిగా భావించినపుడు మహామాయ, భగవతి, అమ్మవారు, ఆది పరాశక్తి. 'పరబ్రహ్మ మహిషి' అంటే పరబ్రహ్మకున్న మహామాయాశక్తి. సృష్టి నిర్మాణ శక్తి.

– ఎం. మారుతి శాస్త్రి

గ్రహం అనుగ్రహం

శ్రీశోభకృత్‌నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం, **తిథి:** బ.ద్వాదశి రా. 8.09 వరకు, తదుపరి త్రయోదశి, **నక్షత్రం:** రోహిణి రా. 11.59 వరకు, తదుపరి మృగశిర, **వర్జ్యం:** ప. 3.45 నుండి 5.25 వరకు, **దుర్ముహూర్తం:** ఉ. 8.12 నుండి 9.04 వరకు, తదుపరి ప.12.31 నుండి 1.24 వరకు, **అమృతఘడియలు:** రా.8.42 నుండి 10.20 వరకు; **రాహుకాలం:** ఉ.10.30 నుండి 12.00 వరకు, **యమగండం:** ప.3.00 నుండి 4.30 వరకు, **సూర్యోదయం:** 5.36, **సూర్యాస్తమయం:** 6.35.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

ఉపాధిహామీ కింద 12 కోట్ల పనిదినాలు

- ఆ పథకం అమల్లో తెలంగాణ అగ్రగామి: మంత్రి ఎర్రబెల్లి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో 12 కోట్ల పనిదినాలు పూర్తి చేసే అవకాశం ఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. ఇందులో భాగంగా వచ్చే మెటీరియల్ కాంపొనెంట్‌తో అవసరమైన చోట్ల నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణానికి నిధులు ఖర్చు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఉపాధి హామీ పథకం అమలుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉపాధి హామీ అమల్లో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోందన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జేపీఎస్) పనితీరు మదింపుపై నియమించిన కమిటీ పని ప్రారంభించిందన్నారు. కమిటీ నివేదికలకు అనుగుణంగా జేపీఎస్‌లను విడతల వారీగా పర్మినెంట్ చేస్తామన్నారు. శాఖ పునర్ వ్యవస్థీకరణ కారణంగా ఇంజనీరింగ్ విభాగంలో 750 కొత్త పోస్టులు రావడంతో పాటు, అర్హులైన అందరికీ త్వరలోనే పదోన్నతులు కల్పిస్తామని మంత్రి చెప్పారు. కొత్తగా వచ్చే 750 పోస్టులకు సంబంధించి త్వరలో నోటిఫికేషన్ వెలువడొచ్చని చెప్పారు. ఈ సమీక్షలో పీఆర్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, డైరెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు.

ఎఫ్‌ఆర్‌వో హత్య కేసులో తెలంగాణకు సుప్రీం నోటీసులు



సాక్షి, న్యూఢిల్లీ: ఫారెస్టు అధికారి (ఎఫ్‌ఆర్‌వో) చలమల శ్రీనివాసరావు హత్య కేసులో నిందితుల పిటిషన్‌పై కౌంటరు దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శ్రీనివాసరావు హత్య కేసులో నిందితులు మడకంతుల, పొడియంనంగా బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం జస్టిస్ అభయ్ ఎస్‌ఓకా, జస్టిస్ సంజయ్ కరోల్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. కౌంటరు దాఖలు చేయడానికి మరింత సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది కోరారు. దీన్ని అనుమతించిన ధర్మాసనం రెండు వారాల్లో కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ ఆగస్టు 3కు వాయిదా వేసింది.

అవగాహన కేంద్రాలుగా రైతు వేదికలు

- విత్తనాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రైవేటు కంపెనీలు
- నానో యూరియాపై శిక్షణనిస్తున్న అధికారులు
- 2,601 రైతు వేదికల్లో 3 లక్షల మంది రైతులకు తరగతులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని 'రైతు వేదిక'లను ప్రైవేట్ విత్తన కంపెనీలు అవగాహన కేంద్రాలుగా వినియోగిస్తున్నాయి. ఈ వేదికల ద్వారా రైతులకు తమ విత్తనాల నాణ్యతను తెలియజేస్తున్నాయి. నకిలీ విత్తనాలను అరికట్టాలని, నాణ్యతలో తేడా వస్తే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచిస్తున్నాయి. రాష్ట్రంలో రైతు వేదికల్లో పలు కంపెనీలు రైతులకు అవగాహన కల్పిస్తున్నాయని వ్యవసాయశాఖ వర్గాలు వెల్లడించాయి.

ప్రభుత్వ.. ప్రైవేటు..

ప్రభుత్వం ఏర్పాటు చేసిన 2,601 రైతు వేదికల ద్వారా సీజన్ ప్రారంభానికి ముందుగా పెద్ద ఎత్తున రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. వారానికి మూడు, నాలుగు రోజులపాటు రైతులకు శిక్షణ ఇస్తున్నారు. వీటికి వ్యవసాయ, విద్యుత్, నీటిపారుదల, రెవెన్యూ, ఉద్యాన, పశు సంవర్ధకశాఖ అధికారులు హాజరవుతున్నారు. పలుచోట్ల ప్రైవేట్ కంపెనీలు కూడా విత్తనాలపై అవగాహన కల్పిస్తున్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటివరకు దాదాపు 3 లక్షల మంది రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

నకిలీ విత్తనాలకు చెక్..

పత్తి అధికంగా సాగయ్యే ప్రాంతాల్లోని రైతు వేదికల్లో ప్రైవేట్ కంపెనీలు రైతులకు అవగాహన కల్పిస్తున్నాయి. వానాకాలం సీజన్‌లో రాష్ట్రంలో అత్యధికంగా పత్తి పంటే సాగవుతుంది. ఈసారి కనీసం 65 లక్షల ఎకరాలకు తగ్గకుండా పత్తి సాగు చేయాలని రైతులకు ప్రభుత్వం పిలుపునిచ్చింది. అయితే రాష్ట్రంలో పత్తి విత్తనాలను మొత్తం ప్రైవేట్ కంపెనీలే సరఫరా చేస్తాయి. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా 1.5 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లను అందుబాటులో ఉంచాయి. అదే సమయంలో అనేక నకిలీ కంపెనీలు కూడా కేంద్రం నిషేధించిన బీజీ-3 విత్తనాలను సరఫరా చేస్తున్నాయి. నిషేధిత విత్తనాలను సరఫరా చేయకుండా అడ్డుకోవాలని అటు కంపెనీలు, ఇటు అధికారులు రైతు వేదికల్లో అన్నదాతలకు విజ్ఞప్తి చేస్తున్నారు. మొక్కజొన్న, సోయా, వరి, కంది వంటి విత్తనాల విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

నానో యూరియాకు ప్రోత్సాహం: ఈసారి రాష్ట్రంలో నానో యూరియాను పెద్ద ఎత్తున రైతులకు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. 8 లక్షల బాటిళ్ల నానో యూరియాను కేంద్రం రాష్ట్రానికి కేటాయించింది. దీనిపై రైతు వేదికల్లో రైతులకు శిక్షణ ఇస్తున్నారు. ప్రతీ రైతు వేదికలో ఒక్కో సెషన్‌లో 50 నుంచి 100 మంది రైతులకు గంట పాటు శిక్షణ ఇస్తున్నారు.

అన్నదాతలకు సూచనలు...: విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు సరైన అవగాహన కలిగి ఉంటేనే భవిష్యత్‌లో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చు.

- వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనాలి. ● గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయదారుల నుంచి ఎట్టి పరిస్థితుల్లో విత్తనాలు కొనుగోలు చేయకూడదు.
- బీజీ-3 పేరుతో చలామణీ అవుతున్న పత్తి విత్తనాలకు అనుమతి లేనందున ఈ విత్తనాలను కొనడం, అమ్మడం, సాగు చేయడం నేరం. ● కొనుగోలు చేసిన దుకాణం నుంచి నిర్ణీత ఫార్మాట్‌లో ఉన్న బిల్లు (రసీదు) తీసుకోవాలి. అంటే దుకాణదారుని అడ్రస్, పేరు, సీడ్ లైసెన్స్ నంబర్, జీఎస్టీ నంబరు మొదలైనవి ఉన్న రసీదును మాత్రమే రైతులు అంగీకరించాలి. రసీదుపై విత్తన కంపెనీ పేరు, విత్తన రకం పేరు, లాట్ నంబరు, గడువు తేదీ, డీలర్ సంతకం తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి.

రైతుబంధుకు బ్యాంకర్ల మోకాలడ్డు

- పంట రుణాలు రెన్యువల్ చేసుకోలేదని హోల్డ్‌లో రైతుల ఖాతాలు
- రైతుబంధుతోపాటు ధాన్యం డబ్బులు డ్రా చేసుకోలేని దుస్థితి
- ఖరీఫ్ సాగు ఖర్చులకు తిప్పలు పడుతున్న రైతులు
- బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు



ఈ రైతు పేరు నరేందర్‌గౌడ్. సంగారెడ్డి జిల్లా నాగులపల్లి గ్రామం. తన 2.62 ఎకరాలకు సంబంధించి రైతుబంధు కింద రూ.13,100 బ్యాంకు ఖాతాలో జమయ్యాయి. ఖరీఫ్ పంట సాగు ఖర్చుల కోసం డబ్బులు తీసుకునేందుకు వట్‌పల్లిలోని ఏపీజీవీబీ బ్యాంకుకెళ్లాడు. అయితే, బ్యాంకు అధికారులు రూ.1.60 లక్షల పంట రుణ బకాయి ఉందని, ఈ రుణాన్ని రెన్యువల్ చేసుకోనందున ఖాతాను హోల్డ్‌లో పెట్టామని చెప్పారు. దీంతో రైతుబంధు డబ్బులు డ్రా చేసుకోలేక నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది.



నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం తిరుమలాపూర్ డీకే గ్రామానికి చెందిన అంబయ్యకు మూడెకరాల భూమి ఉంది. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో రూ.80 వేల వరకు పంట రుణం ఉంది. ఇటీవల రైతుబంధు కింద ఖాతాలో జమ అయిన డబ్బులను పంట పెట్టుబడికి డ్రా చేసుకుందామంటే బ్యాంకర్లు అనుమతించడం లేదని అంబయ్య వాపోయాడు.



సంగారెడ్డి జిల్లా వట్‌పల్లిలోని ఏపీజీవీబీ బ్యాంకులో రైతుబంధు డబ్బులు డ్రా చేసుకునేందుకు వచ్చిన రైతులు

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: వానాకాలానికి సంబంధించి రైతుబంధు సాయాన్ని ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇప్పటివరకు ఐదెకరాల లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఐదెకరాల లోపు ఉన్న వారంతా చిన్న, సన్నకారు రైతులే ఉంటారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయాన్ని అందుకోకుండా బ్యాంకర్లు మోకాలడ్డుతున్నారు. పంట రుణం బకాయిలున్నాయంటూ ఈ రైతుబంధు డబ్బులను డ్రా చేసుకోనివ్వడం లేదు. ఆయా రైతుల ఖాతాలను హోల్డ్‌లో పెడుతున్నారు. ఈ డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేసి రైతులు తీవ్ర నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది.

ఒక్క శాఖలోనే 500 ఖాతాలు హోల్డ్

ఏపీజీవీబీ బ్యాంకుకు సంబంధించి సంగారెడ్డి జిల్లాలో 53 శాఖలు ఉన్నాయి. ఒక్క వట్‌పల్లి బ్రాంచ్‌లోనే సుమారు 500 మంది రైతుల ఖాతాలను బ్యాంకర్లు హోల్డ్‌లో పెట్టారు. వీరి ఖాతాల్లో జమ అవుతున్న రైతుబంధు, ధాన్యం డబ్బులను విత్‌డ్రా చేసుకోనివ్వడం లేదు. దీంతో రైతులు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. ఫీల్డ్ ఆఫీసర్ లేడని, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని బ్యాంకు అధికారులు చెప్పారు.

సాగు ఖర్చుల కోసం..

ప్రస్తుతం వానాకాలం పంట సీజను ప్రారంభమైంది. ఎరువులు, విత్తనాలు, ట్రాక్టర్ కిరాయి ఇలా సాగు ఖర్చుల కోసం రైతులకు డబ్బులు అవసరం ఉంటుంది. వచ్చిన రైతుబంధు డబ్బులను బ్యాంకర్లు ఇవ్వకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ ఖర్చుల కోసం తాము ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నదాతలు వాపోతున్నారు. అధిక వడ్డీకైనా అప్పు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, గత రబీ సీజనులో ధాన్యం విక్రయించిన రైతులకు ధాన్యం డబ్బులను ప్రభుత్వం వారి ఖాతాల్లో జమచేసింది. పంట రుణం రెన్యువల్ చేసుకోలేదంటూ ఈ డబ్బులను కూడా డ్రా చేసుకోనివ్వడం లేదని రైతులు వాపోతున్నారు.

రెన్యువల్ చేసుకుంది 20 శాతం లోపే..

రూ.లక్ష వరకు పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ రుణాలను ప్రభుత్వం విడతల వారీగా మాఫీ చేస్తోంది. మాఫీ కాని చాలామంది రైతులు తమ పంట రుణాలను రెన్యువల్ చేసుకోలేదు. కొన్ని నెలల్లోనే ఎన్నికలు ఉండటంతో ప్రభుత్వం ఎలాగైనా మాఫీ చేస్తుందని రెన్యువల్ చేసుకోలేదు. రుణాలను రెన్యువల్ చేసుకున్న రైతులు 20 శాతంలోపే ఉంటారని బ్యాంకర్లు చెబుతున్నారు. దీంతో మిగిలిన 80 శాతం మంది రైతుల్లో చాలామందికి ఇలాంటి సమస్య ఎదురవుతోందని అంచనా.

బదిలీపై వచ్చిన మేనేజర్లకు తెలియక

కొన్ని బ్రాంచ్‌లకు మేనేజర్లు ఇతర రాష్ట్రాల నుంచి బదిలీపై వస్తుంటారు. రైతుబంధు డబ్బులు ఆపొద్దని తెలియక వారు ఖాతాలను హోల్డ్‌లో పెడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. రైతుబంధు డబ్బులు ఆపొద్దని అన్ని బ్యాంకులకు ఆదేశాలిచ్చాం. ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరిస్తున్నాం. రుణమాఫీ అవుతుందనే కారణంగా చాలామంది పంట రుణాలను రెన్యువల్ చేసుకోవడం లేదు.
– గోపాల్‌రెడ్డి, లీడ్‌బ్యాంకు మేనేజర్, సంగారెడ్డి

'లక్ష'ణంగా.. 300 మంది బీసీలకు!

- కులవృత్తిదారులకు తొలివిడత ఆర్థిక సాయం పంపిణీ రేపటి నుంచే..: మంత్రి గంగుల
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 300 యూనిట్లు
- తర్వాత నిరంతరంగా పథకం కొనసాగిస్తాం
- అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా 15న సాయాన్ని అందిస్తామని వెల్లడి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల కులవృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని.. ఈ మేరకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం పంపిణీ శనివారం (ఈ నెల 15వ తేదీ) నుంచి ప్రారంభిస్తున్నామని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. తొలివిడతలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 300 మందికి సాయాన్ని అందిస్తామని, ఈ ఆర్థిక సాయం పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. మంత్రి గురువారం తన చాంబర్ నుంచి జిల్లా కలెక్టర్లతో బీసీ కులవృత్తిదారులకు ఆర్థిక సాయం పథకంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అర్హులైన బీసీ కులవృత్తిదారులకు సాయాన్ని అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

ఎమ్మెల్యేల చేతుల మీదుగా పంపిణీ

అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో సంబంధిత ఎమ్మెల్యేల చేతుల మీదుగా ఆర్థిక సాయం పంపిణీ చేపట్టాలని.. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులంతా హాజరయ్యేలా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. లబ్ధిదారులు ఆర్థిక సాయం అందుకున్న వెంటనే కులవృత్తులకు సంబంధించిన యూనిట్‌ను గ్రౌండింగ్ చేయాలని, ఇందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాగా.. బీసీ కులవృత్తుల వారికి ఆర్థికసాయం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 5.28లక్షల దరఖాస్తులు వచ్చాయని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. వాటి పరిశీలన పూర్తయిన వెంటనే అర్హుల జాబితాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని.. ఈ సొమ్ముతో కులవృత్తికి సంబంధించిన ముడిసరుకులు, పనిముట్లు కొనుగోలు చేసుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయ సమస్యలపై ఉద్యమం



హైదరాబాద్‌లో సమావేశమైన పీఆర్‌టీయూ నేతలు

సాక్షి, హైదరాబాద్: సమస్యల పరిష్కారం కోసం ఉద్యమానికి సన్నద్ధం కావాలని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ కోరారు. సంఘం అత్యవసర సమావేశం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకం సీపీఎస్ వచ్చేనాటికే జరిగిందని, అందువల్ల 6 వేల మంది ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 13 జిల్లాల్లో స్పౌజ్ బదిలీలు చేపట్టాలని కోరారు. సమావేశంలో మాజీ చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

గోదావరికి పెరుగుతున్న వరద

- జలాశయాల్లోకి చేరిన నీరు
- భద్రాచలంలో పునరావాస కేంద్రాలు సిద్ధం

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం/ఏటూరునాగారం: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గురువారం ఓ మోస్తరునుంచి భారీ స్థాయిలో వర్షం కురిసింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. అయితే, అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు, పాల్వంచ, సుజాతనగర్, సత్తుపల్లి, ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు తదితర మండలాల్లో మాత్రం భారీ వర్షపాతం నమోదైంది. దీంతో జలాశయాల్లోకి నీరు చేరి జలకళ సంతరించుకుంది. ఇక లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడగా, పలుచోట్ల లోలెవల్ వంతెనల పైనుంచి నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాగా, ఎగువన వదిలిన నీటితో భద్రాచలంలోని గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గురువారం రాత్రికి 15 అడుగులకు నీటిమట్టం చేరి స్నానఘట్టాలను తాకుతూ ప్రవహిస్తోంది. అయితే, ఇంకా వరద వస్తుండటంతో మరో రెండు అడుగులు పెరగొచ్చని అధికారులు అంచనా వస్తున్నారు. ఈమేరకు నీటిమట్టం పెరిగితే లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించేందుకు 12 చోట్ల పునరావాస కేంద్రాలను సైతం సిద్ధం చేశారు. కాగా, భద్రాచలం వద్ద గోదావరి గత ఏడాది ఇదే సమయానికి 71.3 అడుగులకు చేరిన విషయం విదితమే. ఇక భద్రాద్రి జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు ఎగువన ఉన్న ఛత్తీస్‌గఢ్ నుంచి భారీగా వరద వచ్చి చేరుతోంది. పూర్తి స్థాయి నీటిమట్టం 74 మీటర్లు కాగా, 71.80 మీటర్ల వద్ద క్రమబద్ధీకరించేందుకు గేట్లు ఎత్తి 2,196 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



తాలిపేరు ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడంతో దిగువకు వెళ్తున్న వరద

ఉగ్రగోదావరి....: ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ముళ్లకట్ట గోదావరి బ్రిడ్జి వద్ద గోదావరి నది సుమారు రెండు కిలోమీటర్ల వెడల్పుతో ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లోని బ్యారేజీల నుంచి నీరు విడుదల కావడం, వరద నీరు బ్రిడ్జి వద్ద ప్రవహిస్తుండటంతో ఇన్ని రోజులు వెలవెలబోయిన గోదావరి నిండుకుండలా మారింది. దీంతో పలువురు పర్యాటకులు సెల్‌ఫోన్‌లో వరద అందాలను బంధించారు.

సీఎంను నిలదీద్దాం, రా.. హిమాన్షు!

- పాఠశాలల సమస్యలపై టీజీవీపీ పిలుపు

నిజామాబాద్ అర్బన్: సీఎం కేసీఆర్ మనవడు, మంత్రి కేటీఆర్ కుమారుడు హిమాన్షు హైదరాబాద్‌లోని కేశవనగర్ ప్రభుత్వపాఠశాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయడంపై తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) వినూత్న రీతిలో స్పందించింది. ఒకే ఫ్లెక్సీలో హిమాన్షును ఒకవైపు అభినందిస్తూ.. మరోవైపు సమస్యలపై సీఎంను నిలదీద్దాం రావాలంటూ స్వాగతం పలికింది. 'ఒక్క స్కూల్ కాదు, తెలంగాణలోని అన్ని పాఠశాలలను మారుద్దాం.. టీజీవీపీలోకి స్వాగతం.. కలిసి ఉద్యమిద్దాం.. మీ తాతను నిలదీద్దాం'అని ఫ్లెక్సీలో పేర్కొంది. నిజామాబాద్ నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గురువారం టీజీవీపీ నిరసన తెలిపింది. టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పాఠశాలల్లో బెంచీలు సరిగ్గా లేవని, వర్షాలకు భవనాలపై పెచ్చులు ఊడిపోతున్నాయని, కరెంట్ షాక్, పాము కాటుతో విద్యార్థులు మరణిస్తున్న దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హిమాన్షు కార్యక్రమంతో కళ్లు తెరవాలని కోరారు. కార్యక్రమంలో టీజీవీపీ నగర అధ్యక్షుడు అఖిల్, దేవేందర్, నేతలు ప్రశాంత్, సన్నీ, రాహుల్, మాధవ్, ధీరజ్, ఫణీందర్, రాకేష్, రాజేందర్ పాల్గొన్నారు.

ట్రిబ్యునల్‌కి పరిధి లేదు!

- 'పాలమూరు'కు 90 టీఎంసీల కేటాయింపుపై సమీక్ష తగదు
- ఏపీ అభ్యంతరాలను తోసిపుచ్చాలి
- కృష్ణా ట్రిబ్యునల్-2 ఎదుట తెలంగాణ వాదనలు

సాక్షి, హైదరాబాద్: ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా సమ కేటాయింపులు జరిపే అధికారం తమకు లేదని కృష్ణా ట్రిబ్యునల్-2 చైర్మన్ జస్టిస్ బ్రిజేశ్‌కుమార్ మరోసారి స్పష్టం చేశారు. తాత్కాలిక ప్రాతిపదికన తెలంగాణకు కేవలం 299 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయించడం..బేసిన్ ప్రమాణాల ప్రకారం ఏమాత్రం సమంజసమని తెలంగాణ రాష్ట్రం వాదించగా.. ఆయన పై విధంగా స్పందించారు. దీంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 90 టీఎంసీలను కేటాయిస్తూ తాము జారీ చేసిన జీవోను సమీక్షించే అధికారంసైతం కృష్ణా ట్రిబ్యునల్-2కి ఉండదని, అపెక్స్ కౌన్సిల్ పరిధిలోకి ఈ అంశం వస్తుందని తెలంగాణ స్పష్టం చేసింది. ఈ జీవోను రద్దు చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన ఇంటర్‌లాక్యూటరీ అప్లికేషన్(ఐఏ)ను తోసిపుచ్చాలని కోరింది. బ్రిజేశ్‌కుమార్ నేతృత్వంలోని కృష్ణా ట్రిబ్యునల్-2 గురువారం ఢిల్లీలో ఏపీ దాఖలు చేసిన ఐఏపై విచారణ నిర్వహించగా, తెలంగాణ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ ఈ మేరకు వాదనలు వినిపించారు.

కేటాయించింది నికర జలాలే

బచావత్ ట్రిబ్యునల్(కృష్ణా ట్రిబ్యునల్-1) ప్రాజెక్టుల వారీగా కాకుండా గంపగుత్తగా రాష్ట్రాలకు నీటి కేటాయింపులు జరిపిందని వివరించింది. ఆ నీళ్లను ఏ ప్రాజెక్టులకైనా కేటాయించుకునే వెసులుబాటు రాష్ట్రాలకు కల్పిస్తూ గతంలో సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందని తెలంగాణ గుర్తు చేసింది. దీని ఆధారంగానే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయింపులు చేసుకున్నామని స్పష్టం చేసింది. మైనర్ ఇరిగేషన్‌లో తెలంగాణకు కేటాయించిన 89 టీఎంసీల్లో వాడుకోని 45 టీఎంసీలను ఈ ప్రాజెక్టుకు కేటాయించినట్టు వివరించింది. పోలవరం ద్వారా గోదావరి జలాలను కృష్ణాకు తరలిస్తున్నందున, నాగార్జునసాగర్ ఎగువ రాష్ట్రాలకు కేటాయించిన 80 టీఎంసీల కోటా నుంచి మరో 45 టీఎంసీలను పాలమూరు-రంగారెడ్డికి కేటాయించినట్టు తెలిపింది.



ప్రాజెక్టుకు నికర జలాలనే కేటాయించినట్టు వాదనలు వినిపించింది. గోదావరికి కృష్ణా జలాల మళ్లింపునకు ప్రతిఫలంగా వచ్చిన 80 టీఎంసీల నుంచి 30 టీఎంసీలను 2013లో ఉమ్మడి రాష్ట్రంలో టెక్నికల్ అడ్వైజరీ కమిటీ శ్రీశైలం ఎడమగట్టు కాల్వ(ఎస్‌ఎల్‌బీసీ)కి కేటాయించిందని గుర్తు చేసింది. ఎస్‌ఎల్‌బీసీకి ప్రాజెక్టుకు కేటాయించిన 30 టీఎంసీలను పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు తిరిగి కేటాయించినట్టు వెల్లడించింది. ఏ ప్రాజెక్టుకూ కేటాయించని జలాలను బేసిన్ లోపలి ప్రాజెక్టులకు కేటాయించాల్సి ఉంటుందని, అందుకే పాలమూరు-రంగారెడ్డికి కేటాయించినట్టు తెలిపింది. నికర జలాలనే కేటాయించినందున ఏపీ అభ్యంతరాలను తోసిపుచ్చాలని సూచించింది. తెలంగాణ వాదనలు గురువారంతో ముగియగా, శుక్రవారం ఏపీ వాదనలు వినిపించనుంది.

గుడ్డు కూర కోసం గొడ్డలితో నరికాడు

- భార్యను హత్య చేసిన భర్త



శంకరమ్మ

చెన్నూర్ రూరల్: కట్టుకున్న భర్త కాలయముడయ్యాడు. మద్యానికి బానిసగా మారి కోడిగుడ్ల కూర కోసం గొడవపడి భార్యను గొడ్డలితో నరికి చంపాడు. ఈ సంఘటన మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. చెన్నూర్ పట్టణ సీఐ వాసుదేవరావు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గాలిపెల్లి పోశం కొంతకాలంగా మద్యానికి బానిసగా మారాడు. ఏ పనీ చేయకుండా రోజూ భార్య శంకరమ్మతో గొడవ పడేవాడు. రోజూలాగే బుధవారం రాత్రి పోశం మద్యం తాగి ఇంటికి వచ్చాడు. భర్తకు శంకరమ్మ వంకాయ కూరతో అన్నం వడ్డించింది. మధ్యాహ్నం చేసిన కోడిగుడ్లకూర అంతా అయిపోయిందా అంటూ ఆమెతో గొడవ పడ్డాడు. కోపం పెంచుకున్న పోశం గురువారం వేకువజామున మూడు గంటల ప్రాంతంలో నిద్రిస్తున్న శంకరమ్మ మెడపై గొడ్డలితో దాడి చేశాడు. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఎల్లక్కపేటలోని చెన్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే శంకరమ్మ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. నిందితుడు పరారీలో ఉన్నాడని, కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సమగ్ర శిక్షా, అమరావతి

ఆంధ్రప్రదేశ్ యావత్ రాష్ట్రంలో సేవల కోసం పటమట, విజయవాడ వద్ద గల సమగ్ర శిక్షా, అమరావతిలో ప్రతిపాదన కోసం అభ్యర్థన(Rfp) నోటీస్ RFP No. 01 to 02/TOEFL/Primary & Junior/2023-24, తేది:11.07.2023 కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా ప్రతిపాదనల కోసం అభ్యర్థన కోరబడుతుంది. RFP డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 12.07.2023న మ.3.00 గం.ల నుండి, RFP స్వీకరణకు ఆఖరి తేది : **26.07.2023న మ.3.00 గం.వరకు, గమనిక:** తదుపరి వివరాలను **https://tender.apeprocurement.gov.in**లో చూడవచ్చును లేదా 0866-2428599, 9972925761పై సంప్రదించవచ్చును.
సం/- స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్
DIPR RO No.2204PP/CL/Advt/1/1/2021-22, Dt: 13.07.2023

పురపాలక సంఘ కార్యాలయం : మంచిర్యాల, జిల్లా: మంచిర్యాల
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

మంచిర్యాల మున్సిపాలిటీ నందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు No: E1/112/MNCL/2023-24/1, Date:12/07/2023 ప్రకారం రూ.184.00 లక్షల నిధులతో (12) పనులు చేపట్టుటకు గాను అర్హత గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి. టెండరు తేదీల వివరాలు:

S.No.	NIT No.	Downloading Start Date	Downloading End Date
1	E1/112/MNCL/2023-24/1	14-07-2023, 5:30 pm	22-07-2023, 5:30 pm

తదుపరి వివరములకు కమీషనర్, మున్సిపల్ ఇంజనీర్, మంచిర్యాల మున్సిపాలిటీ గారిని సంప్రదించు ఫోన్ నెం.9849905886, 9849906721 లేదా **www.tender.telangana.gov.in** సైట్ నందు చూడవచ్చును.
DIPR RO No.4204-PP/CL/Advt/1/2023-24, Dt.13.07.2023 సం/- కమిషనర్, మంచిర్యాల మున్సిపాలిటీ

వరంగల్ మహానగర పాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

Tender Notice No. EE/Circle-I/GWMC/CTN/12/e-procurement/2023-24 తేది: 12-07-2023
పనుల సంగ్రహం: 8 నం.ల సివిల్ పనులు: **రూ. 279.00 లక్షలు.** ఆన్‌లైన్ బిడ్ల దాఖలుకు ఆఖరి తేదీ, సమయం: 24-07-2023న సా॥ 4.00 గం. వరకు, బిడ్లు తెరచుట: 24-07-2023న సా॥ 4.30 గం.లు, సంప్రదించు వివరాలు: EE., సర్కిల్-I, GWMC, పిన్-506002. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @ www.tender.telangana.gov.in లో చూడవచ్చును. పనుల డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 15-07-2023న ఉ॥ 10.30 గం.ల నుండి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వరంగల్ మహానగర పాలక సంస్థ
DIPR RO No.4203-PP/CL/Advt/1/2023-24, Dt. 13.07.2023

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం
ఇ-మెయిల్: knrcmnr@rediffmail.com
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

No.E1/DB/MCK/8201/147/MCK/2023-24 తేది: 12-07-2023
కరీంనగర్ సిటీలో F.Y. 2023-2024 లో అంతిమయాత్ర మరియు అఖరీసఫర్ పథకం క్రింద అంత్యక్రియల కొరకు ఏర్పాట్లు అంచనా వ్యయం: 90.00 లక్షలు మరియు MGF క్రింద 6 నం.ల అభివృద్ధి పనులు అంచనా వ్యయం: రూ.96.90 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 14-07-2023న సా.4.00 గం.లు, బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 21-07-2023న సా.4.00 గం.లు. తదుపరి వివరాలను వెబ్‌సైట్ **www.tender.telangana.gov.in**లో చూడవచ్చును.
సం/- కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్, కరీంనగర్
DIPR RO No.4199-PP/CL/Advt/1/2023-24, Dt 13.07.2023

మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం: ఖమ్మం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

NIT No. 22/DB/KMC/E621/2023-24 తేది: 14-07-2023
1 (ఎ) మొత్తం పనుల సంఖ్య: 1నం. (బి) పనుల స్వభావం: (i) SUDA నిధుల నుండి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఈనాడు ఆఫీస్ జంక్షన్ నుండి ఫుట్టకోట వరకు రోడ్డు వెడల్పు చేయుట మరియు అభివృద్ధి (2) పని మొత్తం విలువ: రూ. 740.00 లక్షలు, (3) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 14-07-2023న ఉ॥ 10.30 గం॥ (4) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 01-08-2023 సా॥4.00 గం॥ (5) బిడ్ తెరుచు తేది: 01-08-2023 సా॥ 4.30 గం. (3) కార్యాలయం లో సంప్రదించుటకు అధికారి పేరు మరియు చిరునామా. మొబైల్ నం. 7093972078 (అసిస్టెంట్ ఇంజనీర్)
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్
DIPR RO No.4197-PP/CL/Advt/1/2023-24, Dt. 13.07.2023

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ కార్యాలయం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

టెండరు నోటీస్ నం.E2/1447/2023 తేది: 12-07-2023
పనుల సంఖ్య: (02) నం.లు, అంచనా కాంట్రాక్టు విలువ: రూ.239.64 లక్షలు, బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 18-07-2023న ఉ.11.00 గం.లు, బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది, సమయం: 25-07-2023న మ.3.00 గం.లు, PQ స్టేజ్ తెరచు తేది: 25-07-2023న మ.3.30 గం.లు, కమర్షియల్ స్టేజ్ తెరచు తేది: 25-07-2023న సా.4.00 గం.లు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ అనగా **www.eprocurement.gov.in** లో చూడవచ్చును. బిడ్లు కోరే అధికారి: కమిషనర్, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ, ఫోన్: 9849905920.
సం/- (డి. ప్రదీప్ కుమార్), కమిషనర్, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ
DIPR RO No.4207-PP/CL/Advt/1/2023-24, Dt: 13.07.2023

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఇ-టెండరు ప్రకటన

దిగువ తెలిపిన ఎక్విప్‌మెంట్ మరియు మెటీరియల్ సరఫరా చేసేందుకు TSTRANSCO వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ క్రింద ఆన్‌లైన్ బిడ్లు కోరుతున్నారు: (1) స్పెసిఫికేషన్ నం.: **TSPMM41-24/2023-** ఎనర్జీ మీటర్స్ (0.2S)-1389 నం.లు. (2) స్పెసిఫికేషన్ నం.: **TSPMM23-25/2023-** హెడ్‌స్పేస్ ఆటో శాంప్లర్‌తో ఫుల్లీ ఆటోమెటిక్ అండ్ కాంప్రహెన్సివ్ కంప్యూటర్ కంట్రోల్డ్ మోడల్ గ్యాస్ క్రొమటోగ్రాఫ్ సరఫరా (TOGA). (3) స్పెసిఫికేషన్ నం.: **TSPMM11-26/2023-** 33kV ఐసోలేటర్ మెటాలిక్స్. బిడ్డర్లు/ టెండరుదార్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ అనగా **www.tender.telangana.gov.in (Telangana State)** లో తదుపరి వివరాలను పొందవచ్చును మరియు టెండరు షెడ్యూల్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. సంప్రదించు నం.లు: చీఫ్ ఇంజనీర్/P&MM, TSTransco, ఫోన్: **040-23396000, Extn: 3670/ 3583/ 3276/ 3522/ 3460/ 3357/ 3736/ 3636, ఫ్యాక్స్: 040-23303736, www.tstransco.in.**
R.O.No.14/23 సం/- చీఫ్ ఇంజనీర్/P&MM

JAWAHARLAL NEHRU ARCHITECTURE AND FINE ARTS UNIVERSITY
Mahaveer Marg, Masab Tank, Hyderabad-028
NOTIFICATION FOR ADMISSIONS INTO UG & PG PROGRAMS UNDER INTERNATIONAL QUOTA - 2023

Jawaharlal Nehru Architecture Fine Arts University, Hyderabad is inviting applications from the eligible candidates for admissions into the following UG & PG Programs offered in the Constituent Colleges, JNAFAU under International Quota for the Academic Year 2023-24.
The application form, eligibility, fee structure and other details are available in the University website **www.jnafau.ac.in.** Eligible candidates who wish to apply may submit filled in application form (IS20), photocopies of relevant documents/certificates and Application fee & Processing Fee (refer to fee structure available in the website for fee to be paid and mode of payment) at the office of the Director, International Relations Cell, Jawaharlal Nehru Architecture And Fine Arts University, Mahaveer Marg, Masab Tank, Hyderabad-028.
The last date for submission of filled in application form is 28-07-2023 for B. Arch and 14-08-2023 for all other programs.
Note: For detailed information regarding programs, eligibility, important dates, fee structure, admissions procedure and latest updates visit website **www.jnafau.ac.in.** Contact: 040-2331 9482 or 8074700647.
No: JNAFAU/IRC/UG&PG/1 dt: 13-07-2023
Sd/- Director, IRC
DIPR RO No.4241-PP/CL/Advt/1/2023-24, Dt:13.07.2023

తెలంగాణ ప్రభుత్వం
ఆర్థిక (డి.సి.యం.) శాఖ
పత్రికా అధికార వార్త తేది: 14.07.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖ నోటిఫికేషన్ నెం.213 (ఎల్)/డి.సి.యం.111/2013 తేది: 08.08.2013 ప్రకారం జారీ అయిన **9.71% శాతం ఆంధ్రప్రదేశ్ యస్.డి.ఎల్ 2023**న **తేది: 13.08.2023** వరకు అయిన వడ్డీతో **14.08.2023**న తిరిగి చెల్లించడమవుతుందని సమాచారార్థం ప్రకటించడమయింది **(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తర్వాత తెలంగాణకు వర్తిస్తుంది).** ఒకవేళ, ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం, పైన పేర్కొన్న సదరు తేదీని నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ చట్టం 1881, క్రింద సెలవు దినంగా ప్రకటించిన పక్షంలో, రుణాన్ని ఆ రోజుకు ముందు పనిరోజున, రాష్ట్రంలోని చెల్లింపు కార్యాలయాలు చెల్లిస్తాయి. **14.08.2023 తేది నుండి, అపైన రుణంపై ఎటువంటి వడ్డీ ఉండదు.**

2. 2007, ప్రభుత్వ అన్యాక్రాంత హామీ పత్రచట్టం రక్షణ నిబంధనలలోని 24(2), 24(3) ఉప నిబంధన ప్రకారం, సబ్సిడరీ జనరల్ లెడ్జర్ లేదా కాన్‌స్టిట్యూయెంట్ సబ్సిడరీ జనరల్ లెడ్జర్ అకౌంట్ లేదా స్టాక్ సర్టిఫికేట్ రూపంలో ప్రభుత్వ సెక్యూరిటీని కలిగివున్న రిజిస్టర్డు హోల్డరుకు పరిపక్వ మొత్తాల చెల్లింపును అతని బ్యాంకు సంబంధ వివరాలను చేర్చుతూ పే ఆర్డరు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నిధులను అందుకొనే సదుపాయం కలిగివున్న ఏదేని బ్యాంక్‌లో అకౌంటు హోల్డరు ఖాతాకు జమచేయడం ద్వారా గాని చేయాలి. సెక్యూరిటీలకు సంబంధించి చెల్లింపు చేసే కార్యం కోసం అట్టి ప్రభుత్వ సెక్యూరిటీల ఒరిజినల్ సబ్‌స్క్రైబరు లేదా తరువాతి హోల్డర్లు ఆయా సందర్భాన్నిబట్టి వడ్డీ చెల్లింపు కోసం వారి బ్యాంకు ఖాతా వివరాల కోసం సంబంధించిన వారు వ్రాయించుకున్న/నమోదు చేసుకున్న బ్యాంకు లేదా ట్రెజరీ/సబ్-ట్రెజరీ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దాని అనుబంధ బ్యాంకులకు ఆయా సందర్భాన్ని బట్టి సమర్పించాలి.

3. ఏమైనప్పటికీ బ్యాంకు ఖాతా సంబంధ వివరాలు లేనప్పుడు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నిధులను తీసుకోవడం తప్పనిసరి కానప్పుడు **9.71% శాతం ఆంధ్రప్రదేశ్ యస్.డి.ఎల్ 2023** హోల్డర్లకు గడువు తేదీన తిరిగి చెల్లింపును చేయడానికి గాను, వారి సెక్యూరిటీలను పబ్లిక్ ఋణ కార్యాలయంలో 20 రోజుల ముందుగా అందజేయాలి. సెక్యూరిటీల వెనుక వైపున ఈ క్రింది విధంగా వ్రాసి తిరిగి చెల్లింపు కోసం సెక్యూరిటీలను సమర్పించాలి.

"ధ్రువపత్రాలపై రావలసిన అసలు మొత్తం అందింది."

4. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దానికి చెందిన ఏదైనా అనుబంధ బ్యాంకులు ట్రెజరీ పనిని నిర్వహించే చోట్ల, సెక్యూరిటీలు స్టాకు సర్టిఫికేట్ల రూపంలో ఉన్నట్లయితే, వాటిని సంబంధిత బ్యాంకు బ్రాంచిలో సమర్పించాలి. ట్రెజరీలో లేదా సబ్-ట్రెజరీలో కాదని ముఖ్యంగా గమనించాలి.

5. చెల్లింపు కోసం సెక్యూరిటీలను వ్రాయించుకున్న చోట కాకుండా ఇతర చోట్ల చెల్లింపు తీసుకోవాలని కోరుకొనేవారు వాటి వెనుక వైపు వ్రాసి, రిజిస్టరు చేసిన, బీమా చేసిన పోస్టు ద్వారా సంబంధిత ప్రజారుణం కార్యాలయానికి వాటిని పంపించాలి. ప్రజారుణ కార్యాలయం ఏదైనా ట్రెజరీ/సబ్-ట్రెజరీ లేదా **తెలంగాణ రాష్ట్రం**లో ప్రభుత్వ ట్రెజరీ పనిని నిర్వహించే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దాని అనుబంధ బ్యాంకులలో చెల్లించదగే డ్రాఫ్టును జారీ చేయడం ద్వారా చెల్లింపులు చేస్తుంది.
సం/- కె. రామకృష్ణారావు
ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ
DIPR RO No.1000-DP/CL/Advt/1/2023-24, Dt:13-07-2023

క్లుప్తంగా...

దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసు...
నలుగురికి పదేళ్ల జైలు

సాక్షి, న్యూఢిల్లీ/హైదరాబాద్: హైదరాబాద్‌లో దిల్‌సుఖ్‌నగర్ సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పేలుళ్లకు కుట్ర చేసిన కేసులో ఇండియన్ ముజాహిదీన్‌కు చెందిన నలుగురికి ఎన్‌ఐఏ ప్రత్యేక కోర్టు బుధవారం పదేళ్ల జైలు శిక్ష విధించింది. వీరిలో డానిశ్ అన్సారీ, అఫ్తాబ్ ఆలం (బిహార్), ఇమ్రాన్ ఖాన్ (మహారాష్ట్ర), ఒబైదుర్ రెహ్మాన్ (హైదరాబాద్) ఉన్నారు. వీరికి 2006 వారణాసి పేలుళ్లకు, 2007 ఫైజాబాద్, లక్నో పేలుళ్లు, 2008 జైపూర్, ఢిల్లీ, అహ్మదాబాద్ వరుస పేలుళ్లు, 2010 బెంగళూరు స్టేడియం పేలుడు, 2013 హైదరాబాద్ జంట పేలుళ్లతో సంబంధాలున్నట్లు ఎన్‌ఐఏ పేర్కొంది. పాకిస్తాన్‌కు చెందిన కుట్రదారులతో కలిసి పథక రచన చేసినట్టు వివరించింది. ఈ కేసుల్లో ప్రత్యేక కోర్టు ఇప్పటికే యాసిన్ భక్తల్ తదితరులపై అభియోగాలు మోపడం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా ఎన్‌ఐఏ ఢిల్లీ వీరిని 2013 జనవరి–మార్చి మధ్య అరెస్టు చేసింది.

సాంబార్ ఇవ్వనందుకు రూ.3,500 జరిమానా!


పాట్నా: మసాలా దోసతో పాటు సాంబారు ఇవ్వనందుకు కస్టమర్‌కు రూ.3,500 జరిమానా చెల్లించాలని బిహార్‌లో ఓ హోటల్‌ను వినియోగదారుల కమిషన్ ఆదేశించింది. రూ.140 పెట్టి కొనుక్కున్న స్పెషల్ మసాలా దోసకు సాంబార్ ఇవ్వలేదంటూ మనీశ్ గుప్తా అనే లాయర్ కమిషన్‌ను ఆశ్రయించాడు! పుట్టిన రోజు సందర్భంగా బక్సర్‌లోని నమక్ రెస్టారెంట్‌కు వెళ్లాడు. స్పెషల్ దోశ పార్సిల్ చేయించుకుని తీసుకెళ్లాడు. ఇంటికెళ్లి చూస్తే సాంబార్ లేదు. హోటల్‌కు ఇదేమిటని నిలదీస్తే, 'రూ.140కి హోటల్ మొత్తం రాసిస్తారా?' అంటూ ఓనర్ వెటకారం చేయడంతో అతనికి మనీశ్ లీగల్ నోటీసు పంపించాడు. స్పందించకపోవడంతో వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు.

కమలా హారిస్ రికార్డు

వాషింగ్టన్: అమెరికా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన తొలి భారత సంతతి మహిళగా చరిత్ర సృష్టించిన కమలా హారిస్(58) మరో రికార్డు నెలకొల్పారు. భారత సంతతికి చెందిన కల్పనా కోటగల్‌ను అమెరికా సమాన ఉద్యోగ అవకాశాల కమిషన్ సభ్యురాలిగా నియమించే విషయంలో ఆమె టై–బ్రేకింగ్ ఓటు వేశారు. సెనేట్‌లో బుధవారం ఓటింగ్ జరిగింది. కల్పనా కోటగల్‌ను నియమించాలన్న ప్రతిపాదనకు అనుకూలంగా, వ్యతిరేకంగా సమాన సంఖ్యలో ఓట్లు పోలయ్యాయి. దీంతో ఉపాధ్యక్షురాలిగా కమలా హ్యారిస్ టై–బ్రేకింగ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అమెరికా చరిత్రలో ఉపాధ్యక్షుడు ఇలాంటి ఓటు హక్కు వినియోగించుకోవడం 191 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి.

ఆవలి దిక్కున... జాబిలి చిక్కేనా!

ప్రతిష్టాత్మక చంద్రయాన్-3 ప్రయోగం నేడే



జాబిల్లిపై ఇప్పటిదాకా ఎవరూ అడుగు పెట్టని దక్షిణ దిశను ముద్దాడాలన్న చిరకాల లక్ష్యాన్ని సాధించేందుకు ఇస్రో మరోసారి సన్నద్ధమవుతోంది. చంద్రయాన్-3 మిషన్‌ను నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి మోసుకెళ్లేందుకు ఇస్రో గెలుపు గుర్రం, బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం-3 సిద్ధమవుతోంది. ఈ మిషన్‌ను దిగ్విజయంగా పూర్తి చేసి నాలుగేళ్ల నాటి చంద్రయాన్-2 వైఫల్యం తాలూకు చేదు జ్ఞాపకాలను చెరిపేయాలని ఇస్రో పట్టుదలగా ఉంది. ఈ నేపథ్యంలో భారత్‌తో పాటు ప్రపంచ దేశాలన్నింటి కళ్లూ అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ ప్రయోగంపైనే నిలిచాయి...

విజయవంతమైతే చంద్రుని దక్షిణ ధ్రువం చేరిన తొలి దేశంగా భారత్
దాంతో ప్రపంచ దేశాలన్నింటి చూపూ భారత్ వైపే

- చంద్రయాన్-2 వైఫల్యం నేపథ్యంలో సకల జాగ్రత్తలు తీసుకుంటున్న ఇస్రో
- మధ్యాహ్నం 2.35 గంటలకు ప్రయోగం
- సిద్ధంగా ఎల్‌వీఎం3 బాహుబలి రాకెట్
- గురువారమే మొదలైన కౌంట్‌డౌన్

- సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా)


ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. ప్రతిష్టాత్మక చంద్రయాన్-3 మిషన్‌ను చంద్రుని దక్షిణ ధ్రువంపైకి పంపేందుకు సర్వం సిద్ధమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) రెండో ప్రయోగవేదిక నుంచి శుక్రవారం మధ్యాహ్నం 2.35 గంటలకు ఇస్రో బాహుబలి రాకెట్‌గా పేరొందిన ఎల్‌వీఎం3-ఎం4 ఉపగ్రహ వాహక నౌక ద్వారా ఈ ప్రయోగం జరగనుంది. ఇందుకు అన్ని ఏర్పాట్లనూ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఇప్పటికే పూర్తి చేసింది. ప్రయోగానికి 25 గంటల పై చిలుకు కౌంట్‌డౌన్ గురువారం మధ్యాహ్నం 1.05కు మొదలైంది. 2019 జులై 15న చంద్రయాన్-2కు ఏర్పాట్లన్నీ చేశాక చివరి గంటలో రాకెట్‌లోని మూడో దశ క్రయోజనిక్ ఇంజిన్‌లో సాంకేతిక లోపంతో ప్రయోగాన్ని ఆపేయాల్సి రావడం, ఏడు రోజుల్లో దాన్ని సరి చేసి జులై 22న ప్రయోగం జరపడం తెలిసిందే. ఈసారి ఇప్పటిదాకా ప్రపంచంలో ఏ దేశమూ వెళ్లని చంద్రుడి రెండో వైపుకు ల్యాండర్, రోవర్‌లను పంపనున్నారు. దాంతో అన్ని దేశాల చూపూ భారత్‌వైపే ఉంది! అందుకే ఈసారి గురి తప్పొద్దనే పట్టుదలతో ఇస్రో సకల జాగ్రత్తలూ తీసుకుంటోంది. ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ బుధవారం నుంచీ షార్‌లోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలతో సమీక్షిస్తున్నారు.

పెరిగిన కౌంట్‌డౌన్...

ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్‌కు 25.30 గంటల కౌంట్‌డౌన్ సమయం తీసుకున్నారు. ముందుగా 24 గంటలే అనుకున్నా సాంకేతిక సమస్యలతో సమయాన్ని గంటన్నర పాటు పెంచారు. రాకెట్‌కు రెండో దశ ఎల్-110లో ద్రవ ఇంధనం నింపే ప్రక్రియను గురువారం అర్ధ రాత్రికే పూర్తి చేశారు. అనంతరం లెవెల్ 1, 2 తనిఖీలు, రాకెట్‌లో హీలియం నింపడం, ఎలక్ట్రికల్ తదితర వ్యవస్థలను సరి చూసుకోవడం వంటివి జరుగుతాయి.

చంద్రుడి గుట్టు విప్పేందుకే...

చంద్రున్ని లోతుగా అధ్యయనం చేసి, అక్కడ దాగున్న అనేకానేక రహస్యాలను వెలికి తీయడమే చంద్రయాన్-3 ప్రయోగం ప్రధాన లక్ష్యం...



చంద్రయాన్-3 బరువు **3,920** కిలోలు

ఇందులో ప్రొపల్షన్ మాడ్యూల్ 2,145 కిలోలు, ల్యాండర్ 1,749 కిలోలు, రోవర్ 26 కిలోలుంటాయి.

చంద్రయాన్-2 వైఫల్యంతో చంద్రుడిపై ఇస్రో పరిశోధనలు ఆగిపోయాయి. చంద్రయాన్-2లో 14 పేలోడ్స్ పంపగా చంద్రయాన్-3లో 5 ఇస్రో పేలోడ్స్, 1 నాసా పేలోడ్‌ను మాత్రమే పంపుతున్నారు.

చంద్రయాన్-3 ప్రపొల్షన్ మాడ్యూల్, ల్యాండర్, రోవర్లలో అత్యాధునిక సాంకేతిక పరికరాలను అమర్చి పంపుతున్నారు.

ఇందుకోసం ఇస్రో శాస్త్రవేత్తలు 2 నెలలుగా అహర్నిశలు శ్రమిస్తున్నారు.

దక్షిణ ధ్రువంపై దిగాలని...



ఇప్పటి దాకా ఎన్నో దేశాలు చంద్రునికి ముందు వైపు, అంటే ఉత్తర ధ్రువంపై పరిశోధనలు చేశాయి. భారత్ మాత్రం చంద్రయాన్-1 నుంచి తాజా చంద్రయాన్-3 దాకా చంద్రుని వెనుక వైపు, అంటే దక్షిణ ధ్రువాన్ని పరిశోధించేందుకే ప్రయత్నిస్తూ వస్తోంది. అందులో భాగంగా చంద్రయాన్-3 ల్యాండర్‌ను సూర్యరశ్మి పడని చంద్రుని దక్షిణ ధ్రువపు చీకటి ప్రాంతంలో దించనున్నారు.

- ప్రొపల్షన్ మాడ్యూల్లో ఒకటి, ల్యాండర్‌లో మూడు, రోవర్‌లో రెండు పేలోడ్ల చొప్పున చంద్రయాన్-3లో అమర్చారు.
- 2,145 కిలోల బరువున్న ప్రొపల్షన్ మాడ్యూల్‌లో 1,696 కేజీల అపోజి ఇంధనం నింపారు. దీని సాయంతోనే ల్యాండర్, రోవర్‌లను మాడ్యూల్ చంద్రుడి కక్ష్యలోకి తీసుకెళ్లాల్సి ఉంటుంది.
- చంద్రుని కక్ష్య నుంచి భూమిని, చంద్రున్ని అధ్యయనం చేయడానికి ప్రొపల్షన్ మాడ్యూల్‌లో ఓ పరికరాన్ని అమర్చారు.
- చంద్రుని ఉపరితలం వాసయోగ్యమో, కాదో తేల్చడంతో పాటు చంద్రునిపై జరిగే మార్పుచేర్పులకు సంబంధించిన కీలక సమాచారాన్ని ఇది భూమికి చేరవేస్తుంది.
- రోవర్‌లో మూడు పేలోడ్లను పంపుతున్నారు. ఇందులో లాంగ్‌మ్యూయిన్ ప్రోబ్ చంద్రుడి ఉపరితలంపై ప్లాస్మా, అయాన్లు, ఎలక్ట్రాన్ల సాంద్రత కాలంతో పాటు మారుతుందా అనే అంశాన్ని పరిశోధిస్తుంది.
- చంద్రాస్ సర్ఫేస్ థర్మో ఫిజికల్ ఎక్స్‌పెరిమెంట్ పేలోడ్ చంద్రుడి ఉపరితలంపై ఉష్ణ లక్షణాలను కొలవడానికి, చంద్రుడిపై మ్యాప్ తయారు చేయడానికి దోహదపడుతుంది.
- ఇన్‌స్ట్రుమెంట్ ఫర్ ల్యూనార్ సెస్మిక్ యాక్టివిటీ, రేడియో అనాటమీ ఆఫ్ మూన్ బౌండ్ హైపర్ సెన్సిటివ్ అయానోస్పియర్, అట్మాస్పియర్ పేలోడ్లు చంద్రుడి లాండింగ్ సైట్ చుట్టూ భూ కంపతను కొలుస్తాయి.
- అల్ఫా పార్టికల్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్ పేలోడ్‌తో చంద్రునిపై ఖనిజ సంపద, శిలాజాలను శోధించడంతో పాటు చంద్రుడిపై రసాయనాలున్నట్టు తేలితే వాటి జాబితా తయారీకి ఉపయోగిస్తారు.
- లేజర్ ప్రేరేపిత బ్రేక్ డౌన్ స్పెక్ట్రోస్కోప్ పేలోడ్ చంద్రుడిపై రాళ్ల వంటివున్నాయా, చంద్రుని ఉపరితలం ఎలా ఉంటుంది, చుట్టూతా ఏముంది వంటివి శోధిస్తుంది.

తిరుపతిలో ఇస్రో చైర్మన్ పూజలు



చంద్రయాన్-3 ప్రయోగం నిజంగా సవాలేనని ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ అంగీకరించారు. చంద్రయాన్-3 నమూనాకు ఇస్రో శాస్త్రవేత్తలతో కలిసి తిరుమల శ్రీవారి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. నమూనాను స్వామి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయంలో కూడా పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రయోగం విజయవంతమవుతుందని ఆయన ధీమా వెలిబుచ్చారు. ''చంద్రయాన్-1 ప్రయోగం ద్వారా చంద్రునికి రెండోవైపు నీళ్లున్నాయని కనుగొన్నాం. చంద్రయాన్-2 ల్యాండర్, రోవర్ క్రాషై పని చేయకపోయినా వాటిని తీసుకెళ్లిన ఆర్బిటార్ ఇప్పటికీ చంద్రుని కక్ష్యలో తిరుగుతూ అత్యంత విలువైన సమాచారం అందిస్తోంది. చంద్రుడిపై నీళ్లున్నట్టు చంద్రయాన్-2 కూడా ధ్రువీకరించింది'' అని గుర్తు చేశారు. చంద్రయాన్-3 ముగియగానే సూర్యుడిపై పరిశోధనలకు ఆగస్టులో ఆదిత్య-ఎల్1 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామని ప్రకటించారు. తద్వారా మిషన్ సూర్య, చంద్ర దిగ్విజయంగా పూర్తవుతాయన్నారు. ''జూలై 23న సింగపూర్, ఇజ్రాయెల్ ఉపగ్రహాల వాణిజ్య ప్రయోగాలున్నాయి. గగన్‌యాన్ ప్రయోగం ప్రయోగాత్మక పరీక్షల దశలో ఉంది. పక్కాగా పరీక్షలన్నీ చేసి 2024 చివరికల్లా చేపడతాం'' అన్నారు.

ఫ్రాన్స్‌లో మోదీకి రెడ్‌కార్పెట్

నేడు నేషనల్ డే వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని



ఫ్రాన్స్ ప్రధాని సమక్షంలో సైనిక వందనం స్వీకరిస్తున్న మోదీ



పారిస్‌లో మోదీకి స్వాగతం పలుకుతున్న భారతీయులు

పారిస్: ప్రధాని నరేంద్ర మోదీకి ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో రెడ్‌కార్పెట్ స్వాగతం లభించింది. రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం ఆయన పారిస్ చేరుకున్నారు. ఫ్రాన్స్ ప్రధానమంత్రి ఎలిజబెత్ బార్నీ ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి పూర్తి అధికారిక లాంఛనాలతో స్వాగతం పలికారు. శుక్రవారం ఫ్రెంచ్ నేషనల్ డే వేడుకల్లో మోదీ ముఖ్య అతిథిగా మోదీ పాల్గొంటారు. అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్‌తో సమావేశమవుతారు. ''పారిస్ చేరుకున్నా. భారత్–ఫ్రాన్స్ మధ్య మరింత సంబంధాలు బలపడేందుకు నా పర్యటన దోహదపడుతుందని భావిస్తున్నా'' అంటూ మోదీ ట్వీట్ చేశారు. ఫ్రాన్స్‌లోని భారతీయులతో భేటీ కాబోతున్నానని వెల్లడించారు. వారంతా ఆయన బస చేసిన హోటల్ బయట గుమికూడి 'భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేశారు. వారితో మోదీ ముచ్చటించారు. ప్రవాస భారతీయులు తమ నైపుణ్యాలు, కష్టించే తత్వంతో ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారని ప్రశంసించారు.

ఈ పర్యటన నాకెంతో ప్రత్యేకం

భారత్–ఫ్రాన్స్ ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యానికి తన పర్యటనతో మరింత ఊపొస్తుందని మోదీ ఆశాభావం వెలిబుచ్చారు. ఫ్రాన్స్ బయల్దేరే ముందు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అధ్యక్షుడు మాక్రాన్‌తో భేటీ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని తెలిపారు. రక్షణ భాగస్వామ్యంతోపాటు కీలక అంశాలపై ఆయనతో చర్చించబోతున్నానని వివరించారు. రాబోయే పాతికేళ్లలో ఇరు దేశాల బంధాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలో చర్చిస్తామన్నారు. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై మాక్రాన్‌తో కలిసి పనిచేస్తామన్నారు. ఫ్రాన్స్ పర్యటన తనకెంతో ప్రత్యేకమని ఉద్ఘాటించారు. నేషనల్ డే పరేడ్‌లో 269 మంది జవాన్ల భారత బృందం పాలుపంచుకోనుంది. తర్వాత మోదీ శనివారం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)లోని అబూదాబీలో పర్యటిస్తారు.

26 రఫేల్ జెట్లు, 3 స్కార్పీన్ సబ్‌మెరైన్లు



న్యూఢిల్లీ: నావికా దళం కోసం 26 రఫేల్ యుద్ధ విమానాలు, 3 స్కార్పీన్ జలాంతర్గాములను ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేసే ప్రతిపాదనలకు రక్షణ శాఖ గురువారం ఆమోద ముద్ర వేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వంలోని రక్షణ ఆయుధాల సేకరణ మండలి (డీఏసీ) ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టుల విలువ రూ.85,000 కోట్ల దాకా ఉంటుందని అంచనా. వీటి రాకతో నావికాదళం మరింత బలోపేతం కానుంది. ప్రధాని మోదీ శుక్రవారం ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌తో భేటీఅలో ద్వైపాక్షిక వ్యూహాత్మక, రక్షణ సంబంధాల బలోపేతంలో భాగంగా రఫేల్, స్కార్పీన్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకుంటారని సమాచారం. వైమానిక దళం కోసం ఫ్రాన్స్ నుంచి 36 ఫైటర్ జెట్లను భారత్ ఇప్పటికే కొనుగోలు చేసింది.



అనంత్‌నాగ్ జిల్లాలో అమర్‌నాథ్ యాత్రలో ముందుకుసాగుతున్న యాత్రికులు.(ఇన్‌సెట్లో) మంచు శివలింగం

వాగ్నర్ గ్రూప్ చీఫ్ హతం!

లేదంటే జైల్లో అయినా బంధించి ఉండొచ్చు: అమెరికా



వాషింగ్టన్: రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై తిరుగుబాటు చేసిన కిరాయి సైన్యం 'వాగ్నర్ గ్రూప్' అధినేత యెవ్‌గెనీ ప్రిగోజిన్ ఇప్పుడు ఎక్కడున్నారు? రష్యాలోనే ఉన్నారా? లేక పొరుగు దేశం బెలారస్‌లో తలదాచుకుంటున్నారా? తిరుగుబాటు తర్వాత పుతిన్‌తో ఆయన సమావేశమై తన చర్యలపై వివరణ ఇచ్చినట్లు వార్తలు వెలువడ్డాయి. అందులో నిజమెంత? ఇలాంటి ప్రశ్నలు జనం మదిలో మెదులుతున్నాయి. అయితే, పుతిన్ ఆదేశాలతో రష్యా అధికారులు ప్రిగోజిన్‌ను ఇప్పటికే అంతం చేసి ఉండొచ్చని లేక జైల్లో బంధించి ఉండొచ్చని అమెరికా మాజీ సైనిక ఉన్నతాధికారి జనరల్ రాబర్ట్ అబ్రామ్స్ చెప్పడం ఆసక్తికరంగా మారింది. పుతిన్‌తో ప్రిగోజిన్ భేటీ రష్యా ఆడిన డ్రామా అని ఆయన తేల్చిచెప్పారు. ప్రిగోజిన్‌ను ఇక బహిరంగంగా చూడటం అనుమానమేనన్నారు. వాగ్నర్ గ్రూప్ చీఫ్‌ను రష్యా అధికారులు చంపేసి అయినా ఉండాలి లేదా జైల్లో పెట్టయినా ఉండాలి లేదా ఎక్కడైనా దాచేసి ఉండాలి అని రాబర్ట్ అబ్రామ్స్ వెల్లడించారు. ప్రిగోజిన్ జూన్ 23న తన ప్రైవేట్ సైన్యంతో కలిసి పుతిన్‌పై తిరుగుబాటు చేయడం తెలిసిందే. కొందరు రష్యా సైనికాధికారుల అండతోనే ఆయన ఈ చర్యకు పాల్పడినట్లు వాదనలు వినిపించాయి. తిరుగుబాటు కొన్ని గంటల్లోనే ముగిసింది. ఆ తర్వాత జూన్ 29న ప్రిగోజిన్ తన వాగ్నర్ గ్రూప్ కమాండర్లతో కలిసి పుతిన్‌తో సమావేశమయ్యారని, ఇకపై రష్యా ప్రభుత్వానికి విధేయులుగా ఉంటామన్నట్టు వార్తలొచ్చాయి. ఉక్రెయిన్‌పై యుద్ధంలో ప్రిగోజిన్ సేవల దృష్ట్యా అతడికి పుతిన్ క్షమాభిక్ష ప్రసాదించినట్టు వార్తలొచ్చాయి.

వరదలపై ముందస్తుగా... హెచ్చరికలేవీ?

- దేశంలో 72 శాతం జిల్లాలకు వరద ముప్పు
- వీటిలో 25 శాతం జిల్లాల్లోనే ఫ్లడ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్స్
- సీఈఈడబ్ల్యూ నివేదిక

న్యూఢిల్లీ: దేశంలోని మొత్తం జిల్లాల్లో తీవ్ర వరద ప్రభావానికి గురయ్యే జిల్లాలు ఏకంగా 72 శాతం ఉన్నాయి. కానీ, వరదలపై ముందస్తు హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థ వీటిలో కేవలం 25 శాతం జిల్లాల్లోనే ఉంది. కౌన్సిల్ ఆన్ ఎనర్జీ ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్(సీఈఈడబ్ల్యూ) అనే స్వతంత్ర విధాన పరిశోధనా సంస్థ ఒక నివేదికలో ఈ విషయం వెల్లడించింది. ఇక వరదల ముప్పు అధికంగా ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో ముందస్తు హెచ్చరికల వ్యవస్థ అంతంతేనని తేల్చింది. దేశంలో 66 శాతం మంది వరద ప్రభావిత ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. కానీ, వీరిలో సగం మంది.. అంటే 33 శాతం మంది మాత్రమే ముందస్తు హెచ్చరికల వ్యవస్థ పరిధిలో ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. అలాగే దేశవ్యాప్తంగా 25 శాతం జనాభా తుఫాన్ల ప్రభావానికి గురయ్యే అవకాశం ఉండగా, వారందరూ సైక్లోన్ వార్నింగ్ వ్యవస్థ పరిధిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గోవా, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు సైక్లోన్ హెచ్చరికల వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడంలో ముందంజలో ఉన్నాయని నివేదిక తెలియజేసింది. తీవ్ర వరద ప్రభావిత రాష్ట్రాలు ఏవంటే.. ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, అస్సాం, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, గోవా, బిహార్.

ముంపులో ఢిల్లీ

యమున విశ్వరూపం..

- 208.62 మీటర్లకు చేరిన నీటిమట్టం
- నీట మునిగిన రోడ్లు, ఇళ్లు
- కేజ్రీవాల్ నివాసాన్నీ చుట్టుముట్టిన వరద
- ఎర్రకోట గోడల వరకూ చేరిన వరద నీరు
- నగరంలో తాగునీటి సరఫరాకు అంతరాయం



ఢిల్లీలో ఉధృతంగా ప్రవహిస్తున్న యమునా నది



పాత ఉస్మాన్‌పూర్‌లో యమునా ప్రవాహంలో కొట్టుకుపోతున్న గేదెను కాపాడుతున్న స్థానికుడు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో రహదారులు నదులయ్యాయి. ఇళ్లు నీట మునిగిపోయాయి. శ్మశాన వాటికలు సైతం జలమయంగా మారాయి. రోడ్లపైకి వచ్చే వీలు లేకుండాపోయింది. మొత్తంగా ఢిల్లీలో జనజీవనం స్తంభించిపోయింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో యమునా నదిలో నీటిమట్టం గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఏకంగా 208.62 మీటర్లకు చేరుకుంది. దీంతో నగరంలో మరిన్ని ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరద ఉధృత స్థిరంగా కొనసాగుతూనే ఉంది. మరోవైపు ప్రభుత్వ సహాయక చర్యలు ముమ్మరం చేసింది. తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుండడంతో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరదల కారణంగా వజీరాబాద్, చంద్రావాల్, ఓక్లాలోని నీటి శుద్ధి ప్లాంట్లను ప్రభుత్వం మూసివేసింది. సాధారణ పరిస్థితులు నెలకొనగానే వీటిని పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. సహాయక చర్యల కోసం 12 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి.

విద్యాసంస్థలు, ఆఫీసులకు సెలవు

వరద తీవ్రత దృష్ట్యా నగరంలో విద్యా సంస్థలు, అత్యవసర కార్యకలాపాలు లేని ప్రభుత్వ కార్యాలయాలకు ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ గురువారం సెలవు ప్రకటించింది. ఆదివారం దాకా సెలవు అమల్లో ఉంటుందని పేర్కొంది. నగరంలోకి భారీ వాహనాల ప్రవేశంపై ఢిల్లీ ప్రభుత్వం నిషేధం విధించింది. అత్యవసర సరుకులు రవాణా చేసే వాహనాలు మినహా ఇతర వాహనాలు రాకూడదని స్పష్టం చేసింది. రోడ్లపై నీరు పొంగిపొర్లుతుండడంతో తూర్పు ఢిల్లీలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పలు రహదారులను అధికారులు పూర్తిగా మూసివేశారు. మరికొన్ని మార్గాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. వరదల ప్రభావం మెట్రోరైలు వ్యవస్థపైనా పడింది. ముందు జాగ్రత్త చర్యగా యమునా నదిపై ఉన్న పట్టాలపై మెట్రో రైలు వేగాన్ని గంటకు 30 కిలోమీటర్లకు పరిమితం చేశారు. యమునా బ్యాంక్ మెట్రో స్టేషన్‌లోకి ప్రయాణికులను అనుమతించడంలేదు.

పంజాబ్, హరియాణాల్లోనూ...

చండీగఢ్: పంజాబ్, హరియాణాలనూ వర్షాలు, వరద ఇంకా వదల్లేదు. జనజీవనం సాధారణ స్థితికి చేరుకోలేదు. విద్యా సంస్థలకు సెలవులను పంజాబ్ ప్రభుత్వం ఈ నెల 16 దాకా పొడిగించింది. ఢిల్లీలో యమునా నది వరదకు కారణమైన హరియాణాలోని హత్రికుండ్ బ్యారేజీ నుంచి నీటి విడుదలను తగ్గించారు. వర్షాల వల్ల రెండు రాష్ట్రాల్లో ఇప్పటిదాకా 21 మంది మృతిచెందారు.

హిమాచల్‌లో సురక్షిత ప్రాంతాలకు పర్యాటకులు

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌లో వరదలు, కొండ చరియలు విరిగిపడడం వల్ల ఉన్నచోటే చిక్కుకుపోయిన పర్యాటకులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. గురువారం చందర్తాల్ నుంచి 256 మందిని తరలించారు. గత నాలుగు రోజుల్లో 60 వేల మంది పర్యాటకులను తరలించినట్లు అధికారులు చెప్పారు. కాసోల్, ఖీర్‌గంగలో 10 వేల మంది చిక్కుకుపోయారు. వారు తమ కార్లను వదిలేసి బయటకు రావడానికి ఇష్టపడడం లేదు. హిమాచల్‌లో వరదల కారణంగా చనిపోయిన వారి సంఖ్య 91కు చేరుకుంది. 14 మంది గల్లంతయ్యారు.

కేజ్రీవాల్ ఇంటి వద్దకు వరద నీరు

ఢిల్లీలోని కీలక ప్రాంతాలను వరద చుట్టుముట్టింది. సెక్రెటేరియట్ ఏరియాలో ముఖ్యమంత్రితోపాటు పలువురు మంత్రుల నివాసాలు ఉన్నాయి. ఈ ప్రాంతం మొత్తం జలమయంగా మారింది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసం వద్దకు వరద నీరు చేరింది. కాశ్మీరీ గేట్ బస్ టెర్మినల్ నీట మునగడంతో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులను నిలిపివేశారు. ప్రఖ్యాత ఎర్రకోట గోడల వరకూ యమునా నది నీరు చేరుకుంది. ఇక్కడ మోకాళ్ల లోతు నీటిలో జనం నడిచి వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. రాజ్‌ఘాట్, పురానా ఖిలా సైతం జలమయమయ్యాయి. ఢిల్లీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సుశ్రుత ట్రామా కేర్ సెంటర్ మునిగిపోవడంతో 40 మంది రోగులను మరో ఆసుపత్రికి తరలించారు. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, యూపీ తదితర రాష్ట్రాల్లో మరికొన్ని రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది.



కార్మిక వ్యతిరేక ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దక్షిణకొరియాలోని సియోల్‌లో పోరుబాట పట్టిన వేలాదిమంది కార్మికులు

క్లుప్తంగా...

వృద్ధ వేదపండితుల గౌరవభృతి పెంపు

- నెలవారీ గౌరవభృతి రూ.2,500 నుంచి రూ.5 వేలకు పెంచిన ప్రభుత్వం
- వేద పాఠశాలల నిర్వహణ గ్రాంటు వార్షిక గ్రాంటుగా మార్పు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో వృద్ధులైన వేద పండితుల గౌరవభృతిని రాష్ట్ర ప్రభుత్వం రెట్టింపు చేసింది. ప్రస్తుతం నెలవారీగా రూ.2,500 చొప్పున ఇస్తున్న గౌరవ భృతిని రూ.5 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా గౌరవ భృతి పొందే వయోపరిమితిని 75 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలకు తగ్గించింది. అలాగే వేదపాఠశాలల నిర్వహణకు వన్‌టైమ్ గ్రాంటు కింద రూ.2 లక్షలు ఇస్తోంది. దీనిని ప్రభుత్వం వార్షిక గ్రాంటుగా మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీఓఆర్‌టీ 996 జారీ చేశారు. ఈ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్య కార్యదర్శిని ఆమె ఆదేశించారు.

నేడు ఐక్యరాజ్యసమితిలో కిషన్‌రెడ్డి ప్రసంగం



సాక్షి, న్యూఢిల్లీ: అమెరికాలోని న్యూయార్క్ వేదికగా ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరమ్(హెచ్ఎల్‌పీఎఫ్) సమావేశంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రసంగించనున్నారు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 1.15 గంటల నుంచి జరిగే ఈ సమావేశంలో ఆయన పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందుకున్న మొట్టమొదటి భారత పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి కావడం విశేషం. 'జి–20 టూరిజం చైర్'హోదాలో ఈ అంతర్జాతీయ సమావేశంలో ఆయన పాల్గొంటున్నారు. వివిధ దేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి కిషన్‌రెడ్డి ప్రసంగిస్తారు. అమెరికా పర్యటన సందర్భంగా ఆయన పలు చారిత్రక మ్యూజియంలను సందర్శిస్తారు. పర్యాటక రంగ సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతారు. అమెరికాలోని భారతీయులను కలుసుకుంటారు. 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ'కార్యక్రమంలోనూ కిషన్‌రెడ్డి పాల్గొంటారు.

190 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లకు పదోన్నతి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ మెడికల్, డెంటల్ కాలేజీల్లో పనిచేస్తున్న క్లినికల్, నాన్ క్లినికల్, సూపర్ స్పెషాలిటీస్ సహా డెంటల్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పిస్తూ వైద్య విద్యా సంచాలకుడు (డీఎంఈ) డాక్టర్ రమేశ్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీచేశారు. మొత్తం 190 మంది డాక్టర్లకు పదోన్నతులు కల్పిస్తూ జాబితాను విడుదల చేశారు. వారికి 18వ తేదీ ఉదయం 10 గంటలకు డీఎంఈ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. కౌన్సెలింగ్‌లో వారి ప్రాధాన్యత ప్రకారం స్పౌజ్ సర్టిఫికెట్, ఆరోగ్యపరమైన సమస్యలు, ఒంటరి మహిళలు, వితంతువులు ఇలా సంబంధిత సర్టిఫికెట్లు ఉంటే తీసుకురావాలని కోరారు.

రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ పోటీలకు ఎంట్రీలు

లక్డీకాపూల్ (హైదరాబాద్): ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలంగాణ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్(టీపీజేఏ) అధ్యక్షుడు జి.భాస్కర్, ప్రధాన కార్యదర్శి జి.చిన్న యాదగిరి గౌడ్‌లు తెలిపారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించే ఈ పోటీలకు రాష్ట్రంలోని ఫొటో జర్నలిస్టులందరూ అర్హులేనని పేర్కొన్నారు. పోటీలకు ఆగస్టు 5వ తేదీ వరకు ఎంట్రీలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఉత్తమ ఛాయాచిత్రాలను ఆగస్టు 16 నుంచి 19వ తేదీ వరకు రవీంద్రభారతిలో ప్రదర్శించనున్నట్టు తెలిపారు. ఆగస్టు 19న అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుందని వివరించారు. ఆగస్టు 2022 నుంచి 2023 ఆగస్టు మధ్య కాలంలో తీసిన ఫొటోలను మాత్రమే పంపించాలని స్పష్టం చేశారు. ఎంట్రీలను ప్లాట్ నంబర్ 103, బ్లాక్ నంబర్ 1, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్, ఆదర్శ్‌నగర్, హైదరాబాద్ చిరునామాకు పంపించాలని సూచించారు.

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనకు కవిత

15న బ్రిస్బేన్, 16న ఆక్లాండ్‌లో బోనాలు పండుగకు హాజరు



సాక్షి, హైదరాబాద్: ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో బోనాలు పండుగలో పాల్గొనేందుకు భారత్ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రెండ్రోజుల పర్యటనకు గురువారం రాత్రి బయల్దేరి వెళ్లారు. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ నగరంలో ఈ నెల 15న 'భారత్ జాగృతి ఆస్ట్రేలియా'నిర్వహించే బోనాలు సంబురాల్లో ఆమె పాల్గొంటారు. 15న ఉదయం బ్రిస్బేన్‌లోని గాయత్రి మందిరంలో జరిగే వేడుకలకు పలువురు ఆస్ట్రేలియా మంత్రులు, ఎంపీలు హాజరవుతారు. మర్నాడు జూలై 16న న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో జరిగే బోనాలు పండుగ వేడుకలకు కవిత హాజరవుతారు. 16న సాయంత్రం అక్కడి తెలంగాణ ప్రవాసులతో ఆమె సమావేశమవుతారు.

ప్రపంచాన్ని గెలిచేలా.. పాఠాలను మారుద్దాం

- ఏఐ విప్లవంలో మన విద్యార్థులను క్రియేటర్లుగా మారుద్దాం
- వీసీల సమావేశంలో తన విజన్‌ను ఆవిష్కరించిన ఏపీ సీఎం జగన్

మన విద్యా వ్యవస్థలో వీఆర్ (వర్చువల్ రియాలిటీ), ఏఆర్ (ఆగ్‌మెంటెడ్ రియాలిటీ), ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీల సాంకేతికతను పెంచాలి. లో లెవల్ మెషీన్ లెర్నింగ్, మెటావర్స్‌తో మిళితం చేయాలి. మన విద్యార్థులు ఏఐలో నిష్ణాతులుగా మారి, ఆ తర్వాత క్రియేటర్లుగా రాణించేలా ఇక్కడి నుంచే తొలి అడుగు వేయాలి. అందుకే పాఠశాల విద్య, ఉన్నత విద్య స్థాయిలో వేర్వేరుగా ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేస్తాం. ఈ రెండింటిని సమన్వయం చేసుకుంటూ విద్యా వ్యవస్థలో సాంకేతికతను ముందుకు తీసుకెళదాం. అత్యుత్తమ ప్రతిభావంతుల ద్వారా పాశ్చాత్య దేశాల విద్యా విధానంలోని అంశాలతో మన కరిక్యులమ్‌ను రీడిజైన్ చేద్దాం.

- ఏపీ సీఎం వైఎస్ జగన్



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో విద్యా శాఖ అధికారులు, వర్సిటీల వీసీలు

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యా విధానంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ బోధన, నేర్చుకునే సామర్థ్యం పెంచడంతో పాటు.. వారిని ఏఐ క్రియేటర్లుగా తీర్చిదిద్దేలా పాఠ్య ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్సిటీల వీసీలకు పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు కరిక్యులమ్‌లో ఏఐ ఒక భాగం కావాలని స్పష్టం చేశారు. భవిష్యత్తు విద్యా విధానాన్ని ఏఐ మార్చబోతోందని, ఈ రూపంలో ప్రపంచం నాలుగో పారిశ్రామిక విప్లవం దిశగా అడుగులు వేస్తోందని చెప్పారు. బోధన, నైపుణ్యాభివృద్ధిలో తొలిసారిగా ఎమర్జింగ్ టెక్నాలజీ అనుసంధానం చేసేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యా శాఖ అధికారులు, విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్‌లర్లతో గురువారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రాక్టికల్ అప్లికబులిటీ ఆఫ్ నాలెడ్జ్‌ను తీసుకురావడంతో పాటు మరిన్ని వర్టికల్స్ చదువుకునే అవకాశం ఇవ్వాలన్నారు. సాంకేతిక వైద్య విధానాలు అందుబాటులోకి రావడంతో వైద్య విద్య పాఠ్య ప్రణాళిక, బోధనలో రోబోటిక్స్, ఏఐల ప్రాధాన్యం పెంచాలని చెప్పారు. నాలుగవ పారిశ్రామిక విప్లవంలో ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తయారు చేయడమే లక్ష్యంగా అడుగులు ముందుకు వేయాలని దిశానిర్దేశం చేశారు. ఆ వివరాలు సీఎం జగన్ మాటల్లోనే..

ఫ్యాకల్టీల్లో ఆప్షన్లు పెంచాలి

- జర్మనీ వంటి దేశంలో నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత ఉంది. పాశ్చాత్య ప్రపంచం అంతా జనాభా అసమతుల్యత (డెమొగ్రఫిక్ ఇన్‌బ్యాలెన్స్)ను ఎదుర్కొంటోంది. కానీ, భారతదేశంలోనైనా.. ఆంధ్రప్రదేశ్‌లో చూసినా సుమారు 70 శాతం మంది పనిచేసే వయస్కులు ఉన్నారు. వీరికి సరైన విజ్ఞానం, నైపుణ్యం అందించేందుకు విద్యా రంగంలో మార్పులకు శ్రీకారం చుట్టాలి.
- ఇప్పటి వరకు మన విద్యార్థులకు కొన్ని సబ్జెక్టులను మాత్రమే నిర్దేశిస్తున్నాం. అదే పాశ్చాత్య దేశాల కరిక్యులమ్‌లో ఒక ఫ్యాకల్టీలో చాలా వర్టికల్స్ కనిపిస్తాయి. అక్కడ బీకాంలోనే అసెట్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ మార్కెట్, రిస్క్ మేనేజ్‌మెంట్, సెక్యూరిటీ అనాలసిస్ ఇలా ఎన్నో ఉంటాయి. ఇవి మన దగ్గర లేవు.
- మన వాళ్లు మంచి డిగ్రీ కోసం విదేశాలకు వెళ్లాల్సిందే. ఏపీలో చదువుకునే విద్యార్థులకు నచ్చిన వర్టికల్స్ చదువుకునే అవకాశాలు ఇవ్వాలి. తాజాగా డిగ్రీలకు సంబంధించి క్రెడిట్స్ ఇస్తున్నాం. ఇకపై వాటి స్థాయిని పెంచుతూ ప్రతి ఫ్యాకల్టీలో ఎక్కువ ఆప్షన్లలో బోధన సాగించాలి. ఇప్పటికే ఇంటర్న్‌షిప్‌ను తప్పనిసరి చేసి, ఉద్యోగాల కల్పన దిశగా అడుగులేశాం. విద్యార్థుల ఉన్నతికి ఇలాంటి ఎన్నో మార్పులు అవసరం.
- సెక్యూరిటీ అనాలసిస్, రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి వర్టికల్ కోర్సులకు బోధన సామర్థ్యం మన దగ్గర అందుబాటులో లేకపోతే.. వర్చువల్ రియాలిటీని.. ఆగ్‌మెంటెడ్ రియాలిటీతో అనుసంధానించి వర్చువల్ క్లాస్ టీచర్ ద్వారా పాఠాలు చెప్పిద్దాం.

ఏఐలో మనమే లీడర్లుగా ఉండాలి

- ప్రపంచ స్థాయిలో మన విద్యార్థులను అనేక రంగాల్లో లీడర్లుగా చూడాలనుకుంటున్నాం. అందుకు తగ్గట్టుగా మనం చదువులు అందిస్తున్నామో లేదో ఆలోచించాలి. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విప్లవం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో మనం వెనుకబడితే కేవలం అనుసరించే వాళ్లుగానే మిగిలిపోతాం. ఏఐ అభివృద్ధి చెందేకొద్దీ.. దానిని వినియోగించుకుని, సామర్థ్యాన్ని పెంచుకునే వర్గం ఒకటైతే.. ఏఐని క్రియేట్ చేసే వర్గం మరొకటి తయారవుతుంది.
- టెక్నాలజీ పరంగా తొలి రివల్యూషన్ 1784లో స్టీమ్‌తో నడిచే రైలు ఇంజిన్ ద్వారా చూశాం. ఆ తర్వాత 100 ఏళ్లకు విద్యుత్, 1960–70ల్లో కంప్యూటర్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రూపంలో మరో రెండు విప్లవాలు అత్యంత మార్పును తీసుకొచ్చాయి. ఈ మూడింటిలోనూ మనం వెనుకబడ్డాం. ఏదీ క్రియేట్ చేసే పరిస్థితుల్లో లేం. అందుకే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మనం క్రియేటర్లుగా మారాలి. ఈ రంగంలో మనమే లీడర్లుగా ఉండాలి. అందు కోసం ఆ దిశగా అడుగులు వేగంగా వేయాలి.

మెడికల్ కోర్సుల్లో సాంకేతిక విజ్ఞానం పెంపు

- వైద్య విద్య కోర్సుల్లోని బోధన పద్ధతుల్లో గణనీయమైన మార్పులు రావాలి. భవిష్యత్తులో ఐదేళ్ల మెడికల్ కోర్సులో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచాలి. శరీర భాగాలను కోసి ఆపరేషన్ చేసే రోజులు మారిపోయాయి. కంప్యూటర్ల ద్వారా ఏఐను వాడుకుని చిన్న చిన్న రంధ్రాలతో ఆపరేషన్ చేస్తున్నారు. అందుకే వైద్య విద్యలో రోబోటిక్స్, ఏఐలను భాగస్వామ్యం చేయాలి.
- హరియాణాలోని ఒక మెడికల్ కాలేజీలో ఇలాంటి కోర్సులనే ప్రవేశపెట్టారు. కేవలం మెడిసిన్‌లో చికిత్సకు సంబంధించిన విజ్ఞానం ఇవ్వడమే కాదు, టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించడంపై కూడా పాఠ్య ప్రణాళికలో జోడించాలి.

త్వరలో ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్

- ఆంధ్రప్రదేశ్‌లో రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకేలు) ఏర్పాటుతో వ్యవసాయం చేసే తీరులో గణనీయమైన మార్పులకు శ్రీకారం చుట్టాం. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే గ్రామ స్థాయిలోనే రైతును చేయి పట్టుకుని సాగు చేయించే వ్యవస్థను తీసుకొచ్చాం.
- ఇంతటితో ఆగిపోకుండా.. ప్రతి ఎకరాలో భూసార పరీక్షలు చేసి పంట సాగయ్యేలా చర్యలు చేట్టాలి. శాటిలైట్ ఇమేజ్ ద్వారా భూమిలోని కాంపోజిషన్‌ను తెలుసుకోవచ్చు. డ్రోన్ల ద్వారా భూమిలోని మినరల్ డిపాజిట్లను ఇంకా దగ్గరగా తెలుసుకునే అవకాశం వస్తోంది. ఆ రిపోర్టుల ద్వారా వ్యవసాయంలో ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకురావచ్చు. అప్పుడు పంటలకు ఎంత మోతాదులో ఎరువులు వేయాలో సులభంగా తెలుస్తుంది. ఇటువంటి టెక్నాలజీని మన విద్యార్థులకు నేర్పించాలి.

హైలెవల్ అకడమిక్ బోర్డు

- ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్, ఎంఐటీ, కేంబ్రిడ్జ్ వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లోని పాఠ్యపుస్తకాలు, బోధనా పద్ధతులు, ప్రశ్నపత్రాల సరళి మన కంటే ఎంతో భిన్నంగా ఉంటుంది. అక్కడ టెక్స్ట్ బుక్స్ విద్యార్థులకు ఇచ్చి సమాధానాలు రాయిస్తారు. తద్వారా ప్రాక్టికల్ అప్లికబిలిటీని పరీక్షిస్తారు. అందుకే మనదగ్గర కూడా ప్రశ్నపత్రాల రూపకల్పన, బోధనా పద్ధతులు పూర్తిగా మారాలి. ఒక్కో యూనివర్సిటీ ఒక్కో రకంగా కరిక్యులమ్ తయారు చేయడం కాకుండా అందరూ అనుసరించేలా ఒక నిర్దిష్టమైన కరిక్యులమ్ రూపొందించాలి.
- అందుకే పాఠశాల విద్య, ఉన్నత విద్య స్థాయిలో వేర్వేరుగా ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయడంతోపాటు మనం విజన్ కోసం ఒక హైలెవల్ అకడమిక్ బోర్డు అవసరం. ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రతిభావంతులతో ఈ బోర్డును ఏర్పాటు చేద్దాం. తద్వారా పాశ్చాత్య దేశాల విద్యా విధానంలోని అంశాలతో మన కరిక్యులమ్‌ను రీడిజైన్ చేద్దాం. పాఠ్యప్రణాళికను, బోధనను, ప్రశ్నపత్రాల తీరును మారుద్దాం.

పాఠశాల స్థాయి నుంచే మార్పులు

- విద్యా వ్యవస్థలో పాఠశాల స్థాయి నుంచే సమూల మార్పులు రావాలి. ఇప్పటికే మనం ఆ దిశగా చర్యలు చేపట్టాం. ఇంగ్లిష్ మీడియం చదువులు, బైలింగ్వల్ పాఠ్య పుస్తకాలు, ఆరో తరగతి నుంచి డిజిటల్ బోధనను తీసుకొచ్చాం. డిసెంబర్ నాటికి 63 వేల క్లాస్ రూమ్స్‌ను ఐఎఫ్‌పీ ప్యానెల్స్‌తో డిజిటలైజ్ చేస్తున్నాం. ఇప్పటికే 31 వేల తరగతి గదుల్లో ప్యానెల్స్ ఏర్పాటు చేశాం.
- బైజూస్ కంటెంట్‌ను ఇంటిగ్రేట్ చేశాం. ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చాం. దీనికి తదుపరిగా మరిన్ని మార్పులు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఎమర్జింగ్ టెక్నాలజీల్లో చాలా విధానాలు అందుబాటులోకి వచ్చాయి. అవసరమైతే ఇంటర్నెట్‌లోని కంటెంట్ ద్వారా టెక్నాలజీ వాడకంపై శిక్షణ ఇస్తే మనకూ తగినంత ఫ్యాకల్టీ సిద్ధమవుతారు.
- విద్యా రంగంలో ఇప్పుడు జరుగుతున్న మార్పులను గమనిస్తే.. మనం ఒక స్థాయిలో ఉంటే.. లక్ష్యం ఇంకో స్థాయిలో ఉంది. ఈ గ్యాప్‌ను పూడ్చాలంటే వైస్ చాన్స్‌లర్లు కూడా ఆలోచించాలి. దీనిపై మరిన్ని సమాలోచనలకు నాలుగైదు యూనివర్సిటీలతో వర్కింగ్ గ్రూపులను ఏర్పాటు చేయాలి. మెడికల్, ఇంజనీరింగ్‌తో పాటు ఇతర ఫ్యాకల్టీలు కూడా గ్రూపులుగా ఏర్పాటు చేసుకుని అత్యుత్తమ పాఠ్యప్రణాళిక, అత్యుత్తమ బోధనా పద్ధతులను ఖరారు చేయాలి.



ఒకే గదిలో అయిదు తరగతులు

70 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు

వేములవాడ అర్బన్: రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం సంకెపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 70 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారు. పాఠశాలలో 1 నుంచి 5 తరగతుల విద్యార్థులను ఒకే గదిలో కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారు. అందరినీ ఒకే గదిలో కూర్చోబెట్టడంతో గందరగోళం నెలకొంది. విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా.. కనీసం డిప్యుటేషన్‌పై కూడా ఉపాధ్యాయులను నియమించకపోవడంతో పిల్లలు నష్టపోతున్నారని తల్లిదండ్రులు వివరించారు. గతేడాది 60 మంది విద్యార్థులు ఉండడంతో ఒక ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్‌పై పంపారు. ఈ విద్యాసంవత్సరం ఆరంభమై నెల రోజులు గడుస్తున్నా.. విద్యార్థుల సంఖ్య 70 చేరుకున్నా మరొకరిని డిప్యుటేషన్‌పై పంపకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాగి, వెండి నాణేల ఆవిష్కరణ

ఘనంగా మింట్ 120వ వార్షికోత్సవం



సావనీర్ నాణేలను ఆవిష్కరిస్తున్న ఎస్.కె.సిన్హా

ఖైరతాబాద్(హైదరాబాద్): సైఫాబాద్‌లోని భారత ప్రభుత్వ మింట్ 120వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా రాగి, వెండితో తయారుచేసిన 120 సంవత్సరాల మింట్ సావనీర్ నాణేలను విడుదల చేశారు. సైఫాబాద్ మింట్ కాంపౌండ్‌లోని మింట్‌లో గురువారం 120వ వార్షికోత్సవాల సందర్భంగా ఎస్‌పీఎంసీఐఎల్ (సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) సీఎండీ ఎస్.కె.సిన్హా ముఖ్యఅతిథిగా హాజరై 120 సంవత్సరాల వెండి, రాగితో తయారు చేసిన సావనీర్ నాణేలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్.కె.సిన్హా మాట్లాడుతూ నాణేలు, పతకాలు, ఇతర ఉత్పత్తులను భద్రపర్చడంలో మింట్ అంకితభావాన్ని గుర్తుచేశారు. మింట్ గొప్పచరిత్రను గౌరవిస్తూ 120వ వార్షికోత్సవంలో శ్రామికశక్తి సహకారాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ సీజీఎం ప్రధాన్, ఇండియా గవర్నమెంట్ మింట్ హైదరాబాద్ సీజీఎం వీఎస్ఆర్ నాయుడు, న్యూరాలజిస్ట్ డాక్టర్ రాజారెడ్డి, సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ ఎ.నాగేందర్‌రెడ్డితోపాటు హైదరాబాద్ ఫిలియాటిక్, న్యూమిస్మాటిక్ సొసైటీ సభ్యులు, ప్రముఖ నాణేల ప్రియులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బీ టెండర్లన్నీ ఇక 'గ్రీన్'గానే..

- దరఖాస్తు ప్రక్రియలోనే ఐజీబీసీ ప్రమాణాల జోడింపు
- వాణిజ్య భవన నిర్మాణాలకు ఈసీబీసీ నిబంధనలు తప్పనిసరి
- దేశంలోనే తొలిసారిగా హరిత భవనాల స్థిరాస్తి ప్రదర్శన
- ఈనెల 29–30 తేదీల్లో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహణ
- ఐజీబీసీ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ సి.శేఖర్‌రెడ్డి వెల్లడి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో రోడ్లు, భవనాల శాఖ టెండర్లన్నీ త్వరలోనే హరిత ప్రమాణాలకు అనుగుణంగా మారనున్నాయి. ఈ మేరకు దరఖాస్తు ప్రక్రియలోనే ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్(ఐజీబీసీ) ప్రమాణాలు పాటించేలా ఆర్ అండ్ బీ నిబంధనలను సవరించనున్నట్లు ఐజీబీసీ హైదరాబాద్ చాప్టర్, సీఐఐ తెలంగాణ చైర్మన్ సీ శేఖర్ రెడ్డి తెలిపారు. అలాగే రాష్ట్రంలో వాణిజ్య భవన నిర్మాణాల్లో ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ (ఈసీబీసీ) నిబంధనలను తప్పనిసరి చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈనెల 28 ,29, 30 తేదీలలో దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో హరిత భవనాల స్థిరాస్తి ప్రదర్శన జరగనుంది. ఆయా వివరాలను గురువారం మీడియా సమావేశంలో శేఖర్ రెడ్డి వివరించారు.

టీఎస్ఐఐసీ నిర్మించిన పారిశ్రామిక పార్కులకు ఐజీబీసీ ధృవీకరణ

హైదరాబాద్, వరంగల్, సిద్దిపేట, ఖమ్మం, కరీంనగర్ వంటి జిల్లాల్లో తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసీ) నిర్మించిన పది పారిశ్రామిక పార్కులు ఐజీబీసీ ధృవీకరణ పొందాయని తెలిపారు. అలాగే ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ), అమరుల స్థూపం, సచివాలయాలకు ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ సర్టిఫికెట్ లభించిందన్నారు. అంతేకాకుండా మెట్రో రైలు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, శంషాబాద్ విమానాశ్రయం, పరిశ్రమల కమిషనర్ భవన్, హుడా అనెక్స్ బిల్డింగ్, హైదరాబాద్ భవన్ వంటివి కూడా సర్టిఫికేషన్ పొందాయని ఆయన చెప్పారు. ఇప్పటివరకు తెలంగాణలో 112 కోట్ల చదరపు అడుగులలో 682 భవనాలు ఐజీబీసీ సర్టిఫికెట్ పొందాయన్నారు. సాధారణ భవనాలతో పోలిస్తే గ్రీన్ బిల్డింగ్స్‌లో 40% నీటి వినియోగం, 50 విద్యుత్ వినియోగం తగ్గుతుందన్నారు. ఐజీ బీసీ క్రూసెడర్స్ లాగానే ఐజీబీపీ ప్రాపర్టీ షోలను కూడా దేశంలోని ప్రతి మెట్రో నగరాలలో నిర్వహించాలని నిర్ణయించినట్లు శేఖర్ రెడ్డి తెలిపారు.

స్పెయిన్ వరల్డ్ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ సెయిలర్స్..

భారత్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక జట్టు

సాక్షి, హైదరాబాద్: స్పెయిన్‌లోని అలికాంటే నగరం వేదికగా జూలై 21 నుంచి 29వ తేదీ వరకు జరగనున్న ఇండియా ఇంటర్నేషనల్ 420 క్లాస్ వరల్డ్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ (420 వరల్డ్ చాంపియన్‌షిప్)లో తెలంగాణకు చెందిన సెయిలర్స్ అలేఖ్య కూండూ, పిల్లి అఖిల్‌లు పాల్గొననున్నారు. జూలై 17న హైద రాబాద్ నుంచి ఈ జట్టు స్పెయిన్‌కు బయల్దేర నుంది. భారత్ నుంచి ప్రాతినిధ్యం వహించిన ఏకైక జట్టు వీరే కావడం విశేషం. అలేఖ్య కూండూ (12వ తరగతి) హెచ్‌పీఎస్ రామంతాపూర్ విద్యార్థిని కాగా, పిల్లి అఖిల్ (11వ తరగతి) ఖమ్మం ఓపెన్ స్కూల్ విద్యార్థి.



ఆయుష్‌లో 156 వైద్యుల పోస్టుల భర్తీ

- నోటిఫికేషన్ విడుదల చేసిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు
- ఆయుర్వేదంలో 54, హోమియో 33, యునానీలో 69 పోస్టులు
- వచ్చే నెల ఏడో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: ఆయుష్ విభాగంలో 156 మెడికల్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించింది. ఈ మేరకు మెడికల్, హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆయుర్వేదంలో 54, హోమియోలో 33, యునానిలో 69 పోస్టులను భర్తీ చేస్తారు. ఈ పోస్టులకు ఆగస్టు ఏడో తేదీ ఉదయం 10.30 గంటల నుంచి అదే నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తి వివరాలకోసం mhsrb.telangana.gov.in వెబ్‌సైట్ సందర్శించాలని బోర్డు సభ్య కార్యదర్శి గోపీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ పోస్టుల్లో మల్టీ జోన్–1లో 37, మల్టీ జోన్–2లో 17 పోస్టులను భర్తీ చేస్తారు. హోమియో మెడికల్ ఆఫీసర్ పోస్టుల్లో మల్టీ జోన్–1లో 23, మల్టీ జోన్–2లో 10 పోస్టులను భర్తీ చేస్తారు. యునానీ మెడికల్ ఆఫీసర్ పోస్టుల్లో మల్టీ జోన్–1లో 36, మల్టీ జోన్–2లో 33 భర్తీ చేస్తారు. అభ్యర్థులు జూలై 1వ తేదీ నాటికి 18–44 ఏళ్ల వయసుగల వారై ఉండాలి. ఈ పోస్టుల పేస్కేల్ రూ. 54,220 నుంచి రూ. 1,33,630 వరకు ఉంటుంది. ఖాళీలను చేర్చడం లేదా తొలగించడం.. ఏదైనా ఉంటే ఫలితాల ప్రకటన వరకు చేస్తారు.

100 పాయింట్ల ఆధారంగా ఎంపిక..

అభ్యర్థులను 100 పాయింట్ల ఆధారంగా ఎంపికచేస్తారు. అర్హత పరీక్షలో పొందిన మార్కుల శాతానికి గరిష్టంగా 80 పాయింట్లు ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులు, సంస్థల్లో పనిచేసిన కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ అభ్యర్థులకు గరిష్టంగా 20 పాయింట్లు కేటాయిస్తారు. గిరిజన ప్రాంతాల్లో అందించిన సేవలకు 6 నెలలకు 2.5 పాయింట్లు ఇస్తారు. ఇతర ప్రాంతాల్లో అందించిన సేవలకు 6 నెలలకు 2 పాయింట్ల చొప్పున ఇస్తారు. సంబంధిత అధికారులు ఈ ధ్రువీకరణ పత్రాలు ఇస్తారు. మెరిట్ జాబితాను బోర్డు వెబ్‌సైట్‌లో ఉంచుతారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సందర్భంగా అప్‌లోడ్ చేయాల్సిన పత్రాలను కూడా నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఆధార్ కార్డు, పదో తరగతి సర్టిఫికెట్, సంబంధిత డిగ్రీ కన్సాలిడేటెడ్ మార్కుల మెమో, సంబంధిత డిగ్రీ సర్టిఫికెట్, బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్, తెలంగాణ మెడికల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, అనుభవ ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే), లోకల్ ఏరియా కోసం స్టడీ సర్టిఫికెట్ (1 నుంచి 7వ తరగతి), కమ్యూనిటీ సర్టిఫికెట్ (ఎస్సీ, ఎస్టీ, బీసీ), బీసీల విషయంలో తాజా నాన్–క్రీమీ లేయర్ సర్టిఫికెట్, ఈడబ్ల్యూఎస్ కోటాలో రిజర్వేషన్ కోరే దరఖాస్తుదారులకు తాజా ఆదాయ సర్టిఫికెట్ ఉండాలి. ఆన్‌లైన్ దరఖాస్తు రుసుము కింద ప్రతి దరఖాస్తుదారు తప్పనిసరిగా రూ. 500 చెల్లించాలి. ప్రాసెసింగ్ ఫీజు తప్పనిసరిగా రూ. 200 చెల్లించాలి. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల దరఖాస్తుదారులకు ప్రాసెసింగ్ రుసుము చెల్లింపు నుంచి మినహాయింపు ఉంది. ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించిన తర్వాత రిఫరెన్స్ ఐడీ నంబర్ జనరేట్ అవుతుంది. ఇతర రాష్ట్రాలకు చెందిన దరఖాస్తుదారులకు ఎలాంటి రిజర్వేషన్లు వర్తించవు.

సికింద్రాబాద్–ఆర్సికెరె మధ్య 22 ప్రత్యేక రైళ్లు

సాక్షి, హైదరాబాద్: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సికింద్రాబాద్–ఆర్సికెరె (07231/07232) మధ్య 22 ప్రత్యేక రైళ్లు నడుపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్.రాకేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సికింద్రాబాద్–ఆర్సికెరె (07231/07232) స్పెషల్ ట్రైన్ ఈ నెల 20 నుంచి సెప్టెంబర్ 28 వరకు ప్రతి గురువారం రాత్రి 8 గంటలకు బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఆర్సికెరె చేరుకుంటుందని పేర్కొన్నారు. జూలై 21 నుంచి సెప్టెంబర్ 29 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి శనివారం ఉదయం 8.30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుందని రాకేశ్ వెల్లడించారు.


అహ్మదాబాద్‌కు తెలంగాణ ఫుడ్స్ ఫ్యాక్టరీ బృందం

సాక్షి, హైదరాబాద్: ఇప్పటికే అధునాతన సాంకేతికతతో ఇతర రాష్ట్రాలకు బాలామృతం సరఫరా చేసే స్థాయికి తెలంగాణ ఫుడ్స్ ఫ్యాక్టరీ చేరుకుందని సంస్థ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు. మరింత మెరుగైన ఉత్పత్తులకు అహ్మదాబాద్‌లో 14, 15 తేదీల్లో తెలంగాణ ఫుడ్స్ బృందం పర్యటించనుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ వర్సిటీ వీసీకి బెయిల్

చంచల్‌గూడ: లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రవీందర్ గుప్తాకు ఏసీబీ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గత కొన్ని వారాలుగా చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయన బుధవారం జైలు నుంచి విడుదలయ్యారు.

సెప్టెంబర్ 2 నుంచి బైపీసీ ఎంసెట్ కౌన్సెలింగ్



సాక్షి, హైదరాబాద్: మెడికల్, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియను సెప్టెంబర్ 2 నుంచి నిర్వహించాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. మండలి చైర్మన్ లింబాద్రి నేతృత్వంలో గురువారం సమావేశమైన ఉన్నతాధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సాంకేతిక విద్య కమిషనర్ వాకాటి కరుణ ఈ సమావేశానికి హాజర య్యారు. ఈ సందర్భంగా ఎంసెట్‌లో అర్హత సాధించిన బైపీసీ విద్యార్థులకు చేపట్టే ఎంసెట్ (బైపీసీ) కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేశారు.

తొలి దశ కౌన్సెలింగ్ ప్రక్రియ ఇలా..

స్లాట్ బుకింగ్	సెప్టెంబర్ 2 నుంచి 3 వరకు
ధ్రువ పత్రాల పరిశీలన	4వ తేదీ నుంచి 5 వరకు
ఆప్షన్లు ఇవ్వడం	4వ తేదీ నుంచి 7 వరకు
సీట్ల కేటాయింపు	11వ తేదీ నుంచి 9 వరకు
సెల్ఫ్ రిపోర్టింగ్	11వ తేదీ నుంచి 14 వరకు

తుది దశ కౌన్సెలింగ్..

స్లాట్ బుకింగ్	సెప్టెంబర్ 17వ తేదీ
ఆప్షన్లు	17వ తేదీ నుంచి 19 వరకు
సీట్ల కేటాయింపు	23వ తేదీ
సెల్ఫ్ రిపోర్టింగ్	23వ తేదీ నుంచి 25 వరకు
కాలేజీలో రిపోర్టింగ్	23వ తేదీ నుంచి 26 వరకు
స్పాట్ అడ్మిషన్లు	24వ తేదీ

క్లుప్తంగా...



జస్టిస్ నవీన్‌రావు, జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలీ

తాత్కాలిక సీజేగా జస్టిస్ నవీన్‌రావు

సాక్షి, హైదరాబాద్: హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిపై వెళ్తున్న నేపథ్యంలో తదుపరి సీనియర్ జడ్జి జస్టిస్ నవీన్‌రావును తాత్కాలిక సీజేగా నియమిస్తూ కేంద్రం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే శుక్రవారం జస్టిస్ నవీన్‌రావు పదవీ విరమణ ఉండటంతో.. అనంతరం ఆ బాధ్యతలు తదుపరి సీనియర్ జడ్జి అయిన జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలీ నిర్వహిస్తారని పేర్కొంది. కొత్త సీజే బాధ్యతలు స్వీకరించే వరకు జస్టిస్ షావిలీ హైకోర్టు యాక్టింగ్ సీజేగా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. ఇదిలాఉండగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ ఉజ్జల్ భూయాన్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు.

జస్టిస్ లలిత, జస్టిస్ రమేశ్ బదిలీకి

రాష్ట్రపతి ఆమోదం



జస్టిస్ కన్నెగంటి లలిత   జస్టిస్ డి. రమేష్

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లలిత కన్నెగంటి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేశ్‌ల బదిలీకి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేశారు. ఏపీ హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ డి.రమేశ్‌ను, తెలంగాణ హైకోర్టు నుంచి కర్ణాటక హైకోర్టుకు జస్టిస్ లలిత కన్నెగంటిని బదిలీ చేయాలంటూ గత ఏడాది నవంబర్ 24న సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసిన విషయం విదితమే. ఈ సిఫార్సును గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ట్వీట్ చేశారు. అలాగే ఈ అంశంపై న్యాయ మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.

కోర్టు ఆర్డర్ తెలియదంటే నమ్మాలా?

- ఆదివారం అంత అర్జెంట్‌గా ఎందుకు కూల్చాల్సి వచ్చింది?
- స్టే ఇచ్చిన తర్వాత కూడా ఎలా కూల్చివేశారు?
- జీహెచ్‌ఎంసీ మాజీ కమిషనర్ లోకేశ్‌పై హైకోర్టు ప్రశ్నల వర్షం
- డెక్కన్ కిచెన్ కూల్చివేత అంశంపై సాగిన విచారణ

సాక్షి, హైదరాబాద్: డెక్కన్ కిచెన్ కూల్చివేతపై స్టే ఉన్న విషయం మీకు తెలియదంటే నమ్మాలా.. ఆదివారం అంత అత్యవసరంగా ఎందుకు కూల్చాల్సి వచ్చింది.. సామాన్యులు, పలుకుబడి ఉన్న వారి విషయంలో ఒకేలా వ్యవహరిస్తున్నారా.. స్టే ఇచ్చిన తర్వాత కూడా ఎలా కూల్చివేస్తారు.. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఎందుకు పాటించలేదు.. ఇప్పటివరకు ఆదివారం రోజున ఎన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.. అంటూ జీహెచ్‌ఎంసీ మాజీ కమిషనర్ లోకేశ్ కుమార్‌పై హైకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. ఆ కూల్చివేత కోర్టు ధిక్కరణే అవుతుందని ప్రాథమికంగా భావిస్తున్నామని స్పష్టం చేసింది. ఈ అంశంపై కోర్టుకు భేషరతుగా క్షమాపణ చెప్పిన లోకేశ్.. కోర్టు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. 'కోర్టు స్టే ఉత్తర్వులు ఉన్న విషయం తెలియదు. నగరంలోని అక్రమ కట్టడాల కూల్చివేత ప్రతి రోజూ చేపడుతాం. వేలాది అక్రమ కట్టడాలను కూల్చివేశాం. భద్రతా చర్యలు అవసరం అనుకుంటే పోలీసుల సాయం కోరతాం. డెక్కన్ కిచెన్ ప్రాంతంలో ఇతర రోజుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది.. అందుకే ఆదివారం కూల్చివేత పనులు చేపట్టాం. కోర్టు ఉత్తర్వుల విషయం ఆలస్యంగా తెలిసింది. వెంటనే కూల్చివేత పనులు ఆపేశాం' అని బదులిచ్చారు.

సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ...

సినీ నటులు వెంకటేశ్, రానా, నిర్మాత సురేశ్‌బాబుకు డెక్కన్ కిచెన్ నిర్వాహకుడు నందకుమార్‌తో స్థలానికి సంబంధించిన వివాదం సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉంది. వివాదంలోని స్థలంలో నందకుమార్ నిర్వహిస్తున్న డెక్కన్ కిచెన్ విషయంలో ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు ఆదేశించింది. అయినా జీహెచ్‌ఎంసీ అధికారులు కిచెన్‌ను కూల్చివేశారని పేర్కొంటూ నందకుమార్ తరఫున జూబ్లీహిల్స్ ఫిల్మ్‌నగర్‌లోని డబ్ల్యూ3 హాస్పిటాలిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ కన్నెగంటి లలిత గురువారం మరోసారి విచారణ చేపట్టారు. విచారణకు హాజరైన లోకేశ్‌ను న్యాయమూర్తి పలు ప్రశ్నలు అడిగారు.

డిప్యూటీ సిటీ ప్లానర్ కూడా కోర్టుకు రావాలి

తదుపరి విచారణకు కూడా ప్రతివాదులైన అధికారులతో పాటు డిప్యూటీ సిటీ ప్లానర్ హాజరుకావాలని ఆదేశించారు. కూల్చివేత సమయంలో తీసిన వీడియో, ఫొటోలు, ఇతర ఆధారాలు సమర్పించాలని పిటిషనర్‌కు స్పష్టం చేశారు. ఇతర ప్రతివాదులు ఉంటే వారికి కూడా నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేశారు.

రాష్ట్రంతో అనుబంధం మర్చిపోలేనిది



- నాకు సహకరించిన వారికి కృతజ్ఞతలు
- కేసు నమోదైన రోజే పరిష్కార సమయం చెప్పాలి
- కోర్టుకు వచ్చే కక్షిదారులతో గౌరవంగా మెలగాలి
- హైకోర్టు సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్
- సీజేకు ఘనంగా వీడ్కోలు పలికిన ఫుల్‌కోర్టు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ప్రజలతో అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిదని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పేర్కొన్నారు. వృత్తి నిర్వహణలో తనకు సహకరించిన న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, ఇతర జ్యుడీషియల్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిపై వెళ్తున్న జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను గురువారం ఫుల్ కోర్టు ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా.. ఆయన న్యాయవాదిగా ఎన్‌రోల్‌మెంట్ నుంచి సుప్రీంకోర్టు వరకు ఎలా ఎదిగారు.. ఎలాంటి కేసులు వాదించారు.. ఇచ్చిన తీర్పుల గురించి అడ్వొకేట్ జనరల్ (ఏజీ) బీఎస్ ప్రసాద్ వివరించారు. న్యాయ ప్రపంచంలో అహంకారానికి తావులేదని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ ఒక కేసును ఎంత సమయంలో పరిష్కరిస్తుందో కాలపరిమితి తెలియజేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కేసు నమోదైన రోజే.. దాన్ని ఎన్ని రోజుల్లో పరిష్కరిస్తామో కూడా చెప్పేలా న్యాయవ్యవస్థ ఉండాలని కక్షిదారులు కోరుకుంటున్నారని చెప్పారు. '95 శాతానికిపైగా కక్షిదారులు కోర్టుకు ఆందోళనతో వస్తుంటారు.. వారితో గౌరవంగా వ్యవహరించడం.. వారికి న్యాయ పరిష్కారం అందించడం మా కర్తవ్యం. న్యాయవ్యవస్థలో కీలకమైన వారిలో మొదటి భాగస్వామి కక్షిదారుడే. వారి తర్వాతే న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయమూర్తులు భాగస్వాములుగా ఉంటారు' అని పేర్కొన్నారు. జస్టిస్ నవీన్‌రావు మాట్లాడుతూ.. ఎవరినీ నొప్పించకుండా సున్నితంగా మాట్లాడే డైనమిక్ వ్యక్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, జ్యుడీషియల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదంలోకి ప్రజారోగ్యం!

▶ మొదటి పేజీ తరువాయి

మండిపడుతున్నారు. 'తెలంగాణలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి డాక్టర్లను తయారు చేస్తున్న తరుణంలో ఆర్‌ఎంపీ (రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్), పీఎంపీ (ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్)లకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చింది? తెలంగాణ వైద్యరంగంలో దయనీయ పరిస్థితికి ఇది ఉదాహరణ. ఇప్పటికే ప్రభుత్వ వ్యవస్థలో ఉన్న ఆశ, ఏఎన్‌ఎం సహా ఇతర ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలను ఉపయోగించుకునే దిశగా ఎందుకు ఆలోచించడంలేదు? ఆర్‌ఎంపీలు, పీఎంపీలకు శిక్షణ ఇవ్వాలని ఎందుకు అనుకుంటున్నారు? ఓటు బ్యాంకు రాజకీయాల కోసమేనా? ఆధునిక వైద్యంపై అవగాహన లేని వారికి శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం అనుమతించడం.. ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో పడేయడమే. ఏళ్ల తరబడి ఆధునిక వైద్యం నేర్చుకున్న డాక్టర్లకు సర్కారు నిర్ణయం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇది అనైతిక నిర్ణయం. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సిబ్బంది కొరతను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటోంది. దీనికి బదులు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులను నియమించాలి..' అని వారు డిమాండ్ చేస్తున్నారు. కాగా ఆర్‌ఎంపీ, పీఎంపీలు నిర్వహిస్తున్న క్లినిక్‌లన్నింటినీ మూసివేయాలని ఐఎంఏ డిమాండ్ చేసింది.

శస్త్రచికిత్సలు చేయడంపై అభ్యంతరం...

రాష్ట్రంలో వేలాది మంది ఆర్‌ఎంపీ, పీఎంపీలు ఉన్నారు. అత్యధిక శాతం గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యం అందిస్తున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నా గ్రామీణ స్థాయి వరకు అవి అందుబాటులో లేవు. పైగా చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు డాక్టర్లు నిత్యం రావడంలేదన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలోనే గ్రామీణులకు ఆర్‌ఎంపీలు, పీఎంపీల వైద్య సేవలే దిక్కవుతున్నాయి. అయితే చాలామంది ఆర్‌ఎంపీలు, పీఎంపీలు ప్రాథమిక చికిత్సకే పరిమితం కాకుండా, చిన్నపాటి శస్త్రచికిత్సలు, ప్రసవాలు కూడా చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అంతేగాక ప్రైవేట్ ఆసుపత్రులకు రోగులను తీసుకెళ్తూ కమీషన్లు పొందుతున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. మరోవైపు అనేకచోట్ల ఆర్‌ఎంపీలు, పీఎంపీల వైద్యం వికటించిన ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే వారికి శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు ఇచ్చి, కొన్ని పరిమితులతో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించేలా చూడాలన్నది తమ ఉద్దేశమని వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు చెబుతున్నాయి. అయితే ప్రభుత్వ నిర్ణయం .. ప్రజారోగ్యాన్ని అనర్హులైన వారి చేతిలో ఉంచడమే అవుతుందని డాక్టర్లు మండిపడుతున్నారు. 'ఇది అమలైతే రోగులు ఎక్కువ సంఖ్యలో ఆర్‌ఎంపీలు, పీఎంపీల వద్దకు వెళతారు. వారు తెలిసీ తెలియని వైద్యం చేసి వికటించినప్పుడు, వారు ఆ కేసులను డాక్టర్ల వద్దకు పంపిస్తారు. కానీ అప్పటికే రోగి పరిస్థితి విషమిస్తుంది. ఆ తర్వాత ఏదైనా జరిగితే డాక్టర్లపైకే నెట్టేస్తారు..' అని అంటున్నారు. ప్రాథమిక చికిత్సకు మాత్రమే పరిమితమం కావాల్సిన వారు తమ హద్దులను దాటుతున్నారని, మందులు రాయడం వంటివి కూడా చేస్తున్నారని వివరిస్తున్నారు. ఇలాంటి వారికి శిక్షణ ఇవ్వాలనే నిర్ణయం ద్వారా ప్రభుత్వం గ్రామీణ ఆరోగ్యాన్ని పణంగా పెడుతోందని అంటున్నారు. వారికి శిక్షణ ఇవ్వాలనుకుంటే ఇక ఇన్ని మెడికల్ కాలేజీల అవసరం ఏముందంటూ తీవ్రస్థాయిలో వ్యాఖ్యానాలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకుంటే ప్రత్యక్ష కార్యాచరణ చేపడతామని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

..మీకు ఇష్టం లేదు

▶ మొదటి పేజీ తరువాయి

అనుమతుల పేరుతో అడ్డంకులు సృష్టిస్తోంది. జాతీయ హోదా ఇవ్వాలన్న డిమాండ్‌ను పెడచెవిన పెట్టింది. పాలమూరు పక్కనే ఉన్న కర్ణాటకలోని ఎగువభద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాను మంజూరు చేసిన కేంద్రం, పాలమూరు రంగారెడ్డికి మొండిచేయి చూపించడం తెలంగాణ వ్యతిరేక వైఖరికి నిదర్శనం..' అని కేటీఆర్ ఆ లేఖలో ధ్వజమెత్తారు. 'కృష్ణా జలాల పంపిణీ, వినియోగంపై నాలుగు రాష్ట్రాల మధ్య ఉన్న నీటి వివాదాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కేంద్రం తాత్సారం చేస్తోంది. నీటి వినియోగ అంశం రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర జాబితాలో ఉన్నా, కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా సొంత సాగునీటి ప్రాజెక్టుల నుంచి కూడా నీరు వాడుకోలేని దుస్థితిలోకి తెలంగాణను నెట్టివేశారు. కృష్ణా నీళ్లలో 500 టీఎంసీల వాటా కావాలంటూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న డిమాండ్‌ను పట్టించుకోకుండా, కనీసం ట్రిబ్యునల్‌కి పంపకుండా 9 సంవత్సరాల నుంచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది..' అని విమర్శించారు.

శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్

బీఎస్.రావు కన్నుమూత



సాక్షి, హైదరాబాద్/బంజారాహిల్స్: తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతిగాంచిన శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత, చైర్మన్ డాక్టర్ బొప్పన సత్యనారాయణరావు (బీఎస్ రావు) (75) గుండెపోటుతో కన్ను మూశారు. గురువారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్ రోడ్ నెం 32లోని తన నివాసంలో బాత్‌రూమ్‌కు వెళ్లిన ఆయన అక్కడే కుప్పకూలారు. వెంటనే కుటుంబ సభ్యులు జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. ఇటీవలే ఆయన బ్రెయిన్‌సర్జరీ చేయించుకున్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారాయణరావుకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో హఠాన్మరణం చెందారు. అంత్యక్రియల కోసం మృతదేహాన్ని విజయవాడకు తరలించారు. డాక్టర్ బీఎస్ రావు 1986లో విజయవాడ కేంద్రంగా బాలికల కళాశాల ఏర్పాటుతో శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆపై అంచెలంచెలుగా ఎదిగి, తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్, ఎంసెట్‌కు కేరాఫ్ అడ్రెస్‌గా తమ సంస్థలను తీర్చిదిద్దారు. డాక్టర్ బీఎస్ రావు 321 జూనియర్ కాలేజీలు, 322 టెక్నో స్కూళ్లు, 107 సీబీఎస్ఈ స్కూళ్లు స్థాపించారు.

వైద్య వృత్తి నుంచి...విద్యావేత్తగా

బీఎస్‌రావు వైద్య వృత్తి నుంచి విద్యావేత్తగా మారారు. గుంటూరు వైద్య కళాశాలలో విద్యనభ్యసించిన ఆయన ఇంగ్లండ్, ఇరాన్‌లలో 15 ఏళ్ల పాటు వైద్యుడిగా సేవలందించారు. అనంతరం తన సతీమణితో కలిసి 1986లో భారత్‌కు తిరిగి వచ్చి విజయవాడలోని పోరంకిలో బాలికల విద్యాసంస్థను స్థాపించారు. తొలుత 56 మంది విద్యార్థులతో శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రస్థానం మొదలైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు దాటి ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలకు చేరింది. 2006లో హిమాచల్ ప్రదేశ్, చండీగఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్‌లో ఐఐటీ–జేఈఈ, ఏఐఈఈఈ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. అమెరికా నుంచి తిరిగివచ్చిన ఆయన ఇద్దరు కుమార్తెలు విద్యాసంస్థలను దేశ వ్యాప్తంగా విస్తరించడంలో తండ్రికి తోడ్పాటు అందించారు.

దత్తాత్రేయ సంతాపం

బీఎస్ రావు మృతి బాధాకరమని, విద్యారంగానికి తీరని లోటని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. బీఎస్‌రావు మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు



ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో బాసర విద్యార్థులు

భైంసా: నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు ఇన్ఫోసిస్ క్యాంపస్‌ను గురువారం సందర్శించారు. పారిశ్రామిక సందర్శనలో భాగంగా విద్యార్థుల బృందం ఇన్ఫోసిస్ క్యాంపస్, జారస్ టెక్నాలజీస్‌కి బయలుదేరారు. అక్కడి క్యాంపస్‌లో విద్యావిధానం, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఐటీ వింగ్‌లో ప్రపంచ విధానం తదితర విషయాలను తెలుసుకున్నారు. వినూత్న పద్ధతులు పాటించి అత్యాధునిక టెక్నాలజీ సహకారంతో ఇన్ఫోసిస్, జారస్‌ల అభివృద్ధి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు డ్రీమ్స్‌టు రియాల్టీ వర్క్‌షాప్‌కు హాజరుకానున్నారు. ఈ వర్క్‌షాప్ స్పీకర్, ఇన్ఫోసిస్ సెంటర్ హెడ్ మనీషాసాబు ట్రిపుల్‌ఐటీ విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకోనున్నారు. అక్కడికి వెళ్లిన విద్యార్థులు తాజా సాంకేతిక పురోగతులను ప్రత్యక్షంగా చూస్తు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ప్రక్రియ తదితర అంశాలను తెలుసుకున్నారు. వర్క్‌షాపులోకి వెళ్లిన విద్యార్థులు లైవ్ ప్రాజెక్టులో పనిచేస్తారని ట్రిపుల్‌ఐటీ అధికారులు చెబుతున్నారు. పారిశ్రామిక సందర్శన విద్యార్థులకు ఐటీ రంగంలో నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు ప్లేస్‌మెంట్‌లలో ఉపయోగపడుతుందని ట్రిపుల్ ఐటీ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ తెలిపారు.

విద్యార్థులకు శిక్షణ



శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

భైంసా: వ్యాపారవేత్తలుగా ఎదగడం ఎలా అనే అంశంపై బాసర ట్రిపుల్‌ఐటీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ ఆదేశాలమేరకు ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు గురువారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ సెల్ ఆధ్వర్యంలో గమ్యం బిలాంగ్, ఎక్సోటెల్ అనే సంస్థ ప్రతినిధులు సాయి తేజ, విజయ్‌శర్మ విద్యార్థులతో చర్చించారు. సామర్థ్యాన్ని కలిగి ఉన్న వ్యక్తులు వ్యవస్థాపకులుగా ఎదుగుతారని, నైపుణ్యాలను కలిగి ఉండేందుకు వివిధ స్థాయిలలో సామర్థ్యం ఉండాలని అన్నారు. కొత్త ఎంటర్‌ప్రైజ్‌లో సృజనాత్మక ఉత్పత్తి పద్ధతులు, వ్యవస్థాపకులుగా రూపాంతరం చెంది మార్కెటింగ్ అవకాశాలు అందిపుచ్చుకునే విధానాన్ని విశ్లేషణాత్మకంగా వివరించారు. ఉద్యోగ అవకాశాలు లేని విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎలా ఎదగాలో తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ఉన్నప్పుడే, సరైన కమ్యూనికేషన్ చేయగలుగుతారని, ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడానికి వ్యక్తుల సమూహాన్ని నిర్వహించడం ప్రధానం అని పేర్కొన్నారు. ఒక వ్యవస్థాపకుడిలో కనిపించే నాయకత్వ లక్షణాలు జట్టుకృషి భాగస్వామ్య లక్ష్యం, కచ్చితమైన మార్గదర్శకత్వం పలు అంశాలపై విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఇంక్యుబేషన్ ఇన్నోవేషన్ సెల్ కోఆర్డినేటర్ రాకేశ్‌రెడ్డి, హరిబాబు, స్వప్నిల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాణేల ఖజానా ఖాళీ

- మూడేళ్లుగా మగ్గుతున్న కాయిన్స్
- ముందుకొచ్చిన యూనియన్ బ్యాంకు
- రాజన్న ఖాతాకు రూ.కోటి



హుండీలలో వచ్చిన నాణేలు లెక్కిస్తున్న స్వచ్ఛంద సంస్థ మహిళలు



కాయిన్స్‌ని కవర్లలో ప్యాక్ చేసి ట్రాక్టర్‌లో బ్యాంకుకు తరలిస్తున్న దృశ్యం

వేములవాడ: రాజన్న సన్నిధిలో కాయిన్స్ ఖాళీ అవడంతో ఆలయ అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కరోనా సంక్షోభం తర్వాత చిల్లర నాణేలకు అంతగా ప్రాముఖ్యం లేకపోవడంతో హుండీల్లో వచ్చిన కాయిన్స్ పేరుకుపోయాయి. బ్యాంకు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు. కాయిన్స్‌ని భద్ర పరిచేందుకు నాగిరెడ్డి మంటపంలో ఓ స్ట్రాంగ్‌రూమ్‌ని ఏర్పాటు చేశారు. ప్రతీసారి హుండీ లెక్కింపు అనంతరం మిగిలిన నాణేలను అందులో భద్రపరిచారు. ఇవి దాదాపు రూ.కోటి వరకు చేరుకున్నాయి. ఆలయ ఈవో కృష్ణప్రసాద్, అకౌంట్స్ విభాగం ఏఈవో ప్రతాప నవీన్ ప్రత్యేక చొరవ తీసుకుని బ్యాంకు అధికారులను రిక్వెస్ట్ చేశారు. దీంతో యూనియన్ బ్యాంకు అధికారులు ముందుకొచ్చి కాయిన్స్ తీసుకెళ్లేందుకు ఒప్పుకున్నారు. దీంతో రెండు రోజుల పాటు కాయిన్స్‌ని లెక్కించి యూనియన్ బ్యాంకు అధికారులకు అప్పగించారు. రాజన్న ఆలయంలోని కాయిన్స్ ఖజానా ఖాళీ అయ్యింది. అంతేకాకుండా రాజన్నకు రూ.కోటి ఖాతాకు జమయ్యాయి. చిల్లర భయంతో ముందుకురాని బ్యాంకర్లు హుండీ లెక్కింపు సందర్భంగా బ్యాంకు అధికారులు చిల్లర కోసం ఆలయ అధికారులను ప్రాధేయపడేవారు. కరోనా తర్వాత ఆర్థిక లావాదేవీలు ఆన్‌లైన్‌లో జరుగుతుండడంతో కాయిన్స్‌కి ప్రాధాన్యత తగ్గింది. దీంతో రాజన్న హుండీలలో వచ్చిన కాయిన్స్‌ను బ్యాంకర్లు తీసుకోవడం లేదు.

కాయిన్స్ భద్రత కష్టమైంది



మూడేళ్లుగా పేరుకుపోయిన కాయిన్స్‌ని భద్రపరచడం తలకుమించిన భారమైంది. నాగిరెడ్డి మండపంలో స్ట్రాంగ్‌రూమ్‌ను ఏర్పాటు చేసి కాయిన్స్‌ను ఉంచాం. యూనియన్ బ్యాంకు అధికారులు సహకరించడంతో ఈరోజు కాయిన్స్ అన్నీ ఖాళీ అయ్యాయి. బ్యాంక్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు. కాయిన్స్‌ని లెక్కించేందుకు స్వచ్ఛంద సంస్థల మహిళలు శ్రమించిన తీరును అభినందనీయం. రా జన్నకు రూ.కోటి వరకు ఆదాయం సమకూరింది.

– ప్రతాప నవీన్, ఆలయ ఏఈవో

ఆరోగ్య కేంద్రం సందర్శన



తనిఖీ బృందం, జిల్లా వైద్యాధికారి సుబ్బరాయుడు

జైపూర్: మంచిర్యాల జిల్లా జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ స్థాయి క్వాలిటీ సేవల గుర్తింపు(ఎన్‌క్యూఏఎస్) బృందం గురువారం సందర్శించింది. కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేస్తున్న ఎన్‌క్యూఏఎస్ అవార్డుల్లో భాగంగా ఆస్పత్రి ఎంపిక కాగా ప్రజలకు అందుతున్న వైద్యసేవలపై బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. బృందం సభ్యులు డాక్టర్ వాసంతిరెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బరాయుడితో కలిసి ఆస్పత్రిలో 36అంశాలను పరిశీలించారు. రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, మరుగుదొడ్లు, బయో వేస్టేజ్ నిర్వహణ, అన్నిరకాల జాతీయ కార్యక్రమాల అమలు, ఐఈసీ, వైద్యులు, సిబ్బంది స్కిల్స్, సమయ పాలన అంశాలపై ఆరా తీశారు. ఎన్‌క్యూఏఎస్ డీపీవో ప్రశాంతి, జిల్లా మేనేజర్ శివకుమార్, ఎన్‌క్యూఏఎస్ జిల్లా సభ్యులు అల్లాడి శ్రీనివాస్, నాందేవ్, ఆస్పత్రి వైద్యాధికారి అనిల్‌రావు, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

ఉధృతంగా 'ప్రాణహిత'



మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువన ఉన్న పెన్‌గంగ, వైన్‌గంగ, వార్ధా నదులపై ఉన్న రిజర్వాయర్ల నుంచి నీటిని వదులుతుండటంతో ప్రాణహితలో వరద పెరుగుతోంది. మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం దొండ్లరేవు వద్ద గురువారం తీరాన్ని తాకుతూ ప్రవాహం ఉంది. కాగా.. వారం రోజుల క్రితమే స్థానికంగా కాలినడక సొచ్చిరేవులు రద్దయ్యాయి. ప్రస్తుతం ప్రజలు నాటుపడవలతో ప్రయాణం సాగిస్తున్నారు. – వేమనపల్లి

ఠాణా ముట్టడించిన దళితులు



ఠాణా ఎదుట ఆందోళన చేస్తున్న కొలనూర్ దళితులు

కోనరావుపేట(వేములవాడ): తాము ఎవరినీ కులం నుంచి బహిష్కరించకున్నా తమపై అన్యాయంగా కేసు నమోదు చేశారని ఆరోపిస్తూ కోనరావుపేట మండలం కొలనూర్‌కు చెందిన దళితులు గురువారం పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించారు. దళితులు మాట్లాడుతూ కొలనూర్‌కు చెందిన కోరెం ముత్తవ్వ, కొడుకు తిరుపతి వారికున్న లావణి పట్టా 2.10 ఎకరాలను 2016లో రూ.4.16 లక్షలకు బుచ్చి రాములుకు విక్రయించారని.. పట్టా చేయకపోవడంతో తిరుపతి కోరిక మేరకు 2022లో పంచాయతీలో రూ.4.16లను ఎలాంటి మిత్తిలేకుండా తిరిగి వారికే ఇప్పించామన్నారు. వారు తిరిగి ఆ భూమిని మల్లిగడ్డకు చెందిన బూర రామవ్వకు రూ.10లక్షలకు అమ్ముకున్నారని తెలిపారు. వారికి పట్టా చేయకపోవడంతో కులసంఘాన్ని కలిశారని, సంఘంలో మాట్లాడగా వినకుండా వెళ్లిపోయారన్నారు. కులం నుంచి బహిష్కరించకున్నా ఉద్దేశ్యపూర్వకంగా తమపై ఫిర్యాదు చేశారని, దీనిపై పోలీసులు కూడా ఎలాంటి విచారణ చేపట్టకుండా కేసు నమోదు చేయడం దారుణమన్నారు. ఇటీవల తిరుపతి సోదరి వివాహమైతే కులసంఘ సభ్యులు హాజరయ్యారని, కులం నుంచి వెలివేయలేదనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. పోలీసులు అన్యాయంగా కులసంఘం సభ్యులపై పెట్టిన కేసులను కొట్టివేయాలని సంఘం పెద్దమనుషులు సుదమల్ల రజనీకాంత్, తు మ్మల దేవరాజుతోపాటు 90 మంది దళితులు కోరారు.

విద్యార్థి దశలోనే ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలి

- భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేశ్



విద్యార్థి చేతిపై మంటలు లేపుతున్న నరేశ్

చిగురుమామిడి: విద్యార్థి దశలోనే ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని, మంత్రాలు, చేతబడి దయ్యాలు బూటకమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేశ్ అన్నారు. గురువారం చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎడబోయిన రవీందర్‌రెడ్డి అధ్యక్షతన మూఢ నమ్మకాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేశ్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలను నమ్మడం దురదృష్టకరమన్నారు. ఈ సందర్భంగా నరేశ్ సైన్స్ మ్యాజి క్ షో నిర్వహించి ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతిపై కిరోసిన్ పోసి కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూతి సృష్టించారు. పేపర్లను కాల్చి చాక్లెట్లు చేసిన నరేశ్ విద్యార్థి చేతి వాచిని మాయం చేసి రంగుతీసి ఇవ్వడంతో విద్యార్థులంతా విస్తుపోతూ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
164	29
65,559	19,414

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలిరెండు రాత్రి 11.30 ముగింపు)

నాస్‌డాక్	14,103	▲	184
డోజోన్స్	34,392	▲	44
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,440	▲	24
డాక్స్	16,141	▲	118
షాంఘై	3,236	▲	40
నికాయ్	32,419	▲	475

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో — ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	59,329	▲	543
బంగారం (99.5 స్వచ్ఛత)	59,091	▲	540
వెండి (కిలో)	73,592	▲	2,815

భారతి సిమెంట్
అత్యుత్తమ నాణ్యతకు హామీ.
అల్ట్రాఫాస్ట్
ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్

హెచ్‌సీఎల్ గూటికి అసాప్ గ్రూప్

ఒప్పందం విలువ రూ. 2,300 కోట్లు



న్యూఢిల్లీ: సాఫ్ట్‌వేర్ సేవల దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ జర్మన్ ఆటోమోటివ్ ఇంజినీరింగ్ సర్వీసుల సంస్థ అసాప్ గ్రూప్‌ను కొనుగోలు చేయనుంది. యూకే అనుబంధ సంస్థ ద్వారా 100 శాతం వాటా కొనుగోలుకి తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు హెచ్‌సీఎల్ పేర్కొంది. ఇందుకు 25.11 కోట్ల యూరోలు(సుమారు రూ. 2,300 కోట్లు) వెచ్చించనున్నట్లు వెల్లడించింది. పూర్తి నగదు ద్వారా చేపట్టనున్న ఈ కొనుగోలు సెప్టెంబర్‌కల్లా పూర్తయ్యే వీలున్నట్లు తెలియజేసింది. వెరసి ఆటోమోటివ్ ఇంజినీరింగ్ సర్వీసుల విభాగంలో ప్రధానంగా ఈమొబిలిటీ, అటానమస్ డ్రైవింగ్, కనెక్టివిటీలో కార్యకలాపాలు విస్తరించనున్నట్లు తెలియజేసింది. యూరప్, జర్మనీ తదితర ప్రపంచ మార్కెట్లలో సేవలు అందించనున్నట్లు పేర్కొంది. 2010లో ఏర్పాటైన అసాప్ గ్రూప్ ఆటోమోటివ్ రంగం లోని ఓఈఎం, టైర్-1 కంపెనీలకు సర్వీసులు సమకూరుస్తోంది. అంతేకాకుండా సాఫ్ట్‌వేర్, కన్సల్టింగ్ ఎలక్ట్రిక్స్, ఎలక్ట్రానిక్స్, సర్వీస్ టెస్టింగ్, వాహన అభివృద్ధి కంపెనీలకూ సేవలు అందిస్తోంది.

జోస్ ఆలుక్కాస్‌కు 'సీజన్ ఆఫ్ లవ్' అవార్డు



హైదరాబాద్: ఆభరణాల విక్రయ సంస్థ జోస్ ఆలుక్కాస్‌ను ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) ఇండియా ''సీజన్ ఆఫ్ లవ్'' అవార్డు అభించింది. జాతీయ స్థాయిలో అత్యంత ఆమోదనీయమైన సముదాయంగా ఆవిర్భవిస్తున్న స్టోర్ల విభాగంలో సంస్థకు ఈ అవార్డు దక్కింది. ''మేలిరకం ప్లాటినం ఆభరణాలను నిల్వ చేయడమే కాకుండా, అసాధారణమైన షాపింగ్ అనుభవాన్ని అందించినందుకు ఇది తగిన గుర్తింపు'' అని కంపెనీ తెలిపింది.

విప్రో లాభం రూ. 2,870 కోట్లు

- క్యూ1లో 12 శాతం ప్లస్
- ఆదాయంలో 6 శాతం వృద్ధి

బెంగళూరు: సాఫ్ట్‌వేర్ సేవల దేశీ దిగ్గజం విప్రో లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023-24) తొలి త్రైమాసిక(క్యూ1) ఫలితాలు విడుదల చేసింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన ఏప్రిల్-జూన్(క్యూ1)లో నికర లాభం వార్షికంగా 12 శాతం ఎగసి రూ. 2,870 కోట్లను తాకింది. గతేడాది(2022-23) ఇదే కాలంలో రూ. 2,564 కోట్లు ఆర్జించింది. ఇక ఐటీ సర్వీసుల ఆదాయం 6 శాతం పుంజుకుని రూ. 22,831 కోట్లకు చేరింది. కాగా.. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్(క్యూ2)లో ఐటీ సర్వీసుల ఆదాయం 272.2-280.5 కోట్ల డాలర్ల స్థాయిలో నమోదు కాగలదని అంచనా వేస్తున్నట్లు విప్రో పేర్కొంది. ఇది -2 నుంచి 1 శాతం వృద్ధికి సమానం.

డీల్స్ అప్

క్యూ1లో వార్షికంగా 9 శాతం వృద్ధితో 1.2 బిలియన్ డాలర్ల విలువైన భారీ కాంట్రాక్టులు కుదుర్చుకున్నట్లు విప్రో వెల్లడించింది. గత 8 క్వార్టర్లలోనే అత్యధికంగా మొత్తం 3.7 బిలియన్ డాలర్ల డీల్స్ అందుకున్నట్లు తెలియజేసింది. స్థూల ఆర్థిక



వాతావరణం బలహీనపడటం, వినియోగ వ్యయాలు మందగించడం వంటి అంశాలు ప్రతీ పరిశ్రమనూ దెబ్బతీసినట్లు సీఈవో, ఎండీ థియర్రీ డెలాపోర్ట్ పేర్కొన్నారు. దీంతో తమ ఆదాయం సైతం ప్రభావితమైనట్లు తెలియజేశారు. గతేడాది క్యూ4(జనవరి-మార్చి)తో పోలిస్తే సమీక్షా కాలంలో నికర లాభం 6.6 శాతం తగ్గినట్లు ప్రస్తావించారు. అయితే మొత్తం ఆదాయం అంచనాలకు అనుగుణంగానే నమోదైనట్లు తెలియజేశారు. ఈ కాలంలో కంపెనీ చరిత్రలోనే అత్యంత భారీగా 1.5 బిలియన్ డాలర్ల బైబ్యాక్‌ను పూర్తిచేసినట్లు తెలియజేశారు. డిమాండుకు అనుగుణంగా ఫ్రెషర్స్‌ను తీసుకోనున్నట్లు కంపెనీ ప్రెసిడెంట్, సీహెచ్‌ఆర్‌వో సౌరభ్ గోవిల్ తెలియజేశారు. త్రైమాసికవారీగా ప్రమోషన్ల సైకిల్ కొనసాగుతున్నదని, క్యూ1లో 80 శాతం పనితీరు ఆధారిత చెల్లింపులు చేపట్టినట్లు వెల్లడించారు.

> **ఏఐ ఎఫెక్ట్...**
>
> బిజినెస్ మూలాలలో సమూల మార్పులకు ఏఐ కారణమవుతోంది. ఏఐలో ఆవిష్కరణల కోసం బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేస్తున్నాం. తొలి ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ విప్రో ఏఐ360ను ప్రవేశపెట్టాం.
>
> – థియర్రీ డెలాపోర్ట్, సీఈవో, ఎండీ, విప్రో

ఇతర వివరాలిలా..


- క్యూ1లో 8,812 మంది ఉద్యోగులు తగ్గారు.
- మొత్తం సిబ్బంది సంఖ్య 2,49,758కు చేరింది.
- మార్చికల్లా ఉద్యోగుల సంఖ్య 2,58,570గా నమోదైంది.

ఫలితాల నేపథ్యంలో విప్రో షేరు ఎన్‌ఎస్‌ఈలో 1% బలపడి రూ. 395 వద్ద ముగిసింది.

ఒడిదుడుకులున్నా.. కొత్త రికార్డులు

- కలిసొచ్చిన ప్రపంచ పరిణామాలు
- ట్రేడింగ్‌లో 66,000 స్థాయికి సెన్సెక్స్
- 19,550 ఎగువకు నిఫ్టీ
- ఐటీ, ఫైనాన్స్ షేర్లకు డిమాండ్

ముంబై: అమెరికా ద్రవ్యోల్బణం దిగిరావడం, ప్రపంచ ఈక్విటీ మార్కెట్ల ర్యాలీ కలిసిరావడంతో దేశీయ స్టాక్ సూచీలు గురువారం ట్రేడింగ్‌లో జీవితకాల గరిష్ట స్థాయిలను నమోదు చేశాయి. ఉదయం సెన్సెక్స్ 273 పాయింట్లు పెరిగి 65,667 వద్ద మొదలైంది. ఇంట్రాడేలో 670 పాయింట్లు దూసుకెళ్లి 66,064 వద్ద సరికొత్త స్థాయిని అందుకుంది. చివరికి 164 పాయింట్ల లాభంతో 65,559 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 111 పాయింట్ల లాభంతో 19,495 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. ట్రేడింగ్‌లో 183 పాయింట్లు ఎగిసి 19,567 వద్ద జీవితకాల గరిష్టాన్ని తాకింది. ఆఖరికి 29 పాయింట్ల లాభంతో 19,414 వద్ద నిలిచింది. ఐటీ, ఫైనాన్స్, మెటల్ రియల్టీ రంగాల షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. మరోవైపు బ్యాంకులు, ఆటో, ఎఫ్‌ఎంసీజీ, ఫార్మా, కన్స్యూమర్ డ్యూరబుల్, ఆయిల్‌అండ్‌గ్యాస్ రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి విలువ నాలుగోరోజూ లాభపడింది. డాలర్ మారకంలో పది పైసలు బలపడి 82.08 స్థాయి వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి.



మార్కెట్లో మరిన్ని సంగతులు...

- టీసీఎస్, హెచ్‌సీఎల్ కంపెనీల ప్రోత్సాహకర క్యూ1 ఆర్థిక ఫలితాల ప్రకటన ప్రభావం ఐటీ రంగ షేర్లకు కలిసొచ్చింది. టీసీఎస్, కోఫోర్జ్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పర్‌సిస్టెంట్ షేర్లు 3-2% పెరిగాయి. ఎంఫసీస్, ఎల్‌అండ్‌టీమహీంద్రా, విప్రో, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు ఒకశాతం నుంచి అరశాతం లాభపడ్డాయి.
- హెచ్‌డీఎఫ్‌సీ విలీన ప్రక్రియ తర్వాత తొలి ట్రేడింగ్ సెషన్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు స్వల్ప లాభంతో ముగిసింది. బీఎస్‌ఈలో అరశాతం లాభంతో రూ.1,641 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో 1.5% పెరిగి రూ.1,657 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని తాకింది. మార్కెట్ విలువ పరంగా రిలయన్స్ (రూ.18.55 లక్షల కోట్లు), టీసీఎస్ (రూ.12.22 లక్షల కోట్లు) తర్వాత రూ.9.17 లక్షల కోట్లతో మూడో స్థానంలో నిలిచింది.

ఫెడరల్ బ్యాంక్ లాభం జూమ్

క్యూ1లో రూ. 880 కోట్లు

ముంబై: ప్రయివేట్ రంగ సంస్థ ఫెడరల్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023-24) తొలి త్రైమాసికం(క్యూ1)లో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన క్యూ1 (ఏప్రిల్-జూన్)లో నికర లాభం వార్షికంగా 39 శాతం జంప్‌చేసి రూ. 880 కోట్లను అధిగమించింది. గతేడాది(2022-23) ఇదే కాలంలో రూ. 634 కోట్లు మాత్రమే ఆర్జించింది. నికర వడ్డీ ఆదాయం సైతం 20% బలపడి రూ. 1,919 కోట్లకు చేరింది. ఇతర ఆదాయం రూ. 453 కోట్ల నుంచి రూ. 732 కోట్లకు ఎగసింది. ఈ కాలంలో 21% రుణ వృద్ధిని సాధించగా.. నికర వడ్డీ మార్జిన్లు 3.15%గా నమోదయ్యాయి. స్థూల మొండిబకాయిలు 2.37%గా నమోదుకాగా.. మూలధన పెట్టుబడుల కోసం రూ. 4,000 కోట్లు సమీకరించేందుకు వాటాదారులు అనుమతించినట్లు బ్యాంక్ వెల్లడించింది.

ఫలితాల నేపథ్యంలో ఈ షేరు బీఎస్‌ఈలో 5.5% పతనమై రూ. 127 వద్ద ముగిసింది.

నేటి నుంచి రిలయన్స్ 'డిజిటల్ ఇండియా సేల్'

హైదరాబాద్: రిలయన్స్ డిజిటల్ ఆకర్షణీయమైన తగ్గింపు, ఆఫర్లతో 'డిజిటల్ ఇండియా సేల్'ని తీసుకొచ్చింది. పలు ఎలక్ట్రానిక్ ఉపకరణాలపై భారీ డిస్కౌంట్లు ఇస్తున్నట్లు తెలిపింది. క్రెడిట్, డెబిట్ కార్డులపై రూ.పదివేల వరకు తక్షణ తగ్గింపు ఆఫర్‌ను అందిస్తోంది. ఈ సేల్ ఆఫర్ నేడు (జూలై 14) ప్రారంభమై., జూలై 16 వరకు కొనసాగుతుంది. సులభ వాయిదాల పద్ధతిలో కొనుగోళ్లు చేయవచ్చు. ఆర్డర్ చేసిన ఉత్పత్తులను వేగంగా డెలివరీ చేయడంతో పాటు ఉచిత ఇన్‌స్టాలేషన్ సదుపాయాన్ని పొందవచ్చు. కస్టమర్లు దగ్గరలోని రిలయన్స్ డిజిటల్ స్టోర్లు, మై జియో స్టోర్లను సంప్రదించి లేదా రిలయన్స్ డిజిటల్ పోర్టల్‌లో లాగిన్ కావడం ద్వారా ఉత్పత్తులపై అద్భుతమైన ఆఫర్లు పొందవచ్చని కంపెనీ పేర్కొంది.



హోండా నుంచి డియో 125 స్కూటర్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ద్విచక్ర వాహన తయారీ దిగ్గజం హోండా మోటార్‌సైకిల్, స్కూటర్ ఇండియా తాజాగా భారత మార్కెట్లో డియో 125 స్కూటర్‌ను ప్రవేశపెట్టింది. ఎక్స్‌షోరూంలో ధర రూ.83,400 నుంచి ప్రారంభం. డియో స్కూటర్ ఇప్పటి వరకు 110 సీసీ ఇంజన్‌తో అందుబాటులో ఉంది. ఎన్‌హాన్స్‌డ్ స్మార్ట్ పవర్ ఫీచర్‌తో ప్రస్తుతం రెండు వేరియంట్లలో 125 సీసీ ఇంజన్‌తో కొత్త మోడల్‌ను కంపెనీ పరిచయం చేసింది. ఐడ్లింగ్ స్టాప్ సిస్టమ్, ఇంజన్ ఇన్‌హిబిటర్‌తో సైడ్ స్టాండ్ ఇండికేటర్, సీట్, ఫ్యూయల్ లిడ్ తెరవడానికి మల్టీ ఫంక్షన్ స్విచ్, టెలిస్కోపిక్ సస్పెన్షన్, 171 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ వంటి హంగులు జోడించింది.



సెల్‌కాన్ చేతికి టచ్ మొబైల్స్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎలక్ట్రానిక్స్ తయారీలో ఉన్న సెల్‌కాన్ గ్రూప్ తాజాగా మల్టీ బ్రాండ్ మొబైల్స్ రిటైల్ చైన్ టచ్ మొబైల్స్‌ను కొనుగోలు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో టచ్ మొబైల్స్‌కు 42 స్టోర్లు ఉన్నాయి. టచ్ బ్రాండ్ కింద దక్షిణాదితోపాటు మహారాష్ట్రలో 200 ఫ్రాంచైజీ స్టోర్లను స్థాపిస్తామని సెల్‌కాన్ సీఎండీ వై.గురు గురువారమిక్కడ మీడియాకు తెలిపారు. 'కంపెనీ యాజమాన్యంలో మరో 50 ఔట్‌లెట్లు రానున్నాయి. వీటిలో కొన్ని కేంద్రాలను పూర్తిగా మహిళలే నిర్వహిస్తారు. ఆన్‌లైన్ పోటీతో చిన్న రిటైలర్ల మనుగడ కష్టం. గ్రూప్ కంపెనీల ద్వారా తయారీ సంస్థల నుంచి నేరుగా మొబైల్స్, గ్యాడ్జెట్స్ కొనుగోలు చేసి ఫ్రాంచైజీలకు సరఫరా చేస్తాం. తద్వారా ఆన్‌లైన్ కంటే తక్కువ ధరకే వీటిని విక్రయించవచ్చు' అని వివరించారు.

ట్రెనింగ్ సెంటర్ ఏర్పాటు..

మొబైల్స్ సర్వీస్, విక్రయాలలో సమగ్ర శిక్షణను అందించడానికి హైదరాబాద్‌లో ట్రెనింగ్ సెంటర్ స్థాపించాలని కంపెనీ యోచిస్తోంది. ఇందులో భాగంగా ఏటా 1,000 మంది వరకు అభ్యర్థులకు శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన ఉందని సెల్‌కాన్ ఈడీ మురళి రేతినేని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. సెల్‌కాన్ గ్రూప్ 2022-23లో రూ.2,600 కోట్ల టర్నోవర్ ఆర్జించింది. ఇంటెరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, ట్యాబ్లెట్ పీసీలు, ఇతర ఉపకరణాల సరఫరా కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు పలు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆర్డర్లు వెల్లువెత్తుతున్నందున ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో టర్నోవర్ రూ.5,000 కోట్లు ఆశిస్తోంది.



మీడియా సమావేశంలో మురళి, గురు (కుడి)

జ్యోతి 'స్వర్ణ' చరిత్ర

- ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పసిడి పతకం
- మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో విజేతగా ఆంధ్రప్రదేశ్ అమ్మాయి
- ఈ ఘనత సాధించిన తొలి భారతీయ అథ్లెట్‌గా ఘనత
- ప్రపంచ చాంపియన్‌షిప్ పోటీలకూ అర్హత
- అజయ్, అబూబాకర్‌లకు కూడా బంగారు పతకాలు

ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తెలుగమ్మాయి జ్యోతి యర్రాజీ తన తడాఖా చూపించింది. అంచనాలకు అనుగుణంగా రాణించిన ఈ ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో పసిడి పతకంతో మెరిసింది. ఈ క్రమంలో 50 ఏళ్ల చరిత్ర కలిగిన ఆసియా చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల హర్డిల్స్‌లో స్వర్ణ పతకం సాధించిన తొలి భారతీయ అథ్లెట్‌గా జ్యోతి గుర్తింపు పొందింది. వచ్చే నెలలో బుడాపెస్ట్‌లో జరిగే ప్రపంచ చాంపియన్‌షిప్‌కు అర్హత పొందింది. జ్యోతితోపాటు పురుషుల 1500 మీటర్ల విభాగంలో అజయ్ కుమార్ సరోజ్... పురుషుల ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబాకర్ పసిడి పతకాలు నెగ్గారు.

బ్యాంకాక్: గత రెండేళ్లుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయి మీట్‌లలో నిలకడగా రాణిస్తున్న భారత అథ్లెట్, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి జ్యోతి యర్రాజీ తన కెరీర్‌లోనే గొప్ప విజయాన్ని సాధించింది. ప్రతిష్టాత్మక ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో విశాఖపట్నం జిల్లాకు చెందిన 23 ఏళ్ల జ్యోతి మహిళల 100 మీటర్ల హర్డిల్స్ విభాగంలో స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. గురువారం జరిగిన 100 మీటర్ల హర్డిల్స్ ఫైనల్ రేసులో జ్యోతి అందరికంటే వేగంగా 13.09 సెకన్లలో గమ్యానికి చేరి విజేతగా అవతరించింది. అసుక తెరెదా (జపాన్; 13.13 సెకన్లు) రజత పతకం, ఆకి మసుమి (జపాన్; 13.26 సెకన్లు) కాంస్య పతకం గెలిచారు. వర్షం కారణంగా తడిగా ఉన్న ట్రాక్‌పై జరిగిన ఫైనల్ రేసులో జ్యోతి ఆద్యంతం ఒకే వేగంతో పరిగెత్తి అనుకున్న ఫలితం సాధించింది. 50 ఏళ్ల చరిత్రగల ఆసియా చాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో స్వర్ణ పతకం గెలిచిన తొలి భారతీయ అథ్లెట్‌గా గుర్తింపు పొందింది. 12.82 సెకన్లతో జ్యోతి పేరిటే జాతీయ రికార్డు ఉంది. గత నెలలో జాతీయ అంతర్ రాష్ట్ర చాంపియన్‌షిప్‌లో జ్యోతి 12.92 సెకన్ల సమయం నమోదు చేసి స్వర్ణం గెలిచింది. అయితే ఆసియా చాంపియన్‌షిప్‌లో వర్షం కారణంగా ట్రాక్ తడిగా ఉండటంతో జ్యోతి 13 సెకన్లలోపు పూర్తి చేయలేకపోయింది. స్వర్ణం నెగ్గిన జ్యోతికి కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్, రిలయెన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీ అభినందనలు తెలిపారు.





- పురుషుల 1500 మీటర్ల ఫైనల్ రేసును అజయ్ కుమార్ సరోజ్ 3ని:41.51 సెకన్లలో ముగించి బంగారు పతకాన్ని సాధించాడు. ఈ పోటీల్లో అజయ్‌కిది మూడో పతకం. 2017లో స్వర్ణం, 2019లో రజతం గెలిచాడు.
- పురుషుల ట్రిపుల్ జంప్‌లో కేరళ అథ్లెట్ అబ్దుల్లా అబూబాకర్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. 2022 కామన్వెల్త్ గేమ్స్‌లో రజతం నెగ్గిన అబూబాకర్ ఆసియా చాంపియన్‌షిప్‌లో 16.92 మీటర్ల దూరం దూకి విజేతగా నిలిచాడు.
- పది క్రీడాంశాల సమాహారమైన పురుషుల డెకాథ్లాన్‌లో తేజస్విన్ శంకర్ కాంస్య పతకాన్ని గెలిచాడు. ఢిల్లీకి చెందిన తేజస్విన్ 7,527 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంలో నిలిచాడు. మహిళల 400 మీటర్ల విభాగంలో ఐశ్వర్య మిశ్రా 53.07 సెకన్లలో గమ్యానికి చేరి కాంస్య పతకాన్ని గెలిచింది.





> కొంతకాలంగా నిలకడగా రాణిస్తున్నాను. ఈ మెగా ఈవెంట్ కోసం తీవ్రంగా శ్రమించా. పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నా. ఆసియా చాంపియన్‌షిప్‌లో నా అత్యుత్తమ సమయాన్ని నమోదు చేస్తానని ఆశించా. అయితే రేసు మొదలయ్యే సమయానికి వర్షం కురవడంతో ఇబ్బంది పడ్డా. ఐదో హర్డిల్‌లో ఆధిక్యం అందుకోగా.. ఆరో హర్డిల్‌ను కూడా అలవోకగా అధిగమించాను. అయితే ఏడో హర్డిల్ దాటే సమయంలో కాస్త తడబడటంతో 13 సెకన్లలోపు రేసును ముగించలేకపోయా. జపాన్ అథ్లెట్స్ నుంచి గట్టిపోటీ ఎదురవుతుందని భావించా. పతకాల గురించి ఆలోచించకుండా సాధ్యమైనంత వేగంగా పరిగెత్తాలనే లక్ష్యంతో బరిలోకి దిగా. పలు టోర్నీలలో నేను క్రమం తప్పకుండా 13 సెకన్లలోపు సమయాన్ని నమోదు చేశా. భవిష్యత్‌లో నా సమయాన్ని మరింత మెరుగుపర్చుకొని మరిన్ని పతకాలు సాధిస్తాననే నమ్మకం ఉంది. ప్రపంచ చాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించినందుకు ఆనందంగా ఉంది. –జ్యోతి యర్రాజీ

ఆఖరి టి20లో భారత మహిళలకు షాక్



మిర్పూర్: బంగ్లాదేశ్ పర్యటనలో భారత మహిళల క్రికెట్ జట్టు క్లీన్‌స్వీప్ ఆశలకు ఆతిథ్య జట్టు గండికొట్టింది. ఆఖరి టి20లో బంగ్లా ఊహించని షాక్ ఇచ్చింది. గురువారం జరిగిన చివరిదైన మూడో మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ బృందం నాలుగు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ చేతిలో బోల్తా పడింది. దీంతో సిరీస్‌ను 3-0 గెలవాలనుకున్న భారత్ 2-1తో సరిపెట్టుకుంది. మొదట భారత్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 102 పరుగులే చేసింది. ఓపెనర్లు స్మృతి మంధాన (1), షఫాలీ వర్మ (11) సహా అందరు మూకుమ్మడిగా విఫలమయ్యారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (40; 3 ఫోర్లు, 1 సిక్స్), జెమీమా రోడ్రిగ్స్ (28; 4 ఫోర్లు) ఆదుకున్నారు. ప్రత్యర్థి బౌలర్లలో రబియా ఖాన్ 3, సుల్తానా 2 వికెట్లు తీశారు. తర్వాత బంగ్లా 18.2 ఓవర్లలో 6 వికెట్లకు 103 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్ షమీమా సుల్తానా (46 బంతుల్లో 42; 3 ఫోర్లు) గెలిపించే బాధ్యత తీసుకుంది. భారత బౌలర్లలో దేవిక వైద్య, మిన్ను మణి చెరో 2 వికెట్లు తీశారు. ఓవరాల్‌గా మహిళల జట్టుకు బంగ్లా చేతిలో ఇది మూడో ఓటమి. ఈ మూడు మ్యాచ్‌లకూ హర్మన్‌ప్రీత్ కౌరే కెప్టెన్‌గా వ్యవహరించింది. ఈ పర్యటనలో తదుపరి మూడు వన్డేల ద్వైపాక్షిక సిరీస్ కూడా ఇదే వేదికపై 16న జరిగే తొలి వన్డేతో మొదలవుతుంది.

ఇక ప్రైజ్‌మనీలో సమానత్వం: ఐసీసీ

దర్బన్: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కూడా సమానత్వానికి 'జై' కొట్టింది. పురుషులతో పాటు మహిళలకు ఒకే తరహా టోర్నీ ప్రైజ్‌మనీ ఇచ్చేందుకు 'సై' అంది. అంటే ఒకవేళ రోహిత్ శర్మ ఈ ఏడాది వన్డే ప్రపంచకప్ గెలుచుకుంటే ఎంత మొత్తం వస్తుందో... హర్మన్‌ప్రీత్ కౌర్ మెగా ఈవెంట్ గెలిచినా అంతే వస్తుంది. ఇకపై తేడాలుండవ్... పక్షపాతానికి తావే లేదు. ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో కొన్నేళ్ల కిందటి నుంచే సమానత్వాన్ని అమలు చేస్తున్నారు. కొన్నిరోజులుగా ఐసీసీలోనూ దీనిపై చర్చ జరుగుతుండగా, గురువారం అధికారిక ప్రకటన విడుదలైంది. 'ఐసీసీ ప్రపంచకప్‌లలో టోర్నీ ప్రైజ్‌మనీ ఇకపై సమం కాబోతోంది. పురుషుల క్రికెటర్లకు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్', 'సిరీస్', జట్లకు పార్టిసిపేషన్ ఫీజులు ఎంతయితే ఇస్తారో... మహిళా క్రికెటర్లకు, జట్లకు అంతే సమంగా చెల్లిస్తారు' అని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది.

యశస్వి, రోహిత్ శర్మ సెంచరీలు

- టీ విరామానికి భారత్ 245/2
- భారీ ఆధిక్యం దిశగా టీమిండియా

రోసీయు (డొమినికా): తొలి రోజు బౌలింగ్, రెండో రోజు బ్యాటింగ్ కరీబియన్‌పై గర్జిస్తున్నాయి. దీంతో తొలి టెస్టులో వారి సొంతగడ్డపై భారత జట్టు ప్రతాపం, ఆధిక్యం అంతకంతకూ పెరుగుతోంది. పసలేని విండీస్ బౌలింగ్‌పై భారత ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ శతకాలతో కదంతొక్కారు. ఓవర్‌నైట్ స్కోరు 80/0తో రెండో రోజు ఆట కొనసాగించిన భారత్ టీ విరామానికి 81 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 245 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ (221 బంతుల్లో 103; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) నిష్క్రమించగా, వన్‌డౌన్‌లో వచ్చిన శుబ్‌మన్ గిల్ (6) నిరాశపరిచాడు. అరంగేట్రం చేసిన టెస్టులోనే సెంచరీ సాధించిన యశస్వి జైస్వాల్ (244 బంతుల్లో 116 బ్యాటింగ్; 12 ఫోర్లు) క్రీజులో పాతుకుపోయాడు. ఇతనితో పాటు విరాట్ కోహ్లి (4 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. ఓపెనర్లు తొలి వికెట్‌కు 229 పరుగులు జోడించగా, ప్రస్తుతం భారత్ 95 పరుగుల ఆధిక్యంలో ఉంది. చేతిలో 8 వికెట్లు ఉండటంతో భారీ ఆధిక్యం ఖాయం.



150 ఆలౌట్

తొలిరోజు బుధవారం టీ విరామానికే వెస్టిండీస్ 8 వికెట్లను కోల్పోయింది. మిగతా లాంఛనం ఆఖరి సెషన్ మొదలైన కాసేపటికే పూర్తయి... తొలి ఇన్నింగ్స్‌లో 64.3 ఓవర్లలో 150 పరుగులకే ఆలౌటైంది. అశ్విన్ 5 వికెట్లు, జడేజా 3 వికెట్లు తీశారు.

ఫైనల్లో జబర్, వొండ్రుసోవా

లండన్: వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో ఆన్స్ జబర్ (ట్యునీషియా), మర్కెటా వొండ్రుసోవా (చెక్ రిపబ్లిక్) ఫైనల్లోకి దూసుకెళ్లారు. గురువారం జరిగిన సెమీఫైనల్స్‌లో గత ఏడాది రన్నరప్, ప్రపంచ ఆరో ర్యాంకర్ జబర్ 6-7 (5/7), 6-4, 6-3తో ప్రపంచ రెండో ర్యాంకర్ సబలెంకా (బెలారస్)పై నెగ్గగా... వొండ్రుసోవా 6-3, 6-3తో ఎలీనా స్వితోలినా (ఉక్రెయిన్)ను ఓడించింది. ఫైనల్ శనివారం జరుగుతుంది. జబర్‌తో 2 గంటల 19 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో సబలెంకా ఏకంగా 45 అనవసర తప్పిదాలు, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేసి మూల్యం చెల్లించుకుంది. క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నంబర్ వన్, టాప్ సీడ్ స్వియాటెక్ (పోలాండ్)ను బోల్తా కొట్టించిన స్వితోలినా సెమీఫైనల్లో మాత్రం తడబడింది. ఒక్కఏస్ కూడా కొట్టలేకపోయిన స్వితోలినా నెట్ వద్దకు 21 సార్లు దూసుకొచ్చి ఆరుసార్లు పాయింట్లు గెలిచింది.





బోపన్న జోడీ ఓటమి

పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో రోహన్ బోపన్న (భారత్)-మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ 5-7, 4-6తో టాప్ సీడ్ వెస్లీ కూలాఫ్ (నెదర్లాండ్స్)-నీల్ స్కప్‌స్కీ (బ్రిటన్) జంట చేతిలో ఓడిపోయింది. సెమీస్‌లో నిష్క్రమించిన బోపన్న జోడీకి లక్షా 50 వేల పౌండ్లు (రూ. కోటీ 61 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి.

నేడు జరిగే పురుషుల సింగిల్స్ సెమీఫైనల్స్‌లో యానిక్ సినెర్ (ఇటలీ)తో జొకోవిచ్ (సెర్బియా); మెద్వెదెవ్ (రష్యా)తో అల్‌కరాజ్ (స్పెయిన్) తలపడతారు. ఈ మ్యాచ్‌లను సాయంత్రం 6 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్-2లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

ప్రిక్వార్టర్ ఫైనల్లో సింధు

కౌన్సిల్ బ్లఫ్స్ (అమెరికా): యూఎస్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్‌లో భారత స్టార్ పీవీ సింధు... పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్, శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరారు. తొలి రౌండ్‌లో సింధు 21-15, 21-12తో దిశా గుప్తా (అమెరికా)పై నెగ్గింది. హైదరాబాద్ అమ్మాయి గద్దె రుత్విక శివాని 14-21, 11-21తో లిన్ సియాంగ్ టి (చైనీస్ తైపీ) చేతిలో ఓడిపోయింది. లక్ష్య సేన్ 21-8, 21-16తో కాలి కొల్జొనెన్ (ఫిన్‌లాండ్)పై, శంకర్ ముత్తుస్వామి 21-11, 21-16తో ఎన్‌హాట్ నుగుయెన్ (ఐర్లాండ్)పై నెగ్గారు. హైదరాబాద్‌కు చెందిన భమిడిపాటి సాయిప్రణీత్ 15-21, 12-21తో ప్రపంచ ఏడో ర్యాంకర్ లి షి ఫెంగ్ (చైనా) చేతిలో ఓటమి పాలయ్యాడు.



క్లుప్తంగా...

సెక్యూరిటీ సిబ్బందితో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి రీల్స్

సోషల్ మీడియాలో విమర్శల వెల్లువ



సాక్షి, హైదరాబాద్: సాధారణ వ్యక్తులు సోషల్ మీడియాలో పాపులర్ అయ్యేందుకు రీల్స్ పోస్టు చేస్తుంటారు. కానీ, తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి తన సెక్యూరిటీ సిబ్బందితో కలిసి చేసిన రీల్స్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. ఆయనేమో విమర్శలు ఎదుర్కొంటున్నారు. తాండూరులో జరిగిన రాజశ్యామల యాగంలో పాల్గొన్న తరువాత యజ్ఞం దుస్తుల్లోనే ఉన్న రోహిత్‌రెడ్డి చుట్టూ సాయుధులైన పోలీసు సిబ్బందితో కలిసి స్లో మోషన్‌లో వస్తున్నట్లుగా ఓ వీడియో ఉంది. అది సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రీల్స్ పేరిట ప్రభుత్వ సెక్యూరిటీని దుర్వినియోగం చేశారంటూ పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రోహిత్‌రెడ్డికి వై కేటగిరీ భద్రత కల్పించిన విషయం తెలిసిందే.

రీల్స్ చేయలేదు: రోహిత్‌రెడ్డి

నడిచి వస్తుండగా తనతోపాటు సాయుధులైన పోలీసులు ఉన్నారని, ఆ సమయంలో తమ పార్టీ వాళ్లు తీసిన వీడియోను స్నాప్‌చాట్‌లో పోస్ట్ చేశారే తప్ప తాను రీల్స్ చేయలేదని రోహిత్‌రెడ్డి వివరణ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తాను కార్యక్రమాలకు వెళ్లినప్పుడు వీడియోలు, ఫొటోలు తీస్తుంటారని అందులో భాగంగా దీనిని తీశారేమోనని ఆయన వ్యాఖ్యానించారు.

తుపాకీ పేల్చి.. కత్తులతో చిందేసి..

- పెళ్లి విందులో ఆయుధాలతో డ్యాన్స్



మద్నూర్(జుక్కల్): కామారెడ్డి జిల్లా మద్నూర్‌లో ఇటీవల జరిగిన ఓ పెళ్లి విందులో కొందరు యువకులు కత్తులు పట్టుకొని.. తుపాకీ పేల్చి నృత్యం చేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలివి. మద్నూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో ఈనెల 9న పెళ్లి విందు నిర్వహించారు. కార్యక్రమంలో కొందరు యువకులు కత్తులు ప్రదర్శిస్తూ, తుపాకీ పేలుస్తూ నృత్యం చేశారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్థానికులు గురువారం ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లారు. మద్నూర్‌కు చెందిన అబ్బుమియా, అర్బాజ్, పెద్ద టాక్లీ గ్రామానికి చెందిన సోయల్ జమీల్, మహారాష్ట్రకు చెందిన ఉస్మాన్ ఆయుధాలతో విందులో పాల్గొన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. సోయల్ జమీల్, అబ్బుమియాలను అదుపులోకి తీసుకున్నామని ఎస్‌ఐ కృష్ణారెడ్డి తెలిపారు. అర్బాజ్, ఉస్మాన్ కోసం గాలిస్తున్నామని, త్వరలో వారిని కూడా పట్టుకుని పూర్తి విచారణ చేస్తామని పేర్కొన్నారు.

షుగర్ లెస్.. జబ్బులు ప్లస్..

డైట్ కోక్...రుచిగా ఉంటుంది కానీ చక్కెర ఉండదు కాబట్టి పరవాలేదు..ఆ కేక్ షుగర్ ఫ్రీ.. ఎలాంటి సంశయం లేకుండా తినొచ్చు. షుగర్ లెస్ బిస్కెట్స్, షుగర్ లెస్ స్వీట్స్.. వీటితో కూడా ఎలాంటి ఇబ్బందీ లేదు.. అని అనుకుంటున్నారా? అయితే మీరు తప్పులో కాలేసినట్లే. అలాగే టీ, కాఫీల్లో చక్కెరకు బదులుగా మార్కెట్లో లభించే స్వీట్‌నర్స్‌ని కలుపుతున్నారా? కొంచెం ఆలోచించాల్సిందే. ఎందుకంటే చక్కెరకు ప్రత్యామ్నాయంగా వాడే స్వీట్‌నర్స్ రకరకాల అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) కూడా ఇటీవల దీనిని ధ్రువీకరించింది.

-సాక్షి, హైదరాబాద్

నేటి కృత్రిమ తీపి.. రేపటికి చేదంటున్న అధ్యయనాలు

- మార్కెట్లో విరివిగా అందుబాటులో ఎరేటెడ్ డ్రింక్స్, కృత్రిమ తీపితో కూడిన ఆహార పదార్థాలు
- చక్కెర రహితమనే ఉద్దేశంతో వాటివైపు మొగ్గు
- కానీ స్వీట్‌నర్లు రకరకాల అనారోగ్య సమస్యలకు దారితీయొచ్చంటున్న వైద్యులు
- ఎక్కువగా వాడితే డేంజరేనంటున్న డబ్ల్యూహెచ్‌ఓ



మార్కెట్‌లో కృత్రిమ తీపితో కూడిన ఉత్పత్తులు పెరుగుతున్నాయి. చాలామంది తీపి పదార్థాలను ఇష్టపడతారు. రకరకాల స్వీట్లు, బిస్కెట్లు, కేక్‌లు లాగించేస్తుంటారు. తియ్యగా ఉండే శీతల పానీయాలను తాగుతుంటారు. పండ్లు, ధాన్యాలు, పాల ఉత్పత్తులు తదితరాల్లోని సహజమైన తీపి సురక్షితమైనదే..

పెరుగుతున్న మార్కెట్..

కానీ ఎక్కువగా శుద్ధి చేసిన చక్కెర తీపి ఊబకాయం సహా అనేక రకాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతోంది. ఈ మేరకు గత కొంత కాలంగా పెరిగిన అవగాహనను ఆసరాగా చేసుకుని కృత్రిమ స్వీట్‌నర్ల వాడకం విస్తృతంగా పెరిగింది. మరోవైపు మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు ఉన్నవారు లేదా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులు.. అందుబాటులో ఉన్న తక్కువ కేలరీలున్న ప్రాసెస్డ్ చక్కెర రహిత స్వీట్‌నర్‌లతో కూడిన ఆహారాన్ని, పానీయాలను వినియోగిస్తున్నారు. తీపి పదార్థాలకు దూరంగా ఉండటానికి బదులు, షుగర్ లెస్ (చక్కెర రహితం) అనే ఉద్దేశంతో కృత్రిమ స్వీట్‌నర్లు ఉపయోగించి తయారు చేసిన ఎరేటెడ్ పానీయాలు, మిఠాయిలు, బిస్కెట్లు, అల్పాహారం, తృణధాన్యాల ఉత్పత్తులు విరివిగా తీసుకుంటున్నారు.

అడుగడుగునా అవే..

ఇటీవలి కాలంలో కృత్రిమ స్వీట్‌నర్లతో కూడిన సోడాలు, శీతల పానీయాలు, మిఠాయిలు, బిస్కెట్లు, చివరకు తృణధాన్యాల ఉత్పత్తులు మార్కెట్లో ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. తక్కువ పరిమాణంలో వినియోగిస్తే పరవాలేదు. కానీ అధిక పరిమాణంలో తీసుకున్నా, లేదా క్రమ పద్ధతిలో తీసుకోకపోయినా ఆరోగ్యానికి చాలా హానికరమని, జీవక్రియ సామర్థ్యాన్ని తగ్గించి నీరసంగా, అలసిపోయేలా చేస్తాయని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ఎలాంటి పోషక విలువలు లేని ఈ కృత్రిమ తీపి పదార్థాలకు చిన్నారులు చాలా తేలికగా అలవాటవుతారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

డబ్ల్యూహెచ్‌ఓ కూడా అదే చెప్పింది..

బరువును తగ్గించడానికి లేదా శరీరంలో చక్కెర స్థాయిలు పెరగకుండా కృత్రిమ స్వీట్‌నర్లను ఉపయోగించడం సరైంది కాదని డబ్ల్యూహెచ్‌ఓ సైతం ఇటీవల స్పష్టం చేసింది. చక్కెర రహిత స్వీట్‌నర్ల వినియోగం వల్ల పెద్దలు లేదా పిల్లల్లో శరీర కొవ్వు తగ్గడం వంటి ప్రయోజనాలేవీ ఉండవని పేర్కొంది. వీటి విపరీత వాడకం వల్ల టైప్ 2 మధుమేహం, గుండె సంబంధ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉండటంతో పాటు పెద్ద వయసు వారిలో మరణాలు సంభవించే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించింది. చక్కెరకు ప్రత్యామ్నాయంగా కృత్రిమ స్వీట్‌నర్‌లను ఉపయోగించడం వల్ల ఎదురయ్యే దీర్ఘకాలిక ప్రమాదాల గురించి నేచర్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం కూడా హెచ్చరించింది. వివిధ బ్రాండ్ల పేరుతో భారత్‌లో, విదేశాల్లో విస్తృతంగా లభించే ఎరిథ్రిటాల్ వంటి స్వీట్‌నర్ల వల్ల గుండెపోట్లకు గురయ్యే అవకాశం పెరుగుతుందని తెలిపింది.

ఎక్కువైతే... డేంజర్...

చక్కెర రహిత స్వీట్‌నర్లు బరువు కోల్పోవడానికి సహాయపడే బదులు బరువు పెరగడానికి దోహదపడుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అలాగే మానసిక ఆందోళనను నియంత్రించడంలో కీలకమైన మెదడులోని న్యూరో ట్రాన్స్‌మిటర్ స్థాయిలను ఇవి ప్రభావితం చేస్తాయని, సెరోటోనిన్ (మెదడులోని నరాల కణజాలం, యావత్ శరీరం మధ్య సందేశాలను మోసుకెళ్లే రసాయనం) స్థాయిలను తగ్గిస్తాయని కొన్ని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. కృత్రిమ తీపి పదార్థాలను అధికంగా ఉపయోగించడం వల్ల కాలేయం దెబ్బతినడంతో పాటు పేగుల ఆరోగ్యం కూడా క్షీణిస్తున్నట్టు కూడా దాఖలాలున్నాయని వెల్లడిస్తున్నాయి.

> **దూరంగా ఉండటమే మంచిది**
>
> 
>
> ఇప్పుడు మనకు పెద్ద సంఖ్యలో స్వీట్‌నర్స్ అందుబాటులో ఉన్నాయి. అయితే వాటిలో అత్యల్పంగా 3, 4 ఉత్పత్తులకు మాత్రమే ఎఫ్‌డీఏ (ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) ఆమోదం ఉంది. ఇక నేరుగా తీసుకునే స్వీట్‌నర్ పిల్స్, పౌడర్లు కూడా దొరుకుతున్నాయి. అయితే పౌడర్‌లు వాడే వారు ఎక్కువ పరిమాణం తీసుకునే అవకాశం ఉంది. దీనివల్ల జీర్ణకోశ సమస్యలు బాగా వస్తున్నట్టు మాకు వచ్చే కేస్ స్టడీస్ చెబుతున్నాయి. ఇక కృత్రిమ స్వీట్‌నర్స్‌లో కొన్ని రసాయనాలు వాడతారు. అవి కూడా సమస్యలు తెచ్చే అవకాశం ఉంది. వీటిని తీసుకోవాల్సి వస్తే.. ఏ రకమైన స్వీట్‌నర్స్ తీసుకుంటున్నారో గుర్తించడం చాలా ముఖ్యం. కాగా రోజూ తీసుకోవచ్చా? వారానికోసారా? వంటి మార్గదర్శకాలు ఎక్కడా లేకపోవడం ఓ సమస్యగా మారింది. ఏదిఏమైనా వీటిని ఇష్టారాజ్యంగా తరచుగా వాడకుండా ఉండటమే మంచిది. డయాబెటిక్ ఫ్రీ అంటూ ఈ స్వీట్‌నర్లు ఉపయోగించి స్వీట్స్ కూడా తయారు చేస్తున్నారు. అయితే అవి ఎలాంటివో, ఎంత మేర కలుపుతున్నారో మనకు తెలీదు. కాబట్టి వాటికి దూరంగా ఉండడమే మంచిది.
>
> – డా.శివరాజు, ఫిజీషియన్, కిమ్స్ ఆసుపత్రి

ఎయిర్‌పోర్టు మెట్రో బరిలో.. ఎల్‌అండ్‌టీ, ఎన్‌సీసీ

- రూ.5,688 కోట్లతో బిడ్డింగ్
- త్వరలో ప్రభుత్వానికి నివేదిక: ఎన్వీఎస్ రెడ్డి



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఎయిర్ పోర్టు మెట్రో ప్రాజెక్టు నిర్మాణానికి రెండు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు పోటీలో నిలిచాయి. రూ.5,688 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు ఎల్‌అండ్‌టీ లిమిటెడ్, ఎన్‌సీసీ లిమిటెడ్ (గతంలో నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ)లు పోటీలో ఉన్నట్లు హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఈ ప్రాజెక్టును దక్కించుకొనేందుకు బిడ్డింగ్ దాఖలు చేయగా, చివరకు ఈ రెండు సంస్థలు పోటీలో నిలిచాయని పేర్కొన్నారు. రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు సుమారు 31 కిలోమీటర్ల ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ కోసం ఈపీసీ (ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) పద్ధతిలో హెచ్‌ఏఎంఎల్ గ్లోబల్ టెండర్లను ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఈనెల 5వ తేదీనే బిడ్డింగ్ గడువు ముగిసినప్పటికీ కొన్ని సంస్థల విజ్ఞప్తి మేరకు 12వ తేదీ బుధవారం వరకు గడువు పొడిగించారు. గురువారం బేగంపేట్‌లోని మెట్రో భవన్‌లో టెండర్‌లను ఓపెన్ చేశారు. ఇప్పటికే హైదరాబాద్‌తో పాటు పలు నగరాల్లో మెట్రో నిర్మాణం చేపట్టిన అనుభవం ఉన్న ఎల్‌అండ్‌టీ సంస్థతో పాటు ఎన్‌సీసీ కూడా ఈ బిడ్డింగ్ పోటీలో నిలిచాయి.ఈ రెండు సంస్థలు తమ అనుభవాలు, సాంకేతిక, ఆర్థిక సామర్థ్యాలు, తదితర అంశాలపై డాక్యుమెంట్‌లను సమర్పించినట్లు ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. అలాగే రూ.29 కోట్ల చొప్పున బ్యాంక్ గ్యారంటీ సెక్యూరిటీ డిపాజిట్ చేశాయి. 10 రోజుల్లో పోటీలో ఉన్న రెండు సంస్థలపైన సమగ్రమైన నివేదికలను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు ఎన్వీఎస్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే రెండున్నరేళ్లలో మెట్రో రైల్ ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

చంద్రయాన్ మన సత్తాకు నిదర్శనం

కేంద్రమంత్రి జితేంద్రసింగ్



సాక్షి, హైదరాబాద్: జాబిలిపై నీటి ఆనవాళ్లను గుర్తించిన చంద్రయాన్, కోవిడ్ టీకాలే శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతీయులు సాధించిన సత్తాకు నిదర్శనమని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్ స్పష్టం చేశారు. శ్రీహరికోట నుంచి శుక్రవారం నింగికి ఎగరనున్న చంద్రయాన్–3 కూడా పూర్తిస్థాయిలో విజయవంతం అవుతుందని ఆయన అన్నారు. గురువారం ఇండియా అలయన్స్ 11వ సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి మాట్లాడుతూ, అనేక అంశాల్లో అభివృద్ధి చెందిన దేశాలు కూడా భారతీయ భాగస్వామ్యాన్ని కాంక్షిస్తున్నాయని అన్నారు. వెల్‌కమ్ ట్రస్ట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీలతో కూడిన ఇండియా అలయన్స్ భారతీయ పరిశోధకులు వృత్తిపరంగా ఎదిగేందుకు, మానవ వనరులను అభివృద్ధి చేసేందుకు ఎంతో ఉపయోగపడిందని చెప్పారు. బయోమెడికల్ రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యమిస్తున్న ఇండియా అలయన్స్ కారణంగా దేశం అంతర్జాతీయ స్థాయిలో ప్రభావం చూపే స్థితికి చేరిందని, 15 ఏళ్ల ఈ భాగస్వామ్యంలో దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 48 నగరాల్లో 589 మంది పరిశోధకులకు, 137 సంస్థలకు వేర్వేరు పరిశోధనలకు నిధులు లభించాయని వివరించారు. వైద్యులు కూడా పరిశోధనలు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్న వాస్తవం కోవిడ్ కాలంలో బయటపడిందని, ఈ అంశంలోని లోటుపాట్లను సరిచేసేందుకు ఇండియా అలయన్స్ ఉపయోగపడిందని తెలిపారు. కార్యక్రమంలో వెల్‌కమ్ ట్రస్ట్ తాత్కాలిక సీఈవో పాల్ షేరర్, ఇండియా అలయన్స్ తాత్కాలిక సీఈవో డాక్టర్ దెబాశీష్ మిత్ర, అలయన్స్ ట్రస్టీ డాక్టర్ అల్కా శర్మ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ కార్యదర్శి డాక్టర్ రాజేశ్ గోఖలే తదితరులు పాల్గొన్నారు.

హీలియం–3 కోసం చంద్రుడిపైకి..

ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అన్వేషణలో కీలకం కానున్న చంద్రయాన్–3

- అమెరికా, చైనా, రష్యాలతో కలసి భారత్ పరిశోధన
- మానవజాతి ముందడుగుకు దారిచూపనున్న జాబిల్లి
- వెల్లడించిన ఖగోళ, భూవిజ్ఞానశాస్త్ర నిపుణులు



సమావేశంలో ఖగోళ, భూవిజ్ఞానశాస్త్ర నిపుణులు

సాక్షి, హైదరాబాద్: భూమ్మీద శిలాజ ఇంధనాలు, శక్తి వనరులు వేగంగా తరిగిపోతుండటంతో మానవజాతి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని.. ఇలాంటి సమయంలో ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అన్వేషణలో చంద్రయాన్ ప్రాజెక్టు కీలకంగా నిలవనుందని ప్రముఖ ఖగోళ, భూవిజ్ఞాన శాస్త్రాల నిపుణులు తెలిపారు. చంద్రుడి నేల పొరల్లో అపారంగా హీలియం–3 నిక్షేపాలు ఉన్నాయని.. భవిష్యత్తు ఇంధన అవసరాలు తీర్చుకోవడానికి ఆ నిక్షేపాలను భూమికి తరలించే అంశంపై అమెరికా, రష్యా, చైనాతోపాటు భారత్ విస్తృతంగా పరిశోధనలు చేస్తోందని వివరించారు. చంద్రయాన్–3 విజయవంతమైతే ఈ పరిశోధనలు కీలక మలుపు తిరిగే అవకాశం ఉందని వెల్లడించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో శుక్రవారం చంద్రయాన్–3 ప్రయోగానికి సిద్ధమైన నేపథ్యంలో.. ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిపుణులు విలేకరులతో మాట్లాడారు.

చంద్రుడిపై తరగని నిక్షేపాలు

ఎలాంటి రేడియేషన్, దుష్ప్రభావాలు లేకుండా హీలియం–3తో విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని, కానీ భూమిపై దాని నిక్షేపాలు లేవని ఉస్మానియా యూనివర్సిటీ రసాయన శాస్త్ర అధ్యాపకుడు కె.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. చందమామపై హీలియం–3 నిక్షేపాలు అత్యంత భారీగా ఉన్నాయని చెప్పారు. వాటిని తరలించుకువచ్చినా సూర్యరశ్మి ద్వారా జరిగే రసాయన చర్యలతో చంద్రుడి ఉపరితల పొరల్లో హీలియం–3 ఉత్పత్తి అవుతూనే ఉంటుందన్నారు. అలాంటి హీలియం–3ని భూమ్మీదకు నిరంతరంగా తరలించడానికి అవసరమైన పరిజ్ఞానంపై పరిశోధనలు జరుగుతున్నాయని.. చంద్రయాన్ ప్రాజెక్టుతో దీనిపై ముందడుగు పడనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక 6.4 లక్షల కిలోల బరువున్న ఉపగ్రహ వాహకనౌక ద్వారా 4 వేల కిలోల ఉపగ్రహాన్ని చంద్రుడిపైకి పంపే స్థాయికి భారత్ ఎదిగిందని ఇస్రో మాజీ శాస్త్రవేత్త రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

చంద్రుడితో భూమ్మీద జీవం

భూమ్మీద జీవం ఉనికి ఉండటానికి చంద్రుడు ఎన్నో రకాలుగా తోడ్పడుతున్నాడని ఉస్మానియా వర్సిటీ ఖగోళశాస్త్ర విభాగం మాజీ అధిపతి ప్రొఫెసర్ జి.ఎల్లయ్య చెప్పారు. ఇస్రో చేసిన చంద్రయాన్–1, 2 ప్రయోగాలు పాక్షికంగా విజయవంతం అయ్యాయని.. ఈసారి పూర్తిస్థాయిలో విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

చంద్రయాన్–2 నుంచి కీలక సమాచారం

ఇంతకుముందు ప్రయోగించిన చంద్రయాన్–2లోని రోవర్ చంద్రుడిపై హార్డ్ ల్యాండింగ్ కావడంతో ప్రయోగం విఫలమైందని ఉస్మానియా వర్సిటీ భూవిజ్ఞానశాస్త్ర విభాగం మాజీ అధిపతి జి.రామ్‌దాస్ తెలిపారు. కానీ ఆ ప్రాజెక్ట్‌లో భాగమైన ఉపగ్రహం బాగా పనిచేస్తోందని, కీలక సమాచారాన్ని పంపుతోందని వివరించారు. చంద్రుడిపై పొరల్లో ప్రకంపనాలు వస్తున్నట్టు (సీస్మిక్ యాక్టివిటీ) గుర్తించిందని వివరించారు. చంద్ర గర్భంలోని పొరలను గుర్తించడానికి, భూమి పుట్టుకకు సంబంధించిన రహస్యాలను ఛేదించడానికి చంద్రయాన్–3 ప్రాజెక్టు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా.. ప్లానెటరీ సొసైటీ ఇండియా ప్రతినిధి రఘునందన్‌కుమార్ ఈ కార్యక్రమానికి అనుసంధానకర్తగా వ్యవహరించారు.





Terms and conditions apply. ^Warranty cover for 3 years/ 1 Lakh km, whichever ends earlier. Images and illustrations are indicative and for information purposes only. All features/specifications are not available in all variants and may vary for different variants. Specifications/features are subject to change without prior information. Please consult an authorised Tata Motors dealer for latest information on features/specifications before deciding to place an order. Colours may vary due to printing limitations. Local taxes and octroi extra.*Lower EMI would only be if existing car is traded for new car and is the value given by our channel partner if agreed by the customer is used as a downpayment for new car purchase, thereby reducing the loan amount and hence EMI. *Fair Value is a value as determined by our channel partner through fair assessment of existing car given for evaluation. The price offered is dependent on multiple factors such as condition of existing car, age, mileage, color, market dynamics, statutory taxes etc. *Bookings within 17th July 23 and Retails by 31st July 23. Price protection applicable on all existing variants. Newly launched variants will not be covered.
SELECT MOTORS
Karimnagar, Jagityal, Metpally, Mancherial, Ramagundam: 7506025381
SREE VENKATESHWARA MOTORS
Adilabad, Bodhan: 7506025451, Nirmal: 8291048996

Published and Printed by V. Murali, on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527, T.G., and Printed at Jagati Publications Limited Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527 T.G., Editor: V. Murali(Responsible for selection of News under the PRB Act), Phone No. 0878 - 2223017, Fax No. 0878 – 2223019. RNI Regn No. TELTEL/2008/23800. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి
కరీంనగర్
శుక్రవారం । 14 । జూలై । 2023



ఓల్డ్ హైస్కూల్ సందర్శన

కరీంనగర్‌స్పోర్ట్స్: నగరంలోని ఓల్డ్ హైస్కూల్‌ను డీఈవో సీహెచ్.జనార్దన్ రావు సందర్శించారు. పాఠశాలలో క్రీడలను తిలకించారు. హెచ్‌ఎం మహేందర్, పీడీ దివాకర్, సిబ్బంది ఉన్నారు.



పత్తిధర రూ.7,100

జమ్మికుంట: క్వింటాల్ పత్తి రూ.7,100 పలికింది. మార్కెట్‌కు 16 వాహనాల్లో 215 క్వింటాళ్ల పత్తిని తెచ్చారు. మోడల్ ధర రూ.7,050, కనిష్ట ధర రూ.6,500 పలికింది.

వాతావరణం

గరిష్టం/కనిష్టం
34.0/25.0

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. జిల్లాలో స్వల్పంగా వర్షం కురిసే అవకాశం ఉంది. గాలిలో తేమ అధికంగా ఉంటుంది. గాలి వేగంగా వీస్తుంది.

న్యూస్‌రీల్

అవిశ్వాసాల పేరిట సమావేశాలు వద్దు

- జెడ్పీటీసీలకు సూచన

సాక్షిప్రతినిధి, కరీంనగర్: జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయపై అవిశ్వాసం పేరిట మరోసారి సమావేశాలు నిర్వహించవద్దని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ జెడ్పీటీసీలకు సూచించారు. గురువారం కరీంనగర్ సర్క్యూట్ హౌస్(కేసీఆర్)లో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్‌పర్సన్, జెడ్పీటీసీలతో సమావేశమయ్యారు. ఇటీవల చొప్పదండిలో జెడ్పీటీసీలు సమావేశమై అవిశ్వాసానికి తెరలేపుతున్నారనే వచ్చిన వార్తలపై ఆరాతీసి మందలించినట్లు సమాచారం. సొంతపార్టీ నాయకురాలిపై తిరుగుబాటు ఏమిటని? చిన్నచిన్న సమస్యలుంటే పరిష్కరించుకోవాలని, అభివృద్ధి నిధులు కావాలంటే తమను సంప్రదించాలని జెడ్పీటీసీలకు సూచించారు. అవిశ్వాసాల పేరిట మరోసారి సమావేశాలు వద్దని, అభివృద్ధి ఫలాలతో ప్రజల్లోకివెళ్లి వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు.

కురిక్యాలలో అదనపు కలెక్టర్ పర్యటన



డెయిరీని పరిశీలిస్తున్న గరిమా అగర్వాల్

గంగాధర: రాష్ట్రస్థాయి స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ఎంపికయిన కురిక్యాల గ్రామాన్ని గురువారం అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, డీఆర్డీవో శ్రీలతారెడ్డి సందర్శించారు. ఇంకుడుగుంతలు, సెగ్రిగేషన్‌షెడ్డు, వననర్సరీ, మనఊరు– మనబడి కార్యక్రమంలో ప్రభుత్వపాఠశాలలో చేపట్టిన పనులు పరిశీలించారు. పాఠశాల ఆవరణలో నిరుపయోగంగా ఉన్న మట్టి,చెత్తను తరలించాలని సూచించారు. ఎంపీడీవో రాజీవ్‌మల్హోత్ర, ఎంపీవో జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ మేచినేని నవీన్‌రావు వీరివెంట ఉన్నారు.

ఇంటింటి సర్వేపై సమీక్ష



సమీక్షిస్తున్న ఎలక్షన్ కమిషన్ సభ్యులు

కరీంనగర్: జిల్లాలో ఎలక్టోరల్ రోల్‌ను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సభ్యులు ఎస్‌బీ.జోషి, ఎస్‌హెచ్. ప్రఫుల్ అవాస్తి పరిశీలించారు. గురువారం జిల్లాకు చేరుకున్న బృందం సభ్యులను కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్(కేసీఆర్)లో కలెక్టర్ కర్ణన్ స్వాగతం పలికారు. బూత్‌లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లతో ఇంటింటి సర్వే మొదలగు వాటిపై సమీక్షించారు. ఓటర్ల తొలగింపు, ఒకే ఇంటినంబరుపై ఉన్న ఓటర్ల సంఖ్య, తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకుని, పలు సూచనలను చేశారు.

ఓటరు జాబితా సక్రమంగా చేపట్టాలి



మాట్లాడుతున్న ఈఆర్‌వో ప్రియాంక

మానకొండూర్‌రూరల్: ఓటరు జాబితా సక్రమంగా నిర్వహించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జెడ్పీ సీఈవో, ఈఆర్‌వో ప్రియాంక అన్నారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ మండలస్థాయి అధికారులు, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులతో సమావేశం అయ్యారు. 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. రెవెన్యూ అధికారులు గ్రామాల్లోని ఎలక్షన్ బూత్‌లను పరిశీలించాలని తెలిపారు.

ప్రజలకు వారధిగా పనిచేయాలి



విద్యానగర్: విలేజ్ బస్సు ఆఫీసర్లు ప్రజలకు ఆర్టీసీకి వారధిలా పనిచేయాలని ఆర్టీసీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఖుస్రో షా ఖాన్ అన్నారు. గురువారం కరీంనగర్‌లోని ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్‌లో రీజియన్ విలేజ్ బస్సు ఆఫీసర్ల శిక్షణ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ సేవలను మరింత చేరువచేయడానికి పనిచేయాలని సూచించారు. ఆర్‌ఎం సుచరిత, డిప్యూటీ ఆర్‌ఎం(ఆపరేషన్స్) ఎన్.చందర్‌రావు, పర్సనల్ ఆఫీసర్ ఎం.చంద్రయ్య, డిపో మేనేజర్లు మల్లయ్య, టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ చిక్కులు తీరుస్తాం..

ఏడాదిలో పూర్తిచేస్తాం!

- తీగలగుట్టపల్లి ఆర్వోబీ శంకుస్థాపనలో మంత్రి గంగుల
- సీఐఆర్‌ఎఫ్ నిధులతో వంతెన: ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్
- కార్యక్రమానికి హాజరుకాని ఎంపీ బండి సంజయ్
- బీజేపీ, బీఆర్‌ఎస్ కార్యకర్తల పోటాపోటీ నినాదాలు

వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో ఉంచుకుని నిర్మాణం



బీజేపీ, బీఆర్‌ఎస్ నేతల పోటాపోటీ నినాదాలు



కారు మీద జీపు

ఆర్వోబీ శంకుస్థాపన కోసం బీజేపీ, బీఆర్‌ఎస్ లీడర్లు పెద్దసంఖ్యలో తీగలగుట్టపల్లి రైల్వేగేటు వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో చొప్పదండి వైపునుంచి ఓ కారు వచ్చింది. దానిపై జీపు బొమ్మ ఉండగా.. ఆ దృశ్యం అక్కడున్న వారిని ఆకర్షించింది. నేతలను ఆలోచనలో పడేసింది.

సాక్షి ప్రతినిధి, కరీంనగర్: కరీంనగర్–చొప్పదండి మార్గంలో ట్రాఫిక్ చిక్కులు తీర్చేందుకే తీగలగుట్టపల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణం చేపడుతన్నామని, ఏడాదిలోగా వంతెన పూర్తి చేస్తామని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం తీగలగుట్టపల్లి వద్ద ఆర్వోబీ నిర్మాణపనులకు మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మేయర్ సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపా–హరిశంకర్‌తో కలిసి భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాబోయే 30 నుంచి 40 సంవత్సరాల వరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా దూరదష్టితో ఆర్వోబీ చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ట్రాఫిక్, నగర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫోర్‌లేన్ బ్రిడ్జిని మొత్తం 750 మీటర్ల పొడవు, 21 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నామని వెల్లడించారు. బ్రిడ్జి నిర్మాణానికి కావాల్సిన సర్వీస్ రోడ్ల నిర్మాణం, స్థలసేకరణ, ఇతర వసతులు కల్పించి ఏడాదిలోగా నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. బ్రిడ్జి నిర్మాణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయం కోసం సర్వే చేపడతామని వివరించారు.



ఆర్వోబీ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కమలాకర్, చిత్రంలో వినోద్‌కుమార్, మేయర్

సీఐఆర్‌ఎఫ్ నిధులతోనే నిర్మాణం: బి.వినోద్

అంతకుముందు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్ మాట్లాడారు. 2014 నుంచి తీగలగుట్టపల్లి వద్ద ఆర్వోబీ నిర్మాణం కోసం రైల్వేశాఖకు అనేక లేఖలు రాస్తే.. పెద్దగా రైళ్లు లేవన్న కారణంతో తిరస్కరించారన్నారు. మున్సిపాలిటీలో రైళ్ల ట్రాఫిక్‌కు సంబంధం లేకుండా ఆర్వోబీలు నిర్మించుకునే వెసులుబాటు ఉండటంతో.. తీగలగుట్టపల్లి దాని పరిసర గ్రామాలను కరీంనగర్ కార్పొరేషన్‌లో విలీనం చేశామని గుర్తుచేశారు. కరీంనగర్ నుంచి నిజామాబాద్‌కు రైల్వే మార్గం పూర్తికావడంతో ఈ మార్గంలో గూడ్స్ రైళ్ల ట్రాఫిక్ అనూహ్యంగా పెరిగిందన్నారు. ఇప్పుడు కేంద్రం ఆర్వోబీని ఆమోదించిందన్నారు. రాష్ట్రంలో పెట్రో ఉత్పత్తులపై కేంద్రం వసూలు చేసే సెస్ ద్వారా మౌలికసదుపాయాలు కల్పించే వెసులుబాటు ఉందన్నారు. ఆ విధంగానే సెంట్రల్ రోడ్డు అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (సీఐఆర్‌ఎఫ్) ద్వారా ఈ ఆర్వోబీని కేంద్రం ద్వారా సాధించుకున్నామని వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీ నినాదాలు..

ఆర్వోబీ ప్రారంభానికి కేవలం కొన్ని గంటల ముందు తనకు ఆహ్వానం పంపడంపై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆయన రాష్ట్రంలో అందుబాటులో లేని కారణంగా బండి సంజయ్ కార్యక్రమానికి హాజరుకాలేదు. మంత్రి గంగుల కమలాకర్ ఆర్వోబీకి భూమిపూజ చేసిన సమయంలో బీజేపీ నేతలు పలువురు నినాదాలు చేశారు. అప్పుడు పక్కనే ఉన్న బీజేపీ కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, పెద్దపల్లి జితేందర్, కచ్చురవి, కాసర్ల ఆనంద్ వారి అనుచరులు బీజేపీ అనుకూల నినాదాలు చేశారు. దీంతో మంత్రి గంగుల అనుచరులు పోటీగా నినాదాలు చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. అభిమానులు ఒక్కసారిగా రావడంతో తోపులాట జరిగింది. కలగజేసుకున్న పోలీసులు నేతలను సురక్షితంగా వేదిక వద్దకు తీసుకెళ్లారు. కార్యక్రమం అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ బండి సంజయ్, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కేంద్రం సొమ్ముతో రాష్ట్రం సోకులు చేసుకుంటుందని విమర్శించారు.

బీఆర్‌ఎస్‌వి నీతిమాలిన రాజకీయాలు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్‌టౌన్:తీగలగుట్టపల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.126.74కోట్లతో చేపడుతుంటే.. ఆర్వోబీ కోసం అహర్నిషలు కష్టపడిన ఎంపీ బండి సంజయ్‌కుమార్ అందుబాటులో లేని సమయంలో శంకుస్థాపన నిర్వహించడం బీఆర్‌ఎస్ నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనం అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. గురువారం తీగలగుట్టపల్లి రైల్వేగేటు సమీపంలో ఏర్పాటుచేసిన ఆర్వోబీ శిలాఫలకం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రైల్వేమంత్రి అశ్విన్ కుమార్, ఎంపీ బండి సంజయ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంపీ సంజయ్ అందుబాటులో లేని సమయం చూసి శంకుస్థాపన చేయడం ఏంటని మండిపడ్డారు. జిల్లా అధికార యంత్రాంగం కూడా ప్రభుత్వం చెప్పినట్టే నడుచుకుంటుందనే విషయం స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కళ్లెం వాసుదేవరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, నాయకులు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నేతలు

ఐసీయూలో ఏం జరుగుతోంది?

‘జూన్ 16న అర్ధరాత్రి జిల్లా ఆస్పత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగిని చూసేందుకు వారి బంధువులు వచ్చారు. తిరిగి వెళ్తుండగా.. అక్కడి సిబ్బంది దురుసుగా ప్రవర్తించారు. ఔట్‌పోస్టు పోలీసులను పిలిచి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. దీంతో రోగి బంధువులు ఆస్పత్రి అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు సదరు సిబ్బందిని అక్కడినుంచి మార్చారు. అధికారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ.. మరునాడు మళ్లీ ఆ సిబ్బంది అక్కడే విధుల్లో కొనసాగారు.’

‘ఈనెల 9న జిల్లా ఆస్పత్రి ఐసీయూలో ఓ రోగి మృతి చెందాడు. సీనియర్ వైద్యులు అందుబాటులో లేరని, సిబ్బంది నిర్లక్ష్యంతోనే మృతిచెందాడని అతడి బంధువులు ఆందోళనకు దిగారు. విధుల్లో ఉన్న నర్సుపై చేయిచేసుకున్నారు. అత్యంత కీలకమైన ఐసీయూలో సీనియర్ వైద్యులు లేకపోవడంతోనే ఈ ఘటన జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.’

- రోగుల బంధువులతో సిబ్బంది గొడవ
- అందుబాటులో ఉండని వైద్యులు
- సిబ్బంది కమీషన్ల దందా
- అధికారుల ఆదేశాలు బేఖాతరు
- మారని జిల్లా ఆస్పత్రి తీరు



ప్రభుత్వ ప్రధానాసుపత్రి

కరీంనగర్‌టౌన్: కరీంనగర్ ప్రభుత్వ ప్రధానాసుపత్రిలో అత్యంత కీలకంగా ఉండాల్సిన ఐసీయూ ఆందోళనలకు కేంద్రంగా మారుతోంది. రోగులకు వైద్యం అందించేందుకు ఐసీయూలో అన్ని సౌకర్యాలు ఉన్నా... వైద్యులు, సిబ్బంది తీరుతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. కమీషన్లే ధ్యేయంగా సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది. ప్రభుత్వాసుపత్రికి వచ్చే నిరుపేదలకు చికిత్స అందించేందుకు కృషి చేయాల్సిందిపోయి, నిలువుదోపిడీకి దిగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా ఐసీయూలో పేషెంట్లు, సిబ్బందికి మధ్య గొడవలు తరుచూ జరుగుతున్నాయి.

ఏం జరుగుతోంది

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను సీవోటీలో వైద్యులు పరీక్షించి ఆరోగ్యపరిస్థితిని బట్టి ఐసీయూకి పంపిస్తారు. ఇందులో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులే ఎక్కువగా ఉంటారు. పేషెంట్ల అత్యవసర పరిస్థితులను ఆసరాగా చేసుకొని అక్కడ పనిచేసే సిబ్బంది రోగి బంధువులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇందులో ఆసుపత్రి సిబ్బందితో పాటు అంబులెన్స్‌ల నిర్వాహకుల పాత్ర కీలకంగా ఉంది. ఒక వేళ రోగి బంధువులు ప్రభుత్వాసుపత్రిలోనే చికిత్స పొందుతామని చెబితే వారికి చుక్కలు చూపిస్తున్నారు. ఎలాగోలా ప్రైవేటు ఆసుపత్రికి పరుగు తీసేలా వారితో గొడవపడడం, ఇబ్బందులు పెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రాత్రి విధుల్లో వైద్యులు లేకపోవడంతోనే?

అర్ధరాత్రి వచ్చే పేషెంట్లకు జిల్లా ఆస్పత్రిలో వైద్యం అందని ద్రాక్షలా మారుతుందనేది పేషెంట్ల వాదన. రాత్రి డ్యూటీల్లో ఉండాల్సిన వైద్యులు తమ విధులను నిర్వహించకుండా ఇలా వచ్చి అలా వెళ్లిపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైద్యులస్థానంలో జూనియర్లు ఉండడంతో సిబ్బంది ఆడింది ఆట అవుతోంది. డాక్టర్ లేడనే సాకుతో ఎలాగైన బయటకు పేషెంట్‌ను పంపే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో కొన్నిసార్లు వారి వ్యూహం బెడిసికొట్టి పేషెంట్లతో గొడవలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా కీలకమైన ఐసీయూపై నిర్లక్ష్యం వహించకుండా ఉన్నతాధికారులు రోస్టర్ పద్ధతిని వైద్యులు, సిబ్బంది పనిచేసేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆస్పత్రికి వచ్చే రోగులు కోరుతున్నారు.

81 రైస్‌మిల్లులకు నోటీసులు

- కలెక్టర్ ఆర్వీ.కర్ణన్

కరీంనగర్/హుజూరాబాద్: 2022–23 ఖరీఫ్ ధాన్యం దిగుమతి చేసుకుని కస్టమ్ మిల్లింగ్ ఇవ్వాలని, లేకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో రైస్‌మిల్లర్లతో అదనపు కలెక్టర్‌తో కలిసి ధాన్యం దిగుమతి, సీఎంఆర్ చెల్లింపులపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ 2022–23 ధాన్యం దిగుమతి చేసుకుని కస్టం మిల్లింగ్ ఇవ్వాలని రారైస్ మిల్లర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు కస్టం మిల్లింగ్ బియ్యం ఇవ్వని 81 మిల్లులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. వారంలోగా ఎలాంటి ప్రగతి కనిపించని మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ జీవీ.శ్యాంప్రసాద్‌లాల్, శిక్షణ సంయుక్త కలెక్టర్ నవీన్ నికోలస్ పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో రైస్‌మిల్లులపై దాడులు

హుజూరాబాద్ పట్టణంలోని రైస్‌మిల్లులపై సివిల్ సప్లై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. పట్టణశివారులోని వినాయక, రాజరాజేశ్వర మిల్లుల్లో రూ.50 లక్షల ధాన్యం వ్యత్యాసాన్ని గుర్తించారు. ప్రభుత్వానికి బకాయిపడ్డ కస్టమ్స్ బియ్యాన్ని ఇవ్వకుండా ఉన్న రైస్ మిల్లులపై దాడులు కొనసాగిస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్

పేదలకు పట్టాల పంపిణీ

జిల్లాలోని బడుగు బలహీన వర్గాల వారికి ఇండ్లస్థలాల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహసీల్దార్‌లతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జీవో 58,59 కింద తీసుకున్న దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిశీలన పూర్తిచేయాలని సూచించారు. జిల్లాలోని 8మండలాల్లో గతంలో గుర్తించిన లబ్ధిదారులకు పట్టాల పంపిణి పూర్తిచేయాలని తెలిపారు. అదనపు కలెక్టర్ జీవీ.శ్యాంప్రసాద్‌లాల్, హుజూరాబాద్ ఆర్డీవో హరిసింగ్, మైనారిటీ సంక్షేమ అధికారి పులిమధుసూదన్, సర్వే ల్యాండ్ రికార్డు అధికారి అశోక్ పాల్గొన్నారు.

నగరంలో మట్టి రోడ్లు!



అపోలో ఆసుపత్రి ఎదురుగా మట్టిరోడ్డు

ఓవైపు మెయిన్ రోడ్ల తళుకులు.. చక్కనైన సీసీ రోడ్లు.. చూడముచ్చటైన కూడళ్లు.. మరోవైపు మట్టిరోడ్లు..చిన్నపాటి వర్షానికే బురదగా మారే దారులు.. నడవాలన్నా కష్టపడే తోవలు.. ఇవి స్మార్ట్‌సిటీగా మారుతున్న నగరంలోని భిన్న పరిస్థితులు. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పరుగులు పెడుతుంటే, ఇప్పటికీ మట్టిరోడ్లు దర్శనమిస్తున్న చిత్రమైన పరిస్థితి నెలకొంది. నగరంలోని లక్ష్మీనగర్, కోతిరాంపూర్, కట్టరాంపూర్, హనుమాన్‌నగర్, వినాయకనగర్, రామచంద్రపురికాలనీ, శ్రీనగర్‌కాలనీ, రాంనగర్, విద్యానగర్, మెహర్‌నగర్, సుభాష్‌నగర్, సరస్వతీనగర్, విద్యారణ్యపురి, శివాజీనగర్, కిసాన్‌నగర్, కాపువాడ తదితర ప్రాంతాల్లో ఇప్పటికీ మట్టి రోడ్లు దర్శనమిస్తున్నాయి. చిన్నవర్షానికే బురదమయమవుతున్నాయి. రెండో డివిజన్ పరిధిలోని విద్యారణ్యపురిలో సీసీరోడ్లు వేసి ఇబ్బందులు తొలగించాలని స్థానిక కార్పొరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్, కాలనీ వాసులు మేయర్ సునీల్‌రావును రెండు రోజుల క్రితం కలిసి వినతిపత్రం అందజేశారు. మట్టిరోడ్లు ఉన్న డివిజన్ల అందరు కార్పొరేటర్ల పరిస్థితి ఇంచుమించు ఇలానే ఉంది.

– కరీంనగర్ కార్పొరేషన్/ సాక్షి ఫొటోగ్రాఫర్, కరీంనగర్

సాక్షి ఫొటోస్



సరస్వతీనగర్‌లో..



శివాజీనగర్‌లో..



కిసాన్‌నగర్ ఈస్ట్‌జోన్‌లో..





కిసాన్‌నగర్‌లో రెండు వీధుల్లోనూ మట్టిరోడ్లు



విద్యారణ్యపురిలో..

విద్యార్థి నాయకులపై దాడి హేయమైన చర్య

- వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి



కరీంనగర్‌: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రవ్యాప్తంగా బంద్‌ నిర్వహించిన విద్యార్థి నాయకులను అరెస్టుచేయడం సరికాదని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు అన్నారు. హైదరాబాద్‌, ఇతర జిల్లాల్లో అరెస్టులు, ఖమ్మంలో విద్యార్థి సంఘాల నాయకులపై దాడి చేసిన ఢిల్లీ పబ్లిక్‌ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేస్తూ గురువారం తెలంగాణచౌక్‌లో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఏఐఎస్‌ఎఫ్‌ జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్‌, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్‌, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రత్నం రమేశ్‌, రాణాప్రతాప్‌, అంగడి కుమార్‌, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్‌, ఏఐఎస్‌బీ రాష్ట్ర నాయకుడు అతికం రాజశేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో స్పాట్‌ కౌన్సెలింగ్‌

తిమ్మాపూర్‌: జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో 2023–24 ఇంటర్‌ మొదటి సంవత్సరంలో ఎస్సీ కేటగిరీలో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి 15న స్పాట్‌ అడ్మిషన్‌ కౌన్సెలింగ్‌ నిర్వహించనున్నట్లు జిల్లా సమన్వయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్‌ చింతకుంటలో బాలికలకు,అల్గునూర్‌లో బాలురకు కౌన్సెలింగ్‌ ఉంటుందని, ఉదయం 10గంటలకు సంబంధిత కళాశాలలో ఒరిజినల్‌ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకు
గుండ్లపల్లి శాఖ, మం॥ గన్నేరువరం, జి॥ కరీంనగర్‌

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

దిగువ తెలిపిన ఋణగ్రహీతలు తెలంగాణ గ్రామీణ బ్యాంకు, గుండ్లపల్లి శాఖ నందు బంగారు ఆభరణాల తాకట్టుపై ఋణము తీసుకొని నిర్ణీత గడువు నందు చెల్లించనందున అట్టి ఆభరణములను తేది: 19-07-2023 బుధవారం మ॥ 3-00 గం॥లకు బహిరంగ వేలం వేసి అట్టి సొమ్మును వారి బకాయిలకు జమ చేసుకొనుటకు నిర్ణయించడమైనది.

క్ర.సం.	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/భర్త	గ్రాములు
1	79067238689	కాంబెరి అశోక్‌	రామస్వామి	49.28

పాల్గొనువారి యొక్క నియమ నిబంధనలు:
1) వేలం అమ్మకం తెలంగాణ గ్రామీణ బ్యాంకు, గుండ్లపల్లి శాఖ ఆవరణలో జరుపబడును.
2) ఏ కారణము చేతనైనా వేలం నిలిపివేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి సర్వాధికారము కలదు.
3) వేలంలో పాల్గొనువారు తేది: 19-07-2023 బుధవారం బ్రాంచిలో 10,000 రూ॥ ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనగలరు.

తేది: 14-07-2023 సం/-, బ్రాంచి మేనేజర్‌, తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌, గుండ్లపల్లి శాఖ, సెల్‌: 7901617552

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE

1) M&M 475 DI 2018 MODEL Enigne : NHN2KAJ0616
2) JD 5042 D 2016 MODEL TS21 D 6100
3) SWARAJ 843 XM 2019 MODEL TS21 E 7138
4) SWARAJ 843 XM 2014 MODEL TS02 EF 1636
5) M & M 475 YUVO 2019 MODEL TS22 T 7497
6) SWARAJ 843 XM 2020 MODEL TS21 T 6058
7) SWARAJ 742 FE 2020 MODEL TS21 T 6562
8) M & M 575 BP 2020 MODEL Enigne : ZLF2GDA1931
9) M & M 475 YUVO 2020 MODEL Enigne : NLF5FCE0020
10) SWARAJ 735 JX 2020 MODEL TS23 T 6477
11) PT EURO 42 2020 MODEL Enigne : E3580868
12) EICHER 480 DI 42 HP 2020 MODEL TS22 G 5879
13) SWARAJ 735 XT 2021 MODEL TS21 BTR 3580
14) SWARAJ 735 JX 2016 MODEL TS23 1229
15) SWARAJ 843 XM 2021 MODEL TS21 T 7684
16) SOLIS 4215 2 WD 43 HP 2021 MODEL TS25 T 6193
17) M&M 475XP 44HP 2021 MODEL Enigne : ZML5NEA2822
18) SOLIS 4215 2 WD 43 HP 2021 MODEL TS21 K 1584
19) MF 241DI PLANETARY DRIV 2012 MODEL AP36TA9832
20) JD 5105 D 2 WD 2021 MODEL TS23 T 8452
21) M & M 475 DI BS3A 2014 MODEL TS02 EE 6734
22) ZOOM LION FH 88 HARVESTER 2021 MODEL Q200791240G
23) ZOOM LION FH 88 HARVESTER 2021 MODEL Q200791228G
24) ZOOM LION FH 88 HARVESTER 2021 MODEL Q200790232G
25) JD 5105D 4WD 40HP 2021 MODEL Enigne: PY3029D647654
26) M & M 475 DI 2013 MODEL AP15 TB 8987
27) ITL DI 74042 2017 MODEL TS03 EG 2925
28) M & M 475 YUVO 2016 MODEL TS21 8418
29) M & M 575 DI BP 2013 MODEL AP01 Y 9225
30) SWARAJ 735 JX 2016 MODEL TS19 T 3806
31) SWARAJ 742 FE 2021 MODEL TS23 T 8515
32) ESC 439 40 HP 2014 MODEL TS02 EA 1538
33) ESC EURO 45 4WD 47 HP 2018 MODEL AP16 FD 7137
34) SWARAJ 735 PX 2015 MODEL TS02 EH 5927
35) EICHER 480DI 42HP 2022 MODEL Enigne : S325L87872
36) PT EURO 42 2022 MODEL Enigne : E3630685
37) M & M 575 YUVO 2016 MODEL TS16 EK 9450
38) SWARAJ 843JX 2022 MODEL Enigne : RMG2KGA7207
39) M&M 405 YUVO 39HP 2022 MODEL Enigne : NNA7KBE0038
40) M&M 575 YUVO 45 HP 2016 MODEL TS23 T 0307
41) JD 5039D 2WD 2022 MODEL Enigne: PY302D693007
42) ESC 439 40 HP 2022 MODEL TS22 TA 1168
43) ESC 439 40 HP 2022 MODEL TS22 TA 0959
44) JD 5105D 2 WD 2019 MODEL TS25 T 3912
45) EURO 42 47 HP 2022 MODEL TS22 H 4064
46) SWARAJ 735 XT 2018 MODEL TS23 T 8344
47) SOLIS 4215 2 WD 43 HP 2022 MODEL TS23 T 8597
48) ESC 439 45 HP 2022 MODEL TS22 TA 1126
49) ESC 439 40 HP 2022 MODEL TS22 TA 1166
50) M & M 275 DI 2013 MODEL AP15 BM 9368
51) JD 5045 D 2WD 2022 MODEL Enigne : PY3029D699908
52) SWARAJ 735 JX 2022 MODEL TS02 UD 5652
53) SONALIKA DI 42RX 2022 MODEL Enigne: 3100ELI24E1171515F3
54) JD 5039D 2WD 2022 MODEL Enigne : PY3029D709206
55) SWARAJ 843 JX 2010 MODEL AP15 TA 6323
56) SOLIS 4515 4WD 48HP 2022 MODEL Enigne: 3102IL24E1169358F3
57) JD 5042D 2 WD 2022 MODEL Enigne No : PY3029D709558
58) EICHER 480DI 42HP 2022 MODEL Enigne No: S325M46691
59) AGRI BALER SBA 330 2022 MODEL Enigne: RLCSBA330WBP05886C
60) M & M 475 DI BP 2012 MODEL AP15 TC 1201
61) SOLIS 4215 2WD 43HP 2022 MODEL Enigne : 3100ELI24G1196946F3
62) M & M 575 BP + DC + PS 2012 MODEL AP25 AK 7189
63) ITL DI 74042 2022 MODEL Enigne: 3100ELI24G1189131F3
64) EICHER 380 DI 38P 2022 MODEL Enigne: S325M60523
65) JD 5055 E 55 HP 2014 MODEL TS16 EE 1482
66) SOLIS 4215 2WD 43HP 2022 MODEL Enigne: 3100ELI24H1208270F3
67) M & M 415 2019 MODEL TS19 T 6761
68) EICHER 380 DI 38 HP 2019 MODEL TS19 FTR 5309
69) SOLIS 4515 2 WD 48 HP 2020 MODEL TS19 F 3298
70) JD 5045 D 3A 45 HP 2020 MODEL TS19 TA 1781
71) EICHER 380 DI 38 HP 2016 MODEL TS19 TA 2325
72) JD 5039 D 2017 MODEL TS20 T 0647
73) JD 5042 D 2021 MODEL TS20 T 7490
74) ITL DI 74042 2021 MODEL Enigne: 3100ELI14G1073129F3
75) SOLIS 5015 4WD 50HP 2022 MODEL Enigne: 3105NH24A1131560F29
76) M & M 415 2022 MODEL TS20 T 7691
77) M & M 415 YUVO 2022 MODEL Enigne : NMFBE0059
78) JD 5042 D 42 HP 2022 MODEL TS19 TA 4745
79) KUBOTA MU 5502 4 WD 55HP 2022 MODEL BMU3750
80) M&M 575 YUVO 4 WD 2022 MODEL Enigne : ZNB5FCF8611
81) EICHER 380 DI 38 HP 2017 MODEL TS20 T 0781
82) M & M 575 DI BP 2018 MODEL TS19 TA 1257
83) ITL DI 74042 2022 MODEL Enigne: 3100ELI24F1177804F3
84) SWARAJ 735FE LX 2022 MODEL Enigne: CJ1353SEG13437
85) SWARAJ 735 XT 2016 MODEL TS19 T 1471
86) SONALIKA DI 42RX 2022 MODEL Enigne: 3100ELI24E1170786F3
87) EICHER 380 DI 38 HP 2019 MODEL TS20 T 5125
88) JD 5042 D 42 HP 2016 MODEL TS20 1196
89) SWARAJ 735 XT 2019 MODEL TS20 T 4670
90) SONALIKA DI 42 RX 2022 MODEL Enigne : 3102IL24F1182515F5
91) ITL DI 35 RX 39 2022 MODEL Enigne : 3100FLU24I1214061F18
92) SONALIKA DI 42 RX 2022 MODEL Enigne: 310ELI24F1176121F3
93) SONALIKA DI 35 2022 MODEL Enigne : 3100FLU24I1214063F18
94) M&M 405 YUVO 39HP 2022 MODEL Enigne: NNE7KBE0069
95) M&M 415 YUVO 42HP 2022 MODEL Enigne : ZNG4ZDY0145
96) M&M 415 YUVO 42HP 2022 MODEL Enigne : ZND4ZDY0062
97) M&M 415 YUVO 42HP 2022 MODEL TS20 T 8665
98) EICHER 480 DI 42 HP 2022 MODEL TS21 T 8183
99) SWARAJ 735 FE LX 2022 MODEL Enigne : CJ1353SEE07335
100) EICHER 480 DI 42 HP 2022 MODEL Enigne : S325M05683

Cell : 93848 68464
H. No : 2-10-145, 2nd Floor, Upstairs of Bank of Baroda, Jyothi Nagar, KARIMNAGAR.

‘చిరు’సాయం.. భవితకు నవోదయం

- సత్ఫలితాలిస్తున్న ఆపరేషన్‌ స్మైల్‌, ముస్కాన్‌
- అనాథ బాలలకు కొండంత అండ
- ప్రారంభమైన ఆపరేషన్‌ ముస్కాన్‌
- ఆగస్టు 15 వరకు తనిఖీలు



బాల కార్మికుల గురించి ఆరా తీస్తున్న బృందాలు (ఫైల్‌)

కరీంనగర్‌: చిన్నారుల సంరక్షణలో భాగంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం, పోలీసు, కార్మికశాఖ, విద్యాశాఖ సంయుక్తంగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏటా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆరు నెలల వ్యవధితో నెల రోజుల పాటు కొనసాగిస్తారు. జనవరిలో ఆపరేషన్‌ స్మైల్‌, జూలైలో ఆపరేషన్‌ ముస్కాన్‌ పేరిట బాలకార్మికులకు విముక్తి కలిగిస్తున్నారు. భిక్షాటన చేసే, తప్పిపోయిన, బస్టాండ్‌లలోని బాలలు, వీధి, అనాథ, బాల కార్మికులు, బడి మానేసిన పిల్లలు, చెత్త సేకరించేవారు, మతిస్థిమితం లేని, తదితర చిన్నారులను గుర్తించి సంరక్షిస్తారు. సందర్భానుసారంగా ఆయా విభాగాల యజమానులు, నిర్వాహకులపై పోలీసు, కార్మికశాఖ అధికారులు కేసులు నమోదు చేస్తున్నారు.

తల్లిదండ్రుల చెంతకు...

- జిల్లాలో 2021 జనవరిలో నిర్వహించిన ఆపరేషన్‌ స్మైల్‌లో 244 మంది, 2022లో 58 మంది, 2023లో 17 మంది, 2021 జూలైలో నిర్వహించిన అపరేషన్‌ ముస్కాన్‌లో 45మంది, 2022లో 31 మంది బాలలను సంరక్షించారు.
- వీరందరినీ తల్లిదండ్రుల చెంతకు చేర్చి పాఠశాలల్లో చేర్పించారు. ప్రస్తుతం జూలై నుంచి ఆగస్టు15 వరకు ఆపరేషన్‌ ముస్కాన్‌ నిర్వహించేందుకు జిల్లాలో 16మండలాల్లో 16 బృందాలు ఏర్పాటు చేశారు.
- ఇటీవల కలెక్టర్‌ అధ్యక్షతన ఆపరేషన్‌ ముస్కాన్‌లో చేపట్టాల్సిన విధి విధానాలపై దిశానిర్దేశనం చేశారు. పోలీసుల, కార్మికశాఖ, తదతర విభాగాలు జిల్లావ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేయనున్నాయి.
- బాలల హక్కులకు ఎలాంటి భంగం కలిగించినా చైల్డ్‌ లైన్‌ టోల్‌ ఫ్రీ నంబరు 1098 సంప్రదించవచ్చు. తద్వారా సంబంధిత డీసీపీయూ అధికారులకు సమాచారం చేరుతుంది. వివరాలు గోప్యంగా ఉంటాయి.
- బాల కార్మికులకు సంబంధించి కేసులు నమోదు చేసే అంశాల్లో రెండు రకాల చట్టాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటారు. 18 ఏళ్లలోపు బాలలను వారి పని ఆధారంగా సాధారణ, ప్రమాదకర కేటగిరీలుగా విభజించి కేసులు చేస్తారు.
- 14 ఏళ్లలోపు చిన్నారులు అయితే బాండెడ్‌ లేబర్‌ చట్టం, 18 ఏళ్లలోపు అయితే ప్రొజెషన్‌ ఆఫ్‌ చైల్డ్‌ లేబర్‌ చట్టం ప్రకారం చర్యలు చేపడతారు. తీవ్రత ఆధారంగా చర్యలు ఉంటాయి.

జిల్లాలో విముక్తి కలిగిన బాలకార్మికులు

ఏడాది	ఆపరేషన్‌స్మైల్‌	ముస్కాన్‌
2021	244	45
2022	58	31
2023	17	(‘ముస్కాన్‌’ కొనసాగుతోంది)

- అనాథ బాలలు అధికారులకు కనిపించిన సందర్భంలో సీడబ్ల్యూసీ ఆదేశాల మేరకు ప్రైవేటు, ప్రభుత్వ వసతి గృహాల్లో చేర్పిస్తారు. బడీడు పిల్లలను బడిలో చేర్పిస్తారు.
- వారితో పనులు చేయించే సందర్భాల్లో తల్లిదండ్రులకు కౌన్సెలింగ్‌ నిర్వహిస్తారు. అవసరం మేరకు ఆర్థిక సాయంగా ప్రతి నెలా రూ. 1000 అందిస్తారు. మౌలిక వసతులు కల్పిస్తారు.
- అదృశ్యమైన చిన్నారులను పట్టుకుని సంరక్షకులకు అప్పగిస్తారు. భిక్షాటన వృత్తి చేసుకునే వారిని ప్రభుత్వ గృహాలు, స్వచ్ఛంద సంస్థల్లో చేర్పిస్తారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు చర్యలు ఉంటాయి.

బాలల సంక్షేమం ముఖ్యం



రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లలను ఎవరైనా బాలల సంక్షేమ సమితి ఎదుట హాజరు పర్చవచ్చు, వారికి రక్షణ, సంరక్షణ కల్పిస్తాం.బాలలకు కల్పించిన హక్కులకు భంగం కలవకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిందే.

– శ్రీ రామోజీ ధనలక్ష్మి, బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్‌

పిల్లలతో పని చేయించడం నేరం



18ఏళ్ల లోపు బాలబాలికలకు పనిలో పెట్టుకోవడం నేరం. బాలల న్యాయ చట్టాలపై అవగాహన పెంపొందించుకొని వారి హక్కులకు భంగం కలిగించకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలి. చట్టాలపై అవగాహన పెంపొందించుకొని ప్రతి ఒక్కరూ బాలకార్మికులు లేని సమాజం కోసం కృషి చేయాలి.

– రేండ్ల కళింగ శేఖర్‌, బాలల సంక్షేమ సమితి సభ్యులు

కొండగట్టు చోరీలో ప్రధాన నిందితుడి రిమాండ్‌

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ ప్రకాశ్‌



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ప్రకాశ్‌

మల్యాల: కొండగట్టు దేవస్థానంలో గత ఫిబ్రవరిలో జరిగిన దొంగతనం కేసులో ప్రధాన నిందితుడు రామారావు జాదవ్‌ను అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఆర్‌.ప్రకాశ్‌ తెలిపారు. మల్యాల పోలీస్‌స్టేషన్‌లో గురువారం విలేకరులతో వివరాలు వెల్లడించారు. దొంగతనానికి పాల్పడ్డ జాదవ్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలుగా విడిపోయి గాలించినట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన మల్యాల సీఐ కోటేశ్వర్‌, మల్యాల ఎస్సై అశోక్‌, కొడిమ్యాల ఎస్సై వెంకట్రావులను డీఎస్పీ అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్‌: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం, అలుగునూర్‌లో 2023–24 విద్యాసంవత్సరానికి గానూ ఇంటర్‌లో గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రంతో పాటు జేఈఈ, ఎన్‌ఏటీ, నీట్‌లో శిక్షణ ఇచ్చేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాలల కన్వీనర్‌ తెలిపారు. ఆసక్తి కలవారు వారి ఒరిజినల్‌ విద్య సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో ఈనెల 15న హాజరు కావాలని తెలిపారు. తాత్కాలిక పద్ధతిన మాత్రమే నియామకం చేయనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూ, డెమో ద్వారా ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. సమాచారం కోసం 9440347270 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.


చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

కరీంనగర్‌క్రైం: అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలు పురుగుల మందుతాగింది. చికిత్స పొందుతూ గురువారం చనిపోయింది. కరీంనగర్‌ టూటౌన్‌ పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని భగత్‌నగర్‌ పరిధిలోని అంజనాద్రికాలనీకి చెందిన వనపర్తి అనసూర్య(80) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. జీవితంపై విరక్తితో ఈ నెల 11న ఇంట్లో ఉన్న చెదలు పురుగులమందు తాగింది. వాంతులు చేసుకోవడంతో కుటుంబసభ్యులు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. అనసూర్య కొడుకు రమేశ్‌ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

చింతకుంటలో యువకుడు..

కొత్తపల్లి(కరీంనగర్‌): కొత్తపల్లి మండలం చింతకుంటకు చెందిన సంగెపు అభిలాష్‌(27) పురుగులమందు తాగి చికిత్స పొందుతూ చనిపోయాడు. ఎస్సై బి.ఎల్లయ్యగౌడ్‌ వివరాల మేరకు చింతకుంటకు చెందిన అభిలాష్‌ సీఏ పూర్తి చేశాడు. ఏ పని లేకుండా తిరుగుతుండేవాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ గతనెల 26న క్రిమిసంహారక మందు తాగాడు. కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌ ఆసుపత్రికి తరలించారు. 17 రోజుల పాటు చికిత్స పొంది బుధవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి ఆనందచారి గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు



మానకొండూర్‌లో నిలిచిన ఇసుక లారీలు

మానకొండూర్‌: మానకొండూరు నుంచి ఇసుక లోడుతో వెళ్తున్న లారీలను గురువారం గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇసుకలారీలతో రహదారి అధ్వాన్నంగా మారుతోందని, రహదారి నిర్మాణం జరుగుతుండగా లారీలు వెళ్లవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుమ్ము తమ ఇండ్లలోకి వస్తుందని, రోడ్డు నిర్మాణం పూర్తయ్యాకే లారీలు నడపాలని సూచించారు. పోలీసులు సర్దిచెప్పడంతో లారీలను పంపించేశారు.

బీఆర్‌ఎస్‌ చర్యకు ప్రతి చర్య తప్పదు

- కాంగ్రెస్‌ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ



మాట్లాడుతున్న కవ్వంపల్లి సత్యనారాయణ

కరీంనగర్‌టౌన్‌: బీఆర్‌ఎస్‌ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడితే ప్రతిచర్య తప్పదని జిల్లా కాంగ్రెస్‌ కమిటీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం మధ్యాహ్నం బీఆర్‌ఎస్‌ నేతలు కాంగ్రెస్‌ నేత రోహిత్‌రావు ఇంటి ఎదుట రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పార్టీ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, రోహిత్‌రావుతో కలిసి మాట్లాడుతూ.. రోహిత్‌ ఇంట్లో లేనప్పుడు డప్పులు కొట్టుకుంటూ వచ్చి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేసే విధంగా దుశ్చర్యకు పాల్పడిన జీకే యూత్‌ బాధ్యులపై, బీఆర్‌ఎస్‌ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. కాంగ్రెస్‌ నాయకులు చేస్తున్న ప్రతి కార్యక్రమాలకు అడ్డుపడే పోలీసులు ఒక మాజీ మంత్రి ఇంటి ఎదుట జరుగుతున్న ఘటనను ఆపలేకపోయారని మండిపడ్డారు. ఈ విషయంపై సీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, వెన్న రాజమల్లయ్య, అబ్దుల్‌ రెహమాన్‌, పులి ఆంజనేయులు గౌడ్‌, శ్రవణ్‌ నాయక్‌, అరుణ్‌ కుమార్‌, పంజల స్వామిగౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



రిలే దీక్షలో పార్ట్‌టైం స్వీపర్లు

కరీంనగర్‌: ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల జీతాలు పెంచాలని, పర్మినెంట్‌ చేయాలని కోరుతూ కలెక్టరేట్‌ ఎదుట చేపట్టిన రిలే దీక్షలు గురువారం రెండో రోజుకు చేరుకున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్‌ పార్టీ ఎస్సీ సెల్‌ కన్వీనర్‌ వెన్న రాజమల్లయ్య, టీడీపీ అధికార ప్రతినిధి దామెర సత్యం, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి తాళ్ల వెంకటేష్‌లు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. జిల్లా, మండల పరిషత్‌ ప్రభుత్వ పఠశాలల పరిధిలో గత 40ఏళ్లుగా నెలకు రూ.5200 నిర్ణీత వేతనంపై పూర్తిస్థాయి పని గంటలు స్వీపర్లుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్‌ చేయకపోవడం బాధకరమని అన్నారు. 2014 జూన్‌ 2 వరకు పనిచేస్తున్న స్వీపర్లను రెగ్యులర్‌ చేయాలని, 61 ఏళ్లు నిండినవారికి రిటైర్మెంట్‌ బెనిఫిట్స్‌ సౌకర్యం కల్పించాలని డిమాండ్‌ చేశారు. జిల్లా అధ్యక్షుడు ఎడవెల్లి రాజమల్లు, ప్రధాన కార్యదర్శి పాండ్రాల రమేశ్‌, జిల్లా కోశాధికారి సందవేని మొండయ్య, నాయకులు శంకరయ్య, అలీం, భూమయ్య, కనుకవ్వ, రాజమల్లు, లింగయ్య, రాములు, రాజవీరు తదితరులు పాల్గొన్నారు.

అంగడి పనుల్లో ఉపాధి కూలీలు

- నిబంధనలకు విరుద్ధంగా వినియోగం
- గ్రామస్తులు అభ్యంతరం తెలపడంతో వేరే చోటికి తరలింపు



పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

తిమ్మాపూర్‌: గ్రామసంత నిర్మాణంలో ఉపాధిహామీ కూలీలతో పనులు చేయించిన సంఘటన మండలంలోని రేణికుంట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలో సంత నిర్మాణం చేపడుతున్నారు. ప్రైవేట్‌ కూలీలతో చేయించే పనులను ఉపాధిహామీ కూలీలతో చేపట్టడం చర్చనీయాంశమైంది. సంత నిర్మాణంలో భాగంగా ఇప్పటికే ఉపాధిహామీలో చేయాల్సిన బేస్మెంట్‌ తవ్వకాల పనులు గతంలోనే పూర్తి చేశారు. గురువారం ఉదయం సంత నిర్మాణం జరిగే ప్రదేశంలో ఎక్కువ మంది ఉపాధి హామీ కూలీలు కనబడుతుండడంతో కొంతమంది గ్రామస్తులు అక్కడికి చేరుకొని అధికారులను నిలదీశారు. పంచాయతీ సెక్రటరీ అక్కడికి చేరుకుని కూలీలను వేరేచోటకు తరలించారు. బుధవారం పదిమంది, గురువారం 20మంది వరకు ఉపాధిహామీ కూలీలతో సంతవద్ద పనులు చేయిండం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు. మరోసారి ఇలాంటివి జరగకుండా చూస్తామని కార్యదర్శి తెలిపారు. కాగా.. గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధి ఆదేశాల మేరకే వారసంత పనులకు ఉపాధిహామీ కూలీలు వచ్చారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఎన్నికల షెడ్యూల్‌కు ముందే పీఆర్సీ ప్రకటించాలి

కరీంనగర్‌: అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ కన్నా ముందే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కాంట్రాక్టు, ఔట్‌ సోర్సింగ్‌లకు సంబంధించిన నూతన పీఆర్సీ ఏర్పాటు చేసి తక్షణమే ఐఆర్‌ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయీస్‌ అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత పీఆర్సీలో ఉద్యోగ ఉపాధ్యాయులు 12 నెలల బకాయిలు నష్టపోయారని, 21నెలల బకాయిలు పదవీ విరమణ పొందిన అనంతరం ఇస్తామనడం, గత్యంతరం లేని పరిస్థితుల్లో ఒప్పుకోవడం జరిగిందన్నారు. గత పీఆర్సీ అమలుకు 33 నెలల కాలం పట్టిందని,ఆ పరిస్థితులు తిరిగి పునరావృతం కాకుండా వెంటనే వేతన సవరణ కమిషన్‌ను నియమించి ఒక నిర్దిష్ట కాలపరిమితిలో (3నెలలు) నివేదిక ఇచ్చేలా ఆదేశాలు ఇచ్చి 01-07-2023 నుంచి నూతన వేతన సవరణ సంఘం సిఫార్సులు ఉత్తర్వుల ద్వారా అమల్లోకి తీసుకు రావాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇతర సంఘాల రాష్ట్ర బాధ్యులు ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలపై దృష్టి సారించి సగటు ఉద్యోగికి లాభం చేకూరేలా చూడాల్సిన బాధ్యతను మరువద్దన్నారు.

రైతులను విస్మరిస్తున్న ప్రభుత్వం

గన్నేరువరం: బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం రైతులను విస్మరిస్తోందని వైఎస్సార్‌ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్‌ నగేశ్‌, బీసీ సెల్‌ విభాగం జిల్లా అధ్యక్షుడు జాగిరి శ్రీనివాస్‌గౌడ్‌ అన్నారు. గురువారం మండలంలోని గుండ్లపల్లిలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు చేస్తున్న నిరసనలు, ధర్నాలు ఉనికి కోసమా.. రైతుల కోసమా అని ప్రశ్నించారు. అధికారం కోసం ఇంత దిగజారుడు అవసరమా అని పేర్కొన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నేటివరకు పంట నష్టపరిహారం ఇవ్వలేదని, రైతు రుణమాఫీ ఊసేలేదన్నారు. రైతులకు ఉచిత విద్యుత్‌ అమలు చేసిన ఘనత మహానేత వైఎస్‌ రాజశేఖరరెడ్డిదని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వాఖ్యలు ఆక్షేపణీయమని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

కట్నం కేసు నమోదు

జమ్మికుంట: అదనపు కట్నం కోసం వేధిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ బార్పటి రమేశ్‌ గురువారం తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని పద్మశాలీవాడకు చెందిన కామని శ్వేతకు వరంగల్‌ జిల్లా ఖిలా వరంగల్‌కు చెందిన కామని రవికిరణ్‌తో ఐదేళ్లక్రితం వివాహమైంది. శ్వేత భర్త రవికిరణ్‌, అత్తమామలు నరేంద్ర, సదానందం, మరిది హరీశ్‌, ఆడపడుచు దేవి అదనపు కట్నం కోసం కొద్దిరోజులుగా వేధిస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

యువతి అదృశ్యం

జమ్మికుంట: పట్టణంలో ఓ యువతి అదృశ్యమైంది. సీఐ బార్పటి రమేశ్‌ వివరాల మేరకు.. మున్సిపల్‌ పరిధిలోని ధర్మారానికి చెందిన ఓ యువతి బుధవారం మధ్యాహ్నం కుట్టు మిషన్‌ వద్దకు వెళ్లింది. రాత్రయినా తిరిగి రాలేదు. తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ కేసు నమోదు చేశారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో 10రోజుల జైలు

కరీంనగర్‌క్రైం: మద్యంతాగి వాహనం నడిపిన ఓ వ్యక్తికి కోర్టు పదిరోజుల జైలుశిక్ష విధించిందని ట్రాఫిక్‌ సీఐ పర్స రమేశ్‌ తెలిపారు. మద్యం సేవించి పట్టుబడిన 17మందిపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా.. అధిక మోతాదులో మద్యం సేవించిన కొత్తపల్లి మండలానికి చెందిన జి.విశ్వంకు పది రోజుల జైలు శిక్ష పడింది. మరో 16మందికి రూ.24,000 జరిమానా విధించారు. కుటుంబసభ్యుల సమక్షంలో ట్రాఫిక్‌ పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్‌ నిర్వహించారు.

సాక్షి క్లాసిఫైడ్స్‌

SERVICES

■ శ్రీ గణేష్‌ గోల్డ్‌ & సిల్వర్‌: బ్యాంకులో తాకట్టులో ఉన్న బంగారం విడిపించి కొనబడును. మీ వద్ద వున్న పాత బంగారం వెండి వస్తువులు, మీ ఇంటి వద్ద కొనబడును (స్పాట్‌ క్యాష్‌) సంప్ర: 7981382531. [K-1185562]

■ మీ బంగారం తాకట్టులో ఉందా వడ్డీ చెల్లించ లేకపోతున్నారా తాకట్టులో ఉన్న బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్‌ ధరకు కొనబడును. ఫోన్‌ : 7013501541 [H-788601]

■ ఓల్డ్‌ కరీంనగర్‌జిల్లా,గంగాధర,పెగడపల్లి మండలాల్లో ఎకరాకి కోటిరూ॥ విలువగల వ్యవసాయ భూములు కలవు.ఒక ఎకరాకి 20 లక్షలు వడ్డీకి కావలెను. లీగల్‌గా సేల్‌డీడ్‌ చేస్తాము. 7989671278. [H-796919]

LOANS

■ సిరి అసోసియేట్స్‌: హౌజ్‌, ఫ్లాట్‌, ఓపెన్‌ ఫ్లాట్‌, ల్యాండ్‌, వ్యవసాయ భూమి, వ్యక్తిగత, ఏ ప్రాపర్టీ అయినా మార్టిగేజ్‌ చేసుకొని వారంలో అమౌంట్‌ ఇప్పించబడును. సెల్‌: 9666142226. [W-785695]

www.sakshi.com

WANTED

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్‌ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్‌ వాట్సప్‌ చేయండి. 88854 86421. [M-1221199]

■ వరంగల్‌లోని చికెన్‌ సెంటర్‌లో పని చేయుటకు అనుభవం గల వర్కర్స్‌ కావలెను. జీతం: 21,000 + రూం+ భోజనం ఫ్రీ. సెల్‌: 6281342090, 9949857816. [WA-7201]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classifieds, Advertisements Contact:
9951602933, 9951602824

ఘనంగా బోనాల పండుగ




సప్తగిరికాలనీ(కరీంనగర్): ముకరంపురలోని వాణినికేతన్ పాఠశాలలో గురువారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో హాజరుకాగా మరికొందరు పోతురాజుల వేషధారణలో ఆకర్షణగా నిలిచారు. బోనం చేసి అమ్మవారికి సమర్పించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. పాఠశాల డైరెక్టర్ రేణుక, ప్రిన్సిపాల్ ప్రశాంత్, వైస్ ప్రిన్సిపల్ సందీప్ జెసన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కరీంనగర్‌రూరల్: నగునూరులోని ఎస్వీఆర్ హైస్కూల్‌లో ఆషాఢ మాసం పురస్కరించుకుని గురువారం బోనాల పండుగనిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు తలపై బోనం పెట్టుకుని డప్పుచప్పుళ్ల నడుమ పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపుగా తరలివెళ్లి పోచమ్మకు బోనం సమర్పించారు. తెలంగాణ పండుగలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పండుగ నిర్వహించినట్లు పాఠశాల ఎండీ బి. ఉపేందర్, ప్రిన్సిపాల్ కె.చుక్కారెడ్డి తెలిపారు.

ఐక్య వేదిక పోరాటాలను బలపర్చాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఐక్యవేదిక నాయకులు

కరీంనగర్: నూతన పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ జరిగే ఐక్యవేదిక పోరాట కార్యక్రమాలను బలపర్చాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఐక్యవేదిక రాష్ట్ర బాధ్యులు కటకం రమేశ్ అన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరణ ఐక్యవేదిక జిల్లా శాఖ సమావేశం జీవిత బీమా సంస్థ డివిజనల్ కార్యాలయంలో గురువారం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ఐక్యవేదిక భాగస్వామ్య సంఘాలు హాజరై ఈనెల 23న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కటకం రమేశ్ మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం ఉద్యోగులకు లాభదాయకంగా ఉంటుందని నమ్మబలికి ఆర్డినెన్స్ రూపేనా కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకొని వచ్చిందని, ఇది ఉద్యోగికి జీవిత భద్రతను లేకుండా చేసిందని అన్నారు. దీన్ని మరింత విస్తృత పరుస్తూ ఎల్ఐసీ జీఐసీలో కూడా వర్తింపజేసి భవిష్యత్‌లో ఇప్పుడున్న ఓపీస్ వారికి కూడా పెన్షన్ లభిస్తుందా లేదా అనేక అయోమయ వాతావరణంలోనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులను నెట్టివేసిందని అన్నారు. దీని కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని తెలిపారు. జిల్లాల సమావేశాల ద్వారా ఉద్యోగులను ఏకీకృతం చేసి ఈ నెల 23న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఎస్ వ్యతిరేక సదస్సు, ఢిల్లీలో ఆగస్టు 10న ధర్నాకు ఐక్యవేదిక నిర్ణయించిందని తెలిపారు. కరీంనగర్ జిల్లా నుంచి ఉద్యోగ,ఉపాధ్యాయ కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం బాధ్యులు రవీంద్రనాథ్, రమణ, వామన్‌రావు, సూర్యకళ, బసవేశ్వర్, బ్యాంక్ ఉద్యోగుల సంఘం నాయకులు దామోదర్, బీఎస్ఎన్ఎల్ నాయకులు సత్యం, ప్రసాద్, టీపీటీఎఫ్ నాయకులు దామోదర్‌రెడ్డి, పోస్టల్ ఉద్యోగుల బాధ్యులు రామచందర్, డీటీఎఫ్ బాధ్యులు తిరుపతి, టీఆర్‌టీఎఫ్ బాధ్యులు విద్యాసాగర్, అశోక్‌రావు, యూటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్ బాధ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న మంత్రి

విద్యానగర్(కరీంనగర్): తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభిస్తున్న సందర్భంగా ఆ అసోసియేషన్ రూపొందించిన కరపత్రాలను గురువారం రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్‌లోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేశ్, సహాయ కార్యదర్శి పానుగంటి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మైలారపు ప్రేమ్‌కుమార్, కార్యదర్శి విజయశంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మేరు వినోద్, నాయకులు కొమ్ము గణేశ్‌తో పాటు రాజు, శేఖర్, అశోక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

త్రీ టౌన్ సీఐని కలిసిన అంబేడ్కర్ సంఘం నాయకులు



విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్ త్రీటౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన వి.శ్రీనివాస్‌ను గురువారం తెలంగాణ అంబేడ్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి అమర్నాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంటి శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ జిల్లెల్ల విజయ్‌కుమార్, నాయకులు బెజ్జంకి దాన కిశోర్, ఎండీ ఫయాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నోట్‌బుక్స్ పంపిణీ



నోట్ బుక్స్ అందజేస్తున్న ప్రతినిధులు

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం చేగుర్తిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్. రమేశ్‌తో పాటు సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలకు కాంగ్రెస్‌పైనే విశ్వాసం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్‌టౌన్:కాంగ్రెస్ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ నగర శాఖ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం గురువారం 51వ డివిజన్‌లో కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలను కలిసినప్పుడు కాంగ్రెస్ పార్టీ రావాలని అంటున్నారని, ఎన్నికలెప్పుడు వచ్చినా కాంగ్రెస్‌కు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ పథకాలు బాగున్నాయని, బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని ప్రజలకు అర్థమయ్యిందని వెల్లడించారు. 51వ డివిజన్‌లో అన్ని సమస్యలే అని బీఆర్ఎస్ నాయకుల ఆదిపత్య పోరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దన్న సింగ్, చర్ల పద్మ, ఎండీ తాజ్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, కొరివి అరుణ్‌కుమార్, ఎండీ చాంద్, షబానా మహమ్మద్, జ్యోతిరెడ్డి, ముల్కల కవిత, మహాలక్ష్మి, అగ్గాడి కవిత, కుర్ర పోచయ్య, విలాస్‌రెడ్డి, జీడి రమేశ్, పోరండ్ల రమేశ్, ఎండీ చాంద్, మెతుకు కాంతయ్య, దామోదర్, ముక్క భాస్కర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

గుట్టను తవ్వేస్తున్నారు

- అక్రమ మట్టి దందాలో ఆధిపత్యపోరు
- పోటాపోటీగా మట్టి తరలింపుతో వివాదాలు
- చెర్లభూత్కూర్‌లో టిప్పర్లను అడ్డుకున్న యువకులు
- పట్టించుకోని అధికారులు



ట్రాక్టర్‌లో మట్టినింపుతున్న జేసీబీ

కరీంనగర్ మండలం మొగ్దుంపూర్‌లోని పూరేన్‌గుట్ట మట్టిని అక్రమార్కులు యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. అక్రమ మట్టి దందాలో అధికార బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న ఆధిపత్యపోరుతో రోజుకో వివాదమేర్పడుతోంది. ఇరువర్గాలు పోటాపోటీగా మట్టిని తరలిస్తున్నప్పటికీ అధికారులెవరూ పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గురువారం చెర్లభూత్కూర్‌లో కొందరు యువకులు టిప్పర్లను అడ్డుకుని ఆందోళన చేయడంతో వివాదం పోలీస్‌స్టేషన్‌కు చేరింది.



చెర్లభూత్కూర్‌లో యువకులు అడ్డుకొని నిలిపిన టిప్పర్లు

కరీంనగర్‌రూరల్: మొగ్దుంపూర్ గ్రామ శివారులోని పూరేన్‌గుట్టకు సంబంధించిన 43.16 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం మహాత్మా జ్యోతిబాపూలే బీసీ మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల నిర్మాణానికి కేటాయించింది. ఏప్రిల్ 1న మంత్రి గంగుల కమలాకర్ భవన నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం మొగ్దుంపూర్ నుంచి ఎలబోతారం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డుకు అవసరమైన మట్టిని కాంట్రాక్టర్ గుట్ట నుంచి టిప్పర్లలో తరలించడం వివాదాస్పదంగా మారింది. టిప్పర్లను అడ్డుకున్న కొందరు గ్రామస్తులపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వివాదం మరింత పెరిగి చివరకు ముగిసింది. అనంతరం కొన్ని రోజుల నుంచి చామనపల్లి రోడ్డు నిర్మాణానికి అవసరమైన మట్టిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తరలించడం వివాదాస్పదమైంది. అభివృద్ధి పనుల పేరిట మట్టిని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బుధవారం చామనపల్లి రోడ్డు నిర్మాణానికి టిప్పర్లలో మట్టి తరలిస్తున్న క్రమంలో మొగ్దుంపూర్‌కు చెందిన ఓ ప్రజాప్రతినిధి ఎస్సారెస్పీ స్థలంలోని గుంతల పూడ్చివేతకు ట్రాక్టర్లలో మట్టి తరలించాడు. ఇదే అదనుగా మరో వ్యక్తి జేసీబీ పెట్టి ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున మట్టి తరలించడం వివాదాస్పదమైంది. గురువారం కూడా టిప్పర్లు, ట్రాక్టర్ల రాకపోకలతో గుట్టప్రాంతమంతా జాతరను తలపించింది. చామనపల్లికి మట్టిని తరలిస్తున్న టిప్పర్లను కొందరు యువకులు చెర్లభూత్కూర్‌లో అడ్డుకుని ఆందోళన చేపట్టారు. రూరల్ ఎస్సై అశోక్ అక్కడికి చేరుకుని యువకులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ నాయకులు పోటాపోటీగా అక్రమంగా మట్టిని తరలిస్తు సొమ్ము చేసుకుంటుండగా గుట్ట స్థలం తమ పరిధిలో లేదంటూ రెవెన్యూ అధికారులు తప్పించుకుంటున్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకుంటలేరు



అభివృద్ధి పనుల పేరుతో పూరేన్‌గుట్ట మట్టిని కొందరు నాయకులు అక్రమంగా తరలిస్తున్నారు. రోడ్ల నిర్మాణం పేరిట మట్టిని అమ్ముకుంటు సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ మట్టి తరలింపుపై తహసీల్దార్ నుంచి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకుంటలేరు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాను నిలిపివేసేందుకు చర్యలు చేపట్టాలి.

– బండి మల్లయ్య యాదవ్, మొగ్దుంపూర్

సుబ్రహ్మణ్య స్వామికి ఫలపంచామృత అభిషేకం



కృతికా నక్షత్రం సందర్భంగా గురువారం కరీంనగర్ మండలం నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో కొలువైన శ్రీవల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్యస్వామి వారలకు ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో అర్చకులు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మణ్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

– విద్యానగర్(కరీంనగర్)

విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



మాట్లాడుతున్న విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ బాధ్యులు

విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో 2022–23లో పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యధిక మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు గద్దె తిరుమల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య తెలిపారు. గురువారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 2022–23 సంవత్సరంలో పది, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులు ఈనెల 31లోగా తమ వివరాలను పంపించాలని కోరారు. మరిన్ని వివరాలకు 92477 60690, 98664 84744 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో యాస్వాడ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి



సమ్మె శిబిరంలో పాల్గొన్న సీపీఎం నాయకులు

కరీంనగర్‌రూరల్: గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.19,500 చెల్లించాలన్నారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల నుంచి కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘాల ప్రతినిధులు సంపత్, లక్ష్మీనారాయణ, అంజిరెడ్డి, శంకర్, రాజు, మహేశ్, శేఖర్, సాయి, లక్ష్మి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయసంకల్ప యాత్రతో చైతన్యం



పాదయాత్ర చేస్తున్న నాయకులు

కరీంనగర్‌రూరల్: న్యూ ఇండియా పార్టీ ఆధ్వర్యంలో మే 1 నుంచి చేపట్టిన ఆర్థిక స్వేచ్ఛ విజయ సంకల్ప యాత్ర గురువారం కరీంనగర్‌కు చేరింది. మొగ్దుంపూర్ స్టేజీ వద్ద యాత్రకు నాయకులు ఘన స్వాగతం పలికారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేవీ రాజు భాయ్ పటేల్ మాట్లాడుతూ ప్రతి మనిషి, కుటుంబానికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాలనే లక్ష్యంతో మే 1 నుంచి చేపట్టిన పాదయాత్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రజలను చైతన్యం చేస్తామని తెలిపారు. అనంతరం మొగ్దుంపూర్ నుంచి కరీంనగర్‌లోని ప్రధాన రహదారుల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూ ఇండియా పార్టీ జాతీయ కమిటీ సభ్యుడు నీరటి శంకర్, వడ్డెపల్లి శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు చక్కని స్పందన



నియామకపత్రాలు పొందిన అభ్యర్థులతో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, హెచ్‌వోడీ ఖ్వాజా

కొత్తపల్లి(కరీంనగర్): కొత్తపల్లి మండలం చింతకుంట శివారులోని ఎస్ఆర్ఎం పీజీ కళాశాలలో గురువారం మ్యూజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు చక్కని స్పందన లభించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా సుమారు వేయి మంది వరకు అభ్యర్థులు హాజరయ్యారు. 12 బహుళ జాతీయసంస్థలు ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకున్నాయి. ఎస్ఆర్ఎం కళాశాల చైర్మన్ ఎం.తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మెగాజాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. టీపీవో డాక్టర్ ఎండీ.ఖ్వాజా మొయినొద్దీన్, ఎంసీహెచ్ఏవో హెచ్‌వోడీ బాబులతో పాటు వివిధ కంపెనీల ప్రతినిధులు, అధ్యాపకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

కొత్తపల్లి మండలంలో ఫ్లెక్సీ వార్

- బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చించిన కాంగ్రెస్
- అర్ధరాత్రి మల్కాపూర్‌లో ఏర్పాటు.. చించాలని బీఆర్ఎస్ సవాల్
- బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, ఉద్రిక్తత



బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న ఎస్సై ఎల్లయ్యగౌడ్

కొత్తపల్లి: కొత్తపల్లి మండలంలో ఫ్లెక్సీ వార్ నడుస్తోంది. ఉచిత విద్యుత్ అంశంపై అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఉచిత విద్యుత్‌పై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాల పొలిమేరల్లో రైతులకు కరెంటు మూడు గంటలన్న కాంగ్రెస్ పార్టీని మా ఊర్లోకి ప్రవేశం లేదు.. ఖబడ్దార్ కాంగ్రెస్ పార్టీ..! ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి..!! అంటూ బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే ఆ ఫ్లెక్సీలను కాంగ్రెస్ నాయకుడు మెన్నేని రోహిత్‌రావు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అన్ని గ్రామాల్లో చించివేశారు. దీంతో ఆగ్రహానికి గురైన కొత్తపల్లి బీఆర్ఎస్ నాయకులు రెడ్డవేని మధు, కాసారపు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు మండలంలోని మల్కాపూర్‌లో అర్ధరాత్రి ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తూ దమ్ముంటే తొలగించాలని సవాల్ విసిరారు. దీంతో సవాల్‌ను స్వీకరించిన కాంగ్రెస్ నాయకులు గురువారం గ్రామానికి చేరుకొని ఫ్లెక్సీ తొలగించే ప్రయత్నం చేయగా అప్పటికే మొహరించిన బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడంతో పాటు తీవ్ర వాగ్వాదానికి దిగారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమయంలో రంగప్రవేశం చేసిన పోలీసులు ఇరువర్గాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెళ్లగొట్టారు. ఇరువర్గాలు వెళ్లిపోవడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.

రేపు ఉమ్మడి పౌరస్మృతిపై సెమినార్

కరీంనగర్‌కల్చరల్: ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు కరీంనగర్‌లోని భగత్‌నగర్ బృందావన గార్డెన్‌లో ఉమ్మడి పౌరస్మృతిపై సెమినార్ ఏర్పాటు చేసినట్లు మంద నగేశ్‌రెడ్డి, గాజుల రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన వక్తగా అంతర్జాతీయ విశ్లేషకుడు గిరిధర్ మామిడి ప్రసంగం ఉంటుందని పేర్కొన్నారు. డాక్టర్ ఎల్.రాజభాస్కర్‌రెడ్డి, అధ్యక్షతన ముఖ్య అతిథిగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పొలాస రామ్‌కిరణ్, అతిథులుగా నిరంజనాచారి, రాజేశ్వర్ పాల్గొంటారన్నారు. నగరవాసులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి



మాట్లాడుతున్న రేగుంట సునీల్ మాదిగ

విద్యానగర్(కరీంనగర్): పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో నిర్వహించిన మాదిగ హక్కుల దండోరా కోర్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఈనెల 17 నుంచి ప్రారంభమవుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని, సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం అఖిల పక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈవిషయమై ఈనెల 20న కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా చేయాలని, 29న ఎస్సీ వర్గీకరణ సంఘీభావ సదస్సులు నిర్వహించాలని, ఆగస్టు 7న చలో ఢిల్లీ కార్యక్రమంలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో మాదిగ హక్కుల దండోరా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీని ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో మాదిగ హక్కుల దండోరా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బ్యాంకును సందర్శించిన అల్ఫోర్స్ విద్యార్థులు



కొత్తపల్లి: కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ 3వ తరగతి విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం రేకుర్తిలోని డీసీబీని సందర్శించారు. బ్యాంకులో జరిగే లావాదేవీలు, ఖాతా తెరిచే విధానం, నగదు లావాదేవీలు, నగదు ఉపసంహరణల ప్రక్రియ, లాకర్స్, ఏటీఎం పనితీరు తదితర విభాగాల గురించి మేనేజర్ మహ్మద్ ముస్తాఫా వివరించారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రపర్యటనల ద్వారా విద్యార్థులు వివిధ అంశాలపై అవగాహన కలిగించడంతో పాటు విషయ పరిజ్ఞానం పెరుగుతుందని వివరించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా :
9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : ప్రశాంత్ - 7331119941
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899

● యంగ్ టాలెంట్

ఆత్మవిశ్వాసం ఉండగా... అధైర్యం ఎందుకు!

ఆరోగ్యం నుంచి బాలీవుడ్ వరకు రకరకాల వీడియోలు చేస్తూ డిజిటల్ క్రియేటర్‌గా దూసుకుపోతుంది ఢిల్లీకి చెందిన సెజల్ కుమార్. 'ఫ్యాషన్-పాట-డ్యాన్స్' ఆమె బలం. మన దేశంలోని టాప్ యూట్యూబ్ స్టార్‌లలో సెజల్ ఒకరు. ఢిల్లీలోని 'ది మదర్స్ ఇంటర్నేషనల్ స్కూల్'లో చదువుకున్న సెజల్ కుమార్‌కు చిన్నప్పటి నుంచి సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేది. తండ్రి ఆర్మీ మేజర్. ఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో ఎకనామిక్స్‌లో డిగ్రీ చేసింది. టర్కీకి వెళ్లినప్పుడు 'సమ్మర్ స్టైల్' పేరుతో తొలి వీడియో అప్‌లోడ్ చేసింది. ఆ తరువాత సొంతంగా యూట్యూబ్ చానల్ మొదలుపెట్టింది.చానల్ కోసం చేసిన అయిదు వందలకు పైగా వీడియోలు బాగా పాపులర్ అయ్యాయి.

'ఇండియన్ గర్ల్ బ్యాక్‌ప్యాకింగ్ ఇన్ యూరప్' సిరీస్‌కు మంచి స్పందన లభించింది. సెజల్ తల్లి గైనకాలజిస్ట్. 'ఒక గైనకాలజిస్ట్‌ను అమ్మాయిలు అడగాలనుకునే సందేహాలపై వీడియోలు చేయవచ్చు కదా' అని చానల్ ప్రేక్షకులలో ఒకరు అడిగారు. ఆమె కోరిక మేరకు సెజల్ తల్లితో కలిసి చేసిన 'మామ్ అండ్ మీ' సిరీస్ బాగా పాపులర్ అయింది. ఎలాంటి ప్రశ్న అయినా స్వేచ్ఛగా, నిస్సంకోచంగా అడిగే వాతావరణాన్ని 'మామ్ అండ్ మీ' కల్పించింది.

సెజల్‌కు బాగా నచ్చే సబ్జెక్ట్‌లలో ఫ్యాషన్ ఒకటి. స్ట్రీట్ స్టైల్, స్ట్రీట్ వీడియోలపై మంచి పట్టు ఉంది. తన చానల్ 1 మిలియన్ ఫాలోవర్ మార్క్‌ను చేరుకున్నప్పుడు 'ఓ మై గాడ్' అనుకుంది ఆనందంగా. 'ఇదంతా నేను సొంతంగా సాధించాను' అనే ఆనందం సెజల్‌కు మరింత శక్తిని, ఉత్సాహాన్ని ఇచ్చింది. తన గొంతులోని ఛార్మింగ్ క్వాలిటీతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది. యూట్యూబర్‌గా సెజల్ విజయరహస్యం ఏమిటి? ఆమె మాటల్లో...'మొదటి సూత్రం...గుడ్‌క్వాలిటీ కంటెంట్. గత వీడియో కంటే తాజా వీడియో ఎంతో కొంత బాగుండాలి. రెండో సూత్రం...ఎప్పుడో ఒకప్పుడు కాకుండా నిరంతరం ఏదో ఒక వీడియో పోస్ట్ చేస్తుండాలి. మూడో సూత్రం...ప్రేక్షకులతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉండాలి. మనల్ని మనం అప్‌డేట్ చేసుకోవాలి. వారికి ఎలాంటి వీడియోలు కావాలో తెలుసుకోవాలి'


సెజల్ కుమార్

సెజల్ యూట్యూబ్ చానల్ ప్రేక్షకులలో మహిళలు ఎక్కువ. పద్దెనిమిది నుంచి ఇరవైనాలుగు ఏళ్ల వయసు మధ్య ఉన్న వారు ఉంటారు. 'ఒక కాలేజీ స్టూడెంట్ నా దగ్గరకు వచ్చి మీ పేరుతో కనిపించే వీడియో కనిపిస్తే చాలు క్షణం ఆలస్యం చేయకుండా చూస్తాను అని చెప్పింది. ఆమె మాటలు విన్న తరువాత మరింత కష్టపడాలి అనిపించింది' అంటుంది సెజల్. 'కాళీ కాళీ' మ్యూజిక్ ట్రాక్ సింగర్‌గా ఆమె ప్రతిభకు అద్దం పట్టింది. ఎన్నో వ్యాపారప్రకటనల లో నటించిన సెజల్...'కలలను నిజం చేసుకునే విషయంలో అధైర్యం వద్దు. మనపై మనకు ఆత్మవిశ్వాసం ఉండాలి' అంటుంది.

జైపూర్‌లోని మణిపాల్ యూనివర్శిటీలో 'హౌ టు మేక్ యూట్యూబ్ ఏ కెరీర్?' అనే అంశంపై సెజల్ చేసిన ప్రసంగం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తి ఇచ్చి ముందుకు నడిపించింది.

● ఇంగ్లిష్ ఇడియమ్



వన్ హార్స్ టౌన్
చాలా చిన్న టౌన్ అని అర్థం

టేక్ సమ్‌వన్స్ వర్డ్ ఫర్ ఇట్
ఒక విషయాన్ని ఎలాంటి ఆధారం లేకపోయినా ఆమోదించడం.

గెట్ డౌన్ టు బ్రాస్ ట్యాక్స్
ఒక విషయానికి సంబంధించి ముఖ్యమైన చర్చను స్టార్ట్ చేయడం.


తన కుటుంబంతో హర్ష్ అగర్వాల్

● సక్సెస్ స్టోరీ



స్టార్ ఫ్యాషన్ డిజైనర్

ఫ్యాషన్ డిజైనర్‌కు రెండు కళ్లతో పాటు మూడో కన్ను ఉండాలి. ఆ కన్ను చారిత్రక,సాంస్కృతిక వైభవాన్ని చూడగలగాలి. కాలంతో పాటు నడుస్తూనే ముందు కాలాన్ని చూడగలగాలి. జైపూర్‌కు చెందిన ఫ్యాషన్ డిజైనర్ హర్ష్ అగర్వాల్‌కు ఈ సామర్థ్యం ఉంది. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన 27 సంవత్సరాల హర్ష్ అగర్వాల్ 'హరగో హ్యాండ్ ఎంబ్రాయిడ్ షర్ట్స్'తో అంతర్జాతీయ స్థాయిలో గెలుపు జెండా ఎగరేశాడు....

రెండు సంవత్సరాల క్రితం...ఆరోజు హర్ష్ అగర్వాల్ ఫ్యాషన్ లేబుల్ ఇన్‌స్టాగ్రామ్ ఎకౌంట్‌కు నోటిఫికేషన్‌ల వరద మొదలైంది. పాపులర్ ఇంగ్లిష్ సింగర్ హారీ స్టైల్స్ 'హరగో హ్యాండ్ ఎంబ్రాయిడ్ షర్ట్స్' ధరించి ఉన్న ఫొటోలు అవి. జైపూర్ ఫ్యాషన్ బ్రాండ్ అంతర్జాతీయ స్థాయిలో వెలిగిపోతుంది అని చెప్పడానికి ఇది చిన్న ఉదాహరణ మాత్రమే.

'ఇలా ఉండాలి. అలా ఉండాలి' అంటూ చిన్నప్పుడు తన దుస్తులను తానే డిజైన్ చేయించేవాడు హర్ష్.

'ఎకనామిక్స్ అండ్ బిజినెస్'లో పట్టా పుచ్చుకున్న హర్ష్ వేరే దారిలో ప్రయాణిస్తానని ఊహించలేదు. 'ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్' ఇంటర్న్‌షిప్ న్యూయార్క్‌లో చేస్తున్న రోజుల్లో 'ఫ్యాషన్' అనే మాట ఎక్కడ వినబడితే తాను అక్కడ ఉండేవాడు. పేరున్న ఫ్యాషన్ డిజైనర్‌లతో ముచ్చటించేవాడు. ఈ క్రమంలో తనకు సొంతంగా ఏదైనా చేయాలనిపించేది.

ఇండియాకు తిరిగివచ్చిన తరువాత...పశ్చిమ బెంగాల్ నుంచి గుజరాత్ వరకు ఎన్నో ప్రాంతాలకు వెళ్లి మన చేనేతకళావైభవాన్ని రెండు కళ్లలో పదిలపరుచుకున్నాడు. వాటి నుంచి స్ఫూర్తి తీసుకొని తల్లి, సోదరితో కలిసి 'హరగో హ్యాండ్స్' అనే మెన్స్‌వేర్ లేబుల్‌కు శ్రీకారం చుట్టాడు.

ముగ్గురితో మొదలైన 'హరగో'లో ఇప్పుడు 20 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ టీమ్‌లో టైలర్‌లు, జూనియర్ డిజైనర్‌లు, ప్రొడక్షన్ ఇన్‌చార్జ్‌లు ఉన్నారు.

'హస్తకళలపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలనుకున్నాను. మన దేశానికి తనదైన గొప్ప సాంస్కృతిక, శిల్పకళావైభవం ఉంది. అది చేతివృత్తి కళాకారుల పనిలో ప్రతిఫలిస్తుంది. అలాంటి వారికి సహాయంగా నిలవాలనుకున్నాను' అంటాడు హర్ష్ అగర్వాల్.

ఒక డిజైన్ హిట్ అయిన తరువాత దాని వెంటే పయనించడం అని కాకుండా ఎప్పటికప్పుడు కొత్త కొత్త డిజైన్‌లపై వర్క్ చేస్తుంటాడు హర్ష్. ప్రతి రోజు ఒక కొత్త శాంపిల్ రూపొందిస్తాడు. 105 పీస్‌లు రెడీ కాగానే ప్రీ-ఆర్డర్స్ కోసం సోషల్ మీడియా పేజీలలో ప్రకటిస్తాడు.

కోవిడ్ కల్లోలం సద్దుమణిగిన తరువాత కొత్త కలెక్షన్ కోసం ఇంటర్నేషనల్ బయర్స్ నుంచి ఆర్డర్లు వెల్లువెత్తాయి. లేబుల్ క్లాతింగ్ రిటైలర్‌లలో మ్యాచెస్ ఫ్యాషన్-లండన్, సెసెన్స్(మాంట్రియల్), ఎల్‌ఎమ్‌డీఎస్-షాంఘై, బాయ్‌హుడ్-కొరియా...మొదలైనవి ఉన్నాయి.

'హరగో'కు ఇది టిప్పింగ్ పాయింట్‌గా మారింది. బ్రాండ్ అభిమానుల్లో ఇంగ్లాండ్‌కు చెందిన టెలివిజన్ హోస్ట్, ఫ్యాషన్ డిజైనర్ టాన్ ఫ్రాన్స్ ఉన్నాడు.

'కొన్ని నెలల క్రితం హర్ష్ బ్రాండ్ గురించి విన్నాను. నా నెట్‌ఫ్లిక్స్ షో కోసం అతడు డిజైన్ చేసిన దుస్తులు ధరించాను. కొత్తగా, కంఫర్ట్‌గా అనిపించాయి. డిజైనింగ్‌లో హర్ష్‌కు తనదైన నేర్పు ఉంది' అంటున్నాడు టాన్ ఫ్రాన్స్.

హర్ష్ కొత్త కలెక్షన్ డిజైన్ స్కెచ్‌లతో మొదలు కాదు. నేతకారులతో ముచ్చటించిన తరువాత ఒక ఐడియా వస్తుంది. దాన్ని మెరుగులు దిద్దడంపై దృష్టి పెడతాడు. 'హర్ష్ వర్క్‌లో క్వాలిటీ మాత్రమే కాదు క్లాసిక్ లుక్ కనిపిస్తుంది' అంటుంది టెక్స్‌టైల్ ఇనోవేషన్ 'అంబ' ఫౌండర్ హేమ ష్రాఫ్ పటేల్.

● టెక్.. టాక్



హువావే నోవా 11 ప్రో

● డిస్‌ప్లే: 6.78 అంగుళాలు ● రిఫ్రెష్‌రేట్: 120 హెచ్‌జడ్ ● బ్యాటరీ: 4500 ఎంఏహెచ్ ● ఫ్రంట్ కెమెరా: 50 ఎంపీ +8 ఎంపీ ● ర్యామ్: 8జీబి ● రిజల్యూషన్: 1200x2652 పిక్సెల్స్ ● ఇంటర్నల్ మెమొరీ: 256 జీబి ● ఆపరేటింగ్ సిస్టమ్: హామని వోఎస్ ● బరువు: 188 గ్రా. ● కలర్స్: లుమినస్ గోల్డ్, డాన్ గోల్డ్, స్నోవీ వైట్



నాయిస్ ఫిట్ ట్విస్ట్ ప్రో స్మార్ట్‌వాచ్

● డిస్‌ప్లే: 1.4 అంగుళాలు ● ఫీచర్: బ్లూటూత్ కాలింగ్ మెటాలిక్ డయల్ ● హెల్త్ మానిటర్స్: హార్ట్‌రేట్, బ్లడ్ ఆక్సిజన్ లెవెల్ సెన్సర్, స్లీప్ ట్రాకర్... మొదలైనవి. ● వాటర్ అండ్ డస్ట్ రెసిస్టెంట్ ● 120 స్పోర్ట్స్ మోడ్స్ ● బ్యాటరీ: 300 ఎంఏహెచ్

టేబుల్ టాప్ స్టాండ్

బ్రాండ్: స్నాప్‌కార్ట్
కలర్: మల్టీ కలర్
కంపాటబుల్: ఆల్ స్మార్ట్‌ఫోన్స్ ప్రొడక్షన్ డైమెన్షన్స్: 16x10x4 సెంటీ మీటర్
ఫీచర్స్: ఫ్లెక్సిబుల్, ఫోల్డబుల్ ఆర్మ్స్
మెటీరియల్: అల్యూమినీయం
బరువు: 240 గ్రా.





గూగుల్ ఫొటోస్‌లో కొత్త ఎఫెక్ట్‌లు...

ఫొటో అండ్ వీడియో వ్యూయింగ్ యాప్ 'గూగుల్ ఫొటోస్'లో ఫిక్స్ లైటింగ్, మ్యాజిక్ ఎరేజర్‌లాంటి ఎన్నో ఉపయోగకరమైన ఫీచర్లు ఉన్నాయి. తాజాగా త్వరలో రాబోతున్న 12 కొత్త ఎఫెక్ట్‌ల గురించి ప్రకటించింది గూగుల్. అవి ఏమిటంటే... బ్లాక్ అండ్ వైట్ ఫిల్మ్, లోమో, డస్ట్ మిక్స్, పేపర్ టియర్, లైట్ లీక్, ఫిల్మ్ మూడ్, ఫిష్ ఐ, క్రోమటిక్, వింటేజ్, లేఔట్స్, పోస్టర్ అండ్ రెట్రో ఫిల్మ్.

● గేమింగ్: నేడే విడుదల



వస్తున్నారహో!

ఊహించని ఉపద్రవం... కలలో కూడా చూడని క్రూర జంతుసమూహం... అడుగు తీసి అడుగు వేస్తే ప్రమాదం. ఎక్సోప్రైమల్‌లో ఎన్నో సవాళ్లు మీ కోసం ఎదురుచూస్తున్నాయి. థర్డ్-పర్సన్ షూటర్‌గేమ్ ఎక్సోప్రైమల్ నేడు విడుదల అవుతుంది. ఈ మల్టీప్లేయర్ యాక్షన్ గేమ్‌లో ప్లేయర్ డైనోసర్‌లతో పాటు ఎన్నో అపరిచిత మృగాలతో పోరాడవలసి ఉంటుంది. ప్లేయర్-వర్సెస్-ప్లేయర్-వర్సెస్ ఎన్విరాన్‌మెంట్ వీడియో గేమ్ ఇది. ప్లేయర్ ఎక్సోఫైటర్‌ను కంట్రోల్ చేయాల్సి ఉంటుంది. ఈ గేమ్‌లో ఎన్నో రకాలైన వెపన్స్ ఉంటాయి. గేమ్‌లోని మెయిన్ మోడ్ డినో సర్వైవల్. 'ఎక్సోప్రైమల్'ను యాక్షన్ గేమ్‌గా తీర్చిదిద్దింది జపాన్‌కు చెందిన వీడియోగేమింగ్ కంపెనీ క్యాప్‌కామ్.

ఇంజిన్: ఆర్‌ఈ ఇంజిన్ ; జానర్: థర్డ్ పర్సన్ షూటర్ ; ప్లేస్టేషన్స్: ప్లే స్టేషన్ 4, ప్లేస్టేషన్ 5, విండోస్, ఎక్స్‌బాక్స్ వన్, ఎక్స్‌బాక్స్ సిరీస్ ఎక్స్/ఎస్

ఐ వాన్న వాకౌట్


● పూజా హెగ్డే
● రష్మికా మందన్నా

ఒక్క చాన్స్ వచ్చేవరకే ఎవరైనా ఆ చాన్స్ కోసం కష్టపడాలి. ఆ ఒక్క చాన్స్ బంపర్ చాన్స్ అయితే ఆ తర్వాతి చాన్సులు అవే వస్తాయి. ఇందుకు ఓ ఉదాహరణ పూజా హెగ్డే, రష్మికా మందన్నా. స్టార్ హీరోయిన్లుగా ఈ ఇద్దరూ తెలుగు, తమిళ, హిందీ చిత్రాలు చేస్తూ దూసుకెళుతున్నారు. చివరికి ఈ ఇద్దరూ డేట్స్ సర్దుబాటు చేయలేక సినిమాలు వదులుకునేంత బిజీ. అటు హిందీకి వెళితే ప్రియాంకా చోప్రా, కత్రినా కైఫ్ కూడా ఈ మధ్య ఒక సినిమా వదులుకున్నారు. 'నో డేట్స్.. ఐ వాన్న వాకౌట్' అంటూ ఈ నలుగురూ వదులుకున్న చిత్రాల గురించి, పూజ-రష్మిక వాకౌట్ చేయడం వల్ల ఆ ప్లేస్‌ని రీప్లేస్ చేయడానికి దర్శక-నిర్మాతలు పరిశీలిస్తున్న హీరోయిన్ గురించి తెలుసుకుందాం.

గుంటూరు కారం మిస్

'ఒక లైలా కోసం'తో (2014) తొలిసారి తెలుగు తెరపై మెరిశారు పూజా హెగ్డే. ఆ తర్వాత వరుస సినిమాలతో ఇక్కడ ఫుల్ బిజీ. అటు తమిళ, హిందీ నుంచి అవకాశాలు దక్కించుకున్నారు. ఇలా బిజీగా ఉన్న పూజ ఇటీవల డేట్స్ సర్దుబాటు చేయలేక 'గుంటూరు కారం' నుంచి తప్పుకున్నారని ఆమె వ్యక్తిగత సిబ్బంది పేర్కొన్న విషయం తెలిసిందే. మహేశ్‌బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. త్రివిక్రమ్‌తో 'అరవింద సమేత వీర రాఘవ', 'అల.. వైకుంఠపురములో' వంటి హిట్ చిత్రాల్లో నటించారు పూజ. 'గుంటూరు కారం' నుంచి వాకౌట్ చేయకపోయి ఉంటే ఈ ఇద్దరి కాంబోలో ఇది మూడో సినిమా అయ్యుండేది. అలాగే 'మహర్షి' వంటి హిట్ తర్వాత మహేశ్‌బాబు-పూజ కాంబోలో రెండో సినిమా అయ్యుండేది. అయితే 'గుంటూరు కారం' నుంచి పూజ తప్పుకున్నప్పటికీ సూర్యదేవర నాగవంశితో కలిసి త్రివిక్రమ్ భార్య సాయి సౌజన్య నిర్మించనున్న చిత్రంలో ఈ బ్యూటీ నటించే చాన్స్ ఉందట. సాయిధరమ్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో రూపొందించనున్న చిత్రానికి పూజని హీరోయిన్‌గా తీసుకోవాలని నాగవంశి, సాయి సౌజన్య అనుకున్నారట. పూజని సంప్రదించారని సమాచారం. అయితే ఇంకా ఆమె కథ వినలేదట.

నితిన్ సినిమా మిస్

'ఛలో'తో తెలుగుకి పరిచయమయ్యారు రష్మికా మందన్నా. ఈ సినిమాలో సింపుల్ గాళ్‌గా ఎంట్రీ ఇచ్చి, స్టార్‌గా ఎదిగారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ సినిమాలు చేస్తున్నారీ బ్యూటీ. ప్రస్తుతం 'పుష్ప 2', 'రెయిన్ బో'తో పాటు మరో తెలుగు సినిమా, హిందీ చిత్రాలతో రష్మిక ఫుల్ బిజీ. అందుకే నితిన్ సరసన ఒప్పుకున్న చిత్రానికి కాల్‌షీట్స్ అడ్జెస్ట్ చేయలేకపోయారట. తెలుగులో రష్మిక ఎంట్రీ ఫిల్మ్ 'ఛలో' దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. తొలి హిట్ ఇచ్చిన దర్శకుడితో 'భీష్మ' వంటి రెండో హిట్ కూడా అందుకున్నారు రష్మిక. సో... వెంకీ కుడుములతో మూడో సినిమాని రష్మిక మిస్ అయ్యారు.


● కత్రినా కైఫ్


● ప్రియాంకా చోప్రా


● అనుష్కా శర్మ


● కియారా అద్వానీ

ఒకరు వదులుకున్న చాన్స్ ఆటోమేటిక్‌గా వేరొకరికి దక్కడం సహజం. అలా 'గుంటూరు కారం' నుంచి పూజా హెగ్డే తప్పుకోవడం శ్రీలీలకి, మీనాక్షీ చౌదరికి ప్లస్ అయింది. ముందు ఈ చిత్రంలో శ్రీలీలను రెండో హీరోయిన్‌గా అనుకున్నారు. కానీ పూజ తప్పుకోవడంతో ఆమె మెయిన్ హీరోయిన్ అయ్యారు. శ్రీలీల స్థానంలోకి మీనాక్షీ చౌదరి వచ్చారు. అలాగే నితిన్ సినిమా నుంచి రష్మికా మందన్నా తప్పుకోవడంతో ఆ చాన్స్ కూడా శ్రీలీలకే వెళ్లనుందని టాలీవుడ్ టాక్. అటు హిందీ 'జీ లే జరా' విషయానికొస్తే.. ప్రియాంకా చోప్రా, కత్రినా కైఫ్ తప్పుకోవాలనుకోవడంతో అనుష్కా శర్మ, కియారా అద్వానీ వంటి నాయికల పేర్లను పరిశీలిస్తున్నారట ఫర్హాన్ అక్తర్.

రీప్లేస్ చేసేది ఎవరు?

బాలీవుడ్‌లో ఈ మధ్య ప్రకటించిన చిత్రాల్లో 'జీ లే జరా' అందరి దృష్టినీ ఆకర్షించింది. దానికి కారణం ఇది లేడీ ఓరియంటెడ్ ఫిల్మ్ కావడం, చిత్రదర్శకుడు ఫర్హాన్ అక్తర్ కథానాయికలుగా ప్రియాంకా చోప్రా, కత్రినా కైఫ్, ఆలియా భట్‌లను ఎన్నుకోవడం. అయితే హాలీవుడ్ ప్రాజెక్ట్స్ వల్ల ఈ చిత్రాన్ని 2024లో ఆరంభించాలని ఫర్హాన్‌ని ప్రియాంక కోరారట. ఫర్హాన్ ఓకే చెప్పారని టాక్. ఈలోపు కత్రినా వేరే ప్రాజెక్ట్స్ ఒప్పుకోవడంతో ఈ చిత్రానికి డేట్స్ సర్దుబాటు చేయలేనన్నారట. కాగా 'సిటాడెల్ 2' స్టార్ట్ అయ్యే చాన్స్ ఉన్నందున టోటల్‌గా ఈ సినిమా నుంచి వాకౌట్ చేయాలని ప్రియాంక నిర్ణయించుకున్నారట. కత్రినా కూడా ఇదే నిర్ణయం తీసుకున్నారని సమాచారం.


● ఆలియా భట్

నిజానికి 'భీష్మ' సినిమాతో నితిన్-రష్మిక హిట్ పెయిర్ అనిపించుకున్నారు. ఒకవేళ రష్మిక డేట్స్ అడ్జెస్ట్ చేయగలిగితే మరోసారి ఈ జంట సిల్వర్ స్క్రీన్‌పై కనిపించేది.


● మీనాక్షీ చౌదరి
● శ్రీలీల


● 'హాయ్ నాన్న' పోస్టర్

హాయ్ నాన్న

నాని హీరోగా నటిస్తున్న తాజా చిత్రానికి 'హాయ్ నాన్న' అనే టైటిల్ ఖరారు చేశారు. శౌర్యువ్ దర్శకత్వంలో మోహన్ చెరుకూరి (సీవీఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్. ఈ చిత్రానికి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో 'హాయ్ నాన్న' అని, హిందీలో 'హాయ్ పప్పా' అనే టైటిల్‌ను ఖరారు చేసి, ఫస్ట్ లుక్, గ్లింప్స్‌ను విడుదల చేశారు. ''తండ్రీ-కూతురు భావోద్వేగాలతో కూడిన ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. యూనిక్ స్టోరీ లైన్‌తో రూపొందుతున్న ఈ చిత్రం అన్ని భాషలవారికీ కనెక్ట్ అవుతుంది. ఈ ఏడాది డిసెంబర్ 21న చిత్రాన్ని రిలీజ్ చేస్తాం'' అని యూనిట్ పేర్కొంది.

మహారాజా రెడీ

విజయ్ సేతుపతి కెరీర్‌లో 50వ మైలురాయిగా తెరకెక్కిన చిత్రం 'మహారాజా'. నితిలన్ సామినాథన్ దర్శకత్వం వహించారు. అనురాగ్ కశ్యప్, మమతా మోహన్‌దాస్, నట్టి నటరాజ్ కీలక పాత్రలు పోషించారు. ప్యాషన్ స్టూడియోస్ సుధన్ సుందరం, ది రూట్-థింక్ స్టూడియోస్ జగదీష్ పళనిసామి సమర్పణలో రూపొందిన ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది.


● విజయ్ సేతుపతి

నార్నే నితిన్ కొత్త సినిమా షురూ


● అల్లు అరవింద్, నయన్ సారిక, నార్నే నితిన్

హీరో ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ హీరోగా కొత్త సినిమా షురూ అయింది. అంజిబాబు కంచిపల్లి దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో జీఏ 2 పిక్చర్స్‌పై బన్నీ వాసు, విద్యా కొప్పినీడి నిర్మిస్తున్న ఈ చిత్రం గురువారం ప్రారంభమైంది. తొలి సన్నివేశానికి నిర్మాత 'దిల్' రాజు కెమెరా స్విచ్చాన్ చేయగా, నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టారు. డైరెక్టర్ చందు మొండేటి గౌరవ దర్శకత్వం వహించగా, దర్శకుడు మారుతి స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందించారు. ''జీఏ 2 బ్యానర్‌లో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతున్న చిత్రమిది'' అన్నారు మేకర్స్. ఈ చిత్రానికి సహనిర్మాత: ఎస్‌కేఎన్, కెమెరా: సమీర్ కళ్యాణ్, సంగీతం: రామ్ మిర్యాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: భానుప్రతాప్, రియాజ్ చౌదరి, అజయ్ గద్దె.

మిస్టర్ ప్రెగ్నెంట్ డేట్ ఫిక్స్

'బిగ్ బాస్' ఫేమ్ సయ్యద్ సోహైల్ రియాన్ హీరోగా నటించిన 'మిస్టర్ ప్రెగ్నెంట్' విడుదల తేదీ ఖరారైంది. ఆగస్టు 18న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నట్లు యూనిట్ ప్రకటించింది. శ్రీనివాస్ వింజనంపాటి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రూపా కొడవాయుర్ హీరోయిన్‌గా నటించారు. అప్పిరెడ్డి, రవీందర్ రెడ్డి సజ్జల, వెంకట్ అన్నపరెడ్డి నిర్మించారు. ''ఈ చిత్రంలో సోహైల్ ప్రెగ్నెంట్‌గా కనిపించనున్నాడు. తెలుగు తెరపై ఇదొక కొత్త తరహా ప్రయత్నం. వైవిధ్యమైన సినిమాలకు ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో మా 'మిస్టర్ ప్రెగ్నెంట్' సక్సెస్ సాధిస్తుందనే నమ్మకం ఉంది'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: నిజార్ షఫీ, సంగీతం: శ్రవణ్ భరద్వాజ్.


● సయ్యద్ సోహైల్, రూపా కొడవాయుర్

నా చివరి సినిమాని బలమైన కథతో చేయాలనుకున్నా!

– ఉదయనిధి స్టాలిన్



''నాయకుడు' చాలా మంచి కథ, పొలిటికల్ డ్రామా, సామాజిక న్యాయం, ప్రజల మధ్య సమానత్వం గురించి ఈ మూవీలో చర్చించాం. యూనివర్సల్ అప్పీల్ ఉన్న ఈ కథ తెలుగు ప్రేక్షకులకు కూడా నచ్చుతుంది'' అని ఉదయనిధి స్టాలిన్ అన్నారు. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన తమిళ చిత్రం 'మామన్నన్'. ఉదయనిధి స్టాలిన్ హీరోగా నటించి, నిర్మించారు. కీర్తీ సురేష్ హీరోయిన్. జూన్ 29న ఈ చిత్రం విడుదలైంది. తెలుగులో 'నాయకుడు' పేరుతో ఏషియన్ మల్టీప్లెక్స్, సురేష్ ప్రొడక్షన్స్ విడుదల చేస్తున్నాయి. నేడు ఈ మూవీ రిలీజవుతోంది. ఈ సందర్భంగా ఉదయనిధి మాట్లాడుతూ-''తెలుగులో నా గత చిత్రాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అందుకే ఈ సినిమాను తమిళంలో మాత్రమే విడుదల చేయాలనుకున్నాం. అయితే తమిళంలో మంచి వసూళ్లను సాధించడంతో ఏషియన్, సురేష్ ప్రొడక్షన్స్ తెలుగులో విడుదల చేస్తున్నారు. నేను సినిమాల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాక నా చివరి సినిమాని బలమైన కథతో మారి సెల్వరాజ్‌తో చేయాలనుకున్నాను'' అన్నారు.